# రిటైల్ సప్లై ఛార్జీల నిర్ణయము

అర్థిక సం॥ 2016 -2017

## తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి

ఐదవ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్ హిల్స్, లక్‌డీకపూల్,

హైదరాబాద్ - 500 004

# విద్యుత్ ఛార్జీల ఆదేశము

రిటైల్ సరఫరా ఛార్జీలు - ఆర్థిక సంవత్సరం 2016-2017

క్రింది సంస్థల - సరఫరా ప్రాంతాలకు

తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ కంపెనీ (లి) (TSSPDCL)

మరియు తెలంగాణ ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ కంపెనీ (లి) (TSSPDCL)

తేది 23-06-2016

(విద్యుత్ ఛార్జీలు 1-7-2016 నుండి 31-3-2017 వరకు వర్తించునవి)

# గమనిక

ప్రజల సౌకర్యార్థం ఆంగ్లమూల ఉత్తర్వులకు ఈ తెలుగు ఉత్తర్వులు కేవలం స్వేచ్ఛ అనువాదం మాత్రమే .కావున ఈ తెలుగు ఉత్తర్వులు అధికారిక ప్రతికాదు.

ఏదేని చట్ట సంబంధిత పనులకు, మరియు ఇతర వ్యవహారాలకు ఆంగ్లమూలము మాత్రమే పరిగణలోకి తీసుకోగలరు.

# రిటైల్ సరఫరా ఛార్జీల నిర్ణయము ఆర్థిక సం॥ 2016 -2017

## విషయ సూచిక


**అధ్యాయము 1 : ఉపోద్ఘాతము పరిచయము.**

ఛార్జీల నివేదన.

పిటీషన్ల అనుమతి

దత్తాంశ ఆలస్యము మరియు  దారుల ప్రతిపాదనలు.

రాష్ట్రసలహా సంఘ సమావేశము (యస్.ఎ.సి).

వాటా దారుల సంప్రదింపుల విధాన పరిశీలన

తెలంగాణ రాష్ట్రప్రభుత్వంతో సమాచారము(జి.ఒ.టి.యస్.)  .

ఆదేశ రూపకల్పన.

**అధ్యాయము 2 : వాటాదారుల సంప్రదింపులు.**

అభ్యంతరాలు/ సూచనలు విద్యుత్ కొనుగోలు వ్యయముపై

అభ్యంతరాలు/సూచనలు కావలసిన విద్యుత్ కొనుగోలు మరియు లభ్యతపై..

అభ్యంతరాలు/సూచనలు కాలం చెల్లిన పి.పి.ఎ లు మరియు క్రొత్త పి.పి.ఎల సమీక్ష..

అభ్యంతరాలు/సూచనలు ఎ.ఆర్.ఆర్. అంశములపై.

ఆభ్యంతరాలు/సూచనలు ప్రభుత్వ సబ్సిడీపై

అభ్యంతరాలు/సూచనలు సేవా వ్యయము & ఛార్జీల సమస్యలు.

అభ్యంతరాలు/సూచనలు సాధారణ సమస్యలపై.

అభ్యంతరాలు/సూచనలు "ఉదయ్" స్కీంపై.

అభ్యంతరాలు/సూచనలు నిర్వహణ సమస్యలపై.

అభ్యంతరాలు/సూచనలు అమ్మకాలు& ఆదాయ పరిష్కారముపై..

అభ్యంతరాలు/సూచనలు యన్.సి.ఇ& ఆర్.పి.ఓపై.

అభ్యంతరాలు/సూచనలు వ్యక్తులు లేవనెత్తిన అంశములపై.

**అధ్యాయము 3 : అమ్మకాల ప్రతిపాదనలు.**

" ఎనర్జీ" అమ్మకాలు.

**అధ్యాయము 4 : కావలసిన విద్యుత్ కొనుగోలు మరియు లభ్యత.**

ఉపోద్ఘాతము-పరిచయము .

కావలసిన 'ఎనర్జీ'.

‘ఎనర్జీ’ లభ్యత.

**అధ్యాయము 5 : కావలసిన ఆదాయ మొత్తము & సర్వీసు వ్యయము.**

ఉపోద్ఘాతము – పరిచయము

విద్యుత్ కొనుగోలు వ్యయము.

రిటైల్ సరఫరా ఛార్జీల నిర్ణయము ఆ.సం. 2016–2017

మెరిట్ ఆదేశమును పంపుట.

ట్రాన్స్ మిషన్ వ్యయము పంపుట.

యస్.ఎల్.డి.సి. వయ్యము.

పంపిణీ వ్యయము...

పి.జి.సి.ఐ.ఎల్. & యు.ఎల్.డి.సి ఛార్జీలు

వినియోగదారుని సెక్యూరిటీ డిపాజిట్లపై వడ్డీ.

సరఫరా పరిమితి..

కావలసిన ఆదాయ మొత్తము ఎ.ఆర్.ఆర్.

తరగతి వారీగా వ్యయాలను & సేవా వ్యయమును నిర్ణయించుట.

మొదటి మరియు రెండవ నియంత్రణ కాలమునకు ట్రూ ఆప్.

ఆ.సం. 2014–15 & ఆ.సం.2015–16 నకు ట్రూ ఆప్.

ఉదయ్ పథకములో పాలు పంచుకొనుట

ట్రూ ఆప్ అంశాలపై అభ్యర్థనలు ..

కమీషన్ యొక్క దృక్పథము

**అధ్యాయము 6 : ప్రస్తుతం ఉన్న చార్జీలు & ఆదాయ లోటు తేడా..**

**ఉపోద్ఘాతము–పరిచయము..**

ప్రస్తుతము ఉన్న చార్జీలను అనుసరించి విద్యుత్ అమ్మకం ద్వారా వచ్చు ఆదాయం

విద్యుత్ ఛార్జీలు కాకుండా ఇతరత్రా వచ్చు ఆదాయము.

కావలసిన ఆదాయము మొత్తము& ఎ.ఆర్.ఆర్ ఆదాయ లోటు ప్రస్తుత ఛార్జీలను అనుసరించి.

**అధ్యాయము 7 : ఛార్జీల రూపకల్పన, రిటైల్ సరఫరా ఛార్జీలు & ఇతర వ్యయాలు**

ఛార్జీల నిర్మాణము & రూపకల్పన.

ఛార్జీల సంబంధించిన షెడ్యూల్..

రిటైల్ సరఫరా ఛార్జీల షెడ్యూల్ కొరకు అవసరమైన సబ్సిడీ.

ఛార్జీల రికవరీ షెడ్యూలు యొక్క మొత్తము వ్యయము

**అధ్యాయము 8 : రిటైల్ సరఫరా ఛార్జీల షెడ్యూల్ ఆ.సం. 2016-17.**

రిటైల్ సరఫరా ఛార్జీల షెడ్యూల్ .

**అధ్యాయము 9 : షరతులు - నిబంధనలు.**

ఎల్.టి ఛార్జీలు

ఎల్.టి.సరఫరా యొక్క షరత్తులు-నిబంధనలు

ఎల్.టి. ఛార్జీల యొక్క తరగతి వారీ నిర్దుష్ట నిబంధనలు

ఎల్.టి.లో ఇతర ఛార్జీలు..

హెచ్.టి.ఛార్జీలు

హెచ్.టి.సరఫరా సంబంధించిన షరత్తులు-నిబంధనలు.

హెచ్.టి.ఛార్జీల యొక్క తరగతి వారి నిర్దుష్ట నిబంధనలు.

హెచ్.టిలో ఇతర ఛార్జీలు.

అనుబంధము-ఎ..

**షరతులు మరియు నిబంధనలు......**

**అనుబంధము - బి**

ఆదేశాలు

ఎ.క్రితం ఆదేశాలు

బి. క్రొత్త ఆదేశాలు

అనుబంధము-సి

అనుబంధము-డి

అనుబంధము-ఇ

అనుబంధము-ఎఫ్

అనుబంధము-జి

అనుబంధము-హెచ్

అనుబంధము-ఐ

అనుబంధము-జె

అనుబంధము-కె

అనుబంధము-ఎల్

అనుబంధము-యం

అనుబంధము-యన్

అనుబంధము-ఒ

## పట్టికల జాబితా


పట్టిక 1 : లైసెన్స్ దారులు ప్రతిపాదించిన తరగతి వారి అమ్మకాలు ‘ఆ.సం. 2016-17

పట్టిక 2 : ఎల్.టి.1 కమీషన్ ధ్రువీకరించిన గృహఅమ్మకాలు ఆ.సం. 2016-17

పట్టిక 3 : ఎల్.టి.2 కమీషన్ ధ్రువీకరించిన గృహేతర అమ్మకాలు ఆ.సం. 2016-17

పట్టిక 4 : హెచ్.టి 1 కమీషన్ ధ్రువీకరించిన పారిశ్రామిక అమ్మకాలు ఆ.సం. 2016-17

పట్టిక 5 : హెచ్.టి 3 విమానాశ్రయాలు, బస్‌స్టేషన్స్&రైల్వే స్టేషన్స్ అమ్మకాలు కమీషన్ ధ్రువీకరించినవి ఆ.సం. 2016-17

పట్టిక 6 : హెచ్.టి. 4 ప్రభుత్వ ఎత్తిపోతల పథకాలు&వ్యవసాయం అమ్మకాలు కమీషన్ ధ్రువీకరించినవి ఆ.సం. 2016-17

పట్టిక 7 : హెచ్.టి.5 కమీషన్ ధ్రువీకరించిన రైల్వే ట్రాక్షన్ అమ్మకాలు ఆ.సం. 2016-17

పట్టిక 8 : ఎల్.టి.వి. వ్యవసాయ అమ్మకాలు కమీషన్ ధ్రువీకరించినవి ఎఫ్.వై 2016-17

పట్టిక 9 : కమీషన్ ధ్రువీకరించిన అమ్మకాల ప్రతిపాదనలు ఎఫ్.వై 2016-17

పట్టిక 10 : లైసెన్సీల ప్రకారం వోల్టేజీ వారే నష్టాలు 2016 -17

పట్టిక 11 : టి.యస్.యస్.పి.డి.సి.ఎల్. 2016-17 కు కావలసిన విద్యుత్ కమీషన్ ధ్రువీకరించినది

పట్టిక 12 : టి.యస్.యన్.పి.డి.సి.ఎల్. 2016-17 విద్యుత్ ఆ.సం.

పట్టిక 13 : అమ్మకాలు&అవసరమైన విద్యుత్ ఆ.సం. 2016-17

పట్టిక 14 : తెలంగాణ&ఆంధ్రప్రదేశ్ జిన్‌కో స్టేషన్లలో తెలంగాణ రాష్ట్రవాటా ఎఫ్.వై. 2016-17

పట్టిక 15 : తెలంగాణ&ఎపి.జెన్‌కో స్టేషన్స్ నుండి విద్యుత్ లభ్యత ఎఫ్.వై 2016-17

పట్టిక 16 : తెలంగాణ జెన్‌కో జలవిద్యుత్ కేంద్రాలనుండి విద్యత్ లభ్యత ఎఫ్.వై 2016-17

పట్టిక 17 : కేంద్ర విద్యుత్ ఉత్పాదక కేంద్రాలలో తెలంగాణ వాటా ఎఫ్.వై. 2016-17

పట్టిక 18 : కమీషన్ ధ్రువీకరించిన ప్రకారం పి.ఎల్.ఎఫ్ సారాంశము ఎఫ్.వై 2016-17

పట్టిక 19 : కేంద్ర విద్యుత్ ఉత్పాదక కేంద్రాల ద్వారా విద్యుత్ లభ్యత ఎఫ్.వై 2016-17

పట్టిక 20 : గ్యాస్ ఆధార ఐ.పి.పి స్టేషన్‌లలో తెలంగాణ వాటా ఎఫ్.వై 2016-17

పట్టిక 21 : ఇ-బిడ్ ఆర్.ఎల్.ఎన్.జి. స్కీంక్రింద తెలంగాణ వాటా ఎఫ్.వై 2016-17

పట్టిక 22 : గ్యాస్ ఆధార ఐ.పిపి ల నుండి విద్యుత్ లభ్యత ఎఫ్.వై 2016-17

పట్టిక 23 : ఎపిజిపిసియల్ ప్రాజెక్ట్‌లో తెలంగాణ వాటా ఎఫ్.వై 2016-17

పట్టిక 24 : ఎపిజిపిసియల్ ప్రాజెక్ట్స్ నుండి విద్యుత్ లభ్యత ఎఫ్.వై 2016-17

పట్టిక 25 : ఎన్.సి.ఇ నుండి విద్యుత్ లభ్యత ఎఫ్.వై 2016-17

పట్టిక 26 : దీర్ఘకాల&మధ్యకాల ప్రాజెక్ట్స్ నుండి విద్యుత్ లభ్యత ఎఫ్.వై 2016-17

పట్టిక 27 : అన్ని వనరుల ద్వారా విద్యుత్ లభ్యత (మార్కెట్ కొనుగోళ్ళు కాక) ఎఫ్.వై 2016-17

పట్టిక 28 : తెలంగాణ&ఎపిజెన్కో ల స్థిర వ్యయము ఎఫ్.వై 2016-17

పట్టిక 29 : తెలంగాణ&ఎపిజెన్కో ల చర ఛార్జీలు ఎఫ్.వై 2016-17

పట్టిక 30 : కేంద్ర ఉత్పాదక స్టేషన్ల స్థిర వ్యయ తులనాత్మక సారాంశము (ఐయన్ఆర్)

పట్టిక 31 : సిజియస్. స్టేషన్ల స్థిర వ్యయము ఎఫ్.వై 2016-17 (ఐయన్ఆర్ క్రాస్)

పట్టిక 32 : సిజియస్ స్టేషన్ల చర వ్యయము ఎఫ్.వై 2016-17 (ఐయన్ఆర్/ కె..)

పట్టిక 33 : యన్.సి.ఇ వనరుల యూనిట్ వ్యయ మొత్తం ఎఫ్.వై 2016-17

పట్టిక 34 : డి - డి విద్యుత్ మరియు వ్యయ బదలి

పట్టిక 35 : అన్ని వనరుల నుండి మొత్తం విద్యుత్ లభ్యత 2016-17

పట్టిక 36 : రెండు డిస్కమ్స్ లకు ధ్రువీకరించిన మొత్తం విద్యుత్ కొనుగోలు ఖర్చు

పట్టిక 37 టియస్.యస్.పి.డి.సి.ఎల్ కొరకు ధ్రువీకరించిన మొత్తం విద్యుత్ కొనుగోలి వ్యయం 2016-17

పట్టిక 38 : ఆ.సం. 2016-17 టి.యస్.యన్.పి.డి.సి.ఎల్ కొరకు ధ్రువీకరించిన మొత్తము విద్యుత్ కొనుగోలు వ్యయము

పట్టిక 39 : ప్రొజెక్షన్స్ ట్రాన్స్‌మిషన్ వ్యయము ఆ.సం. 2016-17 (రూ॥ కోట్లలో)

పట్టిక 40 : యస్.ఎల్.డి.సి ఛార్జీలు ఆ.సం. 2016-17 (రూ॥కోట్లలో)

పట్టిక 41 : ప్రొజెక్షన్స్ పంపిణీ వ్యయము ఆ.సం. 2016-17 (రూ॥ కోట్లు)

పట్టిక 42 : పి.జిసిఐఎల్ ఛార్జీలు ఆ.సం. 2016-17 (రూ॥కోట్లు)

పట్టిక 43 : యుఎల్డిసి ఛార్జీలు ఆ.సం. 2016-17 (రూ॥కోట్లు)

పట్టిక 44 : వినియోగదారు సెక్యురిటి డిపాజిట్లపై వడ్డీ ఆ.సం. 2016-17 (రూ॥ కోట్లు)

పట్టిక 45 : ప్రొజెక్షన్స్ సరఫరా పరిమితి ఆ.సం. 2016-17 (రూ॥కోట్లు)

పట్టిక 46 : కావలసిన ఆదాయ మొత్తము ఎ.ఆర్.ఆర్ ఆ.సం.2016-17 (రూ॥కోట్లు)

పట్టిక 47 : ట్రూఅప్ క్లయిమ్స్ 2014-15 & 2015-16 (రూ॥కోట్లు)

పట్టిక 48 : ఆ.సం.2016-17 కు గాను లైసెన్సీలు నివేదించినవి మరియు కమీషన్ ధ్రువీకరించిన ప్రస్తుతము ఛార్జీలను బట్టి ఆదాయము (రూ॥ కోట్లు)

పట్టిక 49 : ఛార్జీల ద్వారా కాకుండా ఆదాయము ఆ.సం. 2016–17 (రూ॥ కోట్లు)

పట్టిక 50 : లైసెన్సీలు ప్రతిపాదించినవి మరియు కమీషన్ ధ్రువీకరించిన ప్రస్తుత ఛార్జీల ప్రకారము ఆదాయ వ్యత్యాసము ఆ.సం.2016–17

పట్టిక 51 : ఎల్.టి. 1 కమీషన్ ధ్రువీకరించిన సవరించిన స్లాబ్ ఆ.సం. 2016–17

పట్టిక 52 : ఎల్.టి. 2 కమీషన్ ధ్రువీకరించిన సవరించిన స్లాబ్ ఆ.సం. 2016–17

పట్టిక 53 : ఎల్.టి.3 కమీషన్ ధ్రువీకరించిన సవరించిన స్లాబ్స్ ఆ.సం. 2016–17

పట్టిక 54 : ఎల్.టి 2 కమీషన్ ధ్రువీకరించిన ఉపస్లాబ్ పరిచయము 2016–17

పట్టిక 55 : ఎల్.టి. 3 కమీషన్ ధ్రువీకరించిన ఉపస్లాబ్ జత చేసినవి 2016–17

పట్టిక 56 : ఎల్.టి–వి కమీషన్ ధ్రువీకరించిన ఉపస్లాబ్ మార్పులు 2016–17

పట్టిక 57 : హెచ్.టి 1 (ఎ) కమీషన్ వెలువరించిన సబ్ – స్లాబ్ పరిచయము 2016–17

పట్టిక 58 హెచ్.టి వి(బి) కమీషన్ వెలువరించిన సబ్‌స్లాబ్ పరిషయము 2016–17

పట్టిక 59 : ప్రస్తుతం ఉన్న మరియు లైసెన్సీలు ప్రతిపాదించిన విద్యుత్ రిటైల్ సరఫరా ఛార్జీలు

పట్టిక 60 : ఛార్జీల సందర్భ షెడ్యూల్ ఆ.సం. 2016–17

పట్టిక 61 : లైసెన్సీలు ప్రతిపాదించిన మరియు కమీషన్ ధ్రువీకరించిన ప్రతిపాదించిన విద్యుత్ ఛార్జీల రీత్యా ఆదాయము ఆ.సం. 2016–17 (రూ॥కోట్లు)

పట్టిక 62 : ఛార్జీల సందర్భము వద్ద ఆదాయ తేడా ఆ.సం. 2016–17

పట్టిక 63 : 2016–17 ఆ.సం.కు రిటైల్ సరఫరా ఛార్జీల షెడ్యూల్ అమలు చేయుటకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వమ అనుమతించిన సబ్సిడీ

పట్టిక 64 : రిటైల్ ధరలకు ప్రకారము ఆదాయ తేడా ఆ.సం. 2016–17

పట్టిక 65 : మొత్తము వ్యయ రికవరి ఛార్జీల షెడ్యూల్ ఎఫ్.వై 2016–17

పట్టిక 66 : ఆ.సం. 2016–17కు రిటైల్ సరఫరా విద్యుత్ ఛార్జీల షెడ్యూల్ అమలు చేయుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన సబ్సిడీ

పట్టిక 67 : రిటైల్ సరఫరా ఛార్జీల షెడ్యూల్ ఆ.సం. 2016–17

## తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి హైదరాబాద్

**ప్రస్తుతము**

**శ్రీ ఇస్మాయిల్ అలీఖాన్, ఛైర్మన్**

**శ్రీ హెచ్.శ్రీనివాసులు, సభ్యులు**

**శ్రీ ఎల్. మనోహర్ రెడ్డి, సభ్యులు**

**తేది : 23-06-2016**

**ఒ.పి.నెం. 06/2016**

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ కం.(లి) (టి.యస్.యస్.పి.డి.సి.ఎల్)

**ఒ.పి.నెం. 07/2016**

ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ కం.(లి). టి.యస్.యన్.పి.డి.సి.ఎల్.

**.......అభ్యర్థులు**

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ కం,(లి) (TSSPDCL) మరియు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ కం.(లి) (TSSPDCL) ఆర్థిక సంవత్సరం 2016-17 యొక్క అవసరమైన ఆదాయ మొత్తం (ARR) మరియు రిటైల్ సరఫరా వ్యాపార ప్రతిపాదనల పిటీషన్లను విద్యుత్ చట్టము, 2003, సెక్షన్ 64 అనుసరించి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (TSERC లేదా కమీషన్) ధ్రువీకరణ కొరకు తేది : 8-3-2016 నాడు వారి ముందు సమర్పించిరి. కమీషన్ వారి పిటీషన్లను స్వీకరించి వరుసగా ఒ.పి సంఖ్యలు 6/2016 మరియు 07/2016ను కేటాయించినది. కమీషన్ ప్రజాభిప్రాయ సేకరణ కొరకై 6-4-2016 మరియు 7-4-2016 తేదీలలో హైద్రాబాద్ లో ( TSSPDCL) మరియు 9-4-2016 నాడు కరీంనగర్‌లో ( TSNPDCL) ప్రజలతో సమావేశాలు నిర్వహించినది కమీషన్ విద్యుత్ చట్టము, 2003 & ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి Regulation No. 4/2005 ప్రకారము తనకు ఉన్నఅధికారాన్ని అనుసరించి రెండు సంస్థల పిటీషన్లను పరిశీలించి, ప్రజల అభిప్రాయాలను సూచనలను అభ్యంతరాలను లైసెన్సీల ప్రతి స్పందనలను మరియు ఇతర సంబంధిత అంశాలను అన్నింటిని పరిశీలించి ఈ క్రింది సాధారణ ఉత్తర్వును విడుదల చేయడమైనది.

## అధ్యాయము-1 ఉపోద్ఘాతము

**1.1 :** సెషన్ 82 (1) విద్యుత్ చట్టము, 2003 ఈ కమీషన్ స్థాపించబడి సెక్షన్ 86 మరియు 62 (1) చట్టమునను సరించి ఈ విషయాలలో నిర్ణయాధికారం కలిగి ఉన్నది (1) ఉత్పాదక కంపనీ నుండి పంపిణీ లైసెన్సీకి విద్యుత్ సరఫరా ఛార్జీ (2) విద్యుత్ ట్రాన్స్‌మిషన్ ఛార్కీ (3) విద్యుత్ త్రిప్పుట (Wheeling) ఛార్జీ(4) విద్యుత్ రిటైల్ అమ్మకము (తెలంగాణ రాష్ట్రంలో ఐనా) ఛార్జీ

**1.2 :** ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి.ఒ.యం.యస్. నెం.3, తేది 26-7-2014 ప్రకారం కమీషన్‌ను స్థాపించినది జి.ఒ.యం.యస్.నెం.13 తేది 22-10-2014 ప్రకారమ కమీషన్ చైర్మన్ మరియు సభ్యులను నియమించుట జరిగినది. కమీషన్ 3-11-2014 నుండి పనిచేయుట ఆరంభించి తన మొదటి రెగ్యులేషన్ నెం.1/2014 ను విడుదల చేసినది. క్లాజ్ 2 రెగ్యులేషన్ క్రింది విధంగా తెలియచేస్తున్నది.

> *“ అన్ని నిబంధనలు, నిర్ణయాలు, సూచనలు లేదా ఉత్తర్వులు, అన్ని లైసెన్సీలు మరియు ఆచరణీయ సూచనలు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల నియంత్రణ మండలి) జారీ చేసినవి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఏర్పాటైన తేది నుండి యథాతథమగా వర్తించును అవి తెలంగాణ రాష్ట్రవిద్యుత్ వాడా దారులకు కమీషన్‌కు కూడ వర్తించును. కమీషన్ వాటిని మార్పు చేయనంత వరకు సవరిమచనందత వరకు అమలులో ఉండునని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన G.O.MS.No. 3 ఎనర్జీ (బడ్జెట్) శాఖ, తేది 26-7-2014 తెలియ చేయుచున్నది.*

**1.3 :** పై నిబంధన ప్రకారము APERC రూపొందించిన అన్ని నిబంధనలు తెలంగాణ రాష్ట్రానికి వర్తించును. రెండు పంపిణీ సంస్థలు (లైసెన్సీలు లేదా Discoms అని పిలుస్తారు.(1) ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ కం.(లి)(TSNPDCL or NPDCL) మరియు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ కం.(లి) (TSSPDCL or SPDCL) ఆ.సం.2016-17 యొక్క కావలసిన ఆదాయ మొత్తం (ARR)మరియు రిటైల్ సరఫరా వ్యాపార ఛార్జీల తమ పిటీషన్లను 8-3-2016 నాడు కమీషన్‌కు సమర్పించునారు.

**1.4 :** సెక్షన్ 86 చట్టము, 2003 మరియు APERC ప్రకారము సంక్రమించిన అధికారాలతో రాష్ట్ర సలహా సంఘ అభిప్రాయాలను, ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాల సూచనలను, అభ్యంతరాలను పరిశీలించి కమీషన్ కావలసిన ఆదాయ మొత్తమ (ARR)మరియు తెలంగాణలో రిటైల్ సరఫరా వ్యాపార ఛార్జీలను నిర్ణయించి ఉత్తర్వును జారీ చేసినది.

**1.5 :** పైన పేర్కొనిన చట్టము మరియు నిబంధనల ప్రకారము కమీషన్ మొదటి రిటైల్ సరఫరా ఛార్జీల ఉత్తర్వును (తెలంగాణ రాష్ట్రానికి) 27-3-2015 న జారీ చేసినది. దానితో పాటు కమీషన్, బహుళ వార్షిక ఛార్జీల ఆర్డర్ మూడవ నియంత్రణ సమయము కొరకై జారీ చేసినది.

**ధరల సమర్పణ (టారీఫ్ ఫైలింగ్)**

**1.6 :** ధరల సమర్పణకు సంబంధించిన నియమ నిబంధనలను కమీషన్ రూపొందించినది.

**1.7 :** లైసెన్సీలు కావలసిన ఆదాయ మొత్తము & రిటైల్ సరఫరా ధరల ప్రతిపాదనలు మొత్తం నియంత్రణ సమయానికి సంబంధించినవి, పిటీషన్లను సమర్పించవలెను. ఆర్థిక సం. 2015-16 కు గాను విద్యుత్ లభ్యత, మొత్తం నియమత్రణ కాలానికి సంబంధించిన అంచనా వేసిన విద్యుత్ కొనుగోలు వ్యయము మరియు ధరల అనిశ్చిత స్థితి అనుసరించి కావలసిన ఆదాయ మొత్తం (ARR) రిటైల్

సరఫరా ధరల ప్రతిపాదనల పిటీషన్ల సమర్పణకు లైసెన్సీలు కమీషన్ నుండి అనుమతి పొందవలసి ఉంటుంది. ఆ అనుమతిని కమీషన్ లైసెన్సీలకు లేఖ సం. TSERC/DD(T-Engg) T-01 of 2015/D.No. 751/15 తేది 28-11-2015 ద్వారా ఇచ్చినది.

**1.8 :** నిబంధన 4, 2005 ప్రకారము లైసెన్సీ తన ధరల అభ్యర్థనను ప్రతి సం. 30 నవంబర్‌కు ముందే సమర్పించవలెను. ఐతేనే కమీషన్ 120 రోజులలో ధరల ఉత్తర్వును జారి చేయకలుగును. 1 ఏప్రిల్ నుండి ఆర్థిక సం॥ ఆరంభం అవుతుంది. కనుక ఇది తప్పని సరి. దీని కొరకై ఆ.సం. 2016-17 యొక్క సమగ్ర ఆదాయ అవసరము (ARR) మరియు ధరలు ప్రతిపాదన పిటీషన్లను లైసెన్సీలు 30-11-2016లోగా సమర్పించాలని కమీషన్ సూచించినది. ఏది ఏమైనా లైసెన్సీలు 30-11-2016 వరకు తమ పిటీషన్లను కమీషన్‌కు సమర్పించలేదు.

**1.9 :** లైసెన్సీలు తమ పిటీషన్ల సమర్పణకు గడువును పెంచమని కోరినారు. దానికి కారణాలను ఈ విధంగా పేర్కొన్నారు. ఎత్తిపోత పథకాల విశ్లేషణ మరియు రాష్ట్రప్రభుత్వ విధాన నిర్ణయాల వాయిదా (9) పగటి పూట రైతులకు 9 గంటల నిరంతర విద్యుత్ సరఫరా (బి) ఉదయ్ స్కీంక్రింద అప్పులు తిసికొనే విషయము. లైసెన్సీల ప్రకారము పై విషయాలకు సంబంధించిన నిర్ణయాలు వారి ఆర్థిక మరియు కావలసిన ఆదాయము పై ప్రభావము కలిగియున్నది.

**1.10 :** గడువు పెంచమని కోరుతూ లైసెన్సీలు ఉమ్మడిగా . S.R. Nos 60 & 61 2015 సర్వే నెం. 4,7,9,10 & 12, 2016 ద్వారా అభ్యర్తించినారు కమీషన్ మరియు 5-2-2016 వరకు గడువును ఇచ్చింది 8-3-2016 నాడు లైసెన్సీలు తమ పిటిషన్ కమీషన్‌కు సమర్పించినారు. లైసెన్సీలు నివేదించిన ఆలస్యానికి గల కారణాలను కమీషన్ జాగ్రత్తగా పరిశీలించి అందులో లైసెన్సీల తప్పులేదని పేర్కొన్నది. పిటీషన్ అనుమతి

**1.11 :** ఆ.సం. 2016-17 కావలసిన ఆదాయ మొత్తం (ARR) మరియు రిటైల్ సరఫరా ధరల పిటీషన్లను లైసెన్సీలు సమర్పించగా TSERC నిబంధనల ప్రకారము నిబంధన 1,2014 ను అనుసరించి కమీషన్ పరిశీలించి క్రింది ఒ.పి. నంబర్లను కేటాయించినది.

O.P.No.. 6/2016 O.P.No. 7/2016.

**1.12** కమీషన్ లైసెన్సీలను పిటీషన్లపై ప్రజల అభ్యంతరాలను సూచించుట కొరకు ఒక పత్రికా ప్రకటన జారీ చేయమని సూచించినది.

**1.13 : దత్తాంశ తేడా (Data Gap.) మరియు లైసెన్సీల ప్రతి స్పందన**

కమీషన్ లైసెన్సీలు సమర్పించిన ARR మరియు ధరల ప్రతిపాదనల పిటీషన్లను పరిశీలించి కొన్ని దత్తాంశ తేడా (Data Gap)/అదనపు సమాచార ఆవశ్యకతను గుర్తించినది. దీనిని అనుసరించి కమీషన్ క్రింది అదనపు సమాచారాన్ని / స్పష్టతను లైసెన్సీల నుండి కోరినది. కావలసిన ఆదాయ మొత్తము (ARR)మరియు ఛార్జీలకు సంబంధించిన అన్ని సంపూర్ణ పత్రాలు సూత్రలు, అనుబంధాలతో సహా

ఆచరణీత తరహాలో సమర్పించాలి.

◆తరగతి వారి సరఫరా వ్యయానికి సంబంధించిన అన్ని సంపూర్ణ పత్రాలు సూత్రాలు, అనుబంధాలతో సహా ఆచరణీయ తరహాలో సమర్పించాలి.

◆ఆ.సం.2014-2015 యొక్క ఆడేట్ చేయబడిన ఖాతాలు కాగ్ (CAG) యొక్క అనుబంధ ఆడిట్ నివేదికతో సహా సమర్పించాలి. నంబర్లలో తేడాకు సంబంధించిన న్యాయమగు తగు నిర్ణయము నంబర్ల సమన్వయముతో సహా సమర్పించాలి

◆నవంబర్ 2015 నుండి ఫిబ్రవరి 2016 వరకు వాస్తవ నెలవారీ వినియోగదారుల తరగతుల వారీగా అమ్మకాలు.

◆ఆ.సం. 2015-16 యొక్క ప్రతి ఉత్పాదక వనరు నుండి యదార్థ విద్యుత్ కొనుగోలు (MU) అనుబంధ విద్యుత్ కొనుగోలు వ్యయముతో సహా స్థిర వ్యయ, చర వ్యయ, ప్రోత్సాహకాల వివరాలతో సమర్పించాలి.

◆ ఆ.సం. 2016-17లో విద్యుత్ ప్రొక్యూర్‌మెంట్ కొరకు ప్రతిపాదించిన నూతన ప్రాజెక్ట్‌ల ప్రస్తుత స్థితి PPAS స్థితి వివిధ IPPS తో అన్ని క్రొత్త సామర్థ్య చేర్పుల జాబితా ఆ.సం.2017లోనివి అంచనా వేసిన వ్యాపార నిర్వహణ తేదితో సహా.

◆ ఆ.సం. 2015-16 కు సంబంధించి స్వంత ఉత్పాదక కేంద్రాల వాస్తవ విద్యుత్ కొనుగోలు బిల్స్ మరియు FCA క్లెయిం బిల్స్.

**1.14 :** కమీషన్ కోరిన సమాచారాన్ని చాలా వరకు లైసెన్సీలు సమర్పించినారు ఆ.సం. 2016-17 కావలసిన ఆదాయము మొత్తం

**విశ్లేషణకు రాష్ట్ర సలహా సంఘ సమావేశము** (SAC)

**1.15 :** ఛార్జీల నిర్ణయ ప్రక్రియలో భాగంగా రాష్ట్ర సలహా సంఘ సమావేశము ఒకటి లైసెన్సీల కావలసిన ఆదాయ మొత్తం(ARR) మరియు ఛార్జీల ప్రతిపాదనలపై తమ అభిప్రాయాలు తెలియ చేయుటకు 17-3-2016 నాడు ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర సలహా సంఘ సభ్యులు చేసిన సలహాలను కూడ కమీషన్ ఛార్జీల ఉత్తర్వును రూపొందించుటకు పరిగణలోనికి తీసి కొన్నది.

**వాటాదారుల సంప్రదింపుల విధాన సమీక్ష**

**1.16 :** కమీషన్ నిర్దేశించిన విధంగా లైసెన్సీలు ఒక పత్రికా ప్రకటనను రెండు ఇంగ్లీషు వార్తాపత్రికలలో (ఇంగ్లీష్‌లో), రెండు తెలుగు వార్తాపత్రికలలో (తెలుగులో) మరియు రెండు ఉర్దూ వార్తాపత్రికలలో (ఉర్దూలో) 10-3-2016 నాడు ప్రచురించినారు. లైసెన్సీలు వారి ఆ.సం. 2016-17కు సంబంధించిన అవసరమైన ఆదాయ మొత్తం మరియు రిటైల్ సరఫరా వ్యాపార ఛార్జీల ప్రతిపాదనలను కమీషన్ ముందు సమర్పించారన్న విషయము సాధారన ప్రజలకు తెలియచేయుట ఈ పత్రికా ప్రకటన యొక్క లక్ష్యము

**1.17** లైసెన్సీల ప్రతిపాదనలు సహాయ సమాచారముతో సహా ప్రజలందరికి అందుబాటులో ఉండేలాగా ఛీఫ్ జనరల్ మేనేజర్ మరియు సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయాలలో పెట్టినారు. ఇంకను పై సమాచారమంతయు కమీషన్ & లైసెన్సీల వెబ్‌సైట్‌లలో పెట్టడము జరిగింది.

**1.18** పత్రికా ప్రకటనలో (అనుబంధం) ఈ విధంగా పేర్కొనడం జరిగింది. సమగ్ర ఆదాయ అవసరము (ARR)& ధరల ప్రతిపాదనలపై అభ్యంతరాలు/ సూచనలను 30-3-2016 వరకు లైసెన్సీలకు పంపాలి.దాని ఒక ప్రతి కమీషన్ కొరకై ఉండాలి.

**1.19** పత్రికా ప్రకటన కారణంగా అధిక సంఖ్యలో అభ్యంతరాలు / సూచనలు (అనుబంధం సి) వ్రాత పూర్వకంగా, మౌఖికంగాను ప్రజా సమావేశాలలో కమీషన్ తీసికొన్నది.

**1.20** కమీషన్ లైసెన్సీలను ఈ విధంగా ఆదేశించింది. 5-4-2016 వరకు అందిన అన్ని వ్రాతపూర్వక అభ్యంతరాలన్నింటికి సమాధానము ఇవ్వవలసిన ఉంటుంది. అభ్యంరతంలేవనెత్తిన ప్రతివారికి తగు సమాధానము పంపాలి. దాని ప్రతి ఒకటి ప్రజా సమావేశ తేది కంటె ముందు లైసెన్సీ కమీషన్‌కు కూడా సమర్పించాలి.

**1.21.** ప్రతి లైసెన్సీ ప్రాంతంలో ఒక చోట కమీషన్ ప్రజావాణి సమావేశాలను ఏర్పాటు చేసింది. అట్టి ప్రజాసమావేశాలు హైద్రాబాద్‌లో 6 మరియు 7 ఏప్రిల్, 2016 నాడు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ కం.(లి) (TSSPDCL) పిటిషన్‌పై మరియు కరీంనగర్‌లో 9 ఏప్రిల్ 2016 నాడు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ కం.(లి) (TSNPDCL) పిటిషన్ పైనా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశాలలో లైసెన్సీలు తమ ప్రతిపాదనలను ప్రదర్శించుట జరిగింది. ప్రత్యక్షంగా అభ్యంతరాలు కమీషన్ వినడం జరిగింది. ఆమోదు చేసుకొన్న వారి నుండి మాత్రమే కాక ప్రజా సమావేశాల స్థలము వద్దకు వచ్చిన వ్యక్తుల / సంస్థల అభ్యంతరాలు / సూచనలను కూడ కమీషన్ పరిగణనలోనికి తీసి కొన్నది చివరగా కమీషన్ నిర్దేశించినందున లైసెన్సీలు అభ్యంతాలకు తమ సమాధానానిన్న ప్రజా సమావేశాలలోవివరించినారు. తక్షణం సమాధానమ ఇవ్వలేని అభ్యంతర దారుల సమస్యలకు వ్రాత పుర్వకమగా తగు సమాధానాలు ఇవ్వాలని కమీషన్ లైసెన్సీలను ఆదేశించింది.

**1.22** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ప్రభుత్వ కార్యదర్శి, ఎనర్జీశాఖ గారు ఈ విధంగా ప్రకటించినారు. సెషన్ 65 విద్యుత్ చట్టము 2003 లో పేర్కొనిన విధంగా ప్రభుత్వమ తప్పకుండా విద్యుత్ శాఖకు ఆర్ధిక సహాయాన్ని, సబ్సిడీ సదుపాయాన్ని ఇస్తుందని 7-4-2016 నాడు ప్రకటించినారు. అంతేకాక తెలంగాణ రాష్ట్ర ప్రభ్వుతం ఉదయ్ స్కీంలో చేరుతుందని 30 సెప్టెంబర్ 2015 తేదిన DISCOMS యొక్క మొత్తం అప్పులలో 75% తాను తీసుకుంటుందని ప్రకటించారు.

**1.23.** లైసెన్సీల పిటిషన్లపై వచ్చిన ప్రజాప్రతిస్పందనను కమీషన్ భద్రపరచి ఎంతో విలువను ఇచ్చింది. కాని అంత మంది అభ్యంతరాలను అన్నింటిని ఈ ఉత్తర్వు నిర్దుష్టంగా ప్రతిబింబించక పోవచ్చును కాని వాటి సారాంశాన్ని తీసికొనుటకు కమీషన్ అన్ని ప్రయత్నాలు చేసింది కమీషన్ తగు విధంగా స్పందించే ప్రయత్నం చేసింది.

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారము (Gots)**

**1.24**. కమీషన్ ప్రభుత్వానికి ఈ విధంగా సమాచారాన్ని పంపినది. కమీషన్ లైసెన్సీల పిటిషన్లను పరిశీలించి రెండు డిస్కంలకు ఆ.సం.2016-17కు కావలసిన ఆదాయం రెండింటికి కలిపి INR 26, 825.41కోట్లు అని నిర్ణయించినది. రెండు డిస్కంల ఆదాయ వ్యత్యాసం INR 4,598.45 కోట్లు అని తేల్చింది.

**1.25.** ప్రభుత్వానికి పంపిణీ లేఖలలో కమీషన్ మొత్తం ఖర్చులను తిరిగి పొందే ఛార్జీల షెడ్యూల్ (FCRTS) ఆ.సం. 2016-17ను పెట్టింది. సెషన్ 65 విద్యుత్ చట్టము, 2003 ప్రకారము ఏ విధమైన బహిర్గత సబ్సిడీ లేనప్పుడు లైసెన్సీ ఛార్జీని కలిగియుండవచ్చును. తిరిగి పొందుటకు గాను కమీషన్ కావలసిన ఆదాయమొత్తాన్ని (ARR) నిర్ణయించినది. క్రింది విషయాలను పరిగణలోనికి తీసికొని కమీషన్ ఆ.సం. 2016-17కు సంబంధించిన రిటైల్ సరఫరా ఛార్జీల షెడ్యూల్ (RSTS )ను తయారు చేసినది.

(ఎ) ఒకవేళ రిటైల్ సరఫరా ఛార్జీల షెడ్యూల్ (RSTS) అమలు చేసినచో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 65 విద్యుత్ చట్టము, 2003, ప్రకారము ఆ.సం.2016-17 కు గాను రూ॥4598.45 కోట్లు పరిహార మొత్తాన్ని లైసెన్సీలకు ఇవ్వవలెను.

(బి) తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం RSTS లో ఏ వినియోగదారుల తరగతి వారికైనా ఛార్జీలను ఇంకా తగ్గించాలని తలచినచో అదనపు సబ్సిడీ భారాన్ని ప్రభుత్వమే భరించాలి. లైసెన్సీల పిటీషన్లలో కోళ్ళ ఫారాల ఛార్జిని పారిశ్రామిక విభాగం క్రింద సబ్సిడీ తరగతిగా పరిగణించారు.

**1.26.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ॥4470.10 కోట్లు కేటాయించినది. ఇది గమనించి కమీషన్ ప్రభుత్వానికి ఇలా తెలియచేసింది.ఒకవేళ ప్రభుత్వం సబ్సిడీ మొత్తాన్ని బడ్జెట్ కేటాయింపులకు లోబడి నిర్ణయించినచో ఆదాయ,ఖర్చు తేడాని వినియోగదారుల నుండి ఛార్జీలను పెంచడం ద్వారా పొందుటకు కమీషన్ నిర్ణయించినది. దీని నుండి వ్యవసాయ వినియోగ దారులను మరియు ఎల్.టి గృహ వినియోగదారుల - 1(ఎ) (1) (50 యూనిట్స్ వరకు) మినహాయించడం జరిగింది. అంటే వారికి సంబంధించి చార్జీలను పెంచదు.

**1.27.** కమీషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక రిమైండర్ లేఖ తేది 17-6-2016 ను పంపింది రిమైండర్ లేఖలో 20-6-2016 లోగా సబ్సిడీ నిర్ణయాన్ని తెలియచేయమని కోరింది.

**1.28.** కమీషన్ లేఖలు తేది 23 ఏప్రిల్, 3 మే 7 మే & 17 జూన్ 2016 వాటికి సమాధానంగా రాష్ట్ర ప్రభుత్వం లేఖ నం.432/బడ్జెట్/2016 తేది 23-06-2016 ద్వా రా ఎనర్జీ శాఖ కార్యదర్శి గారు U/s. 108 విద్యుత్ చట్టము, 2003 ప్రకారము ఆదేశాలు జారీ చేసినారు. ఆ.సం. 2016-17కు గాను రాష్ట్రంలో రెండు డిస్కంలు అన్ని తరగతుల వారీ వినియోగదారులకు ఒకేరకమైన రిటైల్ సరఫరా ఛార్జీల విధానాన్ని అను సరించవలెను. సెక్షన్ 65 విద్యుత్ చట్టము, 2003 అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చవలసిన సబ్సిడీ సమాచారాన్ని తెలియచేయాలి.

**ఛార్జీల ఉత్తర్వు స్వరూపము**

**1.29** ఈ ఉత్తర్వులో పది (10) అధ్యాయాలు ఉన్నవి.

ఎ) అధ్యాయము -1 నేపథ్యము మరియు కమీషన్ చేపట్టిన పాక్షిక - న్యాయ నియంత్రణ పద్ధతి వివరాలు;

బి) అధ్యాయము-2 ప్రజావాణి సమావేశాలు సారాంశము వివిధ వాటాదారుల వ్యాఖ్యలు, లైసెన్సీల సమాధానము మరియు కమీషన్ అభిప్రాయం;

సి) అధ్యాయము-3 ఆ.సం. 2016-17 కు గాను విద్యుత్ అమ్మకాల నిర్ణయ పద్ధతి విశ్లేషణ;

డి) ఆధ్యాయము -4 విద్యుత్ కొనుగోలు ఆవశ్యకత మరియు వివిధ వనరుల నుండి విద్యుత్ లభ్యత అంచనాకు కమీషన్ అవలంబించిన పద్ధతి వివరంగా;

ఇ) అధ్యాయము-5 ఆ.సం. 2016-17కు సంబంధించి సమగ్ర ఆదాయ ఆవశ్యకత (ARR) మరియు సేవా వ్యయము యొక్క విబాగాల వారే విశ్లేషణ;

ఎఫ్) అధ్యాయము-6 ఆ.సం. 2016-17 కు గాను ఆదాయ వనరులలు;

జి) అధ్యాయము-7 రిటైల్ ఛార్జీల రూపకల్పన తయారీకి చేసిన మార్పుల వివరాలు, ఛార్జీల షెడ్యూల్, ప్రభుత్వం అంగీకరించిన సబ్సిడి మరియు అనువర్తించు మొత్తం వ్యయము ఛార్జీల వివరాలు;

హెచ్) అధ్యాయము -8 వినియోగదారులకు వర్తించు ఛార్జీల షెడ్యూల్ మరియు;

ఐ) అధ్యాయము - 9 హెచ్. & ఎల్.టి. వినియోగదారులకు సంబంధించిన ఛార్జీల నిబంధనలు షరత్తులు

**అధ్యాయము 2 : వాటాదారుగా సంప్రదింపులు**

**2.1 దీర్ఘకాలిక వనరుల నేపథ్యం మూలంగా వ్యయము**

డిస్కంలు ఇటువంటి వ్యయాన్ని 2016-17 కు గాను 6926 యం.యు రూ॥ 692.61 కోట్లుగా చూపినారు. అభ్యంతరదారు ఏదీర్ఘకాల వనరులను బ్యాక్ డౌన్ చేయడానికి తలపెట్టినారు. (2016-17 మధ్యన) మరియు దానికి గల కారణాలు వాటి వివరాలను ఇవ్వవలెనని డిస్కంలను నిర్దేశించాలని కమీషన్‌ను ప్రార్థించినాడు. 2015-16 మధ్య కూడా అటువంటి బ్యాంకింగ్ డౌన్ ఉన్నదా ? ఉంటే ఆ వివరాలు, కారణాలు డిస్కంలు వెల్లడించవలెను.

**లైసెన్సీల సమాధానము :**

వాటాదారుల - రాష్ట్ర ప్రభుత్వం, TSGENCO, TS Transco, టి.యస్.డిస్కంల సంయుక్త ప్రయత్నాల ఫలితంగా సరైన ప్రణాళిక & సమయానుకూలంగా తరలింపు సౌకర్యాల అమలు వలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాల వనరుల నుండి కావలసిన విద్యుత్‌ను పెద్ద మొత్తంలో పొందాలని అనుకొంటున్నది. ప్రస్తుత సమ.సౌర విద్యుత్ చేరికలు కూడా ఉన్నాయన్నది పేర్కొనవలసినది. గ్రిడ్

నిర్వహణ దృక్పథము నుండి అభిలాషణీయంగా సరఫరా వనరుల పంపకము డిమాండ్ సమాంతరేకరణను నిర్ణయించగలము.

లైసెన్సీ అత్యున్నత డిమాండును అదనపు విద్యుత్ సేకరణ ద్వారా చేరుకోవచ్చని భావిస్తున్నాడు Off-Peak సమీపంలో విద్యుత్ అవశ్యకత అంతగా ఉండదు. దీని వలన సరఫరా వనరులను బ్యాక్ డౌన్ చేయవచ్చును. మెరిట్‌ను బట్టి 2016-17కు గాను బ్యాంకింగ్ డౌన్ చేయవచ్చును (ఏ వనరుకు ఐతే అత్యధిక ఖర్చు అవుతుందో దానిని)

ఆ.సం. 2015-16 మధ్య కమీషన్‌కు సమర్పించిన నెలవారీ బ్యాంకింగ్‌డౌన్ వివరాలు

**కమీషన్ వైఖరీ :**

వ్యవసాయానికి 9 గంటల నిరంతర విద్యుత్ సరఫరా వలన విద్యుత్ డిమాండ్ శిఖరాగ్ర స్థాయికి చేరగలదన్న లైసెన్సీల అభిప్రాయంతో కమీషన్ ఏకీభవిస్తున్నది. సరఫరా డిమాండ్ అనేది వివిధ కాలాల లోడ్ మార్పులపై ఆధారపడి ఉన్నందున సమాంతర డిమాండ్ రేఖను నిర్వహించుట సాధ్యం కాదు. ఒకవేళ టి.ఒ.డి ఛార్జీలను సమకూర్చడం ద్వారా సమాంతర డిమాండు రేఖను సాధించినా కొన్ని ప్రత్యేక సమయాలలో అత్యధిక డిమాండ్ ఉండి తీరును కొన్ని స్టేషన్లను బ్యాక్ డౌన్ కావలెనని అడుగవచ్చును. సమయాన్ని బట్టి మార్పు చెందుట వలన బ్యాక్ డౌన్ చేయవలసిన మొత్తాన్ని ఖచ్చితంగా కమీషన్ గుర్తించి లేదు కావున కమీషన్ స్టేషన్ల బ్యాక్ డౌన్ కొరకు ఎటువంటి నగదును నిర్ణయించలేదు.

## 2.2 మార్కెటు నుండి ఎక్కువ ఖర్చు కొనుగోళ్ళు మరియు మిగులు విద్యుత్ అమ్మకము

డిస్కంలు 2016-17 మధ్యన 1448 MU విద్యుత్ అమ్మకం ద్వారా రూ.724 కోట్ల ఆదాయం అదనంగా వస్తుందని చెప్పినవి. అదే సమయంలో మార్కెట్ నుండి రూ.272 కోట్ల ఖర్చుతో 521MU కొనుగోలు చేయాలని ప్రతిపాదించినవి ఎప్పుడైతే 6426 యం.యు మొత్తాన్ని బ్యాక్ డౌన్ చేయుటకు, మిగులు విద్యుత్ అమ్మకం సగటు ఖర్చు మార్కెట్ నుండి కొనే విద్యుత్ సగటు ఖర్చు కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు ఎక్కువ ఖర్చుతో విద్యుత్ కొనుగోలు చేయవలసిన అవసరంలేదు.

**లైసెన్సీల సమాధానము :**

ఒక రోజులో గంట గంటకు డిమాండు- సరఫరా మారుతూ ఉంటుంది. కొనుగోలు ఖర్చును కావలసిన మేరకు తగ్గించుకొనుటకు మిగులు విద్యుత్‌ను కొన్ని గంటల వ్యవధిలో అమ్మి డిమాండు అధికంగా ఉన్న సమయాలలో అదనపు విద్యుత్‌ను సేకరించాలని లైసెన్సీలు ప్రతిపాదించినారు. నిరంతర విద్యుత్ సరఫరాకు స్వల్పకాలిక విద్యుత్‌ను సేకరించాలని సేకరణ వ్యయాన్ని తగ్గించుటకు మిగులు విద్యుత్‌లో కొంత భాగాన్ని అమ్మాలని లైసెన్సీలు ప్రతిపాదించినారు.

**కమీషన్ వైఖరీ :**

ఒక రోజులో గంట గంటకు డిమాండ్–సరఫరా మార్పు ఉంటుందన్న లైసెన్సీల అభిప్రాయాన్ని కమీషన్ అంగీకరించింది. డిమాండు యొక్క శిఖరాగ్ర స్థాయిని చేరుకొనుటకు లైసెన్సీ అదనపు విద్యుత్ సేకరించవలసిన అవసరం ఉన్నది. అట్లే మిగులు విద్యుత్‌ను అమ్మవలసిన అవసరం ఉన్నది. లైసెన్సీల ప్రతిపాదనల ఆధారంగా కమీషన్ తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ లభ్యతను మరియు నెలవారీ అమ్మకాలను విశ్లేషించి ధ్రువీకరించినది కొన్ని మాసాలలో మిగులు విద్యుత్ (4337MU) ఉంటుందని కమీషన్ గుర్తించినది. క్రొత్త గ్రిడ్‌లో విద్యుత్ అమ్మకానికి కావలసినంత మార్కెట్ లేనందున దక్షిణ ప్రాంతం(S1 & S2)లో మాత్రమే ఉన్నటువంటి కొనుగోలు ధరలను కమీషన్ పరిశీలించినది. కమీషన్ లైసెన్సీలు అమ్మే మిగులు విద్యుత్ రేటును రూ॥ 4.091 కె.డబ్ల్యూహెచ్ వద్ద నిర్ణయించినది.

స్వల్ప కాల కొనుగోలు ఆర్థిక భారాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. కమీషన్ అనుమతి లేకుండా స్వల్పకాల విద్యుత్ కొనుగొలు అధిక ధరతో చేసినందు వలన ఏర్పడిన అదనపు ఆర్థిక భారాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కమీషన్ సూచించవలెనని శ్రీ యం. వేణుగోపాలరావు కోరినారు.

**లైసెన్సీల సమాధానము :**

లైసెన్సీల నుండి సమాధానము లేదు

**కమీషన్ వైఖరీ :**

అభ్యంతరదారులు లేవనెత్తిన సమస్యలకు లైసెన్సీలు సమాధనము చెప్పవలసి ఉన్నది. అట్లు చేయమని లైసెన్సీల సమాధానము చెప్పవలసి ఉన్నది. అట్లు చేయమని లైసెన్సీలను ఆదేశించడం జరిగింది. నిబంధన1, 2014 ప్రకారము గత సం॥ వాస్తవ విద్యుత్ కొనుగోలు వ్యయము అనుమతించిన వ్యవసాయ తరగతి కంటె ఎక్కువగా అదనపు విద్యుత్ సేకరణను అనుమతించదు. స్వల్పకాల లేదా మధ్యకాల విద్యుత్ కొనుగోలు ధ్రువీకరించిన అమ్మకాలు చేరుకొనుటకు అవసరము. ఒకవేళ ధ్రువీకరించిన వనరుల నుండి విద్యుత్ కొరత ఉంటే, కమీషన్ విద్యుత్ సేకరణ విధానాన్ని పరిశీలిస్తున్నది. అది బిడ్డింగ్ పారదర్శక పద్ధతి U/S63of EA2003

**2.3 చరవ్యయ పెరుగుదల తెలంగాణ & ఆం.ప్ర జెన్‌కో మరియు కేంద్ర ఉత్పాదక స్టేషన్లలో :**

ఆ.సం. 2016–17కు తెలంగాణ & ఆం.ప్ర జెన్‌కో & కేంద్ర ఉత్పాదక స్టేషన్ల చరవ్యయంలో 2015–16 రెండవ అర్థవార్షిక వాస్తవ చరవ్యయం కన్న 2% పెరుగుదల ఉంటుందని డిస్కంలు పేర్కోన్నవి. ఆ.సం. 2016–17 కు గాను 2% చరవ్యయ పెరుగుదల అన్న డిస్కంల ప్రతిపాదనను తిరస్కరించాలని అభ్యంతరదారు కమీషన్ ను కోరాడు. కారణమేమనగా ఆ.సం. 2016–17 బడ్జెట్‌లో బొగ్గు మీద సెన్స్ వమదశాతం నుండి రూ॥200 నుండి రూ॥400/–లకు పెంచడం జరిగింది. APGENCO స్టేషన్లు సగటు విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని రూ॥4.06(యూనిట్‌కు) నుండి

రూ॥10.77(యూనిట్) గా చూపించాయి. అదేప్రకారంగా TSGENCO స్టేషన్లు సగటు విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని రూ॥3.14 (యూనిట్) నుండి రూ॥5.19(యూనిట్)గా చూపించాయి. అత్యధిక స్థిర వ్యయము RTPP Stage -III వద్ద రూ॥ 6.89/యూనిట్ గాను అత్యధిక చరవ్యయము రూ॥3.88/యూనిట్గా RTPP Stage -I, RTPP Stage-II లో మరియు ఆర్.టి.పి.పి,-3 స్టేజ్‌లో ఉంది.

**లైసెన్సీల సమాధానము :**

2015-16 మొదటి అర్థ వార్షిక కాలంలో పెరిగిన ఖర్చులను దృష్టియందుంచుకొని చరవ్యయం 2% పెరుగునని నిర్ణయించడం జరిగింది.

స్టేషన్ల నుండి పంపవలసిన విద్యుత్‌ను మెరిట్ ఆర్డర్ సూత్రాన్ని అనుసరించి నిర్ణయించడం జరిగింది. ఇతర స్టేషన్లతో పోల్చిచూచినపుడు RTPP చర వ్యయము ఎక్కువగా ఉన్నందున మెరిట్ ఆర్డర్‌లో పంపిన విద్యుత్ తక్కువగా ఉన్నది. దీని ఫలితంగా యూనిట్ స్థిరవ్యయము పెరుగుచున్నది.

**కమీషన్ వైఖరి :**

చరవ్యయంలో 2% పెరుగుదల అన్న లైసెన్సీల ప్రతిపాదనను కమీషన్ అంగీకరించలేదు. ప్రతిస్టేషన్ యొక్క చరవ్యయాన్ని కమీషన్ ఇట్లు నిర్ణయించినది. ఆ.సం.2015-16 యొక్క మూడవ త్రైమాసిక స్టేషన్ వారే సగటు చరవ్యయాన్ని మూడవ త్రైమాసిక ఇంధన వ్యయ సర్దుబాటు(ఎఫ్.సి.ఎ) చార్జీలతో సహా పరిగణలోనికి తీసికొన్నది. స్వదేశీ బొగ్గు ధరల తగ్గుదల ప్రభావము మరియు బొగ్గుపై సెస్సు పెరుగుదల (200INR/Tonne to 400 INR / Tonne) ప్రభావము కూడ కమీషన్ పరిగణలోనికి తీసుకొన్నది. క్రొత్త ఇందన ధరల ధోరనులతో చర వ్యయము కలవడం లేదు ఆ.సం.2016-17లో APGENCO & TSGENCO థర్మల్ స్టేషన్లు సి.జి.యస్. మరియు IPPS నుండి సగటు విద్యుత్ కొనుగోలు ధరలను పిటీషన్ చూపినారు. కాని అవి క్రొత్త ఇందన ధరలకు సంబంధంలేక ఉన్నవి. అన్ని విద్యుత్ సేకరణ వ్యయ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించవలసినదని అభ్యంతరదారుడు కోరినాడు.

**లైసెన్సీల సమాధానము :**

మొదటి అర్థవార్షిక(2015-16) కాలంలోని వాస్తవ చరవ్యయమును పరిగణలోనికి తీసికొనియే ఆ.సం. 2016-17కు గాను TSGENCO, APGENCO & CGS ల చరవ్యయము చూపబడినది.

**కమీషన్ వైఖరి :**

క్రొత్త గృహ బొగ్గు ధరల ధోరణులను మరియు లైసెన్సీ సమర్పించిన ఆ.సం. 2015-16 విద్యుత్ కొనుగోలు బిల్లులను కమీషన్ విశ్లేషించినది. ఆ.సం.2016-17 యొక్క చర వ్యయాన్ని ధ్రువీకరించే సమయములో ఆ విశ్లేషణ ప్రభావాన్ని కమీషన్ పరిగణించింది.

**2.4** రాష్ట్ర కమీషన్ అనుసరించిన ఛార్జీల సూత్రాలు CERC తో పోల్చి చూచినపుడు చాలా వరకు సానుకూలంగా ఉన్నవి. అభ్యంతరదారుడు చెప్పునది.

టారిఫ్ నిబంధనలు, 2008 TSGENCO మరియు APGENCO స్టేషన్లకు వర్తించేవి చాలా వరకు సానుకూలంగా ఉన్నవి ఇది అశక్తతను వ్యక్తం చేస్తుంది. అంతేకాక వినియోగదారునిపై భారం మోపుతుంది.

అన్ని నిర్వహణా సూత్రాలు–ప్లాంట్ లభ్యత, ప్లాంట్ లోడ్, స్టేషన్ వేడి రేట్, అనుబంధ వినియోగము, ద్వితీయ నూనె వినియోగము, మరియు రవానా నష్టాలు వంటివి CERC 2014-19 టారిఫ్ బ్లాక్‌లో నిర్దుష్టంగా పేర్కొన్నది. కాని గౌరవనీయ రాష్ట్ర కమీషన్ అనుబంధ సమీక్ష చేయలేదు. కావున గౌరవనీయ కమీషన్ క్షుణంగా సమీక్షించి ఛార్జీల సూత్రాలను ధృవీకరించవలెను.

**లైసెన్సీల సమాధానము :**

ఇది గౌరవ కమీషన్ పరిధిలోనిది.

**కమీషన్ వైఖరి :**

కమీషన్ ఛార్జీల నిర్ణయ సందర్భంలో తప్పక అట్టి సమీక్ష జరుపుతుంది. తగిన చర్య తీసుకొంటుంది.

**2.5 స్వంత స్టేషన్లలో స్థిర, చరవ్యయాల పెరుగుదల అనుమతించకూడదు**

ఆ.సం. 2016–17 యొక్క TSGENCO మరియు AP GENCO స్టేషన్ల నుండి విద్యుత్ సేకరణ వ్యయాలను అవి చూపెట్టిన ప్రకారంగానే పిటీషనర్ తాను సమర్పించానని తెలిపినాడు. ఆ.సం. 2014–19 ఛార్జీల నిర్ణయ పిటీషన్ టారిఫ్ నిర్ణయ సూత్రాలపై ఆధారపడి 31–12–2015 నాడు ఎపిజెన్‌కో సమర్పించినది. ఇంకా టి.ఎస్. జెన్‌కో సమర్పించిన వాటి స్థాయికి బహిరంగ సమాచారము లేదు. జెన్‌కో కు సంబంధించి సాధారణ ధరలు నిర్ణయించే వరకు ఈ స్టేషన్‌ల నుండి విద్యుత్ కొనుగోలు వ్యయంలో అనగా స్థిర, చర వ్యయాలలో పెరుగుదలను అనుమతించకూడదని కోరడమైనది.

**స్థిర, చర వ్యయాల స్వరూపాన్ని పరిగణించకుండా కొనుగోలు వ్యయంలో సమాంతర పెరుగుదల :** ఒక విద్యుత్ స్టేషన్ యొక్క స్థిర వ్యయాలు సంక్లిష్టమైనవి. ఒక సం॥రాలనికి మరొక సం॥రానికి ఛార్జీలు తగ్గుచున్నవి. దీర్ఘకాల అప్పు చెల్లించిన కొలది దానిపై వడ్డీ క్రమంగా తగ్గును. మొత్తం అప్పు చెల్లించిన తురవాత స్థిర ఛార్జీలు తగ్గుతాయి. దాని వలన వడ్డీ ఉండదు. అంతేకాక తరుగుదల ఖర్చు కూడ తగ్గును. తరుగుదల రేటు ఎక్కువగా ఉన్న సం॥రాలలో అప్పులు చెల్లించుటకు నగదు అవసరమగును అప్పు పూర్తిగా చెల్లించిన పిదప తరుగుదల రేటు పడిపోవును ఆ నిల్వను ఆస్తి ఉపయోగపడే జీవితకాలపు వాయిదాలలో స్థిరీకరించినవచ్చును. దీనివలన ధరలు స్థిరంగా ఉండును. పెరుగుదల సూచికను అనుసరించి ఒ & యం. ఖర్చులలో మాత్రమే కొద్ది పెంపుకనబడును. కావున ఒక సం॥రానికి మరొక సం॥రానికి స్థిర వ్యయాలు తగ్గును. దీనిని దృష్టియందుంచుకొని పిటిషనర్ యొక్క స్థిరవ్యయాల పెరుగుదల ప్రతిపాదనను తరస్కరించవలసి వచ్చింది.

**లైసెన్సీ సమాధానము :**

ఆ.సం. 2014-9 యొక్క ధరల ఉత్తర్వులను గౌరవకమీషన్ నిర్ణయించవలసి ఉన్నది. జెన్‌కో స్టేషన్ల ధరల ఉత్తర్వును ప్రకటించాల్సి ఉంది. జెన్‌కో సంస్థల నుండి అందిన అంచనాను బట్టి లైసెన్సీ స్థిర, చరవ్యయాలను చూపినాడు. బొగ్గు ధర పెరుగుదల, రైలు ఛార్జీలు మరియు డిజిల్ ఛార్జీల పెరుగుదలను దృష్టి యందుంచుకొని చరవ్యయ పెరుగుదల రేటును 2%గా తీసుకొనడం జరిగింది. ఇంకా గత సం॥రాల ఇందన వ్యయ మార్పులు వినియోగదారుడు భరించవలసి ఉంటుంది.

**కమీషన్ వైఖరి :**

కమీషన్ ఎపిజెన్‌కోలో స్టేషన్ల స్థిర వ్యయాన్ని నిర్ణయించింది. ఉత్తర్వు తేది 26-3-2016 ఒ.పి నెం. 3/2016 ఇంతవరకు టియస్‌జన్‌కో స్టేషన్ల మూడవ నియంత్రణ కాలానికి సంబంధించిన ధరల నిర్ణయము జరుగలేదు. ఆ.సం. 2016-17 యొక్క తాత్కాలిక ధరలను కమీషన్ నిర్ణయించినది. ఇది ప్రస్తుత స్టేషన్లకు వర్తించును. ఈ ఉత్తర్వులోని విద్యుత్ కొనుగోలు విభాగంలో దీనికి సంబంధించిన సూత్రాలు వివరంగా ఉన్నాయి. లైసెన్సీ 2% చరవ్యయ పెరుగుదల రేటు ప్రతిపాదనను కమీషనర్ అంగీకరించలేదు. విద్యుత్ కొనుగోలు విభాగంలో తెల్పినట్లుగా చర వ్యయాన్ని ధృవీకరించినది.

**2.6** వినియోగదారుల రూ॥2,081.81 కోట్లు తిరిగి పొందుటకు అర్హులు ఎందుకనగా రెండో నియంత్రణ కాలము (ఆ.సం.2009-14) కు డిస్కంలు అధిక విద్యుత్ ఖర్చును అడిగినారు. గౌరవ ఎపిఈఆర్‌సి. 01-4-2009 నుండి 31-3-2014 (అవిభాజ్య ఆంధ్రప్రదేశ్) వరకు ఎపిజెన్‌కో స్టేషన్ల టారిఫ్‌ను ధ్రువీకరించినది. (ఉత్తర్వుతేది 31-5-2014) ఇందులో పేర్కొనిన టారిఫ్ తాత్కాలిక టారిఫ్‌లో అనుమతించిన దాని కంటే రూ॥2081.81 కోట్లు తక్కువగా ఉన్నది. పై విషయాన్ని దృష్టి యందుంచుకొని గౌరవ కమీషన్ ఎపిజెన్‌కో ను డిస్కంలనుండి స్వీకరించిన టారిఫ్ నుండి పై మొత్తాన్ని ఆరు నెలలోగా తేది 31-12-2014 కు ముందు సర్దుబాటు చేయాలని ఆదేశించినది.

వినియోగదారులు రూ॥2,081.81 కోట్లు తిరిగి పొందడానికి అర్హులు ఎందుకనగా రెండో నియంత్రణ కాలము (ఆ.సం 2009-14) నకు అధిక విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని క్లెమించేసినారు.రాష్ట్రంలోని రెండు పంపిణీ లైసెన్సీలు ఆ.సం.2009-14 కు ఆమొత్తాన్ని చెల్లించలేదు. రూ॥2081.81కోట్లు చెల్లించవలసిన మొత్తాన్ని ఎఆర్ఆర్ ఆ.సం.2016-17లో చెల్లించే సర్దుబాటు చేయాలని కమీషన్ ను అడిగినారు.

**లైసెన్సీల సమాధానము :**

ఎపిజెన్‌కో పాతస్టేషన్లకు వాస్తవ లభ్యతను అనుసరించి స్థిర ఖర్చును, కొత్త స్టేషన్లనకు వాస్తవ సిఒడిని అను సరించి స్థిర ఖర్చును క్లెంచేసింది. ఆ మిత్తాలు సం॥రానికి కొంత చొ॥న చివరి సర్దుబాటు 2012-13 మధ్య ఎఫ్ఆర్‌పి స్కీంలో భాగంగా చెల్లించింది. అన్ని రికవరీ ఎపిఇఆర్‌సి ఉత్తర్వు సం 15/2009 ప్రకారము చేయబడినది.

**కమీషన్ వైఖరి :**

ఎపిఇఆర్‌సి. స్టేషన్ వారీగా పెట్టుబడి వ్యయాన్ని మరియు మొదటి రెండో నియంత్రణా కాలాలకు సంబంధించిన ప్రత్యేక సంవత్సర వారీ స్థిర వ్యయాన్ని నిర్ణయించింది. ఎపిఇఆర్‌సి తన ఉత్తర్వులో డిస్కంల నుండి రికవరి లేదా చెల్లించవలసిన మొత్తాన్ని నిర్ణయించినది రిటైల్ సప్లై టారిఫ్ ఉత్తర్వులో తాత్కాలికంగా మొత్తానికి అనుమతించిన తరువాత రికవరి మొత్తం నిర్ణయించడం జరిగింది. కొన్ని స్టేషన్లు ఈ మొత్తాన్ని వాణిజ్య నిమిత్తం అనుమతించలేదు. అట్టి మొత్తాన్ని తిరిగి సర్దుబాటు చేయాల్సి వస్తుంది. ఎపిఒఆర్‌సి వాస్తవ చెల్లింపులను రిటైల్ సరఫరా టారిఫ్ ఉత్తర్వుకు అనుసంధానం చేసి పరిశీలించాలని తన ఉత్తర్వులో పేర్కొన్నది. టిఎస్‌జెన్‌కో మరియు టియస్ డిస్కంలకు వారు రికవర్ లేదా చెల్లించాల్సిన మొత్తాన్ని ఖచ్చితమైన నిర్ధారించుకొనవలెనని సూచించబడినవి.

**2.7** క్రొత్త జల విద్యుత్ కేంద్రాలకు చాలా ఎక్కువ సగటు విద్యుత్ సేకరణ వ్యయాన్ని నిర్ణయించుట జరిగింది. పిటిషనర్ క్రొత్త జలవిద్యుత్ కేంద్రాలైన దిగువ జూరాల మరియు పులిచింతల మొత్తం వ్యయాన్ని రూ॥236.73 కోట్లు మరియు రూ॥62.07 కోట్లు వరుసగా పేర్కొన్నారు. దీని సగటు విద్యుత్ సేకరణ రేటు రూ॥14.10/యూనిట్‌కు మరియు రూ॥5.86/యూనిట్‌కు వరుసగా ఉంటుంది. ఇవి చాలా ఎక్కువ ధరలని గౌరవ కమీషన్ తిరస్కరిమచడం సరైనదని వేరుగా పేర్కొనవలసిన అవసరం లేదు

సగటు విద్యుత్ సేకరణ వ్యయము జల విద్యుత్ కేంద్రాల నుండి చూపబడినది. రూ॥3.32/యూనిట్‌కు ఇది జలవిద్యుత్ ఖర్చు రూ॥1.85/యూనిట్‌కు కంటే ఎక్కువ దీనిని గౌరవ కమీషన్ తన ధరల ఉత్తర్వు 2015–16లో ధ్రువీకరించినది.

**లైసెన్సీల సమాధానము :**

క్రొత్త జల విద్యుత్ స్టేషన్లు దిగువ జూరాల మరియు పులిచింతల మొత్తం వ్యయము రూ॥263.73 కోట్లు మరియు రూ॥62.07 కోట్లు. ఇది స్థిరవ్యయము కొరకు మాత్రమే అనగా ప్లాంట్ నిర్వహణ కొరకు అవసరము. జల విద్యుత్ కేంద్రాలు నీటి లభ్యతపై ఆధారపడును. యూనిట్ వ్యయము పోల్చలేనంత ఎక్కువగా ఉంటుంది.

**కమీషన్ వైఖరి :**

దిగువ జూరాల మరియు పులిచింతలకు సంబంధించి టియస్ డిస్కంలు ప్రతిపాదించిన స్థిర వ్యయాన్ని కమీషన్ పరిశీలించినది. అదే రకమైన సాంకేతిక పరిజ్ఞానంతో నడిచే అదే రకమైన స్టేషన్ల మూలధన వ్యయాన్ని కమీషన్ పరిశీలించింది. ఈ అంశాన్ని పరిగణించి తాత్కాలికంగా మూలధనవ్యయాన్ని అంచనా వేయడం మరియు స్థిరవ్యయాన్ని నిర్ణయించడమ జరగింది. ఇదంతా నియంతణ1/2008 లోని సుత్రాలపై ఆధారపడి చేయడం జరిగింది. తాత్కాలికంగా నిర్ణయించిన స్థిర ఖర్చు రూ॥ 269 కోట్లు దిగువ జూరాల హెచ్ఇపి కొరకు మరియు రూ॥62కోట్లు పులిచింతల హెచ్ఇపి కొరకు ఆ.సం.2016–17కు గాను దిగువ జూరాల హెచ్ఇపి మరియు పులిచింతల హెచ్ఇపిల నుండి

లభ్యమయ్యే విద్యుత్ ఉత్పత్తిని 534.43 యంయు మరియు 245.58యంయుగా కమీషన్ నిర్ణయించినది. యూనిట్ ఉత్పత్తి వ్యయము రూ॥5.03/కెడబ్లూహెచ్ మరియు రూ॥2.83/ కె డబ్లూహెచ్

**2.8 :** హెచ్‌పి సేకరణ ధర టియస్ డిస్కంలు ఎపి డిస్కంలతో పోల్చి నిర్ణయించినది ఎపి డిస్కంలు వారి రిటైల్ ఛార్జీల నివేదికలలో ఆ.సం.2016-17 యొక్కసగటు విద్యుత్ సేకరణ రేటు టియస్ జెన్‌కో స్టేషన్ల నుండి రూ॥.3.74/యూనిట్‌కు గా పేర్కొనిరి. పిటీషనర్ దీనికి విరుద్ధంగా ఏక పక్షమగా విద్యుత్ సేకరణ రేటు రూ.4.29/యూనిట్‌కు రూ॥0.95/యూనిట్‌కు ఎక్కువగా నిర్ణయించినారు (20%) అటువంటి నిర్ణయము వలన రూ॥785 కోట్లు (8291.32 యంయుఎక్స్ **{** (రూ॥4.69 పర్ యూనిట్- రూ॥3.74 పర్ యూనిట్)/10**}** అదనపు భారము ఎఆర్ఆర్ పై పడుతుంది. టియస్ జెన్‌కో స్టేషన్ల నుండి నిష్కారణంగా ఎక్కువ ధరకు విద్యుత్ సేకరించడం న్యాయబద్దము కాదు గౌరవ కమీషన్ దానిని తిరస్కరించాలని అభ్యంతరదారుని వాదన.

**లైసెన్సీల సమాధానము :**

ఒక విద్యుత్ స్టేషన్ నుండి పంపవలసిన ఎనర్జీ మొత్తాన్ని నిర్ణయించడంలో మెరిట్ ఆర్డర్ కీలక పాత్రపోషించును. ఇది స్థిరవ్యయము అదేరకంగా ఉండుట వలన సగటు సేకరణ వ్యయంపై ప్రభావము చూపెడుతుంది. తక్కువ ఎనర్జీ (లోయర్ ఎనర్జీ) పంపుట అనునది సేకరణ ఖర్చు పెరుగుదలను సూచించును.

ఎనర్జీ మిశ్రమము మరియు పంపే విధానము నందు తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటె భిన్నంగా ఉన్నది

**కమీషన్ వైఖరి :**

లైసెన్సీలు సమర్పించిన టియస్ జెన్‌కో స్టేషన్ల విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని (స్థిర, చర, వ్యయాలు) కమీషన్ క్షుణ్ణంగా పరిశీలించింది. చరవ్యయమును ఆ.సం.2015-16 మూడీ త్రైమాసిక (క్యూ3) వాస్తవ చెల్లింపులు మూడో త్రైమాసిక ఇంధన వ్యయ సర్దుబాటు (ఎఫ్‌సిఎ) ఛార్జీల పైన మరియు బొగ్గు సెస్సు రూ॥200/టన్ టూ రూ॥400/టన్ పెరగటం పైన ఆధారపడి నిర్ణయించడం జరిగింది. మూలధన వ్యయము మరియు నిబంధన 1/2008 పై ఆధారపడి స్థిరవ్యయాన్ని నిర్ణయించడం జరిగింది. టియస్‌జెన్‌కో స్టేషన్లు సగటు యూనిట్ వ్యయము లభ్యతపై ఆధారపడి రూ॥4.32/కెడబ్లూహెచ్ బహుశా ఎపిడిస్‌కో పిటీషన్లు సమర్పించినపుడు బొగ్గుసెస్సు పెరుగుదలలేదు మరియు వారు చూపిన వ్యయము వాస్తవ వ్యయముతో కలవడం లేదు.

**2.9** టియస్ జెన్‌కో స్టేషన్లు దిగుమతి చేసుకున్న బొగ్గును ఉపయోగించి పిటీషనర్ ఇంధన కొరతను అధిగమించుటకు దిగుమతి చేసుకొన్న బొగ్గును ఎక్కువగా ఉపయోగించుట కారణంగా ఎనర్జీ ఛార్జీలు పెరిగాయని ప్రతిపాదించాడు. దీని గురించి పిటీషనర్ 2 (రెండు) సమర్పణలు పేజీ సంఖ్యలు (8) మరియు 52 పై వివరించారు. ఇది పిటీషనర్ చేసిన స్వంత క్లెయిం దిగుమతి చేసుకున్న బొగ్గును ఉపయోగించుటలో పెరుగుదల అన్నదానికి విరుద్ధంగా ఉంది పేజి 13 కమీషన్ సూచనలకు సమాధానంగా ఇలా చెప్పడం జరిగింది.

" టియస్‌జెన్‌కో యొక్క లేఖ తేది 30-6-2015, అనుసరించి టియస్‌జన్‌కో తన బొగ్గు విద్యుత్ కేంద్రాలకు ఎటువంటి దిగుమతి బొగ్గును సేకరించడం లేదు. ~~యార్/యస్~~ యస్‌సి.సిఎల్ సరఫరా చేసిన బొగ్గు ద్వారా స్వల్పకాల కొరత తీరుచున్నది."

అభ్యంతర దారుని అభ్యంతరము గత 8-10 నెలల మధ్య బొగ్గు దిగుమతిలో గణనీయమైన తగ్గుదల ఉన్నది. స్వదేశీ బొగ్గు కంపెనీల ఉత్పత్తి పెరుగుట వలన బొగ్గు దిగుమతిలో తగ్గుదల ఇంకా కొనసాగుసుతుంది.

పిటీషనర్ అభిప్రాయం ప్రకారం సంవత్సరంలో ఎక్కువ దిగుమతి బొగ్గు ఉపయోగము వలన చర/ ఎనర్జీ ఛార్జీలు ఎక్కువగా పెరుగును దేశంలోని ప్రస్తుత ఇంధన సరఫరా ప్రభావము ప్రతిబింబించదు

**లైసెన్సీల సమాధానము :**

పేజి (3) పిటీషన్‌లో పిటీషనర్ రిటైర్ సరఫరా వ్యాపార నిమిత్తము బహుళ వార్షిక ఛార్జీల సమర్పణ ఐదు సంవత్సరాలకు సమర్పించలేనని తెలిపినాడు. కారణాలు (1) అంతర్జాతీయ ధరలపై ఆధారపడడం వలన విద్యుత్ కొనుగోలు వ్యయము తరచుగా మారుతూ ఉంటుంది. (2) ద్రవ్యోల్బణము (3) గత సంవత్సరాలలో జరిగిన దానిని బట్టి డిమాండుకు అనుగుణంగా దిగుమతి బొగ్గును ఉపయోగించుట గౌరవ కమీషన్ సూచనల ప్రకారం టియస్‌జెన్‌కో స్టేషన్లు 1-4-2015 నుండి 30-6-2015 వరకు దిగుమతి చేసుకొన్న బొగ్గును ఉపయోగించరాదు.

కావున ఎఆర్ఆర్ సమర్పణలో టియస్‌జెన్‌కో స్టేషన్ దిగుమతి చేసుకున్న బొగ్గును ఉపయోగించుట అన్నది, ఉండకూడదు.

**కమీషన్ వైఖరి :**

టియస్.జెన్‌కో స్టేషన్లు దిగుమతి చేసుకున్న బొగ్గును వాడడాన్ని కమీషన్ అంగీకరించలేదు సమర్పించిన నివేదికలోని పొరపాటుకు లైసెన్సీ ఇచ్చిన సమాధానము సరిగా ఉన్నది.

**2.10 విద్యుత్ కొనుగోలు వ్యయంలో ఆదాయపు పన్ను క్లెయిం ;**

పిటీషనర్ రూ॥38 కోట్లు ఆదాయం పన్ను మరియు రూ॥225.74 కోట్లు ఇతరాలు అన్ని టియస్ జెన్‌కో స్టేషన్ల నుండి విద్యుత్ సేకరణ కొరకై క్లెయిం చేసినాడు. ఆదాయ పన్ను వాస్తవ సంఖ్యలపై ఆధారపడి ఉండును. అట్టి ఖర్చును ఊహించిన చేసేవి కావు. "ఇతరాలు" అనే శీర్షిక క్రింద చూపిన ఖర్చులకు పిటీషనర్ ఎటువంటి తగిన న్యాయబద్ధమైన ఆధారాన్ని చుపలేదు. కావున గౌరవ కమీషన్ 'ఆదాయం పన్ను & ఇతరాలు' శీర్షిక క్రింద చేసిన క్లెయింలను తప్పక తిరస్కరించవలసి వచ్చింది.

**లైసెన్సీల సమాధానము :**

నిబంధన 1/2014 ప్రకారము ఎఆర్ఆర్‌లో అంచనావేసి ఆదాయ పన్నును ఉపయోగించుట జరిగినది తరువాత వాస్తవంగా చెల్లించిన ఆదాయ పన్నులో ఏదైనా మార్పు ఉంటే అది తరువాత సంవత్సరంలో సర్దుబాటు చేయడం జరుగును.

**కమీషన్ వైఖరి :**

నిబంధన 1/2008 ప్రకారం ఆదాయం పన్ను వాస్తవ గణాంకాలను బట్టి చెల్లించవలసి ఉంటుంది కాబట్టి చెల్లించే ఆదాయపన్ను వాస్తవ స్థితికి రానంతవరకు కమీషన్ ఆదాయపన్ను చెల్లింపు గుర్తించి ఎటువంటి నగదు మొత్తాన్ని అనుమతించలేదు

**2.11** అంచనా వేసిన విద్యుత్ కొనుగోలు ధర ఎపిపిసి జాతీయస్థాతి కంటే ఎక్కువగా ఉన్నది : 2016-17లో ఎపిజన్‌కో స్టేషన్ల నుండి విద్యుత్ కొనుగోలు ధర అన్ని వనరుల నుండి అత్యధికంగా ఉన్నది. విద్యుత్ కొనుగోలు ధర యన్‌సిఇ వనరుల నుండి చేసే సగటు విద్యుత్ కొనుగోలు ధరకన్న మరియు ఎపిజెన్‌కో నుండి చేసే దీర్ఘకాల విద్యుత్ ధర కన్నా ఎక్కువగా ఉంది. అది అల్పకాల వనరుల నుండి చేసే విద్యుత సేకరణ ధరలో సమానంగా ఉన్నది. ఆ.సం.2014-15 యొక్క సగటు విద్యుత్ కొనుగోలు ఖర్చు జాతీయ స్థాయిలో రు॥3.40/కెడబ్ల్యూహెచ్ గా ఉండెను. గౌరవ సిఇఆర్‌సి పిటీషన్ నెం.15/యస్‌యం/2015 లోని ఉత్తర్వు తేది 3-12-2015 ద్వారా పై విషయాన్ని పేర్కొనుట జరిగినది. మొత్తం విద్యుత్ కొనుగోలు వ్యయము ఎపిపిసికి సంబంధించిన దానిలో పునరుత్పాదక విద్యుత్ వనరుల నుండి సేకరణ ఖర్చు మరియు ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు లేవు. జాతీయ స్థాయి ఎపిపిసి రూ॥3.40/కెడబ్ల్యూహెచ్ కు విరుద్దంగా ఆ.సం.2016-17లో ఎపిజెన్‌కో నుండి విద్యుత్ కొనుగోలు వ్యయము రూ॥5.11/ కెడబ్ల్యూహెచ్ అని టియస్ జెన్‌కో నుండి రూ॥4.69/కెడబ్ల్యూహెచ్ గా నిర్ణయించడం జరిగింది.

**లైసెన్సీల సమాధానం :**

అంచనా వేసిన పిపి వ్యయము రూ॥4.27/యూనిట్ అంచనా వేసిన యన్‌సిఇ వ్యయము రూ॥5.88/యూనిట్ యంఒడి సూత్రాల వలన కొన్ని ఎపిజెన్‌కో యూనిట్స్ వ్యయము ఎక్కువగా ఉన్నది. ప్రస్తుత సం॥లో క్రొత్త జనరేషన్ స్టేషన్లను ఆమోదించినారు. అధిక తరుగుదల మరియు తరువాత సం॥లలో ఋణ చెల్లింపు కారణంగా విద్యుత్ వ్యయము పెరుగుతుంది.

**కమీషన్ వైఖరి :**

ఎ.పి జెన్‌కో స్టేషన్‌ల నుండి విద్యుత సేకరణ వ్యయాన్ని కమీషన్ క్షుణంగా పరిశీలించింది జెన్‌కో టారిఫ్ ఆర్డర్‌లో ఎపిఇఆర్‌సి నిర్ణయించిన ఎపి జెన్‌కో స్టేషన్‌ల స్థిరవ్యయాన్ని కూడా కమీషన్ పరిశీలించినది. కమీషన్ తాత్కాలికంగా ఎపిఇఆర్‌సి ఆర్డర్‌లో స్థిరవ్యయాలను నిర్ణయించినది. స్టేషన్ వారి చర వ్యయానికి సంబంధించి ఆ॥సం॥2015-16 యొక్క వాస్తవ చెల్లింపు మూడో త్రైమాసిక ఇంధన వ్యయ సర్దుబాటు (ఎఫ్‌సిఎ) ఛార్జీలు మరియు బొగ్గు సెన్సు పెరుగుదల రూ॥200/టన్ టూ రూ॥400/టన్ కలుపుకొని నిర్ణయించడం జరిగింది సేకరణ వ్యయము లభ్యత మీద ఆధారపడి రూ॥4.67/కెడబ్ల్యూహెచ్ గా ఉన్నది. పిపిఎను అనుసరించి ఈ స్టేషన్‌లకు స్థిరవ్యయాన్ని చెల్లించవలసి ఉంది. మెరిట్ ఆర్డర్ పంపుటను అనుసరించి ఎనర్జీ తీసుకొనబడును.

## 2.12 ద్వైపాక్షిక మరియు మార్కెట్ కొనుగోళ్లకు నిష్కారణంగా ఎక్కువ ధర నిర్ణయించడం :

ద్వైపాషిక మరియు మార్కెట్ కొనుగోళ్ల ధరల నిష్కారణంగా ఎక్కువగా ఉంది బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ ధర ధోరణులే మార్కెట్‌లో రేట్ల గత సంవత్సరాల కంటే తక్కువగా ఉన్నాయని అభ్యంతరం చెప్పాడు. విద్యుత్ ధరలు రూ॥2.41 (యూనిట్‌కు) నుండి రూ॥ 4.88 (యూనిట్‌కు) వరకు ఉంది. పదకొండు నెలల సగటు ఏప్రిల్ నుండి ఫిబ్రవరి 2016- రూ॥ 3.80 (యూనిట్‌కు) అభ్యంతర దారు విన్నవించినదేమిటంటే అలా ఉన్నప్పటికీ ఏ రకమైన మార్కెట్ నుండి కొనుగోలు అవసరంలేదు కమీషన్ గరిష్ట పరిమితిని రూ॥3.80 (యూనిట్‌కు) గా నిర్ణయించవచ్చును. టియస్‌యస్‌పిడిసిఎల్ వారు దీనిని రూ॥5.22 (యూనిట్‌కు) గా అంచనా వేసినారు.

**లైసెన్సీల సమాధానము** :

ద్వైపాషిక మార్కెట్ కొనుగోళ్ల యూనిట్ వ్యయము సగటు ఛార్జీలను ఉపయోగించి లెక్క కట్టడం జరిగింది. ఈ సగటు టారిఫ్ తెలంగాణ రాష్ట్రములోని స్వల్పకాల ధోరణులను అనుసరించి మరియు ఏప్రిల్, మే 2015 కొనుగోళ్ల ఉత్తర్వులను అనుసరించి తీసుకోనడం జరిగింది. ఇంకా డిస్కంలకు అవసరమైనప్పుడు విద్యుత్ మొత్తము బదిలీపై లభించడం లేదు. ఇది కూడా అధిక విద్యుత్ ధరకు కారణము కావున డిస్కంలు స్వల్ప కాలానికి పోటిబిడ్డింగ్ ద్వారా విద్యుత్ సేకరణను జెనరేటర్లు పేర్కొనిన రేటును పారదర్శక బిడ్డింగ్ పద్ధతి మీద ఆధారపడి ద్వైపాక్షిక కొనుగోళ్లను సగటు రేటు రూ॥5.22/యూనిట్‌గా నిర్ణయించినారు. ఐఇఎక్స్ మీద ధరల మార్పు చాలా విస్తృతమైనది దీనిని స్వల్పకాల కొనుగోళ్ల గరిష్ట ధర నిర్ణయానికి సూచికగా తీసికొనకూడదు. లైసెన్సీ చేత అదనపు విద్యుత్ ఒప్పందము వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడానికి ఉపయోగపడుతుంది.

**కమీషన్ వైఖరి :**

కమీషన్ స్వల్పకాల ధరను రూ॥4.29/కెడబ్లూహెచ్ గా నిర్ణయించినది ఇదే ధరను గవరవ ఎపిఇఆర్‌సి ఆర్థిక సంవత్సరం 2016-17 రిటైల్ సరఫరా ఛార్జీల ఉత్తర్వులో ధృవీకరించినది. ఎపి డిస్కంలు విద్యుత్తున్న ఇదే ధరకు అమ్మాలి. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద ఎపిజెన్‌కో స్టేషన్‌లలో మిగులు విద్యుత్ విషయంలో టి.యస్ డిస్కంలతో మొదటి తిరస్కరణ హక్కును కలిగి ఉన్నారు.

## 2.13 ఆర్‌ఎల్‌యన్‌జి స్కీం క్రింద తక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు :-

కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక పథకం కింద టియస్ డిస్కములు క్రొత్త గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాల నుండి విద్యుత్ కొనుగోలు చేయుచున్నవి. ఈ మధ్యలో ఆర్‌ఎల్‌యన్‌జి ప్రత్యేక పథకం కింద ఉపయోగించిన ఇంధనము యొక్క ధర దాదాపు రూ॥6 పర్ యంబిటియు గా ఉన్నది అభ్యంతరదారు ఈ కేంద్రాల నుండి తక్కువ ఆర్‌ఎల్‌యన్‌జి ధరకు విద్యుత్ కొనుగోలు చేయాలని కోరినాడు

**లైసెన్సీల సమాధానము :**

గౌరవ కమీషన్ నిర్ణయించిన ధరలకు లైసెన్సీ గ్యాస్ ఆధారిత కేంద్రాల నుండి వి ద ్ య ు త్ సేకరిస్తున్నాడు.

**కమీషన్ వైఖరి :**

క్రొత్త ఐపిపియస్ నుండి విద్యుత్ కొనుగోలు రేటు రూ॥4.70 గా నిర్ణయించడం జరిగింది ఇది పిపిఎలు ఫేజ్ 2 కింద ఈ బిడ్ ఆర్ఎల్యన్జి పథకము (1-10-2015 నుండి 31-3-2016 వరకు) ను అనుసరించి నిర్ణయించడం జరిగింది ఈ బిడ్ ఆర్ఎన్ఎన్జి పథకము నిర్వహించునప్పుడు ఉద్దేశించిన నిర్ధారిత ఛార్జి టియస్ డిస్కముల కొరకు ఛార్జీలోని ఒక భాగము రూ॥4.70/కెడబ్లూహెచ్ ఆర్థిక సంవత్సరము 2016-17కు గాను కొత్త ఐపిపిల అంచనా వ్యయాలకు కూడా అనే రకమైన ఛార్జి ఊహించడం జరిగింది.

**అభ్యతంరాలు / సూచనలు :**
**విద్యుత్ కొనుగోలు ఆవశ్యకత మరియు లభ్యతపై :**

**2.14** వాస్తవ ఎనర్జీ ఆవశ్యకత మరియు లభ్యత గత సంవత్సరం ఛార్జీల ఉత్తర్వు ఆ.సం.2016లో కమీషన్ ధృవీకరించిన దానిలో మార్పులు 2015-16కు గాను ఇరువు లైసెన్సీలు సవరించిన ఎనర్జీ ఆవశ్యకతను కమీషన్ ధృవీకరించిన 48,550.97 యంయుకు వ్యతిరేకంగా 49.913.00యంయు గా అంచనా వేసిరి కమీషన్ గ్రహించిన దేమనగా నెలవారీ ఎనర్జీ ఆవశ్యకత మరియు ఎనర్జీ లభ్యతను బట్టి ద్వైపాక్షిక స్వల్పకాలిక కొనుగోళ్ల ద్వారా ఎనర్జీ ఆవశ్యకత అవసరంలేదు. పై విషయాన్ని అనుసరించి మొత్తం ఎనర్జీ లభ్యత 54,576.66 యంయు. కాని కావలసిన ఎనర్జీ (విద్యుత్) 48,550.97 యంయు. (పుట సంఖ్య156) ఛార్జీల ఉత్తర్వు 2015-16) లైసెన్సీలు తమ నివేదికలలో మిగులు విద్యుత్తు ఉన్నట్లుగా పేర్కొన్నారని కమీషన్ పొందుపరచింది. కమీషన్ పరీక్షించినదేమనగా విద్యుత్తు లభ్యతను అనుసరించి విద్యుత్ కొరతలేదు (పుట సంఖ్య 87 ఛార్జీల ఉత్తర్వు 2015-16) విద్యుత్ కొనుగోలు వ్యయము ఐయన్ఆర్ 18850.99 కోట్లు 48,550.97 యంయు (2015-16) ఇరువురు లైసెన్సీలు చూపిన సవరించిన వ్యయము ఐయన్ఆర్22649 కోట్లు-అంచనా వేసిన కొనుగోలు 49,913యంయు మార్కెట్నుండి 10519యంయు మొత్తం వ్యయము ఐయన్ఆర్ 6062 కోట్లు కూడా సవరించిన కొనుగోళ్లలో కలిసి ఉన్నది. వేరొకరకంగా లైసెన్సీల అంచనాలు 2015-16 యొక్క విద్యుత్తు ఆవశ్యకర మరియు కొనుగోలు వ్యయాలు వక్రంగా ఉన్నవి కమీషన్ ధృవీకరించిన దానికి భిన్నమగా లైసెన్సీలు 1,362 యంయుల అదనపు విద్యుత్తును కొని ఐయన్ఆర్ 3798 కోట్లు ఖర్చు పెట్టినారు.

**లైసెన్సీల సమాధానము :**

ఛార్జీల ఉత్తర్వు ఆ.సం.2015-16 ఛార్జీల ఉత్తర్వును అనుసరించి జల విద్యుత్ స్టేషన్ల నుండి ధృవీకరించిన ఎనర్జీ లభ్యత4,038యంయు కాని జల విద్యుత్ విజయవంతం కాలేదు.

అంచనా వేసినాజల విద్యుత్ 130 యంయు మరియు ఎపిజెన్‌కో స్టేషన్ల నుండి విద్యుత్ తగ్గుముఖంలో ఉన్నది. దీనిని అధిగమించుటకు లైసెన్సీలు అన్ని తరగతుల వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా కొరకు స్వల్పకాల వనరుల నుండి విద్యుత్ పొందుట కొరకు సంప్రదించారు.

**కమీషన్ వైఖరి :**

జల విద్యుత్ స్టేషన్ల నుండి ధృవీకరించిన విద్యుత్ మొత్తములో కొరత ఏర్పడినపుడులై సెన్సీలు స్వల్పకాల వనరుల నుండి విద్యుత్ సేకరణ చేయవలెను. నిబంధన, ఆ.సం.2014-15ను, ఆడిట్ చేసిన ఖాతాలను ఆ.సం. 2015-16 కు గాను తాత్కాలికంగా వాస్తవ విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని లైసెన్సీలు సమర్పించవలసి ఉన్నది. లైసెన్సి సమర్పిమచలేదు అంతేకాక ఇదిఉదయ్ స్కీమ క్రింద 30-9-2015 వరకు వర్తించునని తెలిపినాడు.

**2.15 వ్యయసాయ వినియోగదారులకు 9 గం.ల సరఫరా :**

వ్యవసాయదారులకు ఒక రోజులో 9 గం.ల నిరంతర విద్యుత్ సరఫరా వల్ల విద్యుత్ డిమాండుకు అగ్రస్థాయికి చేరినందున లైసెన్సీ డిమాండుకు తగిన విధంగా అదనపు విద్యుత్‌ను ఇవ్వడానికి గాను అదనంగా విద్యుత్ కొనడానికి సంప్రదించాల్సి వచ్చిందని డిస్కంలు క్లెయించేసినవి.కాని డిస్కంలు ఏ విధంగా 9 గం. నిరంతర విద్యుత్ సరఫరా చేస్తారు, ఎంత ఆదనపు విద్యుత్ అవసరము (డిమాండుకు తగినట్లు) అన్న విషయాలు వివరించలేదు.

**లైసెన్సీల సమాధానము :**

డిస్కంలు ప్రస్తుతం వ్యవసాయదారులకు విద్యుత్ సరఫరాకు రోస్టర్ షెడ్యూలును తయారుచేస్తున్నారు. ఇది గ్రిడ్ మీద డిమాండును తగ్గిస్తుంది. డిస్కంలు అదనపు విద్యుత్ సేకరణ ద్వారా లోటును అధిగమించడానికి ప్రయత్నం చేస్తున్నవి. ఒక ప్రత్యేక సమయంలో మాత్రమే చేసే విద్యుత్ సేకరణ అధిక వ్యయానికి దారి తీయును లైసెన్సీ పోటి ధరలను కనుగొనే విధంగా ఉన్నామి.

వ్యవసాయ వినియోగము 2016-17కు గాను అంచనా వేసినపుడు 4% నామ మాత్ర వృద్ధిని నిర్ణయించడమైనది. వ్యవసాయ వినియోగదారులను రోస్టర్ పద్ధతిలో వర్గీకరించి రోస్టర్ షెడ్యుల్ నను సరించి వారికి సరఫరా చేయడం జరిగినది. సరఫరా గంటల పెరగడం వలన గ్రిడ్ పైన పెరిగిన అగ్రస్థాతులోడ్ ప్రభావాన్ని తగ్గించే విధంగా వ్యవసాయ సరఫరా షెడ్యూల్‌ను రూపొందించవలెను.

**కమీషన్ వైఖరి :**

ప్రజావాణి సమావేశాలలో టియస్‌యస్‌పిడిసిఎల్ యొక్క సియండి తన సమాధానంలో వ్యవసాయ సరఫరాను రెండు జట్లకు రెండు విడుతలు అనగా ప్రతి జట్టుకు పగలు 6 గం. రాత్రి 3 గం. చేయగలనని తెల్పింది. ఆ విషయాన్ని పరిగణించి కమీషన్ ఆ.సం. 2016-17కు గాను నెలవారీ విద్యుత్ ఆవశ్యకతను నిర్ణయించి అన్ని ధ్రువీకరించిన వనరుల నుండి విద్యుత్ లభ్యతను అంచనా వేసినది. కొన్ని నెలలలో ధ్రువీకరించిన వనరుల నుండి విద్యుత్ కొరత ఉందని కమీషన్ గుర్తించినది.

కావున స్వల్పకాలిక వనరుల నుండి విద్యుత్ సేకరించుటకు కమీషన్ అనుమతించినది (ఎపిఇఆర్‌సి రిటైల్ సరఫరా ఛార్జీల ఉత్తర్వులో సూచించిన ధరకు ఎపిజెన్‌కోల మిగులు విద్యుత్)

**2.16 జల విద్యుత్ స్టేషన్ల నుండి లభ్యత :**

పిటిషనర్ వచ్చే 5 సం॥రాల వాస్తవ విద్యుత్ ఉత్పత్తిని బట్టి జల విద్యుత్‌ను అంచనా వేయడం జరిగింది. అభ్యంతరదారు అభిప్రాయమేమనగా గత 10 సంవత్సరాల వాస్తవ విద్యుత్ ఉత్పత్తిని అనుసరించి, జల విద్యుత్ స్టేషన్లు విద్యుత్ ఉత్పత్తిని అంచనా వేయవలెను.

అదనంగా పిటీషనర్ తెలియచేసినది ఏమనగా (కొత్తజలవిద్యుత్ స్టేషన్ దిగువ జూరాల యు 3,4,5 మరియు 6 పులిచింతల హెఇపి(4 యూనిట్ ఏప్రిల్ 2016లో రాబోతున్నాయని అంచనాను అనుసరించి పిటీషనర్ అంచనా వేసినాడు. అభ్యంతర దారుని అంచనాను అనుసరించి పిటీషనర్ క్లెయిం చేసిన 3420.59 యంయుకు విరుద్ధంగా తెలంగాణ డిస్కంల విద్యుత్ ఉత్పత్తి 3994.43యంయు (3606.37 యంయు+237.90యంయు+150.16యంయు) గా జల విద్యుత్ ఉత్పత్తి ఉంటుంది. దిగువ జూరాల మరియు పులిచింతల నుండి విద్యుత్ అంచనా ఆస్టేషన్ల రూపకల్పన పై ఆధారపడి జరుగాలని ప్రస్తుత ఉత్తర్వులో బాగంగా ఆ దత్తాంశాన్ని పొందుపరుచునట్లు పిటీషనర్‌కు సూచించాలని కోరడమైనది. దీనిని బట్టి ఈ సంవత్సరానికి (2016-17) విద్యుత్‌ను గత 5 సం॥రాల సగటు లభ్యత తను బట్టి అంచనా వేయడం జరిగింది. దిగువ జూరాల యూనిట్లు 3,4,5& 6 మరియు పులిచింతల హెచ్ ఇ.యస్-4 యూనిట్లు సిఒడికి సిద్దంగా ఉన్నవి నీటి లభ్యతను బట్టి ఎప్రిల్26లో అవి కార్య రూపందాల్చగలవని అంచనా వేయడమైనది. ఏది ఏమైనా క్రొత్త విద్యుత్ స్టేషన్ల వాటా 100% అని పరిగణించడం జరిగింది.

**కమీషనర్ వైఖరి :**

కమీషన్ స్టేషన్ వారి ఎనర్జీ రూపకల్పనను టియస్‌జెన్‌కో విద్యుత్ కేంద్రాలనుండి 3841యంయు. విద్యుత్ మొత్తాన్ని పరిశీలించినది. ఆ.సం. 2016-17 సం॥రానికి గాను 3841 య్ ం ం య్ ం ం జలవిద్యుత్ కేంద్రాల ద్వారా డిస్కంల సమాధానమేమనగా 3,4,5&6 యూనిట్లు దిగువ జూరాల, 4 యూనిట్ల పులిచింత హెచ్ఇయస్. సిఒడి నిమిత్తం సిద్ధంగా ఉన్నవి. నీటి లభ్యతపై ఆధారపడి ఏప్రిల్ 2016లో అవి కార్యరూపం దాల్చ గలవని అంచనా వేయబడును.

**2.17 తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య జల విద్యుత్ స్టేషన్ల నుండి విద్యుత్ పంపకం :**

అభ్యంతర దారు తెలిపిన దెమనగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు బొగ్గు విద్యుత్ ఉత్పత్తి స్టేషన్ల విద్యుత్‌ను పంచుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టములో పేర్కొనిక ప్రకారంగా పంచుకుంటున్నాయి లేవు. జలవిద్యుత్ స్టేషన్ల ద్వారా లభించిన విద్యుత్‌ను రాష్ట్రంలో అవి ఉన్న ప్రాంతాలలోనే ఉపయోగించడం జరుగుచున్నది. కాని ఎఆర్ఆర్‌లో మాత్రం టియస్ డిస్కంలు జలవిద్యుత్ స్టేషన్ల వద్ద విద్యుత్‌ను పంచుకొన్నట్లు చూపబడినది. ఏ సూత్రంపై ఆధారపడి జల విద్యుత్ వాటా పంపకం జరుగుచున్నదో తెలియజేయాలని అభ్యంతరదారుని విన్నపము.

**లైసెన్సీల నుండి సమాధానము :**

లైసెన్సీలు ఆ.ప్ర.పునర్ వ్యవస్థీకరణ చట్టము, 2014 ను అనుసరించినారు.

**కమీషన్ వైఖరి :**

ఆం.ప్ర.పునర్ వ్యవస్థీకరణ చట్టము, 2014 ఆం.ప్ర జెన్‌కో జలవిద్యుత్ స్టేషన్ల నుండి టియస్.డిస్కంలకు పంపవలసిన విద్యుత్‌ను పేర్కొన్నది. కమీషన్ పరిశీలించిన మీద తేలిన దేవమగా ఆ.సం. 2015-16లో టియస్ డిస్కంలకు విద్యుత్ పంపబడలేదు. కావున టియస్‌జెన్‌కో జల విద్యుత్ స్టేషన్ల మొత్తం విద్యుత్ టి.యస్ డిస్కంలకు చెందాలని కమీషన్ నిర్ణయించినది.

**2.18 మిగులు విద్యుత్ కొనుగోలు :**

లైసెన్సీలు తమ పిటీషన్‌లో మిగులు విద్యుత్ 2,338యంయుగా పేర్కొనుటను పరిశీలించడమైనది. ఎఆర్.ఆర్‌లో విద్యుత్ కొనుగోలు వ్యయము 80% లైసెన్సీలు ఖచ్చితమైన అవసరమైన విద్యుత్‌ను అంచనా వేయాలని కోరబడినారు. ఖర్చులను తగ్గించుకొనుటకు గాను అనవసరంగా విద్యుత్ కొనుగోలు చేయరాదని కోరడమైనది.దాని వలన ఖర్చును తగ్గించుకొనవచ్చును.

**లైసెన్సీల సమాధానము :**

ఆ.సం.2016-17లో వ్యవసాయానికి 9 గం॥ల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్న ప్రభుత్వ ప్రణాళిక వలన పగలు విద్యుత్ డిమాండు పతాక స్థాయికి చేరును దీనికి తోడు సౌర విద్యుత్ చేరికలు కూడ ఉన్నవి. ఏది ఏమైనా చాలా సిఒడిలు ఆ.సం. 2016-17 చివర నుండి ఆ.సం. 2017-18 వరకు సంభవించును. అగ్రశ్రేణి డిమాండుకు తగిన విధంగా సరఫరా చేయుటకు డిస్కంలు స్వల్పకాల విద్యుత్‌ను సేకరించవలసిన అవసరము ఎంతైనా ఉన్నది.

**కమీషన్ ఆలోచన :**

విద్యుత్ లభ్యత మరియు ఆవశ్యకతపై ఆధారపడి నెలవారీ కొరతను కమీషన్ అంచనావేసినది. డిస్కం నుండి డిస్కంనకు బదిలీలు మరియు మార్కెట్ వనరుల నుండి మిగులును కొనడం ద్వారా విద్యుత్ కొరతలోని కొంత భాగాన్ని పూరించవచ్చును. రెండు డిస్కంల అంచనా వేసిన కొరత ఆ.సం.2016-17కు గాను 291యంయు డిస్కం నుండి స్వల్పకాల వనరుల నుండి కొనుగోలు చేయవచ్చును.

**2.19. ఐపిపియస్ నుండి తెలంగాణ రాష్ట్రానికి సరియైన వాటా :**

వనరుల ప్రణాళిక (2015-16 నుండి 2018-19వరకు) నందు లైసెన్సీలు వాటాను క్రమంగా గ్యాస్ ఐపిపియస్ నుండి రాష్ట్రానికి వచ్చేదానిని 2018-19 వరకు ‘0’ (సున్నా) కు తగ్గించినారు. ఈ గ్యాస్ ఐపిపియస్‌తో ఉన్న పిపిఎల ఛార్జీల (ముందులోడింగ్) వలన తెలంగాణాలోని వినియోగదారులు ప్రాజెక్ట్‌ల స్థిరవ్యయాన్ని చెల్లించారు. కాని ఆ తేదిలో తక్కువ ధరకు విద్యుత్ సదుపాయాన్ని పొందలేరు. కావున లైసెన్సీలు ఈ ప్రాజెక్ట్‌లనుండి వారి పిపిఎయస్‌ను కొనుట లేదా పునరుద్దరణ ద్వారా

రావలసిన విద్యుత్‌ను పొందుటకు తగిన చర్యలు తీసికొనేలా కమీషన్ ఆదేశించవలెనని కోరడమైనది. జివికె-1, ల్యాంకో (ఆ.సం. 2015-16 ధరల ఉత్తర్వు యొక్క కొనుగోలు వివరాలను సమర్పించాలన్న గౌరవ కమీషన్ సూచనను లైసెన్సీలు నెరవేర్చలేదు.

**లైసెన్సీల సమాధానము :**

ప్రస్తుత గ్యాస్ లభ్యతపై ఆధారపడి ఆర్థిక ఆచరణ/ఖర్చు విశ్లేషణ (స్థిరవ్యయాలు/కెపాసిటీ ఛార్జీలు పరిగణించి పరిశీలించి టియస్ డిస్కంలు/టియస్‌పిసిసి ఆర్ & ఎమ్ /ఐపియస్ కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వ అనుమతి పొంది తగిన చర్యలు తీసికొనును.

**కమీషన్ ఆలోచన :**

లైసెన్సీ సమాధానం సరిగా ఉన్నది. లైసెన్సీ వెంటనే ఈ సమస్యపై తగు చర్య తీసికొని సెప్టెంబర్ 2016లోగా కమీషన్‌కు నివేదిక ఇవ్వాలి. కాలం చెల్లిన పిపిఎలు మరియు క్రొత్త పిపిఎల సమీక్షపై అభ్యంతరాలు/సూచనలు

**2.20 టియస్.జెన్‌కో మరియు యస్.సిసిఎల్ పరిశ్రమలను పిపిఎలతో కలిపి పరీక్షించుట**

**లైసెన్సీల సమాధానము:**

కమీషన్ పరిశీలనలో ఉన్నది.

**కమీషన్ వైఖరి :**

టియస్. డిస్కంల పిపిఎలు యస్‌సిసిఎల్ & యన్‌టిపిసి తో సహా వాటాదారుల నుండి వ్యాఖ్యలు / సూచనలను ఆహ్వానిస్తూ కమీషన్ వెబ్‌సైట్‌లో పెట్టింది. టియస్ జెన్‌కో యొక్క క్రొత్త పిపిఎ స్టేషన్ల గురించి ఈ రోజు వరకు ఏరకమైన పిపిఎ కమీషన్‌కు అందలేదు.

**2.21 పిపిఎ పునరుద్దరణ/జివికె పరిశ్రమ కొనుగోలు :**

టియస్‌డిస్కంలు జివికె-1ను కొనుగోలు క్రింద తమకు రావలసిన వాటాను పొందుటకు గట్టి ప్రయత్నం చేయాలని అభ్యంతరదారు వాదన యం/యస్ జివికె స్టేజి-1 ప్రాజెక్ట్ పిపిఎ కాలపరిమితి 19 జూన్ 2015తో ముగిసింది. టియస్‌పిసిసి/టియస్ డిస్కంలు ఎక్కువ ధర కారణంగా పిపిఎల పునరుద్ధరణ/ జివికె ప్లాంట్ కొనుగోలునకు చేయవద్దని నిశ్చయించినారు. జివికెప్లాంట్ కొనుగోలుకు ఎందుకు ఎక్కువ ఖర్చు అగునో కారణాలు తెలియచేయాలని అభ్యంతరదారుని ప్రశ్న.

**లైసెన్సీ సమాధానము :**

పిపిఎ(ఆర్టికల్-7.2.1) అనుసరించి. హక్కును కలిగియున్నది. 15సం॥రాల ఒప్పందానికి పొడిగించాలనే నిబంధన లేదు. ఒకవేళ కంపెనీ యొక్క ఆర్ & యం. ప్రతిపాదన బోర్డు అంగీకరించిన టియస్‌ఇఆర్‌సి ధ్రువీకరించితే తప్ప అట్లు చేయట వీలులేదు. ఒకవేళ ఆర్&యం ప్రతిపాదన అంగీకరించడం కాని,

ధ్రువీకరించడం కాని జరుగకపోతే ప్రాజెక్ట్‌ను కొనుగోలు చేయుటకు పిపిఎ షెడ్యూలులో ఏర్పాటు ఉన్నది. టియస్ డిస్కంలు/ఎపి డిస్కంలు యం/యస్ జివికె ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారిని సంప్రదించి ఒక కొనుగోలు ధర నిర్ధారకుని నియమించాలి.

**లైసెన్సీ సమాధానము :** కొనుగోలు ఒప్పంద పునరుద్దరణ సమస్యపై తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి ఒక లేఖ వ్రాయడం జరిగింది. (బి) లాంకో కొండపల్లి వారితో పిపిఎ కాలపరిమితి ముగియుట : ప్రస్తుతం ఉన్న లాంకో కొండపల్లి వారితో పిపిఎ కాల పరిమితి 1-12-2016 న ముగుస్తున్నది. టియస్ డిస్కంలు లాన్‌కో పిపిఎని పునరుద్ధరించాలని ముందు పిపిఎలోని లోపాలను సరిదిద్దాలని, వారి వద్ద నుండి రావలసిని విద్యుత్‌ను పొందాలని అభ్యంతరదారు సూచించినాడు. జివికె-1, లాంకో మరియు స్పెక్ట్రమ్ ప్రాజెక్ట్‌ల విషయంలో అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 4 డిస్కంలు 90% పెట్టుబడి వ్యయం కంటె ఎక్కువ మొత్తాన్ని చెల్లించినవి. వారి పిపిఎల కాలంలో తరుగుదల ఛార్జీలు, వడ్డీ రూపేణ అంత వ్యయాన్ని చెల్లించవలసిన వచ్చింది. పిపిఎల లోప భూయిష్టమైన నియమ నిబంధనల వలన 4 డిస్కంల వినియోగదారులు అధిక ఛార్జీల భారాన్ని మోయవలసి వచ్చింది. ఈ ప్రాజెక్టుల పిపిఎలను కొనుగోలు/పునరుద్దరణ ద్వారా కాని ఒకవేళ టియస్ డిస్కంలు తమ వాటాను పొందలేకపోతే తెలంగాణ వినియోగదారులు నష్టపోతారు.

**లైసెన్సీల సమాధానము :**

తెలంగాణ విద్యుత్ శాఖకు యం/యస్ లంకోతో పిపిఎ పునరుద్దరణకు సంబంధించిన యూనిట్ వ్యయ వివరాలతో ఒక లేఖ వ్రాయడం జరిగింది.

**2.23 : హిందుజా విద్యుత్ కార్పోరేషన్ (లి) నుండి విద్యుత్ సేకరణ :**

నికర విద్యుత్ లభ్యత మరియు స్థిరవ్యయాల అంచనాలో డిస్కంలు విశాఖపట్టణములోని హెచ్‌యన్‌పిసిఎల్ ప్రాజెక్టు గురించి కాని మరియు నెల్లూరు జిల్లాలోని దామోదరం సంజీవయ్య బొగ్గు విద్యుత్ ప్రాజెక్ట్ గురించి కాని, రెండు ప్రాజెక్టులు సిఒడి సాధించినా వాటిని పేర్కొనలేదు. ఒకవేళ టియస్ డిస్కంలు తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలవల్ల ఈ ప్రాజెక్టుల నుండి తమకు రావలసిన విద్యుత్‌ను క్లెయించేయడం లేదా అన్ని అభ్యంతరదారులు అడిగినారు.

**లైసెన్సీల సమాధానము :**

పిపిఎల అనుమతిని సి.ఇ.ఆర్.సి లేదా ఎ.పి.ఇ.ఆర్.సి గాని ఇవ్వలేదు. కావున పిపిఎ సెక్షన్ 21(5) విద్యుత్ సంస్కరణల చట్టము 1998 ప్రకారము చట్టబద్దలు కలిగిలేదు. హిందుజా పిపిఎ కు ఎపిఇఆర్‌సి అంగీకారము లేదు. కావున ఆ పిపిఎ చట్టబద్దంగా చెల్లదు.

**కమీషన్ వైఖరి :**

లైసెన్సీల సమాధానము ఉత్తర్వులో ఉన్నది. ఐనా ఆం.ప్ర పునర్ వ్యవస్థీకరణ చట్టము, 2014 ప్రకారము లైసెన్సీ పిపిఎ చట్టబద్దత గురించి న్యాయ నిపుణుని అభిప్రాయం తెలుసుకోవాలి.

**2.24 యం/యస్ సింగరేణి కాలరీన్ కం(లి)తో గతకాలపు ఎపి.డిస్కంల పిపిఎ :**

రాష్ట్రము ఉమ్మడిగా ఉన్న సమయంలో అప్పటి 4 ఎపి డిస్కంలు యం/యస్ సింగరేణి కాలరీస్‌న కుదుర్చుకున్న ఈపిపిఎ కుదుర్చుకొన్నారు. 29.9.2010న కుదుర్చుకున్న పిపిఎ ఉద్దేశ్యము 2×600యండబ్ల్యూ బొగ్గు విద్యుత్ ప్రాజెక్ట్ (స్టేజి-1) పగడపల్లి వద్ద(గ్రా), జైపూర్ (మం), ఆదిలాబాద్ జిల్లా. ఈ పిపిఎ ఎపిఇఆర్‌సి అనుమతి కొరకై సమర్పించడమైనది. నిబంధన నెం.1, 2008 ప్రకారం ఈ పిపిఎ చెల్లించవలసిన ఛార్జీలని త్రిప్పిపంపినది. సెక్షన్ 86(1) (బి). విద్యుత్ చట్టము 2003 ప్రకారం ఎపి డిస్కంలు మరియు టియస్ డిస్కంలు తగిన పిటిషన్ సమర్పించాలని సూచించడమైనది.

**లైసెన్సీల సమాధానము :**

2010 సం॥ములో ఉమ్మడి ఎపి డిస్కంలు కుదుర్చుకున్న పిపిఎ ని గతకాలపు ఎపిఇఆర్‌సిఇ తన ఆమోదం తెలుపకుండా త్రిప్పి పంపినది. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము విభజింపబడి 2-06-2014 న క్రొత్త తెలంగాణ రాష్ట్రము ఏర్పడినది. మొదటి పిపిఎ కు చట్టబద్ధత లేనందున టియస్ డిస్కంలు యం/యస్ యస్‌సిసిఎల్ తో 1200 యండబ్ల్యూ (2×600 యండబ్ల్యూ) స్థల సామర్థ్యము కొరకు క్రొత్త పిపిఎ కుదుర్చుకున్నారు.

**కమీషన్ ఆలోచన :**

లైసెన్సీ సమాధానము ఉత్తర్వులో ఉన్నది.

**2.25 డిబిఎఫ్ఒఒ క్రింద యం/యస్ టి.పి.సి.ఐ.ఎల్ తో పిపిఎ :**

అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 4 డిస్కంలు టిపి సిఐఎల్ తో ఒక పిపిఎ కుదుర్చుకున్నవి. దీర్ఘకాల ప్రాతిపదికపైన 500 యండబ్ల్యూ పోటీ బిడ్డింగ్ పద్ధతి అనుసరించిన తరువాత కొనుటకు ఈ పిపిఎ ఎంపిక చేయబడి ఎపిఇఆర్‌సి ఆమోదం కూడా పొందినది. టిపిసిఐఎల్ నుండి విద్యుత్ కొనుగోలు ఛార్జీని రూ॥3.58 (కెడబ్ల్యూహెచ్‌కు) రూ॥1.82 స్థిర ఖర్చు (కె.డబ్ల్యూహెచ్ కు) కలుపుకొని నిర్ణయించడమైనది. (పుట సం.109 ఎపిఇఆర్‌సి ఉత్తర్వు 2015-16 ) టియస్ డిస్కంలు & కమీషన్ క్లెయిం ఏమనగా సంప్రదింపుల తరువాత అంగీకరించిన ధర రూ॥4.15 (కెడబ్ల్యూహెచ్) (స్థిర ఖర్చు2.64 కెడబ్ల్యూహెచ్‌కు కలుపుకుని) తక్కువగా ఉన్నది. యథార్థ స్థితి వేరుగా ఉన్నవి. టియస్ డిస్కంలు టిపిసిఐఎల్ యొక్క అదే ప్రాజెక్ట్ నుండి 570 యండబ్ల్యూ విద్యుత్‌ను రూ॥0.82 కె.డబ్ల్యూకు ఎక్కువ చెల్లించి కొనుచున్నారు. ఎపి డిస్కంలు కూడా అంటే స్థిర ఖర్చును ఎక్కువ చెల్లించి కొనుచున్నారు. మరొ రకంగా చెప్పాలంటే సం॥రానికి 4244 యంయు కొనడానికి టియస్ డిస్కంలు పిపిఎ యొక్క 8 సం॥ల కాలంలో రూ॥348 కోట్లు సం॥రానికి అదనంగా మరియు రూ॥2784 కోట్లు అదనంగా చెల్లించుచున్నారు. ఇది 8 సంవత్సరాల పిపిఎ కాలంలో వినియోగదారుల పై రూ॥2784 కోట్లు అదనపు భారము అభ్యంతరదారుని అభ్యంతర మేమనగా 1000 యండబ్ల్యూ విద్యుత్ సేకరణకు డిస్కంలు కమీషన్ నుండి ధ్రువీకరణ పొందినా బిడ్డింగ్ పద్ధతిలో వారి మార్పు 570యండబ్ల్యూ మాత్రమే ఉన్నది దీర్ఘకాల ప్రాతిపదికన 430యండబ్ల్యూ సేకరణను పట్టించుకోలేదు.

**లైసెన్సీల సమాధానము :**

గత టిపిసిఐఎల్ పిపిఎ ప్రకారం 4 డిస్కంలు కేస్-1బిడ్డింగ్ రూట్ విద్యుత్ సరఫరా యూనిట్ -1 నుండి (660 యండబ్ల్యూ) కొరకై 500 యండబ్ల్యూ (నికర) నిమిత్తం అంగీకరించినారు. విద్యుత్ సేకరణ 2010 సం॥లో ఏర్పడి 2011లో ఆర్థిక బిడ్ అనగా వేలంపాటకు సమర్పించడం జరిగింది. గత పిపిఎ 25 సం॥రాల కొరకు అంగీకరించబడినది. కాని 570 యండబ్ల్యూ కొరకు ప్రస్తుత పిపిఎ 2016లో అంగీకరించడమైనది. ఇది 8 సం॥కాల పరిమితికి మాత్రమే కావున పై రెండు వేలం పాటల రేట్లు పోల్చదగినవి కావు. స్వల్పకాలానికి పేర్కొనిన ఛార్జీలు 25 సం॥రాల కాలానికి పేర్కొనిన ఛార్జీల కంటె కొద్దిగా ఎక్కువగా ఉంటాయి. టియస్ జెన్‌కో అధిక సామర్థం చేరికను చేపట్టినందున, టియస్ డిస్కంలు ప్రస్తుత పిపిఎని 8 సం॥రాలకు మాత్రమే పరిమితం చేసింది. కేస్-1 వేలం క్రింద గత పిపిఎలోని స్థిర ఛార్జీలు డిబిఎఫ్ఒఒ క్రింద సం॥రానికి 2%చొ॥న తగ్గుచున్నది. ఇది టియస్ డిస్కంలకు లాభదాయకమగును కావున రెండు పిపిఎ ఛార్జీలు పోల్చుటకు వీలులేదు. విద్యుత్ శాఖ ప్రకటించిన ఆదర్శవేలంపాటల పత్రాల ప్రకారం సేకరణ దారుని ఆవశ్యకతను బట్టి వేలం పత్రాలను ఉపయోగించాలి. డిస్కంలు వేలం పాటలో పాల్గొను అర్హతను వేలం పద్ధతిలో పేర్కొనినారు. కోరిన తేదికి విద్యుత్ సరఫరా చేయడానికి సిద్ధంగా ఉండే సంస్థలు వేలం పాల్గొనవచ్చు తీవ్రమైన ట్రాన్స్‌మిషన్ అవరోధాల కారణంగా క్రొత్తగ్రిడ్‌లోని సంస్థలు విద్యుత్ సరఫరా చేయులేకపోతున్నవి. కావున యస్ఆర్ ప్రాంతంలో ఉన్న సంస్థల నుండి విద్యుత్ పొందుటకు స్వల్పకాలిక / దీర్ఘకాల టెండర్లను పిలుచుట వలన మిగులు విద్యుత్ తక్కువగా ఉన్నది. టెండర్ పద్ధతి ముగిసిన పిదప డిస్కంలు 1500 యండబ్ల్యూ అదనపు సేకరణ నిమిత్తము కమీషన్‌ను సంప్రదించినవి. కాని ప్రస్తుత టెండర్ క్రింద 570యండబ్ల్యూ మాత్రమే సేకరించుటకు వీలున్నది. ఏమైనా యస్ఆర్ ప్రాంతంలో పరిమిత సామర్థ్యాన్ని మరియు టియస్ జెన్‌కో యస్‌జిసి సామర్థ్య చేరికలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సేకరణ పద్ధతిని నిలిపి వేయడమైనది.

సౌర విద్యుత్ టెండర్ విజయవంతం కావడం వలన వ్యవసాయ డిమాండును అధిగమించడానికి, మొత్తం మీద గ్రిడ్‌పై భారాన్ని తగ్గించడానికి వీలు కలిగింది. ఇంకా గౌరవ కమీషన్ వేలం విధానాన్ని దానికి సంబంధించిన ఆదర్శ వేలం పత్రాలు (ఆర్ఎఫ్‌క్యూ, ఆర్ఇపి) కు ఆమోదం తెలిపింది. ఇదంతా కేంద్రప్రభుత్వ విద్యుత్ శాఖ ప్రకటించిన మార్గ దర్శకాలను అనుసరించి జరిగింది.

**కమీషన్ వైఖరి :**

టిపిసిఐఎల్ యూనిట్ -2 నుండి డిబిఎఫ్ఒఒ క్రింద విద్యుత్ సేకరణకు గాను కమీషన్ ఒక వివరణాత్మ ఉత్తర్వును జారీచేసినిది. అన్ని సమస్యలు ఉత్తర్వులో పరిగణించబడినది.

**2.26 :** కెటిపిపి స్టేజి-2 మరియు యస్‌సిసిఎల్‌పిపిఎ పై ప్రజావాణి సమావేశము టియస్ జెన్‌కో క్రొత్త సంస్థల పిపిఎలు కమీషన్ చేత ఇంతవరకు ధ్రువీకరించబడలేదు. ఈ సంస్థల విద్యుత్ కొనుగోలు ఖర్చు దేనిమీద ఆధారపడి నిర్ణయం జరిగిందో స్పష్టంగా తెలియడం లేదు. ఇంతకు పూర్వం కాగ్ ఈ విషయమై సందేహాలు వెలిబుచ్చినది. కాగ్ తన 2010 నివేదికలో కాకతీయ-1 సంస్థను పరిశీలించి

రూ.555.48 కోట్లు(26.74%) ఎక్కువ ఖర్చు జరిగినట్లు పేర్కొన్నది. మార్చి 14తో అంతమయ్యే సం॥రానికి కాగ్ తన నివేదికలో ఇలా పేర్కొన్నది. కెటిపిపి స్టేజి-2 యొక్క ముడినీటి పైప్‌లైన్ కొరకు ఖరీదైన పైపులను ఎంపిక చేయడం వలన రూ॥43.30 కోట్ల అదనపు ఖర్చు జరిగింది. అభ్యంతరదార్లు టియస్ జెన్‌కో యొక్క క్రొత్త సంస్థల పిపిఎ లపైన ప్రజలతో సమావేశాలు నిర్వహించాలని కమీషన్‌ను కోరినాడు.

**లైసెన్సీల సమాధానము :**

ఛార్జీల నిర్ణయానికి అవసరమైన మొత్తము సమాచారాన్ని టియస్ఇఆర్‌సికి అందుబాటులో ఉంచబడును.

**కమీషన్ వైఖరి :**

కెటిపిపి స్టేజి-2, పిపిఎకు సంబంధించి పిపి మరియు ఛార్జీల పిటీషన్ కమీషన్ ముందు ఇంతవరకు సమర్పించబడలేదు. ఎప్పుడు సమర్పించబడితే అప్పుడు కమీషన్ అభ్యంతరదారులేవనెత్తిన సమస్యలను పరిశీలిస్తుంది.

**ఎఆర్ఆర్ అంశాలపై అభ్యంతరాలు/సూచనలు.**

**2.27 :** పిజిసిఐఎల్ మరియు యుఎల్‌డిసి ఛార్జిల క్రింద అమితమైన ఎక్కువ అంతర్ రాష్ట్రీయ ట్రాన్స్‌మిషన్ ఛార్జీలను క్లెయించేయుట, గౌరవ కమీషన్ ఆ.సం.2015-16 ఛార్జీల ఉత్తర్వులో పిజిసిఐఎల్ మరియు యుఎల్‌డిసి ఛార్జీలను రూ॥247.06 కోట్లు (టియస్‌యస్‌పిడిసిఎల్ కొరకు) మరియు రూ॥111.53 కోట్లు (టియస్‌యన్‌పిడిసిఎల్ కొరకు) ధ్రువీకరించినది. దీనికి వ్యతిరేకంగా ఆ.సం.2016-17 క్లెయిం రూ॥ 892.78 కోట్లు & రూ॥372.67 కోట్లు ఇది 225% & 234% 2015-16 ధ్రువీకరించిన ఛార్జీల కంటే ఎక్కువ అలా ఎక్కువ పిజిసిఐఎల్ & యుఎల్‌డిసి ఛార్జీలు క్లెయించేయుటకు తగిన కారణాలను పిటీషనర్ తెలియ చేయలేదు. కాబట్టి అట్టి పిజిసిఐఎల్ & యుఎల్‌డిసి ఛార్జీల పెంపును ఎట్టి పరిస్థితిలోను గౌరవ కమీషన్ అనుమతించదు.

**లైసెన్సీల సమాధానము :**

ఎనర్జీ లోటును అధిగమించుటకు స్వల్ప కాల వనరుల నుండి విద్యుత్ సేకరణ చేయాలి. అది పిజిసిఐఎల్ ఛార్జీలను పెంచును. పిజిసిఐఎల్ ఛార్జీల పెరుగుదలకు మరొక కారణం -టిపిసిఐఎల్ యూనిట్-2 నుండి సేకరించే విద్యుత్ ఛార్జీలు

**కమీషన్ వైఖరి :**

సిఇఆర్‌సి ప్రతి త్రైమాసిక పిజిసిఐఎల్ ఛార్జీలను కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి నిబంధనలు, 210 ప్రకారము నిర్ణయిస్తుంది. సవరణలు కూడ చేస్తుంది. సిఇఆర్‌సి నిర్ణయించిన ఛార్జీలు గత సంవత్సరంలో మూడు రెట్లు (3×) పెరిగినవి. ఇంకా లైసెన్సీలు పేర్కొనిన ప్రకారం స్వల్పకాల వనరుల నుండి విద్యుత్ సేకరణ పెరిగింది. లోటును భర్తీ చేయుటకు ఈ అవసరం కలిగింది. ఇది కూడ పిజిసిఐఎల్ ఛార్జీల పెరుగుదలకు కారణం. యుఎల్‌డిసి ఛార్జీలు కొద్దిమొత్తం ఐయన్ఆర్ 870 కోట్లు ఇద్దరు లైసెన్సీలకు కలిపి ధ్రువీకరించబడినది.

**2.28 : వినియోగదారు లోడ్ మరియు అమ్మకాలు వృద్ధికి వినియోగదారుల డిపాజిట్ల పెరుగుదల నైష్పత్తికంగా లేదు :**

వినియోగదారుల డిపాజిట్ల పెరుగుదల లోడ్& అమ్మకాల వృద్దికి సంబంధం కలిగి ఆ.సం.2016 –17లో వినియోగదారుల డిపాజిట్ పెరుగుదల 2014–15 కంటే 210% (ఐయన్ఆర్ 413.46 కోట్లు) ఎక్కువ. కాని వినియోగదారుల అమ్మకాలు మాత్రము 20% (5,586.64యంయు) అభ్యంతరదారు చెప్పునది ఏమనగా పిటిషనర్ అంచనా వేసిన వినియోగదారుల డిపాజిట్ల పెరుగుదల లోడ్ వృద్ధి, అమ్మకాల వృద్దికి (పిటీషనర్ అంచనా వేసిన) అను డిపాజిట్ల పెరుగుదలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరడమైనది.

**లైసెన్సీల సమాధానము :**

లోడ్ పెంచిన సమయంలో లేదా క్రొత్త సర్వీసు విడుదల సమయంలో వినియోగదారుల నుండి సేకరించిన డిపాజిట్లు అంచనా వేయబడిన ఆదాయానికి ప్రత్యక్షంగా నైష్పత్తిక సంబంధం కలిగి ఉన్నది. ఆదాయ శాతంలో పెరుగుదల అమ్మకాల శాతంలో పెరుగుదలతో సంబంధం లేకుండా ఉన్నది. దీనికి కారణం వివిధ వినియోగదారులకు వర్తించే వివిధ ఛార్జీల రేటు

**కమీషన్ వైఖరి :**

లైసెన్సీ ఇచ్చిన సమాధానము సంతృప్తికరంగా ఉన్నది.

**ప్రభుత్వ సబ్సిడి గురించి అభ్యంతరాలు/సూచనలు**

**2.29 : తెలంగాణ ప్రభుత్వం నుండి సబ్సిడి క్లెయిం.**

అభ్యంతరదారు చెప్పునది ఏమనగా ప్రభుత్వం ఏ తరగతి వినియోగదారునికైనా సబ్సిడి విద్యుత్తును లేదా ఉచిత విద్యుత్‌ను ఇవ్వడానికి సిద్దంగా ఉన్నది. ఏమైనా అటువంటి కేసులలో పూర్తి సబ్సిడి సమకూర్చాలి. పారిశ్రామిక వినియోగదారులపై భారం మోపి సబ్సిడి ఇచ్చే పరిస్థితి ఉండకూడదు. ఒకవేళ టారిఫ్ విధానము పంపిణిలైసెన్సీలు మరియు రాష్ట్ర ప్రభుత్వమ చేత సంకలనం చేయబడక పోతే రాష్ట్ర ప్రభుత్వమే తప్పక 100% సబ్సిడిని సమకూర్చవలెను.ఇంకా 2016–17 సబ్సిడి ఆవశ్యకతను 2016–17 అంచనా వేసిన అమ్మకాలను లెక్కలోనికి తీసికొని రూపొందించడం జరిగినది. తెలంగాణ డిస్కంలు అంచనావేసిన ఆదాయము మరియు సేవా వ్యయము (ఐయన్ఆర్ 3268.26 కోట్లు+ఐయన్ఆర్4,125.72 కోట్లు = ఐయన్ఆర్7,393.97 కోట్లు) ఏది ఏమైనా ఐయన్ఆర్ 7,393.97 కోట్లు మొత్తం సబ్సిడి అవసరము ఉండగా రాష్ట్ర బడ్జెట్ (ఆ.సం.2016–17)లో సబ్సిడి కేటాయింపు ఐయన్ఆర్ 4,470.10కోట్లు మాత్రమే ఉన్నది.

**అభ్యంతరదారుని విన్నపము :**

గౌరవ కమీషన్ ఆ.సం 2016–17కు గాను క్రింది తరగతుల వారికి ఒకేరకమైన పూర్తి సబ్సిడిని

ధ్రువీకరించాలి. ఎల్‌టి-1 గృహ, ఎల్‌టి-3 పారిశ్రామిక-కోళ్ళఫాంస్, ఎల్‌టి-5 వ్యవసాయ మరియు హెటి-1(ఎ) పారిశ్రామిక - కోళ్ళఫాంస్ మరియు ఇతర అనువర్తించే తరగతులకు అభ్యంతరదారు అంచనా వేసిన సబ్సిడీ మొత్తం రూ॥ 3,268.26 కోట్లు టియస్‌యస్‌పిడిసిఎల్ కొరకు మరియు 4,125.72 కోట్లు టియస్‌ఎన్‌పిడిసిఎల్ కొరకు 2016-17కు గాను దీనిని గౌరవ కమీషన్ పరిగణించవచ్చును.

**<u>లైసెన్సీల సమాధానము :</u>**

గౌరవ కమీషన్ ఛార్జీల ఉత్తర్వు జారీ చేసే సమయంలో ప్రస్తుత సం॥రానికి లైసెన్సీ ఆదాయ ఆవశ్యకతను అంచనా వేయును ఆదాయ లోటును గూర్చి మరియు తెలంగాణ ప్రభుత్వంతో సంప్రదించి ప్రభుత్వ సబ్సిడినీ గూర్చి ప్రస్తావించును.

**<u>కమీషన్ వైఖరి :</u>**

కమీషన్ క్రింది అంశాలను పరిశీలించిన పిదప సబ్సిడి పొందే తరగతుల వారికి వర్తించే ఛార్జీలను నిర్ణయిస్తుంది.

1. ప్రస్తుతం ఉన్న ఛార్జీలు
2. గత సం॥ కంటె సగటు సరఫరా వ్యయం క్రమంగా పెరుగుదల పై అంశాలపై ఆధారపడి జాతీయ ఛార్జీల విధానంతో ముడిపడి ఉన్నందున క్రాస్ సబ్సిడిని పెంచకూడదని సబ్సిడి తరగతుల వారి ఛార్జీలను కమీషన్ నిర్ణయించినది.

ఛార్జీల నిర్ణయానికి ముందు ధ్రువీకరించిన ఎఆర్ఆర్ మొత్తాన్ని పొందుటకు సబ్సిడి తరగతులకు కమీషన్ ఆ ప్రత్యేక తరగతి వారీ సేవా వ్యయాన్ని, ప్రస్తుత ఛార్జీలను, లభించే క్రాస్ సబ్సిడీని పరిశీలించింది. ఆ విధంగా సంపూర్ణ వ్యయ రికవరి ఛార్జీల షెడ్యూల్ తయారు చేయబడినది. మరియు సెక్షన్ 65 విద్యుత్ చట్టము 2003 క్రింద ప్రభుత్వానికి పంపడం జరిగినది.

**2.30 ప్రభుత్వం సబ్సిడిని చెల్లించపోవుట :-**

తాత్కాలిక ప్రాతిపదికపై ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేయు సమయంలో ఇస్తానని వాగ్దానం చేసిన సబ్సిడిని ప్రభుత్వం ఇవ్వనందువలన అది వినియోగదారులపై వడ్డీ భారంగా మారిందని అభ్యంతరదారు అభిప్రాయపడినాడు.

**<u>లైసెన్సీల సమాధానము :</u>**

ఛార్జీల ఉత్తర్వులో పొందుపరచిన విధంగా ప్రభుత్వం సమయానికి సబ్సిడీని చెల్లిస్తున్నది. ప్రభుత్వం ఇంకా ఏదైనా అదనంగా అధిక ధరల విద్యుత్ కొనుగోలు కొరకు ఇవ్వదలచుకొంటే దానిని ఆర్థిక పునర్‌నిర్మాణ ప్రణాళిక (ఎఫ్ఆర్‌పి) క్రింద ఆ.సం. 2012-13 వరకు ఇవ్వడానికి ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉజ్వల డిస్కం అస్యూరెన్స్ యోజన (ఉదయ్) స్కీంలో చేరుటకు సమ్మతించినది.

దీని వలన రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలు చేరుటకు సమ్మతించినది. దీని వలన రాష్ట్ర ప్రభుత్వం డిస్కంల 75% అప్పులను (30.09.2015 న కలవి) తాను భరిస్తుంది.

**కమీషనర్ వైఖరి :**

లైసెన్సి సమాధానము ఉత్తర్వులో ఉన్నది. ఏది ఏమైనా లైసెన్సీలు ముట్టిన సబ్సిడి మొత్తం (తేది & నెలతో సహా) వివరాలను తెలియ చేయవలసి ఉండును.

**సేవా వ్యయము మరియు సగటు సరఫరా ఖర్చుపై అభ్యంతరాలు సూచనలు :**

**2.31.** ఛార్జీ తప్పని సరి సగటు సరఫరా ఖర్చులో 20% ఉండాలి. సవరించిన ఛార్జీల విధానం ప్రకారం ఛార్జీలు సమర్థవంతమైన విద్యుత్ సరఫరా ఖర్చును మరియు అన్ని వినియోగతరగతుల ఛార్జీలను (దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వినియోగదారుల 20% సగటు విద్యుత్ సరఫరా ఖర్చుకు లోబడి ఉండాలి. అనుదానిని మినహాయించి) ప్రతిబింబించవలెను. మరొక ముఖ్య విషయ మేమనగా బిపిఎల్ తరగతుల వారికి కూడ ఒక నిర్ధారిత స్థాయి వినియోగానికి నిర్ణయించిన ఛార్జీ తప్పక కనీసం సగటు సరఫరా వ్యయంలో 50% ఉండాలి. అభ్యంతరదారు సూచించునది ఏమనగా – పిటీషనర్ అన్ని వినియోగదారుల తరగతులకు తరగతి వారే సిఓయస్ లెక్కించి నాడు కాని అది ఆ విధంగానే ఛార్జీల నిర్ణయానికి ఉపయోగించలేదు. ఇది తరగతి వారే సిఓయస్ గణనలోపాన్ని తెలియచేస్తుంది. మరియు తప్పుదారి పట్టిస్తుంది. గృహేతర (వాణిజ్య) మరియు హెచ్‌టి చార్జీలు సగటు సరఫరా వ్యయంలో 120% పైగా ఉన్నవి. విద్యుత్ చట్టం మరియు ఛార్జీల విధానము ప్రకారం, పారిశ్రామిక వినియోగదారుల వంటి సబ్సిడి వినియోగ దారులపై భారం మోపకూడదు. 20% సగటు సరఫరా ఖర్చు అనుపరిమితికి లోబడి సబ్సిడీ పొందిన తరగతుల నుండి సగటు సరఫరా వ్యయాన్ని రికవరి చేయాలి. సబ్సిడి తరగతుల ఏ ప్రయోజనాన్ని ఐనా ప్రభుత్వ సబ్సిడి నుండి లైసెన్సీ రికవరి చేయాలి. వినియోగదారులపై ఆభారాన్ని వేయకూడదు. వీటిని పరిశీలించి అభ్యంతరదారు చెప్పునది ఏమనగా – పారిశ్రామిక వినియోగదారుల ఛార్జీల స్వరూపం చట్టప్రకారం చెల్లదు. విద్యుత్ చట్టము మరియు ఛార్జీల విధానానికి ఇది విరుద్దము.

**లైసెన్సీల సమాధానము** :

హెచ్‌టి–1 తరగతి 7.5% పెరిగితే సర్వీసు వ్యయము 14.2% పెరిగిందని లైసెన్సీ ప్రతిపాదించాడు. హెచ్‌టి–1 తరగతి క్రాస్ సబ్సిడి 117% గా ఉన్నది. గుర్తుంచుకోవలసినది ఏమనగా – నిజంగా అవసరమైనవారు ప్రత్యేకంగా గృహ వినియోగదారులు వినియోగము= 100 యూనిట్స్/నెలకు) తగ్గించిన ఛార్జీలకు విద్యుత్ ప్రయోజనాలు పొందాలి. లైసెన్సీలు చెప్పునదేమనగా – 2016–17 ఛార్జీల ప్రతిపాదన సమయంలో వాటాదారుల అభిప్రాయాలను పరిశీలించినారు. రాష్ట్రంలో వివిధ వినియోగదారులకు హేతు బద్దమైన ఛార్జీలను సమకూర్చుటకు మరియు రెవెన్యూలోటును పూడ్చుటకు వారు దృఢమైన ప్రయత్నం చేసి యున్నారు.

జాతీయ ఛార్జీల విధానము ప్రకారం, వినియోగదారుల ఛార్జీలను సిఓయస్ లో 20% ఉండే విధంగా

నిర్ణయించాలి. కావున నిర్ణయించిన ఛార్జీలు సిఒయస్ కంటె ఎక్కువ సబ్సిడి వినియోగదారుల ఛార్జీలు సిఒయస్ కంటె తక్కువ.

ఏది ఏమైనా ఛార్జీల నిర్ణయ విధానం ప్రకారం లైసెన్సీ ఛార్జీల ప్రతిపాదన సమయంలో సాధ్యమైన ప్రతిచోట సగటు సరఫరా వ్యయంలో 20% మించకుండా ఉండే విధంగా అన్ని ప్రయత్నాలు చేసినాడు.

**కమీషన్ వైఖరి** :

ప్రతి తరగతికి ఛార్జీలను నిర్ణయించే సమయంలో కమీషన్ క్రింది అంశాలను పరిగణించినది.

ఎ) ప్రస్తుతం ఉన్న ఛార్జీలు

బి) గత సం॥ కంటె సగటు సరఫరా ఖర్చు పెరుగుదల కావున కొన్ని తరగతుల క్రాస్ సబ్సిడి పెరుగదు.

సి) ఈ సం॥లో సబ్సిడి తరగతుల వారికి ఛార్జీల పెరుగుదల లేకుండా చేయుట.

ఈ విధంగా జాతీయ ఛార్జీల విధాన సూత్రలను సాధించుట

## 2.32 రైల్వే ట్రాక్షన్

ఎ) రైల్వే ట్రాక్షన్ కొరకు సర్వీసు వ్యయము మరియు ఛార్జీలు రైల్వే ట్రాక్షన్ సర్వీసు వ్యయము క్రింది విధంగా ప్రతిపాదించడమైనది.

| డిస్కం | మొత్తం మీద సేవా వ్యయము (ఐయన్ఆర్/కెడబ్ల్యూ) |
|---|---|
| టియస్‌యస్‌పిడిసిఎల్ | 6.35 |
| టియస్‌యస్‌పిడిసిఎల్ | 6.66 |
| సగటు | 6.50 |

సిఒయస్ కెడబ్ల్యూ హెచ్ లో లెక్కించడం వలన ఎనర్జీ కెవిఎహెచ్‌లో లెక్కించడం జరిగింది.

సేవా వ్యయము మరియు రైల్వే ట్రాక్షన్ హెచ్‌టి-5 తరగతి ఛార్జీ పోలిక క్రింద ఇవ్వబడినది.

| సంవత్సరము | డిస్కంల సగటు సిఒయస్(ఐయన్ఆర్/కెడబ్ల్యూహెచ్) | ట్రాక్షన్ ఛార్జీ (ఐయన్ఆర్/కెడబ్ల్యూహెచ్) | %మార్పు |
|---|---|---|---|
| 2015-16 | 5.64 | 6.80 | 20.56% |
| 2016-17 | 6.50 | 7.48 | 15.08% |
| % గత సం॥ కంటె పెరుగుదల | 15.25% | 10% | |

పై పట్టికలను అనుసరించి జాతీయ ఛార్జీల విధానాన్ని బట్టి ట్రాక్షన్ ఛార్జీ 15.08% పెరిగిందని తెలుస్తున్నది.

జాతీయ ఛార్జీల విధానం ప్రకారం ఛార్జీలను 20%లో ఉంచుటకు డిస్కంలు సిఒయస్ ను పెంచుచున్నట్లు గోచరిస్తున్నది. డిస్కంలు సిఒయస్‌ను పెంచి చూపించినపుడు సిఒయస్ లెక్క కట్టే సమయంలో తప్పక కొన్ని క్రాస్ సబ్సిడీ అంశాలు కల్సి ఉంటాయి.

**లైసెన్సీల సమాధానము :**

ఎ) సగటు సరఫరా ఖర్చు (సిఒయస్) ఐయన్ఆర్ 5.64 (యూనిట్‌కు) (2015–16 సం॥నికి కమీషన్ ధృవీకరించినట్లు) నుండి6.44(యూనిట్‌కు) వరకు (రాష్ట్ర స్థాయిలో టియస్ లైసెన్సీలు అంచనా పెరిగింది.

**రాష్ట్ర స్థాయిలో సిఒయస్ పెరుగుదలకు ప్రధానకారణాలు**

**కొనుగోలు వ్యయంలో పెరుగుదల :**

విద్యుత్ డిమాండు పెరిగిని కారణంగా ఆ.సం. 2016–17లో అంచనా వేసిన విద్యుత్ కొనుగోలు ఖర్చు ఎక్కువగా ఉన్నది.

**చరవ్యయంలో పెరుగుదల :**

లైసెన్సీల పెట్టుబడి పెరగడం, ఉద్యోగుల వేతనాలు పెరగడం వలన ఆ.సం. 2015–16 లో ఉన్న ధ్రువీకరించిన పంపిణీ వ్యయము రూ॥ 3,034 కోట్లు రూ॥ 3,658 కోట్లకు పెరిగింది. ప్రస్తుత లోటును భర్తీ చేయుటకు క్రొత్త దీర్ఘకాల పిపిఎలు ప్రవేశించినవి. అవి కేంద్ర ట్రాన్స్‌మిషన్ ప్రయోజనము మరియు స్వల్పకాలిక కొనుగోళ్ళతో అనుసంధానం చేయబడినది. తత్ఫలితంగా పిజిసిఐఎల్ ఖర్చులు ఐయన్ఆర్ 362 కోట్ల నుండి ఐయన్ఆర్ 1,257 కోట్ల వరకు పెరిగినవి. ఇట్టి సిఒయస్ పెరుగుదల 2016–17కు టియస్‌యస్‌పిడిసిఎల్ యొక్క ఐయన్ఆర్ 4,168.69 కోట్ల ఆదాయలోటుకు దారితీసింది. ఆదాయలోటును తీర్చుకొనుటకు లైసెన్సీ ఎన్నో చర్యలు చేపట్టినాడు. విద్యుత్ పొదుపు చర్యలు, నష్టం తగ్గించుకొనే చర్యలు చేపట్టినపుడు. అదే వరుసలో 2016–17కు కొన్ని వినియోగదారుల తరగతుల ఛార్జీలను పెంచడమైనది.

బి. విద్యుత్ కొనుగోలు పెరగడం, నికర పని వ్యయాలు పెరగడం వలన డిస్కంలు అన్ని తరగతుల ఛార్జీలు పెంచే ప్రతిపాదన చేయక తప్పలేదు.

**కమీషన్ వైఖరి :**

కమీషన్–రైల్వే ట్రాక్షన్ (హెచ్‌టి క్యాటగరి–5 ఛార్జీని క్రింది అంశాలను పరిగనలోనికి తీసికొని నిర్ణయించినది.

1. ప్రస్తుతఛార్జీ (ఆ.సం. 2015–16)

2. గత సం॥ కంటె సగటు సరఫరా వ్యయము (30పైసలు) పెంపు.

3. పెరిగిన సరఫరా ఖర్చుకు అనుగుణంగా ప్రస్తుత ఛార్జీలపై 30 పైసలు ఎక్కువగా ఉండునట్లు ఛార్జీలు నిర్ణయించబడినవి.

సర్వీసు వ్యయాన్ని మరియు పొందదగిన సబ్సిడిని లెక్క కట్టునపుడు కమీషన్ లైసెన్సీలు ప్రతిపాదించిన సిఒయస్‌ను క్షుణ్ణంగా పరిశీలించినది. సాధారణ నియమాల ప్రకారమే సిఒయస్‌ని లెక్క కట్టింది.

**2.33 కుదిరిన డిమాండును అనుమతించుట :**

శ్రీ ఎ.వి.యస్. సురేశ్ గారు (కామినేని స్టీల్ & పవర్ ఇండియా (ప్రై.లి) వారు) ఏ రకమైనా పెండింగ్ బిల్లు లేదా బాకీల పరిష్కార ప్రస్తావన లేకుండా కాంట్రాక్టెడ్ డిమాండ్ డిరేషన్ డిరేషన్ ఆఫ్ కాంట్రాక్టెడ్ డిమాండ్)ను అనుమతించాలని కోరినారు. కనెక్షన్ తొలగించిన కాలానికి వినియోగ ఛార్జీల పన్నును విధించకూడదు.

**లైసెన్సీల సమాధానము :**

బిల్లులు/బాకీల పరిష్కార ప్రస్తావన లేక సియండి డిరేషన్ జరుగుతుంది. తొలగించిన సర్వీసు సరఫరా పునరుద్దరణ విషయంలో మాత్రం రావలసిన బాకీలు పరిష్కారం అయిన తరువాత మాత్రమే సర్వీసు పునరుద్దరించడం జరుగుతుంది. ఒక వేళ విద్యుత్ వినియోగించకపోయినా సరఫరా ఒప్పంద నియమ నిబంధనలను బట్టి అంగీకరించిన వినియోగ ఛార్జీలను చెల్లించాలి. ఎందుకనగా లైసెన్సీ "విద్యుత్ ఛార్జీలను చెల్లించకపోవడం వలన, విద్యుత్ చౌర్యము లేదా అనధికార వినియోగము లేదా ఇతర ఏదైనా హేతుబద్ధ కారణం వలన " విద్యుత్ సరఫరా తొలగించినందున ఆ సందర్భంలో కూడా అంగీకరించిన విద్యుత్ ఛార్జీలు చెల్లించాలి.

**కమీషన్ వైఖరి :**

కమీషన్ లైసెన్సీల అభిప్రాయాన్ని అంగీకరిస్తున్నది. సియండి డిరేషన్ పరిగణించిన తరువాత సరఫరాను పునరుద్దరించవచ్చును. హెచ్‌టి-1(బి) వారికి కాకుండా మిగతా అన్నితరగతుల వారికి కనీస విద్యుత్ వినియోగ ఛార్జీల విషయంలొ లైసెన్సీ ఛార్జీల ఉత్తర్వును అనుసరించి తగిన ఛార్జీ విధించవచ్చును.

**2.34 కొన్ని తరగతులకు సబ్సిడినీ వర్తింపచేయుట - క్రాస్ సబ్సిడీ తొలగింపునకు విన్నపము :**

సెక్షన్ 61(జి) విద్యుత్ చట్టము 2003 ఇలా తెలియచేస్తున్నది. "ఛార్జీల ఉత్తర్వు విద్యుత్ సరఫరా వ్యయాన్ని ప్రతిబింబించును. కమీషన్ పేర్కొనిన సమయంలో క్రాస్ సబ్సిడిని తగ్గిస్తుంది లేదా తొలగిస్తుంది.

వివిధ లైసెన్సీల సర్వీసు వ్యయం మరియు ఆదర్శ ఛార్జీల ప్రణాళికల నుండి గ్రహించినది ఏమనగా-కొన్ని తరగతుల వారికి ఎక్కువగా సబ్సిడి ఇచ్చి రైల్వే వంటి ఇతర వినియోగదారులకు క్రాస్ సబ్సిడి విధించబడుచున్నది. సెక్షన్61(జి) విద్యుత్ చట్టము, 2003 ప్రకారం దీనిని రద్దు చేయవలసిన అవసరమున్నది. రైల్వేశాఖ హెటిటి-5 తరగతి వారికి హేతుబద్ధమైన తగిన ఛార్జీని నిర్ణయించమని గౌరవ కమీషన్‌కు విజ్ఞప్తి చేసింది. క్రాస్ సబ్సిడిని క్రమంగా సున్నాకు తగ్గించాల్సి ఉన్నది.

**లైసెన్సీల సమాధానము :**

జాతీయ ఛార్జీల విధానము సబ్‌క్లాజ్2 క్లాజ్ 8.3లో పేర్కొనినట్లు "లక్ష్యాన్ని సాధించుట కొరకు ఛార్జీల విధానము విద్యుత్ సరఫరా వ్యయాన్ని ప్రతిబింబించవచ్చును. సగటు సరఫరా వ్యయంలోని 20%గా ఛార్జీలు ఉండే విధంగా కమీషన్ ఒక ఆచరణ పత్రాన్ని ప్రకటిస్తుంది. ఇది కొన్ని మధ్యంతర మైలు రాళ్ళను కలిగి ఉంటుంది. ఇవి క్రమంగా క్రాస్ సబ్సిడి తగ్గింపుపై ఆధారపడి ఉంటాయి. ఎక్కువ సాధ్యపడితే అక్కడ విద్యుత్ సరఫరా వ్యయంలో ఛార్జీలు 20%కి లోబడి ఉండే విధంగా లైసెన్సీ ఛార్జీల ప్రతిపాదనలో అన్ని ప్రయత్నాలు చేయును. హెచ్‌టి-5 రైల్వే/ట్రాక్షన్ ప్రతిపాదన ఏమనగా - ప్రతిపాదించిన ఛార్జీ లైసెన్సీ సగటు వ్యయంలో +/-లోబడి ఉండాలి.

**కమీషన్ ఆలోచన :**

ఆభ్యంతరదారు పేర్కొనిన సెక్షన్ 61(జి)క్రింది విధంగా సవరించడం జరిగింది.

"ఛార్జీలు విద్యుత్ సరఫరా వ్యయాన్ని ప్రతిబింబించును. కమీషన్ పేర్కొనిన ప్రకారం క్రాస్ సబ్సిడిని తగ్గించును."

క్రాస్ సబ్సిడిని తగ్గించుట కొరకు కమీషన్ ఆచరణ పత్రము పేర్కొనక పోయినా సరియైన సమయంలో క్రాస్ సబ్సిడిని తగ్గించినది.

**2.35**. హెచ్‌టి-1(బి) ఫెర్రో అల్లాయస్‌తో రైల్వే/ట్రాక్షన్ పోలిక హెట్‌టి-1(బి) తరగతి క్రింద విద్యుత్ పరిశ్రమలు 2015-16 నుండి ఎటువంటి పెరుగుదల లేకుండా రూ॥ 4.80 యూనిట్‌కు ప్రతిపాదించినవి. రైల్వే ట్రాక్షన్ ఛార్జీ రూ॥7.48 (యూనిట్‌కు) ప్రతిపాదించినది ఇది హెచ్‌టి -1(బి) తరగతికి ప్రతిపాదించిన ఛార్జీ కన్న 55.8% ఎక్కువ

రైల్వే ట్రాక్షన్ కూడ విద్యుత్ అవసరమైనది. ప్రయాణికులకు మరియు వస్తు సరఫరా రైల్వేసర్వీసులకు దినమంతా పని ఉంటుంది. పీక్ పీహిడ్ నాన్ పీరియడ్ అని వ్యత్యాసం అని ఏమీలేదు. ఇది లైసెన్సీల లోడుపునాది. (డేట్ లోడ్) మరియు గ్రిడ్ స్థిరత్వాన్ని బలపరుచును ఇదే కాకుండ రైల్వేలు అధిక విద్యుత్ కారకమును నిర్వహిస్తున్నది. రైల్వేలు దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడుపడేది. కనుక ఇదేమంత గొప్పది కాదు.

రైల్వేలు కమీషన్‌కు విజ్ఞప్తి చేసినది ఏమనగా ప్రోత్సహించే, అధిక ప్రాధాన్యమిచ్చే పద్ధతి / హెచ్‌టి-(బి) రెండింటిలో ఏది న్యాయం సమ్మతం కాదు మరియు విద్యుత్ చట్టము 2003 (సెక్షన్ 61) మూల సూత్రాలకు విద్ధంగా ఉన్నదేది అనే విషయాన్ని కమీషన్ నిర్ణయించాలి.

**లైసెన్సీల సమాధానము :**

ఫెర్రొ అల్లాయస్ విద్యుత్ ప్రోత్సాహక పరిశ్రమ. మరియు విద్యుత్ వ్యయము ఉత్పత్తి వ్యయంతో ముడిపడి ఉంటుంది. తెలంగాణలో ఉన్న ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలు కూడ జాతీయ, అంతర్జాతీయ

కారణాల మిశ్రమము వలన తీవ్ర సమస్యలను ఎదుర్కొనుచున్నవి.

పై కారణాలను పరిగణించి తెలంగాణ ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలను సమర్థవంతంగా తయారు చేయుటకు లైసెన్సీ ఈ తరగతి వారి ఛార్జీలను పెంచకుండా ప్రతిపాదించినాడు. హెచ్‌టి-1(బి) & రైల్వే ట్రాక్షన్ వాటి లక్షణాలను బట్టి ప్రత్యక్షంగా పోల్చుటకు వీలుపడదు. రైల్వే ట్రాక్షన్ ఎక్కువ లోడ్ కారణంగా ఇతర హెచ్‌టి వినియోగదారుల వలె కాక ఏవిధమైన డిమాండు ఛార్జీలు చెల్లించవలసిన అవసరం లేకుండా మినహాయించబడినారు.

**కమీషన్ వైఖరి :**

విద్యుత్ చట్టము 2003 లో సూచించిన కారణాల మీద ఆధాపడి కమీషన్ వినియోగదారుల తరగతులను నిర్ణయించినది. ఫెర్రో అల్లాయస్ ఒక విద్యుత్ ప్రోత్సాహక తరగతి చెందినది. వారు కనీసం తిరిగి తీసుకొనే (మినిమమ్ ఆఫ్ టేక్) ఛార్జీల స్థితిని కలిగి ఉన్నారు. కాని రైల్వే ట్రాక్షన్ అటువంటి స్థితిని కలిగి లేదు.

**2.36 హైద్రాబాద్ మెట్రోరైలు**

ఎ. హెచ్‌టి-5(ఎ) రైల్వే ట్రాక్షన్ మరియు హెచ్‌టి-5(బి) హెచ్‌యంఆర్ మధ్య పోలిక

2016-17 ఛార్జీల ప్రతిపాదనలో హెచ్-5 తరగతి రెండు భాగాలుగా విభజించబడినది. (1) హెచ్-5(ఎ) రైల్వే ట్రాక్షన్ మరియు (2) హెచ్‌టి-5 (బి) హెచ్‌యం.ఆర్ ట్రాక్షన్.

ప్రతిపాదించిన రైల్వేట్రాక్షన్ ఛార్జీ ఐయన్ఆర్ 7.48 యూనిట్‌కు హెచ్‌టి-5(బి) హెచ్‌యంఆర్ ట్రాక్షన్ ఛార్జీ కంటె 18పైసలు ఎక్కువగా ఉన్నది. ఎందుకనగా రెండు కూడ ఒకే రకమైన ప్రజారవాణా కొరకు ఒకే రకమైన వోల్టేజి స్థాయిని ఉపయోగించుకొనుచున్నారు.

బి) హెచ్‌యంఆర్‌కు అధిక సిఒయస్ నిర్ణయించడం ప్రభుత్వ సూచనానుసారము ఆర్టికల్ 6.4 కన్సెషన్ ఒప్పందము మరియు హైద్రాబాద్ మెట్రోరైల్ ప్రాజెక్టు నివేదిక 8.9 మీద ఆధారపడి లైసెన్సీ సమర్పించిన ఎఆర్ఆర్‌లో ఒక చేర్పును సమర్పించినాడు.

సిఒయస్ రూ॥7.07 యూనిట్‌కు కోరినాడు సిఒయస్ వివరాలు క్రింద తెలుపబడినవి.

| వోల్టేజ స్థాయి | తరగతి | యంవిఎ | యంయు |
|---|---|---|---|
| 132 కె.వి | హెచ్‌యంఆర్ -5(బి) ట్రాక్షన్ | 17.5 | 37.4 |
| 132 కె.వి | హెచ్‌టి-3 విమానాశ్రయాలు, బస్ స్టేషన్లు మరియు రైల్వే స్టేషన్ | 7.5 | 16.0 |
| మొత్తము | | 25.0 | 53.4 |

సిఒయస్ రూ॥ 7.07/యూనిట్ అని నిర్ణయించడాన్ని అభ్యంతరదారు వ్యతిరేకించాడు. దానిని సరిదిద్దాలని గౌరవ కమీషన్‌ను కోరినాడు.

సి) మెట్రో రైల్ సర్వీసును ప్రత్యేక వినియోగదారుగా పరిగణిమచుట దేశంలోని ఇతరప్రాంతాలలో కూడ మెట్రోరైల్ సర్వీసు ప్రత్యేక వినియోగదారుని తరగతిగా విభజించబడినది. దాని సరఫరా ఛార్జీ వ్యయము ప్రత్యేకంగా ఉంటుంది.

డి) హెచ్‌యంఆర్ కొరకు టి & డి మౌలిక సదుపాయాల వ్యయము మరియు సౌకర్యాలు

ఇతర వినియోగదారుల వలె కాక మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు హెచ్‌యంఆర్ తన స్వంత ఖర్చుతోనే ఏర్పాటు చేసుకున్నది. హైద్రాబాద్ మెట్రోరైలుకు సరఫరా చేయుటకు ట్రాన్స్‌కో /డిస్కామ్ ఎటువంటి సరఫరా వ్యయము చేయలేదు. హెచ్‌యంఆర్ తన స్వంతఖర్చుతో వివిధ స్థానాలలో మెట్రోరైల్‌కు దగ్గర ఉండే విధంగా 4 సబ్ స్టేషన్లను స్థాపించినది. ఇవి 132 కె.విల విద్యుత్ స్వీకరించుచున్నది. ట్రాక్షన్ విధాన పరిధిలో డిపోలకు / స్టేషన్లకు హెచ్‌యంఆర్ పంపిణి చేస్తున్నది. పంపిణి సమయంలో వచ్చే ఏ నష్టాన్ని ఐనా భరిస్తున్నది.

సి) హెచ్‌యంఆర్ కొరకు సిఒయస్‌ను నిర్ణయించే పద్దతి : విద్యుత్ చట్టము 2003, మరియు జాతీయ ఛార్జీల విధాన ప్రకారము పంపిణీ సంస్థ ఉపాంత వ్యయము మీద సిఒయస్ నిర్ణయించుటకు వీలులేదు. జాతీయ ఛార్జీల విధానం ప్రకారము సిఒయస్ నుసగటు వ్యయం మీద నిర్ణయించవలెను. ఏమైనా హెచ్‌యంఆర్ విషయములో టియస్‌యస్‌పిడిసిఎల్ విచక్షణను అనుసరించి ఉపాంత వ్యయాన్ని అనుసరించినది. దేశంలోని ఏ రాష్ట్రం కూడ సిఒయస్‌ని ఇలా ఉపాంత వ్యయాన్ని అనుసరించి నిర్ణయించదు. లైసెన్సీ సమర్పించిన ప్రతిపాదనలో హెచ్‌టి-9 తరగతి 25యంవిఎలోడ్ కలిగి 53.4 యంయు వినియోగముతో చూపబడినది. వివిధ తరగతుల హెచ్‌యంఆర్ లోడ్ బ్రేక్ ఆప్ & సర్వీసు వ్యయము క్రింద చూపబడినది.

క్యాటగిరి వినియోగము సర్వీసు/ కె.డబ్ల్యూఆర్ వ్యయము/కె.డబ్ల్యూ హెచ్

స్టేషన్లు 16.0 యంయు సర్వీసు వ్యయమయ 5.32 సిఒయస్ హెచ్‌టి-3 క్యాటగిరి ఎఆర్ఆర్‌లో

ట్రాక్షన్ 37.4 యంయు 5.49 సిఒయస్ హెచ్‌టి-5 క్యాటగిరి ఎఆర్ఆర్‌లో

సాధారణ ప్రాధాన్యతా క్రమ సగటుననుసరించి, హెచ్‌టి-9 సిఒయస్ ఐయన్‌ఆర్ 5.43 యూనిట్ కు ఉంటుంది.

**<u>లైసెన్సీల సమాధానము :</u>**

ఎ) హెచ్‌యంఆర్ తీవ్రమైన రవాణాకు ఉపయోగపడే విధమగా రూపొందించడం జరిగింది. ఇది వాహనాల ట్రాఫిక్‌ను, రద్దిని తగ్గించి తుది వినియోగదారునికి సౌకర్యకరంగా ఉంటుంది.

పై విషయాన్ని గమనించి లైసెన్సీ రైల్వే ట్రాక్షన్‌తో పోల్చితే హెచ్‌యంఆర్ ఛార్జీలను కొద్దిగా తగ్గించి

ప్రతిపాదించాడు ఇదేరకమైన సూత్రము ఢిల్లీ మెట్రోలాంటి వాటిలో ప్రబలంగా వాడబడింది.

బి) హెచ్‌యంఆర్ లోడ్స్ అదనంగా చేరితే లైసెన్సీ తదనంతర స్టేషన్ల నుండి విద్యుత్ సేకరణ చేయవలసి ఉండును. లేకపోతే వాటిని వదలిపెట్టవలసి ఉంటుంది. ఉపాంత వ్యయముపై ఆధారపడి సిఒయస్ నిర్ణయించుట సున్నితమైనది. వాస్తవ ఖర్చులన్ని లైసెన్సీ భరించాలి హెచ్‌యంఆర్‌కు విద్యుత్ సరఫరా ఐయన్ఆర్ 7.07 (యూనిట్) కు చేయాలి.

సి) లైసెన్సీ సంబంధిత సమాచార సమర్పణలో హైద్రాబాద్ మెట్రోరైల్ (హెచ్‌టి-9హెచ్‌యంఆర్) కొరకు ప్రత్యేక ఉపతరగతిని కల్పించాడు. ఉపాంత విద్యుత్ కొనుగోలు వ్యయము, నికరపని వ్యయము మరియు, రిటైల్ సరఫరా వ్యయాలు (ఏరకమైన క్రాస్ సబ్సిడి కలుపకుండా) వీటిని పరిగణలోనికి తీసికొని సిఒయస్‌ని  పొందే విధంగా లైసెన్సీ ఛార్జీల ప్రతిపాదన చేసినాడు.

డి) లైసెన్సి ట్రాన్స్ మిషన్ నష్టాలను & బయట నష్టాలు రాష్ట్ర చివరి హద్దు నుండి కొన్ని విద్యుత్ వలన నష్టాలు సిజియస్ మార్కెట్ కొనుగోళ్ళు & నష్టాలు హెచ్‌యంఆర్‌కు వోల్టేజ్ వరకు విద్యుత్ సరఫరా చేయునంతవరకు ఉండే సంబంధ అంశాలను అన్నింటిని పరిగణించినాడు.

ఇ) కావున ఉపాంత వ్యయం ఆధారంగా సిఒయస్ నిర్ణయించడం సున్నితమైనది హెచ్‌యమార్ కు విద్యుత్ సరఫరా చేయడానికి లైసెన్సీ పెట్టిన వాస్తవ ఖర్చులు ఉపాంత వ్యయంలో ఉండడం వలన సిఒయస్ నిర్ణయం సున్నితమైనది.

**కమీషన్ వైఖరి :**

టియస్‌యస్‌పిడిసిఎల్ ఉప విభాగము హెచ్‌టి-5(3) హైద్రాబాద్ మెట్రోరైల్‌ను ప్రతిపాదించినది. ఒక సంబంధ సమాచార పిటీషన్ తేది 21-03-2016, ద్వారా టియస్‌యస్‌పిడిసిఎల్ కమీషన్ ను హెచ్‌యంఆర్ ను ప్రత్యేక ఛార్జీల విభాగము హెచ్‌టి09 హెచ్‌యంఆర్ గా పరిగణించాలని కోరినది. ప్రజావాణి సమావేశంలో ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ అభ్యంతరం వచ్చింది. అదేమిటనగా హెచ్‌యంఆర్ యొక్క వ్యాపార స్వభావము భారతరైల్వేల స్వభావము ఒకేరీతిగా ఉన్నపుడు హెచ్‌యంఆర్‌ను ప్రత్యేక ఉపవిభాగంగా పరిగణించాల్సిన అవసరం ఏమిటి ?

◆ క్రొత్త విభాగము లేదా ఉన్న విభాగానికి ఉప విభాగానికి ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను కమీషన్ పరిశిలించి క్రింది విధంగా కారణాలను తెలిపింది.

హెచ్‌యంఆర్ వేగవంతమైన ఎక్కువ రవాణాను చేసే కార్యక్రమములో నిమగ్నమై ఉన్నది. అది హైద్రాబాద్ మొత్తం రవాణాలో ప్రధాన భాగమై ఉన్నది. అది ప్రజలందరి ఉపయోగార్థమై ఏర్పడి సామాజిక ప్రాజెక్టు దాని కారణంగా సామాజిక ప్రయోజనాలు ఎన్నో ఉన్నవి.

◆ సెక్షన్ 61 &62 విద్యుత్ చట్టము- భౌగోళిక స్థాయిని, దేని గురించి విద్యుత్ అవసరము అన్నదానిని బట్టి ప్రత్యేక విభాగంగా వేరుపరచడాన్ని అనుమతించును. సర్వీసు స్వభావము, భౌగోళికస్థాయి హెచ్‌యంఆర్ ఉద్దేశ్యము భారతీయ రైల్వే కంటే వేరుగా ఉన్నవి. కావున హెచ్‌యంఆర్

ప్రత్యేకంగా వేరు విభాగంగా గుర్తించబడుటకు అర్హత కలిగి ఉన్నది.

◆ ఇక లోడ్ విషయానికి వస్తే హెచ్‌యంఆర్ పరిమిత ప్రదేశములో వీలైనన్ని ఎక్కువ పర్యాయాలు రైళ్ళను నడుపుచున్నది. కావున లోడ్ విషయంలో రైల్వే కన్న హెచ్‌యమార్ లోడ్ ఎక్కువ.

◆ఇంకా హెచ్‌యమార్ ప్రయాణీకుల రవాణాను మాత్రమే అందించును. రైల్వేల వలె వస్తువుల రవాణా కూడా చేసి అదనపు ఆదాయాన్ని పొందుదు.

కావున ఢిల్లీలో మాదిరిగా హెచ్‌యంఆర్ ప్రత్యేక తరగతిగా విభజించుటకు అర్హత కలిగి ఉన్నదని కమీషన్ అభిప్రాయము హెచ్‌యంఆర్ తన వ్యాపారాన్ని 2016-17లో ఆరంభించును. కొన్ని పరిమిత ఏరియాలలో హెచ్‌యంఆర్. పని ప్రారంభించును. నిర్మాణ వాణిజ్య పనులకు హెచ్‌యంఆర్ లోడ్ పరిమితమై ఉండును. కమీషన్ క్యాటగిరీ సేవా వ్యయాన్ని ఈ దశలో పరిగణించ కూడదని పరిశీలనలో తేల్చింది. ఉప విభాగంగా గుర్తించి తక్కువ ఛార్జీ (రైల్వేల కంటె) ని వర్తింపచేయాలని కమీషన్ అభిప్రాయపడింది. ఈ మధ్యలో కమీషన్ ఆ.సం. 2016-17లో కొంత వ్యాపార నిర్వణ నిమిత్తము వినియోగ పద్ధతిని మరియు తరువాత సం॥ర తరగతి సిఒయస్‌ను అధ్యయనం చేయమని టియస్‌యస్‌పిడిసిఎల్ ను ఆదేశించింది.

డిస్కం తన నిజ పిటీషన్‌లో కోరిన విధంగా హెచ్‌టి-5 రైల్వే ట్రాక్షన్ క్రింద హెచ్‌టి-5(బి) హైద్రాబాద్ మెట్రోరైల్‌ను ప్రత్యేక క్యాటగిరిగా ఏర్పాటు / ఉపవిభాగంగా ఏర్పాటును డిఇఆర్‌సి మరియు కెఇఆర్‌సి అనుమతించినవి.

2.37 ఛార్జీల విధానంతో సంబంధం లేకుండా ఛార్జీల చర్చ చేసే హక్కు రైల్వే కలిగి ఉన్నది. రైల్వే తన వినియోగానికి నిర్ణయించబడిన లైసెన్సీగా పరిగణిమచినందున రైల్వే వార్షిక ఛార్జీల పద్ధతి కాక ఛార్జీల చర్చ చేసే హక్కును పొందవలసి ఉన్నది. రైల్వే గౌరవ కమీషన్‌ను రైల్వేలకు రూ॥4.97/యూనిట్ కొనుగోలు వ్యయము+16% లాభము(రూ4.27 విద్యుత్ కొనుగోలు ధర 2016-17) ఇతర లైసెన్సీకి విద్యుత్ అమ్ముటకు" ఛార్జీలగ్రాంట్‌ను ఇవ్వాలని కోరినది.

**లైసెన్సీల సమాధానము :**

ఒక ప్రత్యేక వినియోగదారునకి సరఫరా చేయడానికి ధరను నిర్ణయించునపుడు ప్రాథమికంగా కొనుగోలు వ్యయానికి నష్టాలను మరియు సరియైన వోల్టేజి స్థాయి వరకు నెట్‌వర్క్ ఛార్జీలను కలుపవలసిన అవసరమున్నది. నెట్‌వర్క్ నష్టాలను, ఛార్జీలను గుర్తించినందువలన అభ్యంతరదారు సూచించిన ధరకు విద్యుత్ సరఫరా చేయుట ఆచరణ సాధ్యం కాదు. పిపి వ్యయము నష్టాలతో కల్పి నెట్‌వర్క్ ధర రూ6.44/యూనిట్ (సర్వీసు వ్యయము) అగును.

**కమీషన్ వైఖరి :**

ఒకవేళ రైల్వేలు డీమ్డ్ లైసెన్సీ స్థాయిని పొందాలని అనుకుంటే నిబంధనల ప్రకారం కమీషన్‌కు ప్రత్యేక పిటీషన్ పెట్టుకొనవలెను.

**2.38 ఆఫ్‌సెట్ ముద్రణదారుల క్యాటగిరిని మార్చుట :**

ముద్రణ సంస్థలు యస్‌యస్‌ఐ చట్టం క్రింద ఆమోదు అయినందున తెలంగాణ ఆఫ్‌సెట్ ముద్రణ దారుల సంఘము-ముద్రణ పరిశ్రమను ప్రస్తుత ఎల్‌టి2-బి నుండి ఎల్‌టి3-ఎ1పారిశ్రామిక ఛార్జీల క్రింద ఉన్న దానిని విడదీసి పునర్విభజన చేయాలని సూచించినది.

**లైసెన్సీల సమాధానము :**

ప్రస్తుత ఛార్జీల ఉత్తర్వు నిర్వచనం ప్రకారం ముద్రణ సంస్థలు క్యాటగిరి ఎల్‌టి-2 గృహేతర/వాణిజ్య విభాగం క్రిందవచ్చును. కావున ఎల్‌టి-2 ఛార్జీల ప్రకారమే వాటి ఛార్జీలు ఉండును.

**కమీషన్ ఆలోచన :**

కమీషన్ అన్ని విషయాలను పరిశీలించి ఆఫ్‌సెట్‌ప్రింటింగ్ పారిశ్రామిక విభాగమ క్రిందికి రాదని అభిప్రాయపడినది.

**ఎల్‌టి-2(బి) క్యాటగెరీనకి టారిఫ్ :-**

ఎల్‌టి-2(బి) తెలంగాణ ఛార్జీలు పరిసర రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక & తమిళనాడు రాష్ట్రాల కంటె ఎక్కువగా ఉన్నవి. కావున అభ్యంతర దారు కమీషన్‌ను 2016-17కు ఎల్‌టి-2(బి) గృహేత/ వాణిజ్య క్యాగిరి ఛార్జీలను పెంచకూడదని కోరినాడు.

**లైసెన్సీల సమాధానము :**

రాష్ట్ర సగటు సర్వీసు వ్యయము ఐయన్‌ఆర్ 5.64 యూనిట్ నుండి (ఛార్జీల ఆర్డర్ 2015-16లో ధృవీకరించినట్లు) ఐయన్‌ఆర్ 6.44 యూనిట్ వరకు (ఎఆర్‌ఆర్ 2016-17లో చూపినట్లుగా ) లైసెన్సీ ఛార్జీలను ఆ.సం. 2016-17 కు పెంచే అవకాశం కలిగి ఉన్నారు. ఆదాయలోటును అధిగమించుటకు విద్యుత్ ఛార్జీల పెంచవలసి వచ్చింది. ఇది తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ సహాయానికి అదనం గౌరవ కమీషన్ ముందు ఛార్జీల ప్రతిపాదన ఉంచబడింది.

**కమీషన్ వైఖరి :**

కమీషన్ ఎల్‌టి-2(బి) క్యాటగిరి ఛార్జీలను క్రింది అంశాలను పరిగణించి నిర్ణయించినది.

1. ప్రస్తుత ఛార్జీ (ఆ.సం.2015-16)
2. గత సం॥కన్నా సగటు సరఫరా ధర పెరుగుదల (30 పైసలు)
3. పెరిగిన సరఫరా వ్యయానికి అనుగుణంగా 30 పైసలు ఛార్జీ పెంపునిర్ణయము.

**2.40 విద్యా సంస్థలకు ప్రత్యేక విభాగము :**

విద్యాసంస్థలను ప్రత్యేక విభాగంగా ఏర్పాటు చేయాలని అభ్యంతరదారు కోరినాడు.

**లైసెన్సీల సమాధానము :**

ప్రభుత్వ ఛార్జీల ఉత్తర్వును అనుసరించి విద్యాసంస్థలు మరియు ప్రభుత్వ ఏజన్సీలు నడిపే హాస్టల్స్ & ధర్మ సంస్థలు ఎల్‌టి-7(ఎ) సాధారణ క్యాటగిరీ క్రింద ప్రత్యేకంగా గుర్తించబడినది.

**కమీషన్ వైఖరి :**

లైసెన్సీ సమాధానము సంతృప్తికరముగా ఉన్నది.

**2.41 వివిధ క్యాటగిరీల ఛార్జీల మార్పు :**

వివిధ క్యాటగిరీల వినియోగదారులకు వివిధ ఛార్జీల నిర్ణయం సమంజసంగా లేదని అభ్యంతరదారుని అభిప్రాయము

**లైసెన్సీల సమాధానము :**

ఉపయోగించే ఉద్ధేశ్యము, సరఫరా స్వభావము, వోల్టేజ్, లోడ్, విద్యుత్ కారకం మొ॥గు అంశాలపై ఆధారపడి సెక్షన్ 61(జి) సెక్షన్ 62(3) విద్యుత్ చట్టము, 2003, ప్రకారము ఒక క్యాటగిరి నుండి మరొక క్యాటగిరికి, వివిధ క్యాటగిరీల ఛార్జీలు వేర్వేరుగా ఉంటాయి.

**కమీషన్ వైఖరి :**

కమీషన్ ఈ అంశాలపై ఆధారపడి వివిధ టారిఫ్ క్యాటగిరీలను నిర్ణయించినది. ఎ) సరఫరా చేసిన వోల్టేజ్ స్థాయి (బి) విద్యుత్ వినియోగ మొత్తము, సి) విద్యుత్ పొందే ఉద్దేశ్యము (డి) విద్యుత్ కారకము & (ఇ) సెక్షన్ 62 (3) విద్యుత్ చట్టం 2003 ప్రకారము లోడ్ కారకము.

**2.42. కనీస డిమాండు & విద్యుత్ ఛార్జీల నుండి ఉపశమనము :**

ఎ.వి.యస్ సురేశ్ కనీస డిమాండు & విద్యుత్ ఛార్జీల నుండి ఉపశమనమును కోరినాడు. ఉ॥ స్టీలు పరిశ్రమ పనిచేయుచున్న స్థాయితో సంబంధము లేకుండా ఒక నెలకు సుమారుగా రూ.2.4 కోట్లు నెలకు కనీసం చెల్లించవలసి వస్తున్నది. కనీస డిమాండు & విద్యుత్ ఛార్జీలను పరిశ్రమ ఉత్పత్తి చేయని కాలానికి రద్దు చేయవలెను.

**లైసెన్సీల సమాధానము :**

స్థిర ఛార్జీల రికవరీలో భాగంగా కనీస డిమాండు ఛార్జీలు విధించబడును. స్థిర ఛార్జీల రికవరి పూర్తిగాకాని, స్థిరఛార్జీల నుండి పాక్షికంగా కాని, కనీస ఛార్జీల నుండి పాక్షికంగా కాని చేయవచ్చును. వినియోగదారు ఒక పద్ధతికి అనుసంధానంచేయబడినపుడు ఏ సమయానికైనా గరిష్ఠ డిమాండుకు అనుగుణంగా నెట్‌వర్క్ సంసిద్ధత, కలిగి ఉండాలి. విద్యుత్ స్థిరవ్యయాలు యంత్ర సామర్ధ్యము, ట్రాన్స్ మిషన్ పద్ధతి, విద్యుత్ వినియోగంతో ప్రత్యక్షముగా సంబంధంలేని పర్యవేక్షణ ఛార్జీలు ప్రయోజనం చేత భరించవలెను. స్థిర వ్యయాలను అంగీకరించిన ఆచరణ అభ్యాసాన్ని అనుసరించి కనీస నెల ఛార్జీల పద్ధతి ద్వారా రికవరీ చేయబడును.

**కమీషన్ వైఖరి :**

లైసెన్సీల సమాధానము సంతృప్తికరముగా ఉన్నది.

**2.43 అధికంగా ఉన్న వినియోగదారులకు ప్రత్యేకంగా ఉత్పాదక సంస్థలకు తక్కువ ఛార్జీలను విధించుచున్నారు.**

**లైసెన్సీల సమాధానము :**

పారిశ్రామిక విభాగ ఛార్జీలు ఇతర హెచ్‌టి-2, హెచ్-3, హెచ్-5 ఛార్జీల కంటె తక్కువగా ఉన్నది.

**కమీషన్ వైఖరి :**

లైసెన్సీ విద్యుత్ కొనుగోలు పెరుగుదల వలన సేకరణ ఖర్చు కూడ పెరుగును. మెరిట్ ఆర్డర్ నుండి దీనిని గమనించవచ్చును. అటువంటి అధిక వ్యయాన్ని వినియోగదారుడు భరించవలసి ఉంటుంది. ఏమైనప్పటికి కమీషన్ ఛార్జీని నిర్ణయించునపుడు సగటు సరఫరా వ్యయాన్ని పరిగణలోనికి తీసికొన్నది.

2.44. క్రొత్త ఛార్జీల ప్రతిపాదనలో రాత్రి సమయ రిబేటు ఐయన్‌ఆర్ 0.55 యూనిట్‌కు (రాత్రి10.00 నుండి ఉ॥600 వరకు) ఉండగలదు. కాని టిఒడి ఛార్జీలు రూ॥1.0 యూనిట్‌కు ఉండును. ఇతర రాష్ట్రాలలో ఇచ్చినట్లుగా రాత్రి సమయం రిబేటును కూడా రూ॥ 1.0 యూనిట్‌కు ఉండునట్లు పరిగణించమని అభ్యంతరదారు కమీషన్‌ను అడిగినాడు.

**లైసెన్సీల సమాధానము :**

లోడ్ రేఖ, వినియోగ సమ్మేళనము మరియు డిమాండు పద్ధతి రాష్ట్రాన్ని బట్టి మారుతుంది తెలంగాణ రాష్ట్రంలో పగటి పూట వ్యవసాయ వినియోగదారులకు అదనపు గంటల విద్యుత్ సరఫరా వలన ఉదయం 6 గం॥ల నుండి 10 గం॥ వరకు అవసరమైన ముఖ్య సమయంగా ఊహించనైనది. గమనించవలసినది ఏమనగా - టి.ఒ.డి సమయ భాగాలు ప్రతిపాదించిన ప్రకారము ప్రోత్సాహకము రూ॥ 0.55 (యూనిట్‌కు 8 గంటల సమయమునకు కాని అపరాధ రుసుము మాత్రము 4 గంటల సమయానికి రూ॥1.00 (యూనిట్‌కు) గా ఉన్నది. కావున లైసెన్సీ అభిప్రాయపడినది ఏమనగా పై పద్ధతి హేతుబద్ధమైనది. ఇది వినియోగదారులను లోడ్ మార్చుకునే విధంగా ప్రోత్సహించును. రాష్ట్రం మొత్తం మీదలో లోడ్ రేఖ (పగటి పుట వ్యయసాయా రంగ సరఫరాను కలుపుకొన్న వివిధ క్యాటగిరీలను కలుపుకొని) మీద ఆధారపడి పగటిపూట పీరియడ్ల సమయాన్ని పరిగణించనైనది. గుర్తించినది ఏమనగా - 6 గం॥ నుండి 10 గం॥ వరకు మరియు 18.00 నుండి 22.00 గం॥వరకు అధిక డిమాండు సమయం 10.00 నుండి 06.00 వరకు తక్కువ డిమాండు సమయం కావున లైసెన్సీ టిఒడి ప్రోత్సాహక & అపరాధరుసుము సమయంలను ప్రతిపాదించినారు.

టిఒడి రిబేటు ముఖ్యంగా అధిక డిమాండు సమయం నుండి స్వల్ప డిమాండు సమయానికి లోడ్‌ను మార్చుటకు, లోడ్ రేఖను సమానంగా ఉంచుటకు ప్రవేశింపబడిది.

**కమీషన్ వైఖరి :**

వివిధ వాటాదారుల నుండి పెట్టుబడులను దృష్టిలో పెట్టుకొని కమీషన్ రాత్రి 10.00 మరియు ఉ ॥6.00 మధ్య వినియోగానికి ప్రోత్సాహకాన్ని ఐయన్ఆర్ 1.00(యూనిట్) పరిగణించినది. ఇలా ప్రోత్సాహకాన్ని పెంచుటవలన వినియోగదారులు లోడ్స్‌ను రాత్రి సమయానికి మార్చుకొనుటకు ముందుకు వస్తారు. లోడ్ రేఖను సమానంగా ఉంచడానికి ఉపయోగపడెను.

**2.45 ఇతర రాష్ట్రాలలో 1% లేటు ఎనర్జీ ఛార్జీల మీద ఇవ్వడం జరిగినది.**

**లైసెన్సీల సమాధానము :**

సరఫరా వ్యయాన్ని మరియు ప్రతి వోల్టేజ్ స్థాయి నష్టాలను పరిగణలోనికి తీసికొని హెచ్‌టి తగరతుల విద్యుత్ ఛార్జీలను నిర్ణయించడమైనది. కావున ఇహెచ్‌టి వినియోగ దారులకు ఎటువంటి ప్రత్యేక రిబేటు అవసరంలేదు.

**కమీషన్ వైఖరి :** నష్టాలు & వ్యక్తిగత వోల్టేజ్ స్థాయి వద్ద ప్రస్తుత ఆస్తులను పరిగణించి కమీషన్ వోల్టేజ్ వారీ ఛార్జీని నిర్ణయించినది. ఎక్కువ వోల్టేజి వద్ద పొందిన విద్యుత్ సరఫరాకు తక్కువ ఛార్జీ ఉండును. (అర్హత కలిగిన వోల్టేజి ప్రకారము)

**2.46 పగటి సమయానికి సర్వీసు వ్యయము (సిఒయస్ ఫర్ టిఒడి)**

టిఒడి గంటలు (06.00 నుండి10.00 గంటలు మరియు 18.00 నుండి 22.00 గంటలు ) సమయానికి సరఫరా వ్యయానికి ఏమీ తేడా లేదు. ఈ పరిస్థితిలో అధిక స్థాయి వద్ద టిడిఒ ఛార్జీని కొనసాగించడానికి ఎటువంటి సరైన కారణము కనిపించడంలేదు. కాబట్టి టిఒడి ఛార్జీని తీసివేసి రోజు అంతా ఒకే ఛార్జీని సమర్పించుట జరిగినది.

**లైసెన్సీల సమాధానము :**

డిస్కంలు తీవ్రమైన డిమాండుకు అనుగుణంగా ఎక్కువ ధర విద్యుత్‌ను సేకరణకు మరియు అటువంటి అధిక ధరలను రికవర్ చేయుటకు, టిఒడి రూపంలో అదనపు ఛార్జీని కోరుచున్నారు.

**కమీషన్ వైఖరి :**
లైసెన్సీ సమాధానము సంతృప్తికరముగా ఉన్నది.

**2.47 ప్రత్యేక రిబేటు (ఎప్పుడు పిఎఫ్ 0.95 కంటే ఎక్కువ ఉంటుందో) ప్రతి 1% పెరుగుదలకు దీనిపైన రూ॥0.5 అనగా ఎనర్జీ ఛార్జీలలో 1.0% తగ్గింపు ఉండును.**

**లైసెన్సీల సమాధానము** :

విద్యుత్ కారక రిబేటు 2011-12 నుండి కెవిఎహెచ్ బిల్లింగ్ వలన ఎక్కువ చేయబడినది. వినియోగదారుడు కెవిఎహెచ్ క్రింద అధిక విద్యుత్ కారకాలను నిర్వహించినందుకు ప్రయోజనాలను పొందుచున్నాడు.

**కమీషన్ వైఖరి :**

కమీషన్వినియోగదారుని చేత విద్యుత్ కారకాన్ని అభివృద్ధి చేయుటకు కెవిఎహెచ్ ఛార్జీని ప్రవేశపెట్టినది. ఒకవేళ వినియోగదారుడు సమైక్య విద్యుత్ కారకాన్ని చేరకలిగితే, కెడబ్ల్యూహెచ్ మరియు కెవిఎహెచ్ సమానమగును. అప్పుడు వినియోగదారునికి ఏ నష్టము లేదు.

**2.48. విద్యుత్ ప్రోత్సాహక పరిశ్రమలకు క్రాస్ సబ్సిడి సర్–ఛార్జీని రద్దు చేయుట**

క్రాస్ సబ్సిడి ఛార్జీల నుండి ఉపశమనము పొందడానికి విద్యుత్ ప్రోత్సాహ పరిశ్రమలు బహిరంగ మార్కెటులో తక్కువ ధరలకు లభించే విద్యుత్ను పొందవచ్చును.

**లైసెన్సీ సమాధానము :**

డిస్కంల ప్రస్తుత క్రాస్ సబ్సిడి స్థాయిని అందుకొనడానికి సెక్షన్ 42(2) విద్యుత్ చట్టము, 2003 మరియు జాతీయ ఛార్జీల విధాన మార్గదర్శకాలను అనుసరించి క్రాస్సబ్సిడి విధించబడినది.

**కమీషన్ వైఖరి :**

ప్రత్యేక తరగతికి చెందిన పరిశ్రమలకు క్రాస్ సబ్సిడి సర్ ఛార్జీని రద్దు చేయుటకు విద్యుత్ చట్టము 2003లో అటువంటి ఏర్పాటు లేదు.

**2.49 విద్యుత్ ఆర్క్ ఫర్నేసుకు ప్రత్యేక విభాగము : విద్యుత్ ఆర్క్ ఫర్నేసు ఆధారిత స్టీలు ఉత్పత్తి దారులకు ఫెర్రో అల్లయ్ యూనిట్స్ వలె ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి.**

**లైసెన్సీల సమాధానము :**

పని స్వభావం మీద ఆధారపడి వినియోగదారుల తరగతుల విభజన జరిగినది. స్టీలు ఉత్పత్తి పరిశ్రమ నిర్వచనం క్రింద వస్తుంది. కావున ప్రత్యేక ఛార్జీ అవసరం లేదు

**కమీషన్ వైఖరి :**

ప్రత్యేక తరగతిగా ఏర్పాటు చేయడంలో లేదా ఫెర్రో అల్లాయస్తో కల్సి అన్ని విద్యుత్ ఆర్క్ ఫర్నేసు పరిశ్రమల ప్రత్యేక తరగతి ఏర్పరచడంలో కమీషన్ ఎటువంటి హేతువు గుర్తించలేదు. ఫెర్రో అల్లయస్ పరిశ్రమలు విద్యుత్ ప్రోత్సహక విభాగం క్రిందికివచ్చును. కావున కనీస వినియోగ సమయానికి ప్రత్యేక ఛార్జీలను కలిగి ఉన్నది. ఇతర పరిశ్రమలు ఫర్నేసును ఉపయోగించడం వలన అటువంటి పరిస్థితులను కలిగి లేవు. విద్యుత్ ప్రోత్సాహక నిర్వచనం క్రిందికి ఈ పరిశ్రమలు రావు. ప్రత్యేక ఛార్జీల విభాగం అవసరం లేదు.

2.50 **సర్వీసు వ్యయము :**

సర్వీసు వ్యయ సమర్పణలో సంతృప్తికరమైన పద్ధతి వివరించబడలేదు. ఇచ్చిన డాటాలో ఏవిధంగా వివిధ వినియోగదారుల తరగతులకు ఎఆర్ఆర్ కేటాయించబడినది, దానిని ఆధారము, ఏవిధంగా

ప్రతి తరగతి సర్వీసు వ్యయము గణింపబడినది తెలుపబడలేదు. డిస్కంలు ఆసమాచారాన్ని పొందుపరచవలెను.

**లైసెన్సీల సమాధానము :**

లైసెన్సీల సర్వీసు వ్యయ ప్రణాళికలో రెండు భాగాలు కలవు.

**సాంకేతిక విభాగము :**

ఇది వినియోగదారుల ఎక్కువ విభాగానికి లోడ్ కారకాలను వాటి యొక్క అంచనా వేసిన అమ్మకాలతో, లెక్కకట్టి ఈ తరగతి వినియోగదారుల ఏకీకృత డిమాండును, & ఏకీకృతం కాని డిమాండును సూచిస్తుంది. ఇది వాస్తవ లోడ్ పద్ధతిని అధ్యయనం చేస్తుంది. గత 12 నెలల ఆమోదైన ఫీడర్ వారీలోడ్స్‌ను ఆ ఫీడర్ల మీద ఉన్న లోడ్ ను పరిశీలించును శాంప్లింగ్ పద్ధతి క్రింద తరగతి వారీ లోడ్ రేఖలను నిర్ణయించును. పుట సంఖ్య 68 ఎఆర్ఆర్ పిటిషన్‌లో చూపినట్లు వినియోగదారుల తరగతి అంచనా వేసిన అమ్మకాలు ఉండును. వోల్టేజి స్థాయి నష్టాలు ఏకీకృత మరియు ఏకీకృతం కాని కారణాలను పరిగణించును.

**ఆర్థిక విభాగము :**

ఇది వినియోగదారుల తరగతులకు ఖర్చులను కేటాయించుటకు సాంకెథిక విభాగమునుండి ఉత్పత్తిని ఉపయోగించును. ప్రతి వ్యయ రేఖాంసము డిమాండు, ఎనర్జీ వినియోగదారులు ఖర్చులుగా విభజించబడినది. ఏకీకృత, ఏకీకృతంకాని డిమాండు మీద ఆధారపడి వినియోగదారుల తరగతులకు కేటాయించబడినవి. దీని వివరణ ఎఆర్ఆర్ పిటీషన్ పి.నెం. 69 & 70 లో కలదు.

**కమీషన్ వైఖరి :**

ప్రతి క్యాటగిరి యొక్క సిఒయస్ గణన పద్ధతి మీద వివరణ గురించి లైసెన్సీ ఇచ్చిన సమాధానము ఉత్తర్వులో కలదు.

2.51 గృహ వినియోగదారులకు తగ్గించిన ఛార్జీలు : 200 యూనిట్స్ వినియోగము వరకు ఛార్జీలను తిరిగి మార్చరాదని, 201 నుండి 400 యూనిట్స్ వారికి ఐయన్ఆర్ 0.50 పెంచాలని అభ్యంరత దారు కమీషన్‌ను కోరినాడు. రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్లు విషయంలో 400 యూనిట్స్ వరకు ఛార్జీలను మార్చరాదని, 401 యూనిట్ల నుండి ఐయన్ఆర్ 0.65 పెంచాలని కోరినాడు. ప్రస్తుత స్లాబ్ రేట్లు ఎక్కువగా ఉన్నాయి. ఇంకా పెంచితే నెల వారీ నిర్వహణ ఖర్చుల భారం పడుతుంది.

**లైసెన్సీల సమాధానము :**

2015-16 కి గౌరవ కమీషన్ ధ్రువీకరించినట్లు సగటు సరఫరా వ్యయాన్ని ఐయన్ఆర్ 5.64 (యూనిట్‌కు) నుండి టియస్ డిస్కంలు అంచనా వేసి సమర్పించిన విధంగా ఐయన్ఆర్6.44 వరకు పెంచడం జరిగింది. సిఒయస్‌పెరుగుదలకు ముఖ్యకారణం విద్యుత్ కొనుగోలు వ్యయము పెరుగుదల

మరియు నెట్‌వర్క్ కాస్ట్ పెరుగుదల సిఐయస్ పెరుగుదల 2016-17 సంవత్సరానికి ఐయన్ఆర్ 4,168.69 కోట్ల ఆదాయ లోటుకు దారి తీసింది. ఆదాయ లొటును తగ్గించుకొనుటకు లైసెన్సీ ఎన్నో చర్యలు చేపట్టినాడు. అవి (1) విద్యుత్ పొదుపు 2) నష్టాన్ని తగ్గించుకొనుట 3) గృహ విభాగాన్ని కలుపుకొని 2016-17 సంవత్సరానికి కొంత మంది వినియోగదారుల ఛార్జీలను పెంచుట.

ఛార్జీల ఉత్తర్వులో రెసిడెన్సియల్ అపార్ట్‌మెంట్స్‌కు సంబంధించి ప్రత్యేక తరగతి ఏది లేదు. సాధారణ సర్వీసుల వారికి ఎల్‌టి-1 నుండి ఎల్‌టి-2 ఛార్జీల రేట్లు ఎల్‌టి ఛార్జీలలో పేర్కొనిన విధంగా ఉంటాయి.

**కమీషన్ వైఖరి :**

కమీషన్ గృహవినియోగదారుల ఛార్జీని నిర్ణయించే ముందు ప్రస్తుతము ఉన్న స్లాబ్ రేట్స్ ను, గత సం॥ కంటే సగటు సరఫరా ఖర్చు పెరుగుదలను, ఈ తరగతి సర్వీసు వ్యయాన్ని పరిగణలోనికి తీసికొన్నది. ఏమైనా కమీషన్ గత సం॥కంటే పెరిగిన సరఫరా వ్యయం కంటే ఎక్కువ ఛార్జీని గృహ వినియోగదారులకు నిర్ణయించినది. అలా ఛార్జీని పెంచిన తరువాత కూడ ఈ విభాగము సబ్సిడి పొందుచున్నది.

**2.52 మత ప్రదేశాలకు లోడును పెంచవలెనని విజ్ఞప్తి :**

అభ్యంతరదారు ఎల్.టి-7(బి) మత ప్రదేశాలకు 2కెడబ్ల్యూహెచ్ వరకు కనెక్టెడ్ లోడ్ ను వర్తింపచేయాలని కోరినాడు.

**లైసెన్సీల సమాధానము :**

విభాగీకరణము& ఉపవిభాగీకరణము (వినియోగదారులు) గౌరవ కమీషన్ పరశిలనలో ఉన్నది.

**కమీషన్ వైఖరి :**

ఉపవిభాగము మత ప్రదేశాలుగా పేర్కొనబడినది ఎల్‌టి-8 : 2కెడబ్ల్యూ లోడ్ కంటె ఎక్కువగా ఉన్న వాటికి ప్రత్యేక ఛార్జీ నిర్ణయించబడినది.

**2.53 విభాగంలో మార్పుకు విజ్ఞప్తి :**

యం/యస్ కామినేని హాస్పిటల్స్ వారు ప్రత్యేక ప్రాధాన్యతా పూర్వక ఛార్జీని, ప్రత్యేక ఉపవిభాగంగా వైద్యాలయాలను ఏర్పాటు చేయాలని తరగతిలో మార్పు హెచ్-2 నుమడి హెచ్-6 వరకు ఉండాలని కోరినాడు వైద్యశాల 24×7 పనిచేయుట వలన టిఒడి ఛార్జీల నుండి ఉపశమనం ఉండాలని అభ్యంతరదారు కూడ కోరినాడు.

**లైసెన్సీల సమాధానము :**

వినియోగదారుల తరగతి విభజన పనిస్వభావం మీద ఆధారపడి చేయబడినది. హాస్పిటల్ హెచ్-2 క్రింద పేర్కొనడం వలన హెచ్-2 క్రింద దీని బిల్డింగ్ చేయబడినది. ఒక ప్రత్యేక తరగతి

వినియోగదారులకు ప్రత్యేక ప్రాధాన్యత ఛార్జీని ఇవ్వడం వలన డిస్కంల ఆదాయ లోటు ఇంకా పెరుగును.ఇది ఇతర వినియోగదారులపై అధిక క్రాస్ సబ్సిడి లేదా ప్రభుత్వ అప్పుల పేరిట అదనపు భారంపడుతుంది. కావున తక్కువ ఛార్జీలతో హాస్పిటల్స్‌ను ప్రత్యేక విభాగముగా గుర్తించాలన్న ప్రతిపాదన డిస్కంలకు ఆమోద యోగ్యంగా లేదు.

టిఒడి ఛార్జీ ప్రధానంగా డిమాండును తగ్గించడానికి గ్రిడ్ క్రమ శిక్షణకు విధించబడును. డిస్కంలు డిమాండుకు అనుగుణంగా అల్పకాల అధిక ధర కలిగిన విద్యుత్‌ను సేకరించవలసి వచ్చును. మరియు అధిక వ్యయాలను రికవర్ చేయడానికి డిస్కంలు టిఒడి రూపంలో అధిక ఛార్జీని వసూలు చేస్తున్నారు.

లైసెన్సీ 2016-17 ఎఆర్ఆర్ సమర్పణలో ప్రోత్సాహకము రూ॥0.55 యూనిట్ (రాత్రి) 10 నుండి ఉ॥6 వరకు విద్యుత్ వినియోగానికి) ప్రతిపాదన చేశాడు.

**కమీషన్ వైఖరి :**

క్యాటగిరిలో మార్పు హెచ్‌టి-2 నుండి హెచ్-6 వరకు హెచ్-6 క్యాటగిరీ క్రింద అభ్యంతరదారు చెప్పిన వైద్యశాల రాదు. ఇది పట్టణాలకు & రెసిడెన్సియల్ కాలనీలకు సంబంధించినది. కావున కమీషన్ ఆ విజ్ఞప్తిని పరిగణించలేదు.

**2.54 ఎల్‌టి-3 ఉప విభాగాలకు క్యాటగిరీ మార్పు & ఛార్జీల తగ్గింపు :**

పిటీషన్‌లో లైసెన్సీ ఎల్‌టి-3(4) పౌల్ట్రీఫాంస్ వినియోగదారులకు ఐయన్ఆర్ 3.82 (యూనిట్‌కు) ప్రతిపాదన చేసాడు. అభ్యమతరదారు అదే ఛార్జీని ఇతర ఉపవిభాగాలు ఎల్‌టి-3 పిస్‌సి కల్చర్ / ఫ్రాన్స్ కల్చర్ చెరుకు, కుక్క గోడుగులు & కుందేళ్ల పెంపకం & పూల చెట్ల పెంపకం మొ॥గు వాటికి కూడ వర్తింపచేయాలని కోరినాడు. ఇంకా పాల పరిశ్రమ, జల పరిశ్రమ & నర్సరీలకు కూడ అదేరకమైన ఛార్జీని వర్తింపచేయాలని కోరినాడు. పై అన్ని ఉప విభాగాలను ఒకే ఉప విభాగముగా గుర్తించాలని కోరినారు.

**లైసెన్సీల సమాధానము :**

2015-16 ఛార్జీల ఉత్తర్వులో వ్యయసాయ సంబంధం విభాగాన్ని ఎల్‌టి-4(బి) & ఎల్‌టి-5(సి) క్రింద ఒకే విభాగంగా గుర్తించబడినది. ఛార్జీల ఉత్తర్వు 2015-16లో పై విభాగాల విద్యుత్ ఛార్జీ ఐయన్ఆర్ 3.75 మరియు ఐయన్ఆర్ 3.70 పిటీషన్‌లో ఈ తరగతుల వారికి ఏ ఛార్జిని ప్రతిపాదించలేదు.

ఇంకా పై విభాగాల ఛార్జీ ఎల్‌టి-3(1) (పారిశ్రామిక) విభాగ ఛార్జీ కన్న తక్కువగా ఉన్నది. ఒకవేళ ఇంకా ఛార్జీలను తగ్గిస్తే లైసెన్సీకి అది అదనపు భారం కాగలదు.

**కమీషన్ ఆలోచన :**

సరఫరా ఉద్దేశ్యము, విద్యుత్ పూర్తి వినియోగము, లోడ్ కారకము మొ॥గు వాటి మీద ఆధారపడి ఛార్జీ

తరగతులు మరియు ఉపతరగతులు నిర్ణయించబడును. దీనిని అనుసరించి ఉప విభాగాలు సృష్టించబడినవి.

**2.55 బీడు భూమి మరియు తడిభూమి వ్యవసాయదారులను కల్పి ఒకే విధంగా క్రింద గుర్తించుట :**

అభ్యంతర దారుడు బీడు భుమి రైతులను తడి భూమిరైతులను వేర్వేరుగా విభజించి కూడదని అభిప్రాయపడినాడు. దీనికి బదులుగా అందరు రైతులను బోరు బావుల కనెక్షన్ ఉన్నవారినందరిని సమానంగా భావించి సబ్సిడి అందరు రైతులకు ఇవ్వాలని అభ్యంరతదారుని అభిప్రాయము. ఈ విభాగమ క్రిందలైసెన్సీ ఆదాయము ఐయన్ఆర్.3.0 కోట్ల కన్నా తక్కువ ఐనా ఈ ప్రతిపాదనను పరిగణిస్తే వ్యయసాయదారులకు గొప్ప ప్రయోజనం కలుగును.

**లైసెన్సీల సమాధానము :**

ఎల్‌టి-5(ఎ) & (బి) క్రింద పేర్కొన్న ఉపవిభాగాలన్నింటికి సబ్సిడి ఇవ్వాలని ప్రభుత్వ ప్రతిపాదన ఈ ఈ ఉపవిభాగాల విభజన లైసెన్సీల పరిధిలో లేదు.

**కమీషన్ వైఖరి:**

కమీషన్ సమన్యను పరిశీలించినది. ప్రజావాణి సమావేశాలలో చాల మంది రైతులు ఐటి అసెపీ ఉపవిభాగాన్ని (బ్యాంకు ఖాతా తెరవడానికి లేదా అప్పు తీసికొనుటకు ప్యాన్ కార్డ్ అవసరం) ఉపసంహరించుకొనవలెనని కోరినారు" అభ్యంతరదారుని విజ్ఞప్తిని పరిగణించి 2016-17 ఎల్‌టి(5) (ఎ) & 5(బి)లో ఐటి అసెసీ ఉపవిభాగాన్ని ఉపసంహరించుకొననైది.

**2.56 నిర్దేశించిన సమయం కంటే వ్యయసాయ సరఫరాకు ఛార్జీని విధించుట :**

ఎల్‌టి-5 క్రింద ఎత్తిపోతల పథకం ద్వారా 16 గం.లు వ్యవసాయానికి సరఫరా చేయడానికి గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి 7 గంటలు ఉచితంగా సరఫరా, మిగిలిన 9 గంటలకు ఐయన్ఆర్ 3.50 (యూనిట్‌కు) ఛార్జీ విధించినది. రాష్ట్రం విడిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో అదే పద్ధతి కొనసాగుచున్నది. అదే పద్ధతిని తెలంగాణ రాష్ట్రంలో కూడ ఆచరించాలని అభ్యంతరదారు కమీషన్‌ను కోరినాడు.

**లైసెన్సీల సమాధానము :**

గౌరవ కమీషన్ జారీ చేసిన ఛార్జీల ఉత్తర్వు 2015-16 ప్రకారము 7 గంటలు వ్యవసాయరంగానికి ఉచిత సరఫరా అదనపు సరఫరాకు ఐయన్ఆర్ 3.50 (యూనిట్) ఛార్జీ ఆచరణలో కొనసాగుచున్నది.

**కమీషన్ వైఖరి :**

కమీషన్ విజ్ఞప్తిని ఆమోదించినది. 7 గంటల కంటె ఎల్‌టి-5 క్రింద ఎల్ఐస్కీమ్‌ల కొరకు విద్యుత్ సరఫరా మించిన దానికి ఛార్జీని రూ॥ 3.80 (ప్రస్తుత ఛార్జీ ఐయన్ఆర్ 3.50) లకు అంగీకరించినది. గత సం॥ కంటె ప్రస్తుత సం॥ సగటు సరఫరా వ్యయము 0.30 పైసలు పెరిగింది.కనుక ప్రస్తుత ఛార్జీ 3.80గా సవరించుట జరిగినది.

**2.57 హెచ్‌టి-3 తరగతి పైన సూచన :**

రైల్వే స్టేషన్లు & బస్సు స్టేషన్లు వీటి ఛార్జీ విమానాశ్రయాల ఛార్జీతో సమానంగా ఉండడం పరిశీలిమచబడినది. అభ్యంతరదారుని అభిప్రాయమేమనగా రైల్వే & బస్‌స్టేషన్ల ఛార్జీ విమానాశ్రయంలతో సమానంగా ఛార్జీ ఉండడం సముచితం కాదు. విమానాశ్రయాలతో సమానంగా ఛార్జీ రూ॥ 8.00 (యూనిట్‌కు) రైల్వే & బస్‌స్టేషన్ల ఛార్జీ రూ॥ 6.00 (యూనిట్‌కు) ఉండాలని అభ్యంతర దారు విజ్ఞప్తి చేసినాడు. విమానాశ్రయాల ఆవరణలో ఉండే పరిశ్రమలకు విభాగాలకు వాటి విబాగాలను అనుసరించి ఛార్జీ ఉండాలని ఎల్‌టి-3 క్రింద వాటి ఛార్జీలు ఉండరాదని కూడ విజ్ఞప్తి చేసినాడు.

**లైసెన్సీ సమాధానము :**

దీని గురించిన నిర్ణయము గౌరవ కమీషన్ పరిధిలో ఉన్నది.

**కమీషన్ వైఖరి :**

గౌరవ కమీషన్ ఈ సం॥రానికి ఈ సూచనను పరిగణించలేదు. విమానాశ్రయాల ఆవరణలో (ఆర్‌జిఐఎ) లోడ్స్ విభజించుట గురించి కమీషన్ 2015-16 ఛార్జీల ఉత్తర్వులో టియస్‌యస్‌పిడిసిఎల్ కు ఒక ఆదేశాన్ని జారీ చేసింది.దానిని స్పందనగా లైసెన్సీ విమానాశ్రయం బయట ఉన్న నొవొటెల్ హోటల్‌ను హెచ్‌టి-2 క్యాటగిరీ క్రింద కొత్త హెచ్‌టి సర్వీసు తీసుకొనుమని హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపినాడు.

లెసెన్సీనికి సూచించినది ఏమనగా మిగిలిన లోడ్స్‌ను వేరు చేయడానికి గల అవకాశాన్ని పరిశీలించాలి. దాని వలన ప్రత్యేక మీటర్లను సమకుర్చడం, తగిన క్యాటగిరి క్రింద బిల్లు చేయడం వీలగును. ఆగస్టు 2016 నెల చివరి తేది వరకు దీనికి సంబంధించిన నివేదికను కమీషన్‌కు సమర్పించాలి.

**2.58 ధర్మసంస్థల వసతి గృహాలను ఎల్‌టి-7(ఎ) క్రింద కలుపుటకు విజ్ఞాప్తి :**

లైసెన్సీ ప్రతిపాదనను బట్టి ఎల్‌టి-7 క్రింద ఛార్జీలు ధర్మసంస్థలు & సంఘాలకు (సంస్థల ఆమోదం చట్టం క్రింద ఆమోదమైనది) (నడుస్తున్న లాభం కొరకు ఉద్దేశించని విద్యావైద్య సంస్థలు) వర్తించును. అభ్యంతరదారు అన్ని విద్యార్థుల వసతి గృహాలను ఏవైతే ధర్మ సంస్థల/సంఘల మరియు లాభం కొరకు కాక యన్‌జిఒస్ చేత నడుపబడే వాటిని అన్నింటిని ఇదే తరగతి క్రింద కలుపాలని విజ్ఞప్తి చేసారు.

**లైసెన్సీల సమాధానము :**

ప్రతి భావంతులైన విద్యార్థుల వసతి గృహములను నడిపే చాలా ధర్మ సంస్తలకు / సంఘాలకు తక్కువ ఛార్జీ ప్రతిపాదనను 2016-17 ఎఆర్ఆర్ & ఛార్జీల ప్రతిపాదనల సమర్పణలో లైసెన్సీ ప్రతిపాదించినాడు.

"ఐటి శాఖ 80జి క్రింద పన్ను మినహా ఇంపు పొందిన వినియోగదారులకు ఈ ఛార్జీ వర్తించును"

**కమీషన్ వైఖరి :**

ఈ సమస్యపైన ఛార్జీల ఉత్తర్వు స్పష్టంగా తెలియచేస్తున్నది.

**2.59 ఎల్‌టి-1(బి) గృహ విభాగానికి ఛార్జీల పెరుగుదల :**

2016-17 ఛార్జీల ప్రతిపాదనలో, పిటీషనర్ ఎల్‌టి-(బి) గృహ విభాగ ఛార్జీల పెరుగుదలను సమర్పించినాడు. అది 201-400 యూనిట్స్ స్లాబ్ ఐయన్‌ఆర్ 4.80 నుండి 8.15 వరకు పెరిగింది. అభ్యంతర దారు ఈ విషయము గురించి స్పష్టతను కోరినాడు.

**లైసెన్సీ సమాధానము :**

ఛార్జీల ఉత్తర్వు 2015-16లో రాష్ట్రస్థాయి సగటు సర్వీసు వ్యయము రూ॥5.64/యూనిట్‌గా ఉండెను. అప్పటి నుండి సిఒయస్‌లో పెరుగుదల ఉన్నది. 2016-17 కుగాను రాష్ట్రస్థాయి సిఒయస్ లైసెన్సీ అంచనా వేసినది. రూ॥ 6.44/యూనిట్ ఉండగలదు. సగటు పరిష్కారము రాష్ట్రస్థాయిలో ప్రస్తుత ఛార్జీలు రూ॥4.56/యూనిట్‌గా ఉన్నది. ఇప్పుడు ఆదాయంలోటు రూ॥1.98/యూనిట్ కావున లైసెన్సీ రెవెన్యూ లోటును భర్తీ చేసుకొనుటకు వివిధ క్యాటగిరిల ఛార్జీలను పునఃప్రతిపాదించెను. ఎక్కడ వీలైతే అక్కడ ఛార్జీలు+/-20% (సగటు సరఫరా వ్యయంలో) గా ఉండునట్లు అన్ని ప్రయత్నాలు చేసినాడు.

**కమీషన్ వైఖరి :**

ప్రస్తుత ఛార్జీల స్లాబును గత సంవత్సరం కంటే సగటు సరఫరా వ్యయము పెరుగుదలను గృహ వినియోగదారుల ఛార్జీల నిర్ణయానికి ముందే కమీషన్ పరిగణించెను. ఏది ఏమైనా కమీషన్ పరిగణించెను. ఏది ఏమైనా కమీషన్ గత సంవత్సరము వాస్తవ సరఫరా వ్యయము కన్నా ఎక్కువ ఛార్జీని గృహ వినియోగదారుల కొరకు నిర్ణయించినది. అలా ఛార్జీలు పెంచినా ఈ వినియోగదారులకు సబ్సిడీ లభిస్తున్నది.

**2.60 గృహ వినియోగదారుల ఛార్జీలకు టెలిస్కోపిక్ పద్ధతి :**

ఎ) గృహ వినియోగదారులకు ఒకే పట్టిక కల టెలిస్కోపిక్ పద్ధతి గృహవినియోగదారుల కొరకు ప్రతిపాదించిన నాలుగు పట్టికలు అంగికారయోగ్యము కావు. దానికి బదులు ఒకే టెలిస్కోపిక్ పట్టిక ఉండాలి. కావున అభ్యంతరదారు లైసెన్సీని కింద ఇచ్చిన పట్టికను అనుసరించమని కోరినాడు.

| | |
|---|---|
| 1-100 యూనిట్లు | రూ॥ 2.00/కెడబ్ల్యూహెచ్ |
| 101-200 యూనిట్లు | రు॥ 4.00/కెడబ్ల్యూహెచ్ |
| 201-300 యూనిట్లు | రూ॥ 6.00/కెడబ్ల్యూహెచ్ |
| 301-400 యూనిట్లు | రూ॥8.00/కెడబ్ల్యూహెచ్ |

400 యూనిట్ల పైన రూ॥10.00/కిడబ్ల్యూహెచ్

రూ॥ 1.00 (మొదటి యూనిట్‌కు) ఛార్జీ ప్రారంభమగును ప్రతి అనదపు యూనిట్ రెండు పైసలు అదనపు ఛార్జీ పెరుగును.

**బి) టెలిస్కోపిక్ పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టుట :-**

ఎల్‌టి గృహవినియోగదారుల స్లాబుల ఛార్జీలు ఎక్కువగా ఉండుటమే కాక అవి టెలిస్కోపిక్ స్వభావాన్ని కలిగిలేవు. ఒకవేళ వినియోగము వంద యూనిట్ల కంటే ఒక యూనిట్ పెరిగినా వంద యూనిట్ల వినియోగము చేయుట వినియోగదారుడు అదనపు చార్జీ రూ॥126.75పై చెల్లించవలసి వచ్చును. అదే విధంగా రెండు వందల యూనిట్ల వినియోగదారు రెండు వందల యూనిట్లకు పైగా ఉపయోగించిన ఒక యూనిట్ ఉపయోగించినా ఐయన్‌ఆర్ రూ.216-80పై చెల్లించవలసి వచ్చును. ఇది హేతు బద్ధమైనది కాదు. కావున ఇటువంటి నాన్ టెలిస్కోపిక్ పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టవలెనని కమీషన్ కోరడం జరిగింది.

సి) ఛార్జీలను తగ్గించుట వలన మధ్య తరగతి వారిపైన ఆర్థిక బారము అభ్యంతర దారు మధ్య తరగతి వారిపైనపడే ఆర్థిక భారాన్ని తగ్గించుటకు క్రింద వివరించిన ఛార్జీల నిర్మాణమును అనుసరించవలెనని గౌరవ కమీషన్‌ను కోరినాడు.

రెండు వందల యూనిట్లకు పైన మరియు 400 యూనిట్ల వరకు

| | |
|---|---|
| మొదటి మంద యూనిట్ల | రూ॥ 3.25 యూనిట్‌కు |
| 101-200 యూనిట్లు | రూ॥4.25 యూనిట్‌కు |
| 201-400 యూనిట్లు | రూ॥ 4.80 యూనిట్‌కు |
| 400 యూనిట్లకు పైన | |
| 0-200 యూనిట్ | రూ॥ 4.80 యూనిట్‌కు |
| 201-400 యూనిట్ | రూ॥8.15 యూనిట్‌కు |
| 400 యూనిట్లకు పైన | రూ॥9.50 యూనిట్‌కు |

**<u>లైసెన్సీల సమాధానము:</u>**

ఎ) అభ్యంతరదారు చేసిన సూచనను గమనించడమైనదిఈ తు(నిర్ణయము గౌరవ కమీషషన్ ముందు ఉన్నది.

బి) లైసెన్సీలు ప్రతిపాదించిన ఛార్జీల నిర్మాణము ఇంతవరకు టెలిస్కోపిక్ స్వబావాన్ని కలిగి ఉన్నది. అయినా ప్రతి ఉపవిభాగంలో స్లాబుల సంఖ్య నిర్ణయించడానికి ప్రయత్నం చేయనడినది. గత సంవత్సరము వలనే ఉపవిబాగాల సంఖ్య అలాగే ఉన్నది.

ఎల్‌టి-1(బి) (2) విభాగంలో స్లాబుల సంఖ్య మాత్రమే మారినది.

**కమీషన్ వైఖరి:**

గృహ విభాగానికి సూచింపబడిన స్లాబులపై లైసెన్సీల ప్రతిపాదనను కమీషన్ పరిశిలించినది. స్లాబులను కమీషన్ పరిశీలించిన సమయములో ఎల్‌టి-1(ఎ)(1) మరియు ఎల్‌టి-1(8)(2) ఛార్జీలలో తేడా ఏమీలేదు (50 యూనిట్ల వినియోగం వరకు) కావున కమీషన్ రెండు విభాగాలను కలిపి ఎల్‌టి-1(ఎ) అని పేర్కొన్నది. తెలంగాణ ప్రభుత్వము 50 యూనిట్ల వరకు మరియు 51 నుండి 100 యూనిట్ల వరకు వినియోగము చేసే వినియోగదారులకు సబ్సిడీ సౌకర్యాన్ని ఇస్తుందని లైసెన్సీలు వివరించారు. కావున కమీషన్ ప్రత్యేక ఉప విభాగాన్ని ఏర్పాటు చేసి దానినిఎల్‌టి-1(ఎ) గా పేర్కొన్నది. కావున అభ్యంతరదారు సూచించిన ప్రకారము ఒకే పట్టికను పరిగణించుటకు వీలుపడదు. మిగిలిన ఉప విభాగాలను లైసెన్సీలు ప్రతిపాదించిన మాదిరిగా గానే ఉంచినది (స్లాబులను కలపకుండా) ఏమైనా ప్రస్తుత స్లాబు నిర్మాణాన్ని కమీషన్ పరిశీలించినది. అది ఉపవిభాగం ఎల్-1(బి)(2) (200 యూనిట్లకు పైగా) ఎల్‌టి-1 గృహ విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కమీషన్ స్లాబు నిర్మాణాలను సవరించుటకు నిర్ణయించెను. దీనిని అనుసరించి స్లాబు నిర్మాణాన్ని 8 నుండి 5 స్లాబుల వరకు సవరించినది. ప్రస్తుత సవరించిన స్లాబు నిర్మాణాలు క్రింది విధంగా ఉన్నది.

| ప్రస్తుత ఛార్జీల స్లాబు | సవరించిన ఛార్జీల స్లాబు |
|---|---|
| 1(బి)(2) 200 యూనిట్లకుపైన/నెల | 1(బి)(2) 200 యూనిట్లకు పైన/నెల |
| 0-50 | 0-200 |
| ప్రస్తుత ఛార్జీ స్లాబు | సవరించిన ఛార్జీల స్లాబు |
| 51-100- | |
| 101-150 | |
| 151-200 | |
| 201-250 | 201-300 |
| 251-300 | 301-400 |
| 301-400 | 401-800 |
| 400 యూనిట్లపైన | 800 యూనిట్లపైన |

**2.61 రెండు విభాగాలుగా వాణిజ్య ఛార్జీ :**

వాణిజ్య ఉపయోగమునకు ఛార్జీలను రెండు విభాగాలుగా విభజించినారు.

**వాణిజ్య లైసెన్సీల సమాధానము :-**

అభ్యంతర దారుని సూచన ఇంతకు ముందు నుండే ఆచరిస్తున్నాము.

**కమీషన్ వైఖరీ:-**

లైసెన్సీల సమాధానము ఉత్తర్వులో లేదు. వారు ప్రతిపాదించిన నాలుగు స్లాబు విభాగాలు ఎల్‌టి-2 గృహేతర / వాణిజ్య విభాగము, ఏమైనా కమీషన్ లైసెన్సీలు ప్రతిపాదించిన ఉపవిభాగాలను అంగీకరించినది.

**2.62. సమీప మొత్తము విలువకు ఛార్జీని సవరించుట :**

యూనిట్ ఛార్జీలను సమీప మొత్తము విలువకు (పైసలు కాకుండా) సవరించాలని లైసెన్సీలు ప్రతిపాదన తయారు చేయాలని అభ్యంతరదారు కోరినారు.

**లైసెన్సీల సమాధానము :**

ఆదాయ ప్రభావాన్ని పరిగణించి కమీషన్ వీలైనంత వరకు ఐదు పైసలకు లేదా 10పైసలకు ఛార్జీని సవరించినది.

**2.63 ఛార్జీల రూపకల్పన :**

అభ్యంతరదారు ఛార్జీల రూపకల్పన వెనుక వివరించమని లైసెన్సీలకు కోరినాడు.

**లైసెన్సీల సమాధానము** :

సరఫరా వ్యయము యొక్క పెరుగుదల ఛార్జీల నిర్మాణములో తగిన విధంగా ప్రతిబింబించునని లైసెన్సీ అభిప్రాయపడెను. కావున ప్రస్తుత సంవత్సరంలో ఆదాయలోటును తీర్చుకొనుటకు లైసెన్సీ కొన్ని తరగతుల ఛార్జీల పెంపును పెంచే ప్రతిపాదనతో టారీఫ్ నిర్మాణాన్ని రూపకల్పన చేసాడు.

**కమీషన్ అభిప్రాయము :**

టారీఫ్ రూపకల్పన ఉద్ధేశ్యముపై లైసెన్సీ సమాధానము సంతృప్తికరముగా ఉన్నది.

**2.64 కెపాసిటర్ ఛార్జి :**

కమీషన్ జారీ చేసిన గత ఉత్తర్వులలో ఇలా ఉన్నది. కెడబ్ల్యూహెచ్ బిల్లింగ్ (ఎల్‌టి గృహ, ఎల్‌టి-5, ఎల్‌టి-6(ఎ) ఎల్‌టి-7(బి) తో క్రింది పట్టికలో పేర్కొన్న ఎల్‌టి వినియోగదారులు బిల్ మొత్తంలో 25% రేటు చొ॥న ఒకవేళ కెపాసిటర్లు పనిచేయలేకపోతే కెపాసిటర్ సర్ ఛార్జీ చెల్లించవలెను.

| కేటగిరి | కాంట్రాక్టెడ్ లోడ్ |
|---|---|
| ఎల్‌టి-2&ఎల్‌టి-7(ఎ) | 10 కెబ్ల్యూ |
| ఎల్‌టి3 & ఎల్‌టి-6(బి) | 20హెచ్‌పి |

బిల్ మొత్తంలో కెపాసిటర్ సర్ ఛార్జీ 25% లెక్క కట్టడం వెనుక గల హేతువును స్పష్టం చేయాలని విజ్ఞప్తి చేయబడినది.

ఒకవేళ తుది తుది వినియోగదారుని మీద ఆగమన లోడ్ లేకపోతే అదనపు కెపాసిటర్ స్థాపన పిఎఫ్ కు దారి తీయును. ఇది విద్యుత్ పరికరాలను ప్రభావితం చేయును.

కావున గౌరవ కమీషన్‌ను అపరాధ రుసుమును స్లాబ్ వారీగా విధించుమని కోరడమైనది.

ఉదా॥ =0.95 పెనాల్టీ లేదు, 0.90నుండి 0.95 వరకు 5% ఛార్జీలు, 0.85 నుండి 0.95 వరకు 10% ఛార్జీలు 0.8 నుండి 0.85 వరకు -15% ఛార్జీలు,0.8-20% ఛార్జీలు

**లైసెన్సీల సమాధానము :**

ఛార్జీల ఉత్తర్వు 2015-16 (పేజి నెం 208-209) ప్రకారము వినియోగదారునికి తగిన రేటింగ్ కల్గిన కెపాసిటర్ సమకూర్చబడును. (జిటిసియస్‌ప్రకారము) ఒకవేళ తనిఖీ సమయంలో కెపాసిటి కనిపించక పోయినా లేదా ఇంతకు ముందే స్థాపించిన కెపాసిటర్లలో లోపాలు కనిపించినా, అట్టి వినియోగదారుడు నెలవారీ బిల్ మొత్తంలో 25% చొ॥న కెపాసిటర్ సర్ ఛార్జితో కల్పి బిల్ వస్తే ఆ విషయాన్ని సంబంధిత అధికారికి తెలియపరిచి తప్పును సవరింపచేయాలి.

**కమీషన్ వైఖరీ:**

ఛార్జీల ఉత్తర్వులో ఉన్న కెవిఎహెచ్ బిల్లింగ్ పద్దతి తక్కువ విద్యుత్ కారకముపై పెనాల్టీ గురించి తగిన జాగ్రత్త తీసికొనును కెవిఎహెచ్ బిల్లింగ్ అనునది ఎవరి కాంట్రాక్టెడ్ డిమాండు/కాంట్రాక్టెడ్‌లోడ్ ఛార్జీల ఉత్తర్వులోని పరిమితులను దాటునో అట్టి వినియోగదారుల కొరకు ఉద్దేశించినది.

**2.65. 100 యూనిట్స్ కంటె ఎక్కువ వినియోగించిన ఎల్.టి. వినియోగదారులకు అసాధారణ అధిక ఛార్జీలు:** ప్రతిపాదించిన గృహ విభాగాలు మార్చబడలేదు. కాని నెలకు 100 యూనిట్స్ వినియోగము దాటిన తరగతులకు అసాధారణ ఛార్జీలు నిర్ణయించబడెను. ఈ ప్రతిపాదించిన రేట్లు గృహ వినియోగదారులలో 75% మందికి వర్తించును. ఈ వినియోగదారుల ఆర్థిక భారాన్ని తగ్గించుటకు గౌరవ కమీషన్‌కు ఛార్జీలను తగ్గించాలని విజ్ఞప్తి చేయబడినది.

**లైసెన్సీల సమాధానము :**

ప్రతిపాదించబడిన ఛార్జీల పెరుగుదల వినియోగదారులలో 75% మందిపై ప్రభావం చూపదు. 100 యూనిట్లకు పైగా 200 యూనిట్లకు లోబడి వినియోగించిన వారికి మాత్రమే ఛార్జీ పెంచబడినది. ఐనా రాష్ట్ర స్థాయిలో సగటు ప్రతిపాలిత టారీఫ్ రూ॥ 3.83 (యూనిట్‌కు) ఉన్నది. ఇది లైసెన్సీ భరించే సగటు సర్వీసు వ్యయము రూ॥ 6.44 (యూనిట్) కంటె చాలా తక్కువ ప్రతిపాదిత ఛార్జీకి కూడా రూ॥2.66 (యూనిట్‌కు) రాష్ట్ర ప్రభుత్వం భరించవలెను.

**కమీషన్ వైఖరీ :**

కమీషన్ గృహ విభాగ ఛార్జీల నిర్ణయానికి ముందే ప్రస్తుత ఛార్జీల స్లాబ్‌ను గత సం।। కంటే సగటు సర్వీసు వ్యయ పెరుగుదలను, ఈ తరగతి సర్వీసు వ్యయమును పరిగణలోనికి తీసికొన్నది.

**2.66. ఎల్.టి వాణిజ్య తరగతి లోడ్ మీద ఆధారపడి ఏర్పడినది.**

వాణిజ్య విభాగాలు అధిక మొత్తాలలో విద్యుత్‌ఛార్జీలను చెల్లిస్తున్నవి. లోడ్ మీద ఆధారపడి వాణిజ్య దుకాణములను విభజించాలని కోరబడినది. 200 యూనిట్లకు తక్కువ, 200 యూనిట్లకంటే ఎక్కువ వినియోగించిన వారికి వేర్వేరు విభాగాల క్రింద ఛార్జీలు ఉండాలని కోరడమైనది.

**లైసెన్సీల సమాధానము :**

అభ్యంతరదారు ప్రతిపాదించినట్లు అట్టిస్లాబ్స్ ఎల్‌టి–2 గృహేతర తరగతి రకిధమ లభ్యమగుచున్నవి. ప్రస్తుత స్లాబ్స్ వివిధ వినియోగదారుల అవసరాలను తీర్చును

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీ సమాధానము ఉత్తర్వులో ఉన్నది.

**2.67. ఆర్.ఒ జల సంస్థల విభాగీకరణ :**

పాల మూర్ ఆర్.ఒ జల సంస్థల సంఘము రి.నెం.354/2012 మరియు జల సంస్థలకు సర్వీసు కనెక్షన్ ఎల్.టి–3 క్రింద ఇవ్వబడినదని తెలుపబడినది .

ఎ.డి.ఇఇ మహబూబ్‌నగర్ పట్టణము వారు ఆగస్టు 2012 నుండి ఎల్‌టి–2 క్రింద ఈ సంఘము వారికి ఒక బ్యాక్ బిల్లింగ్ అసెస్‌మెంట్ జారీ చేసినారు. నీటి శుద్ధి సంస్థ ఒక పరిశ్రమ దానిని వాణిజ్య విభాగం క్రింద కలుపకూడదు. కావున అభ్యంతరదారుడు నీటి శుద్ధిని ఎల్‌టి–3 క్రింద తీసికొని బ్యాక్ బిల్లింగ్ అసెస్‌మెంటు చట్ట వ్యతిరేకమని ప్రకటించమని గౌరవ కమీషన్ కోరినాడు.

**లైసెన్సీల సమాధానము :**

ప్రస్తుత ఛార్జీల ఉత్తర్వుల ప్రకారం ఆర్.ఒ సంస్థల ఎల్.టి–2 గృహేతర/వాణిజ్య విభాగమ క్రిందికి వచ్చును. కావున ఎల్‌టి–2 ఛార్జీలను అనుసరించి బిల్లింగ్ చేయబడినది. ఆర్.ఒ నీటి సంస్థల సంఘము నుండి వచ్చిన ప్రతిపాదనలను పరిగణన లోనికి తీసికొని లైసెన్సీ ఆర్ఈఒ నీటి శుద్ధి సంస్థలను ఎల్‌టి–3 (పరిశ్రమ) విభాగంలో కలుపాలని ప్రస్తు ఎఆర్ఆర్ & ఛార్జీల సమర్పణలో ప్రతిపాదించినాడు.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీల ప్రతిపాదనను కమీషన్ అంగీకరించినది దీనికి సంబంధించిన సమస్యలపైన విద్యుత్ చట్టము, 2003 క్రింద కమీషన్ ఏర్పాటు చేసిన వినియోగదారుల ఫోరంను సంప్రదించాలని అభ్యంతరదారునికి కమీషన్ సూచించినది.

**2.68 స్పిన్నింగ్ మిల్స్‌కు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి :**

క్రింది అంశాలపైన అభ్యంతరదారు గౌరవ కమీషన్ పరిగణించాలని కోరినాడు.

స్పిన్నింగ్ & టెక్స్‌టైల్ యూనిట్లకు ఒకే ఛార్జీని ప్రవేశపెట్టాలి. ఇది విద్యుత్ ప్రోత్సాహక పరిశ్రమ ఉత్పత్తి వ్యయంలో 40% విద్యుత్ పరమైనది.

డిమాండు ఛార్జీల రద్దు స్పిన్నింగ్ పరిశ్రమను ప్రత్యేక క్యాటగిరి ఛార్జీల రూపంలో అదనపు ఛార్జీలు ఉండకూడదు.

2016–17 ఛార్జీల నిర్ణయించే సమయంలో స్పిన్నింగ్ మిల్స్‌ని ప్రత్యేక విభాగం క్రింధ పరిగణించాలి. ఇదే విధమైన విజ్ఞప్తిని ప్రభుత్వానికి చేయగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 2015–2020 టి–ట్యాప్ పాలసీ ముసాయిదాలో చేర్చినది

**లైసెన్సీల సమాధానము :**

స్పిన్నింగ్ & టెక్స్‌టైల్స్ పరిశ్రమ కావున హెచ్‌టి–1 (పరిశ్రమ) క్రింద గుర్తించబడినది.

టారీఫ్ రెండో బాగంలో డిమాండు ఛార్జీలు స్థిరమైనవి ఐనందున ఖర్చులను రికవరి చేసుకొనుటకు వసూలు చేయబడును. ఇవి జనరేటర్ల స్థిర ఖర్చుల చెల్లింపుకు మౌళిక సదుపాయాల / నెట్‌వర్క్ నిర్వహణకు. పరిశ్రమల గరిష్ట కాంట్రాక్టెడ్ డిమాండును తీర్చుటకు ఉద్ధేశించినవి.

ఇంకా టిఓటి ఛార్జీ డిమాండును తగ్గించుటకు గ్రిడ్ క్రమశిక్షణను కాపాడుటకు విధించబడును. కావున లైసెన్సీ స్పిన్నింగ్ మీల్స్‌ను ప్రత్యేక విభాగంగా గుర్తించి డిమాండు ఛార్జీలను & టిఒడి ని రద్దుచేయాలన్న ప్రతిపాదనకు అంగీకరిమచలేదు.

**కమీషన్ వైఖరీ** :

టారిఫ్ నిర్మాణ దాధార సూత్రం ప్రకారము రెండు భాగాల టారీఫ్ ఉంటుంది. 1) కెపాసిటి / స్థిర / డిమాండు ఛార్జీలు 2) ఎనర్జీ ఛార్జీలు దీనిని అనుసరించి కమీషన్ రెండు భాగాల టారీఫ్ హెచ్‌టి తరగతుల కొరకై నిర్ణయించినది. సాంకేతిక కారణాలవలన కొన్ని క్యాటగిరీలను మినహాయించడం జరిగింది. కావున వస్త్రపరిశ్రమలాంటి పరిశ్రమలకు ఒకే విభాగ ఛార్జీని నిర్ణయించుట సాధ్యపడదు.

టిఒడి ఛార్జీలపై లైసెన్సీ సమాధానము ఉత్తర్వులో ఉన్నది వస్త్ర పరిశ్రమను ప్రత్యేక క్యాటగిరీగా ఏర్పాటు చేయాలన్న విషయంలో కమీషన్ విద్యుత్ చట్టము 2003 ప్రకారమే విద్యుత్ ఛార్జీలను నిర్ణయించవలసి ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఏదైనా విధానము జారీ చేస్తే ప్రభుత్వమే సెక్షన్ 65 విద్యుత్ చట్టము 2003 ప్రకారము కావలసిన సబ్సిడి మొత్తాన్ని సమకూర్చవలసి ఉంటుంది.

**2.69. లైసెన్సీల సమర్పించనవి తిరస్కరించగదినవి :**

అభ్యంతరదారు అభిప్రాయపడినది ఏమనగా లైసెన్సీలు ప్రతిపాదించిన ఛార్జీని ఆమోదించుట

సముచితము కాదు. వారు అంచనా వేసిన విద్యుత్ కొనుగోలు మొత్తంలో అనిశ్చిత స్థితి ఉంది.

**లైసెన్సీల సమాధానము :**

రెగ్యులేషన్ 4/2005 ప్రకారం లైసెన్సీ 2014–15 నుండి 2018–19 వరకు మొత్తం 5 సంవత్సరాల కాలానికి రిటైల్ సరఫరా వ్యాపారానికి ఎఆర్ఆర్ (సమగ్ర ఆదాయ ఆవశ్యకత)ను మరియు ఛార్జీల ప్రతిపాదనలను సమర్పించవలెను. ఏమైనా లైసెన్సీ కమీషన్ వారిని ఆ.సం. 2016–17కు సంబంధించిన ఎఆర్ఆర్ ను మాత్రమే సమర్పించుటకు అనుమతి ఇవ్వవలెనని విజ్ఞప్తి చేసినాడు. మొత్తం 5 సం॥లకు కాకుండా ఒక సం॥రానికి మాత్రమే ఎఆర్ఆర్ సమర్పణకు అనుమతించాలని కోరినాడు. ఎందుకనగా వివిధ మార్గాల నుండి పొందే విద్యుత్‌లో అనిశ్చిత స్థితి, ఖర్చుల అనిశ్చిత స్థితి, బహుళ వార్షిక టారిఫ్ ఉద్దేశ్యాలు పూర్తి చేయలేని స్థితి, డిమాండు అనిశ్చిత స్థితి మొ॥నవి గౌరవ కమీషన్ ప్రోసీడింగ్స్ నెం. టియస్ఇఆర్ఆర్‌సి / టారీఫ్/డిడి (టి–ఇంజన్) / టి –01/2015/డి.నెం751/15, డేటెడ్ 28.9.2015 ద్వారా ఆ.సం. 2016–17 సంవత్సరానికి రిటైల్ సరఫరా వ్యాపారానికై ఎఆర్ఆర్ & ఛార్జీల ప్రతిపాదనను సమర్పించుటకు అనుమతిని ఇచ్చింది.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీ ఇచ్చిన సమాధానము సంతృప్తికరముగా ఉన్నది.

**2.70 ఆర్&సి కొలతల కాలంలో విధించబడిన పెనాల్టీలు:**

ఆర్ & సి కొలతల కాలంలో విధించిన పెనాల్టీ ఛార్జీలను 50% వరకు రద్దు చేయబడినది. అభ్యంతరదారు మిగిలిన పెనాల్టీని కూడా రద్దు చేయవలెనని లైసెన్సీలను కోరినాడు.

**లైసెన్సీల సమాధానము :**

ఈ సమస్య లైసెన్సిల పరిధీలో లేదు.

**కమీషన్ వైఖరీ :**

గత ఎపిఇఆర్‌సి తన ఉత్తర్వులో 50% పెనాల్టీ ఛార్జీలను మాత్రమే రద్దు చేయుటకు గల కారణాలను పేర్కొన్నది. ఒక వేళ మిగిలిన 50% పెనాల్టీ ఛార్జీలను కూడా రద్దు చేస్తే లైసెన్సీల ఆదాయంపైన ప్రభావం పడుతుంది.

**2.71. హెయిర్ కటింగ్ సెలూన్‌ల కొరకు ఛార్జీ :**

అభ్యంతరదారుని అభిప్రాయము ప్రకారము మంగలిదుకాణాల ఛార్జీ గృహ వినియోగదారుల ఛార్జీ సమానంగా ఉండాలి.

**లైసెన్సీ సమాధానము :**

లైసెన్సీ ప్రస్తుత గృహేతర క్యాటగిరీ (హైయిర్ కటింగ్ సెలూన్) కి ఐయన్ఆర్ 2.00 యూనిట్కు సబ్సిడినీ తన ఛార్జీల సమర్పణలో ప్రతిపాదించెను.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీ సమాధానము ఉత్తర్వులో ఉన్నది.

**2.72. బియ్యం మిల్లులు మరియు గ్రానైట్ పరిశ్రమలు :**

బియ్యం మిల్లులు & గ్రానైట్ పరిశ్రమలను ప్రత్యేక కాలానికి సంబంధించిన పరిశ్రమలుగా గుర్తించాలని అభ్యతంతరదారు కమీషన్ను కోరినాడు

**లైసెన్సీ సమాధానము :**

గౌరవ కమీషన్ జారీ చేసిన ఛార్జీల ఉత్తర్వు ప్రకారము రైస్ మిల్లులు & గ్రానైట్ పరిశ్రమలు సీజనల్ పరిశ్రమలుగా పరిగణింపబడువు.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీ సమాధానము సంతృప్తికరముగా ఉన్నది.

**2.73. బియ్యం మిల్లులకు ప్రత్యేక తరగతి :**

బియ్యం మిల్లుల వినియోగము ఫెర్రో అల్లాయస్ కంటె ఎక్కువ కావున 180 హెచ్టి వరకు లోడ్ కలిగిన అన్ని బియ్యం మిల్లులను ప్రత్యేక ఎల్టి కేటగరి క్రింద ఏర్పాటు చేర్పాటు చేయాలని గౌరవ కమీషన్ వారిని కోరినారు.

**లైసెన్సీల సమాధానము :**

ప్రస్తుత టారీఫ్ ఆర్డర్ను అనుసరించి 100 హెచ్పి వరకు ఎల్-3 పారిశ్రామిక తరగతి అనుమరించబడినది. ఇతర ప్రత్యేక తరగతి అవసరం లేదు.

**కమీషన్ వైఖరీ :**

మొత్తం సమస్యను కమీషన్ పరిశీలించి రైస్ మిల్లుల కొరకు ఒక విభాగం హెచ్టి-1(ఎ) క్రింద ఏర్పాటు చేయుటకు నిశ్చయించినది. హెచ్టి నుండి ఎల్టి కి సర్వీసును మార్చుటకు వీలుపడదు. అది ట్రాన్స్ ఫార్మార్ ఖర్చు మరియు ఇతర సాంకేతిక సమస్యలతో కూడున్న వ్యవహారము కోరిన విధంగా ఎల్టి విభాగంలో డిమాండు పెంచడం సాంకేతికంగా వీలుపడదు.

**2.74. మామిడి మొక్కల విభాగీకరణం :**

అభ్యంతరదారు మామిడి మొక్కల పెంపకాన్ని సబ్సిడి కలిగిన వ్యవసాయ కేటగిరి క్రింద పరిగణించాలని

కమీషన్‌ను కోరినారు.

**లైసెన్సీల సమాధానము :**

సర్వీసు తనిఖీచేసి అర్హత కలిగిన కేటగిరి క్రింద బిల్లింగ్ చేయబడును.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీ సమాధానము ఉత్తర్వులలో ఉన్నది.

**2.75. పని చేయని పరిశ్రమల (సిక్ ఇండస్ట్రీస్) రీ-కనెక్షన్ :**

పని చేయని పరిశ్రమలకు తిరిగి కనెక్షన్ ఇవ్వడానికి అభివృద్ధి ఛార్జీని వసూలు చేయాలని అభ్యంతరదారుడు. కోరినాడు. ఇంకా డిమాండులోడ్ అనుమతించరాదు. అభ్యంతరదారు హెచ్‌టి వినియోగదారులకు ముందుగా చెల్లించే మీటర్లను అమర్చాలనని లైసెన్సీని కోరినాడు.

**లైసెన్సీ సమాధానము :**

పెండింగ్ లో ఉన్న బిల్స్ కారణంగా డిరేషన్ ఆఫ్ డిమాండ్ అంగీకరించబడదు. ముందుగా చెల్లించే హెచ్‌టి మీటర్లు ఇంత వరకు మార్కెటులో లభించుట లేదు.

**కమీషన్ వైఖరీ :**

హెచ్‌టి ముందు చెల్లిమచే మిటర్ల ఏర్పాటు గురించి లైసెన్సీలను సిఇఎని సంప్రదించి మీటర్ల లభ్యత మరియు మీటర్ల నిర్మాణము గురించి పరిశీలించమని కమీషన్ ఆదేశించినది.

**2.76. అభ్యతంరదారుని అభిప్రాయమేమనగా –**

పౌల్ట్రీ ఫాంస్ ఛార్జీ డైరీ ఫార్మ్ ఛార్జీ కంటే తక్కువగా ఉన్నది.

**లైసెన్సీ సమాధానము :**

2016–17 టారీఫ్ ప్రతిపాదనల రీత్యా పాల పరిశ్రమల టారిఫ్ 10హెచ్‌పి వరకు (రూ॥ 3.75 యూనిట్‌కు ఎల్‌టి–4(బి) కింద – కోళ్ళ ఫాంస్ ఛార్జి (రూ॥ 3.82 యూనిట్‌కు) కంటె తక్కువగా ఉన్నది.

**కమీషన్ వైఖరీ** :

ఆ.సం. 2015–16 లో రాష్ట్ర ప్రభుత్వం కోళ్ళ ఫాంస్ కొరకు ఐయన్‌ఆర్ 2.00 యూనిట్‌కు సబ్సిడీని కల్పించిన కారణంగా వాటి ఛార్జీ తక్కువగా ఉన్నది. ఏమైనా కమీషన్ ఇతర క్యాటగిరీలకు వర్తించే సూత్రాలను అనుసరించి ఛార్జీలను నిర్ణయించినది.

**2.77 ఫెర్రో అల్లాయస్ (కేటగిరి హెచ్‌టి–1(బి) యొక్క తొలగించిన సర్వీసు మీద డీమోడ్ విద్యుత్ వినియోగ ఛార్జీలను విధించుట :**

ఫెర్రో అల్లాయస్ అభ్యంతరదారులు తొలగించిన కాలంలో లైసెన్సీ డీమ్డ్ వినియోగ ఛార్జీలు వసూలు చేస్తున్నారని అభ్యంతరం చెప్పారు. ఫెర్రో అల్లయస్ తొలగింపు క్రింద ఎటువంటి వినియోగము సాధించలేదు. 85% వదలిపెట్టింది. కావున ఫెర్రోఅల్లాయిస్ అటువంటి ఛార్జీలను చెల్లించవలసిన అవసరం లేదు.

**లైసెన్సీల సమాధానము :**

ఎటువంటి స్పందన లేదు

**కమీషన్ వైఖరీ :**

కమీషన్ ఈ సమస్యను పరిశీలించినది. ఫెర్రో అల్లయస్ కొరకు కనీస డీమ్డ్ వినియోగ ఛార్జీలు సం॥రానికి 6,701 కెవిఎహెచ్ కమీషన్ నిర్ణయించినది. దీనికి బిల్లింగ్ సగటు గరిష్ట డిమాండ్ లేదా సగటు వాస్తవ డిమాండు ఏది ఎక్కువైతే దాని మీద ఆధారపడి ఉంటుంది. సర్వీసు తొలగించినపుడు అనగా సర్వీసు పనిచేయనపుడు వినియోగదారుడు విద్యుత్‌ను వినియోగాన్ని గణించడం సహేతుకమైనది కాదు. కావున హెచ్‌టి-1(బి) : ఫెర్రో అల్లాయస్ వారిపై ఆ.సం. 2016-17 సం॥నికి సర్వీసు తొలగించిన సమయంలో డీమ్డ్ వినియోగ ఛార్జీలను విధించరాదని కమీషన్ నిర్ణయించినది.

**సాధారణ సమస్యలపై అభ్యంతరాలు సూచనలు**

**2.78. నిర్ణయం తీసుకొవడంలో మెలకువ :**

లైసెన్సీలు తమ ప్రతిపాదనలను 30 నవంబర్ 2015 వరకే కమీషన్‌కు సమర్పించవలసి ఉండగా 8 మార్చి 2016 నాడు సమర్పించారు. మూడు నెలల ఆలస్యానికి కారణాలు(ఎ) ఉదయ్ ప్రభావ విశ్లేషణ.

బి) పగలు 9 గం.ల విద్యుత్ సరఫరా షెడ్యూలు & (సి) 2016-17లో వస్తున్న ఎత్తిపోతల పథకాల డాటా సేకరణ & విశ్లేషణపూర్తి కాకపోవుట. ఇంకా ఎన్నికలు పూర్తి అయిన తరువాత సమర్పించడం అధికార పార్టీకి ప్రయోజనం చేకూరుస్తుందనే ప్రచారం.

**లైసెన్సీల సమాధానము :**

లైసెన్సీ ఎఆర్ఆర్ మరియు టారీఫ్ పిటిషన్ 30-11-2015 వరకు సమర్పించడానికి ఎంతో ప్రయత్నం చేసాడు. కాని లైసెన్సీ పరిధిలో లేని కారణాల వలన ఆలస్యమైంది. ఉదయ్ స్కీమ్ కేంద్రప్రభుత్వం నవంబర్ 2015 లో ప్రకటించినది ఆ పథకాన్ని విశ్లేంచవలసిన అవసరమున్నది. ఉదయ్ పథకము కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయాన్ని సాధించి లైసెన్సీ పంపిణీ ప్రయోజనాన్ని సాధించడానికి ఉపయోగపడుతుంది. ఉదయ్ పథకము కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మరియు లైసెన్సీల మధ్య పంపిణీ ప్రయోజనాన్ని సాధించుట కొరకు ఉపయోగపడే ముగ్గురు పార్టీలతో కూడిన ఒప్పందము ఉదయ్ పథకంలో ప్రవేశించడానికి ముందు అందలి పాత్రలను అర్థం చేసుకొనుట, దానిలోని బాధ్యతలు, ప్రయోజనాలు తెలిసికొనుట అవసరము. దీని కొరకు కేంద్ర ప్రభుత్వము అవసరము. పై కార్యక్రమాల

కోసం తగినంత సమయము అవసరం అవుతుంది. ఉదయ్ స్కీమ్‌లో ప్రవేశించే సమయము ఫిబ్రవరి 2016లో ప్రకటించబడినది. దానికి ముందే పైన చెప్పిన సమయం అవసరైమనది. ఉదయ్ ప్రకటనను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వానికి ఋణం తీసుకునే సౌకర్యం కలిగింది. ఇది విజ్ఞప్తిని కమీషన్ పరిశీలిస్తున్నది.

**కమిషన్ వైఖరీ :**

లైసెన్సీలు ఎఆర్ఆర్ మరియు ఛార్జీల ప్రతిపాదనలను ప్రస్తుత సంవత్సరము నవంబరు చివరిలోగా సమర్పించగలరని అంచనా వేయడం జరిగింది. కానీ లైసెన్సీలు ఇంకా ఎక్కువ సమయాన్ని పిటీషన్‌ల సమర్పణకు కోరినారు. దానికి కారణాలు.

ఉదయ్ స్కీమ్ యొక్క విశ్లేషణకు అవలంబించవలసిన పద్ధతులు డిస్కంల యొక్క ఎఆర్ఆర్ పిటిషన్‌లపైన ఉదయ్ స్కీమ్ యొక్క ప్రబావం ఎంతో ఉన్నది.

వ్యవసాయ రంగానికి తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా మరియు పగటి పూట లోడ్ పెరుగుదల ఎఆర్ఆర్‌పై ప్రభావాన్ని విశ్లేషించవలసి వచ్చుట.

రాష్ట్రప్రభుత్వము చేపట్టిన ఎత్తిపోతల పథకాల సమాచారమును సేకరించుట మరియు విశ్లేషించవలసిన వచ్చుట

లైసెన్సీల విజ్ఞప్తిని పరిగణించి కమీషన్ ఎఆర్ఆర్ ప్రతిపాదన సమర్పించుటకు గడువును పెంచుతూ వచ్చింది.

**2.79. అభ్యంతరాలకు స్వల్ప సమయము :**

ప్రజలు వెలిబుచ్చిన సూచనలకు అభ్యంతరాలకు తగిన సమాధానం ఇవ్వడానికి లైసెన్సీలకు ఒక వారం రోజుల సమయం మాత్రమే ఇవ్వబడింది వాటిని అధ్యయనం చేసి అదనంగా ప్రజా సమావేశాలలో ప్రతిపాదనలను సమర్పించవలసిన అవసరం ఉన్నది.

**లైసెన్సీల సమాధానము :**

అభ్యంతరాలు, సూచనలు లైసెన్సీలకు ముట్టవలసిన చివరి తేది 30-3-2016 లైసెన్సీలు అభ్యంతర దారులకు తమ స్పందనలను సమాధానాలను ఇచ్చుట, అభ్యంతరాలు సూచనలు వచ్చినప్పుడే వెంట వెంటనే రెండు పనులు చేసే విధంగా ఏర్పాట్లు చేసుకొన్నారు. దీనికోసం గడువు తేది 4-4-2016 వరకు ఎదిరి చూడలేదు.

**కమీషన్ వైఖరీ :**

గత సంవత్సరాలలో మాదిరిగానే లైసెన్సీల ఎఆర్ఆర్ ప్రతిపాదనలను అధ్యయనం చేయడానికి అభ్యంతరదారులకు 21 రోజుల సమయం ఇవ్వబడినది. అభ్యంతరదారులకు ఇవ్వడానికి ఇచ్చిన సమయం గురించి లైసెన్సీలు ఎటువంటి అభ్యంతరం చెప్పలేదు.

**2.80. టాన్స్‌మిషన్ ట్రూ ఆప్ క్లెయిమ్‌ల ప్రభావము :**

ట్రాన్స్‌మిషన్ ట్రూ ఆప్ క్లెయిమ్‌ల ప్రభావము రెండో నియంత్రణ సమయానికి లైసెన్సీల ఎఆర్ఆర్ ప్రతిపాదనలపైన పడుతుంది. కావున కమీషన్ ట్రాన్స్‌మిషన్ ప్రయోజనాన్ని చార్జీల ప్రతిపాదనలను (2016-17) సమర్పించుటకు మూడు నెలల కంటే ఎక్కువ సమయాన్ని ఇచ్చినది.

**లైసెన్సీల సమాధానము :**

టాన్స్ మిషన్ ట్రూ ఆప్ క్లెయిమ్‌ల ప్రతిపాదనల సమర్పణ లైసెన్సీల పరిధిలో లేదు

**కమీషన్ వైఖరీ :**

టియస్ ట్రాన్స్‌కో ఈ విధంగా తెలియజేసింది. గత ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో అస్తులను అప్పులను ఎపి మరియు టియస్‌ట్రాన్స్‌కోల మధ్య పంచలేదు టియస్ ట్రాన్స్‌కో ఆవిషయాన్ని లేఖసంఖ్య సిఇ/ప్లాగ్, క్లోమ్ & కోఆర్డన్ / డిఇ/ఆర్ఎసి/ఎఫ్ ఎఆర్ఆర్‌సి ఎఫ్‌వై 16-177 డి.నెం.68/15 తేది 24-11-2015 ద్వారా తెలియజేసినది. టి.యస్ ట్రాన్స్‌కో మిగిలిన మూడో నియంత్రణ సమయానికి ఎఆర్ఆర్ మరియు ఛార్జీల ప్రతిపాదనలను వాగ్దానము చేసినట్లుగా నవంబరు 2016 చివరిలోగా సమర్పిమచవలెనని ఆదేశించబడింది.

**2.81. యథార్థ సమాచారము కొరకు విజ్ఞప్తి :**

యధార్థ క్లెయిమ్‌లకు సంబంధించిన అంశాలపై వివరణ సమర్పించలెనని లైసెన్సీలను కమీషన్ ఆదేశించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

**లైసెన్సీల సమాధానము :**

ఉదయ్ పథకములో భాగస్వామ్యము కారణంగా 2014-15 వ సంవత్సరము యొక్క మొదటి రెండో నియంత్రణా సమయాలకు యదార్థక్లెయిమ్‌లను లైసెన్సీలు కోరడం లేదు. ఏమైనా లైసెన్సీలు మొదటి మరియు రెండవ నియంత్రణా సమయాలకు కమీషన్ ధృవీకరించిన విలువలను 2014-15 మరియు 2015-16 సంవత్సరాల ఆదాయ తేడాను చూపినారు.

**కమీషన్ వైఖరీ :**

ఉదయ్ పథకానికి సంబందించి 2014-15 మరియు 2015-16 ఆదాయ తేడాను రిటైల్ సరఫరా వ్యాపారాన్ని కమీషన్ అర్థం చేసుకున్నది. ఏమైనా లైసెన్సీలు భవిష్యత్తులో తమ విధిని అభివృద్ధి చేసుకొనుటకు కమీషన్ ముందు యధార్థ క్లెయిమ్‌లను సమర్పిమచవలసియున్నది. ఈ విషయంలో అభ్యంతరదారుని అభిప్రాయాలతో కమీషన్ ఏకీభవిస్తున్నది.

**2.82. బిల్లింగ్ చక్రము మరియు ప్రభావాలు :**

అభ్యంతరదారుని అభిప్రాయం ప్రకారము ప్రస్తుత బిల్లింగ్ చక్రము 20 నుండి 40 రోజుల మధ్య ఉన్నది. బిల్లింగ్ చక్రము యొక్క విస్తృత శ్రేణి వల్ల కొన్ని తరగతుల వినియోగదారులు తరువాత విభాగానికి

మారుదురు. (ఉదా॥ ఎల్‌టి–1(బి)(1) నుండి ఎల్‌టి–1(బి)2 వరకు) దీని వలన వినియోగదారులు తమ తప్పు ఏమీ లేకున్నా అధిక విద్యుత్ చార్జీలను చెల్లించవలసివస్తున్నది. అభ్యంతరదారు ఎల్‌టి–1(బి) (1) టెలిస్కోపిక్ బిల్లింగ్ పద్ధతిని వర్తింపచేయాలని కోరినాడు. బిల్లింగ్ చక్రము 30 రోజులు × 24 గంటలు అనుసరించాలని కూడా కోరినారు.

**లైసెన్సీల సమాధానము :**

సాధ్యమైనంత వరకు ప్రతినెల ఎల్‌టి క్యాట్ 1 వినియోగదారుని సిసి బిల్లులను స్పాట్ యంత్రాల ద్వారా అదే రోజు జారీ చేయుచున్నారు. ఏ వినియోగదారుడైనా 1లేదా 2 రోజులు ఆలస్యంగా బిల్లు ఇవ్వబడితే, ఒక వేళ వినియోగము 200 యూనిట్లు దాటితే, అట్టి సిసి బిల్లులు సవరించవలసి ఉండును. వినియోగదారుని ప్రాతినిధ్యము మీద బిల్లులోని అధిక మొత్తం విత్–డ్రా చేయబడును. 30 లేదా31 రోజుల వినియోగానికి గత రీడింగ్ తేది ఆధారంగా సిసి బిల్స్ జారీ చేయబడును. ఇది సిసి బిల్లులు జారీలో ఆలస్యం వల్ల ఎక్కువ మొత్తంతో బిల్లు చేయడాన్ని నిరోధించును.

**కమీషన్ వైఖరీ :**

కోరినచో బిల్లులను సరి చేయడమన్న లైసెన్సీ సమాధానము తగినదిగా లేదు వినియోగదారుడు కోరకపోయినా – ఎప్పుడైతే లైసెన్సీ రీడింగ్ తీసుకొనడం ఆలస్యం చేస్తే ఆ బిల్లులు నెలవారి వినియోగానికి సర్దుబాటు చేయాలి.

**2.83. ఎక్కువ ఛార్జీ :–**

ఒకే ఆవరణలో అదనపు సర్వీసుల పంపకమునకు గల కారణము : క్రొత్త టారిఫ్ ప్రకారము వినియోగదారుడు నెలకు 400 యూనిట్స్ విద్యుత్ సరఫరాను పొందినందుకు ఐయన్ఆర్ 2590 ఎనర్జీ ఛార్జీలను చెల్లించాలి. కాని ఒకవేళ అదే ఆవరణలో ఎక్కువ అదనపు సర్వీసు తీసికొన్నచో ప్రస్తుత లోడ్‌ను విభజించి అతను రెండు బిల్లులు ఐయన్ఆర్ 750 ఒక బిల్లుకు అనగా ఐయన్ఆర్ 1500 మాత్రమే ఎనర్జీ ఛార్జీలు చెల్లించాలి. ఇంకా ఎక్కువ వినియోగానికి కూడ ఇదే పద్ధతి ఉంటుంది.

ఒకవేళ వినియోగదారుడు ఇదే పద్ధతికి కట్టుబడి ఉంటే సగటు ఆదాయము / నిర్దుష్ట ఆదాయము తగ్గిపోవును. ఇటువంటిలోప భూయిష్టమైన ఛార్జీల విధానం వలన క్రొత్త వినియోగదారులు ఒకే ఆవరణలో బహుళ సర్వీసులను పెట్టుకొనుచున్నారు.

**లైసెన్సీల సమాధానము :**

పోర్షన్ ప్రత్యేకంగా ఉంటేనే అదనముగా సర్వీసు ఇవ్వబడును. ప్రతిక్రొత్త కనెక్షన్ డ్వెల్లింగ్‌ను జాగ్రత్తగా తనిఖీ చేసిన తర్వాతనే ఇవ్వబడుతుంది. లైసెన్సీ బహుళ కనెక్షన్ లోపాలను కనుగొనుటకు తనిఖీలు నిర్వహిస్తున్నాడు. దీనివలన అతడు వచ్చే ఆదాయాన్ని నష్టపోడు. వినియోగదారు అధిక స్లాబ్‌లకు అది ఛార్జీలు చెల్లించవలసి వచ్చును. కావున సరియైన విద్యుత్ పరికరాలను వాడి విద్యుత్ ఆదా చేయడానికి వినియోగదారు ప్రయత్నిస్తాడు.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీ సమాధానము సరిపోవును ఏమైనా లైసెన్సీ జిటిసియస్ & ఛార్జీల ఉత్తర్వును ఉల్లంఘించిన వారికి బహుళ కనెక్షన్‌లు ఇవ్వకూడదు.

**2.84. ట్రాన్స్‌మిషన్ & పంపిణీ నష్టాలు :**

ఇరువురి లైసెన్సీలకు టి & డి నష్టాలు ఎక్కువగా ఉండగలవు. కమీషన్ ధ్రువీకరించిన దాని కంటే అవి ఎక్కువగా ఉన్నవి. అధిక టి&డినష్టాలు అధిక విద్యుత్ సేకరణకు, వినియోగదారులపై అధిక ఛార్జీల భారానికి, మరియు ప్రభుత్వంపై అధిక సబ్సిడీ భారానికి కారణమగును. టి&డి సదుపాయాల ఖర్చు జీవితాలతో కూడి ఒ& యం టి & డి నష్టాలలో ప్రతిబింబించాను.

**లైసెన్సీల సమాధానము :**

గౌరవ కమీషన్ ఏర్పాటు చేసిన నష్టాల తగ్గింపు లక్ష్యాలను సాధించుటకు లైసెన్సీలు ప్రయత్నించినారు. గత సంవత్సరమ నష్టాలతో తగ్గుదల క్రింది విధంగా ఉన్నది.

టియస్‌యస్‌పిడిసిఎల్ : 2014-15-12.92% 2015-16(అంచనా) 10.81%

టియస్‌యస్‌పిడిసిఎల్ : 2014-1513.25% 2015-16(అంచనా) 11.33%

**కమీషన్ వైఖరీ :**

కమీషన్ యంవైటి ఉత్తర్వులలో పేర్కొనినట్లు లైసెన్సీలు & రాష్ట్ర ట్రాన్స మిషన్ ప్రయోజనము (యస్‌టియు) నష్టాల తగ్గింపు లక్ష్యాలను సాధించుటకు కట్టుబడి ఉన్నారు. యంవైటి ఆర్డర్‌లో కమీషన్ ధ్రువీకరించినట్లు 2016-17 సం။రానికి నష్టాల తగ్గింపు లక్ష్యంతో అమ్మకాలను కల్పి విద్యుత్ కొనుగోలు మొత్తం ఏర్పాటుచేయబడినది. ధ్రువీకరించిన నష్టాలపైగా లైసెన్సీలు పొందిన పై నష్టాలకారణంగా వినియొగదారునిపై భారము పడదు. గత సంແరాల ట్రూఅప్ ఎక్కువ అవసరమైతే అక్కడ అదే సుత్రం మీద తీసుకొనుట జరిగినది.

**2.85. నిరంతర విద్యుత్ సరఫరా :**

యం/యస్ కామినేని హాస్పిటల్స్ & ఇతరులు అధిక సంఖ్యలో ఉన్న రోగుల చికిత్స కోసం వైద్యశాలలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయలవెనని కోరినారు.

**లైసెన్సీల సమాధానము :**

లైసెన్సీలు వినియోగదారులకు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయుటకు ప్రయత్నిస్తున్నారు. 2015-16 లో లైసెన్సీ ప్రాంతంలో లోడ్ రిలీఫ్ లేదా 2016-17లో కూడ అదే పద్ధతి కొనసాగించబడును.

**కమీషన్ వైఖరీ :**

అభ్యంతరానికి లైసెన్సీ ఇచ్చిన సమాధానము సరిగా ఉన్నది.

## 2.86. వ్యవసాయం కనెక్షన్ విడుదలలో లైసెన్సీ మరియు వినియోగదారుని పాత్ర

క్రింది వాటిని ఆచరించాలని అభ్యంతరదారు లైసెన్సీని కోరినాడు

ఎ) లైసెన్సీ & వినియోగదారుని పాత్రను గురించిన సమాచారాన్ని విస్తృత్తంగా ప్రచారం చేయాలి. వినియోగదారుని దీనికి సంబంధించిన ప్రతిని ఇవ్వాలి. తీసికొన్న సామాగ్రి వివరాలను వినియోగ దారునకు టెక్స్ట్ సందేశము & డాక్యుమెంటెడ్ కాపి ద్వారా తెలియచేయాలి. కనెక్షన్ ఇచ్చిన తరువాత వినియోగదారుడు సంతృప్తి చెందిన తరువాత మాత్రమే దీనికి సంబంధించిన ఫైల్ మూసి వేయాలి.

బి) అదే విధంగా రైతులకు టోల్‌ఫ్రీ నెం.వివరాలు ఇవ్వాలి. ఇంకా సర్వీసుపై సింహావలోకనము & తనిఖీ యస్ఒపి ప్రకారం జరపాలి.యస్ఒపిని అతిక్రమించినచో వినియోగదారునికి తగిన నష్టపరిహారమ చెల్లించాలి.

**లైసెన్సీల సమాధానము :**

వ్యవసాయ వినియోగదారు విద్యుత్ కనెక్షన్ కొరకు ఎడిఇ కార్యాలయంలో ఆఫీస్ ప్రతితో (పాస్‌బుక్ కాపితో కలిపి) ఆమోదు చేసుకొనవలెను. అభ్యర్థి రూ॥ 4,950.00 (5హెచ్‌పి కనెక్షన్ కొరకు) డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) సంబంధిత లైసెన్సీ పేర తీసి చెల్లించాలి. అలా ఆమోదు చేసుకున్న అభ్యర్థులకు ఎఫ్ఐఎఫ్ఒ ఆధారంగా కనెక్షన్ ఇవ్వబడును. నియమించబడిన కాంట్రాక్టర్ స్థాపన పరికరాలని జారీచేయును దరఖాస్తు చేసుకొనే పద్ధతి & లైసెన్సీల విధులను వినియోగదారులకు సిజిఆర్ఎఫ్ & టియస్ఇఆర్‌సి అన్ని సమావేశాలలో వివరించడమైనది. ఒక అంచనా ప్రతిని కూడ వినియోగదారునికి ఇవ్వడమైనది. అది ఇంగ్లీషు భాషలో ఉన్నది. తీసికొన్నపరికరాల వివరాలను టెక్ట్ సందేశం ద్వారా వినియోగదారునికి తెలియచేయడమ జరిగినది. ఫీడ్ బ్యాక్ & వినియోగదారుని సమ్మతిని పొందినాము. టోల్‌ఫ్రీనెం. ద్వారా వచ్చిన ఫిర్యాదులను ఆమోదం చేసుకొని వినియోగదారునికి ఒక పిర్యాదు నెం. ఇవ్వబడును. యస్ఒపి ప్రకారం సమస్య పరిష్కారముంటుంది. సమస్య పరిష్కారం వినియోగదారునికి తెలియచేయబడుతుంది.యస్ఒపి అతిక్రమణ జరిగితే వినియోగదారునికి నష్టపరిహారము చెల్లించబడును.

**కమీషన్ వైఖరీ :**

ఎ) విద్యుత్ కనెక్షన్ వ్యవసాయదారునికి ఇచ్చే సమయంలో ఎఫ్ఐఎఫ్ఒ పద్ధతిని అనుసరించుట పై లైసెన్సీ సమాధానము సంతృప్తికరముగా ఉన్నది. ఎఫ్ఐఎఫ్ఒ అనుసరించినపుడు లైసెన్సీ వినియోగదారునకు దరఖాస్తు ఉన్న స్థితిని గూర్చి టెక్ట్ సందేశం ద్వారా తెలియచేయాలి. (అభ్యర్థిదరఖాస్తులో ఇచ్చిన నెం.కు) ఆ సందేశంలో (ప్రాధాన్యతా సంఖ్య, కన్సూమర్ లైసెన్సీకీ చెల్లించవలసిన మొత్తం వివరాలు, జారీ వివరాలు, వస్తు వివరాలు (విద్యుత్ స్తంబాలు, కండక్టర్ & ట్రాన్స్ పార్మర్లు) మరియు పని పూర్తి అగుట.

బి) లైసెన్సీలు టోల్‌ఫ్రీ నెం. 24×7 వివరాలు విస్తృతంగా ప్రచారం చేయాలి. సమాచారంలో అంతరాయం లేకుండా అవసరమైన టోల్‌ఫ్రీ సర్వీసు లైన్స్ ఉండేలా చూడాలి. ఫిర్యాదులను ఐవిఆర్‌యస్ పద్ధతి ద్వారా ఆమోదము చేసుకోనాలి. సమస్య పరిష్కార సమయాన్ని తేదిని తెలుపాలి. యస్ఒపి అతిక్రమిస్తే నష్టపరిహారం పొందే అవకాశం వినియోగిదారునికి ఉండాలి.

**2.87. సమగ్ర ఆదాయ ఆవశ్యకత (ఎఆర్ఆర్) ను తెలుగులో ప్రచురించుట :**

అభ్యంతరదారు ఎఆర్ఆర్ ను తెలుగులో ప్రచ్రురించాలని లైసెన్సీని కోరినాడు.

**లైసెన్సీ అభిప్రాయము :**

ఎఆర్ఆర్ & టారీఫ్ సమర్పణ వివరాలు తెలుగులో లభించగలవు.

**కమీషన్ వైఖరీ :**

అభ్యంతరదారునికి లైసెన్సీ సమాధానము సరిగా ఉన్నది.

**2.88 నియంత్రణ విచారణలో ఉద్యోగుల భాగస్వామ్యము :**

దీనికి సంబంధించిన ఆదేశాన్ని కమీషన్ ఉపసంహరించుకోనాలని అభ్యంతరదారు కోరినాడు.

**లైసెన్సీ సమాధానము :**

పై నిర్ణయము కమీషన్ పరిధిలో ఉన్నది.

**కమీషన్ వైఖరీ :**

ఉద్యోగుల విషయంలో కమీషన్ సూచన మాత్రమే చేసింది. ఈ సమస్యపై తెలంగాణ హైకోర్టు ముందు ఒక పిటీషన్ నెం. 10223 ఆఫ్ 2016 సమర్పిమచబడినది. కాబట్టి పై విషయము న్యాయ స్థాన పరిధిలో ఉన్నది.

**2.89. భూమి యజమానుకు నష్టపరిహారము :**

హెచ్‌టి & అన్నిరకాల టవర్ లైన్స్ పోయే వ్యవసాయ భూముల యజమానుల నష్టపరిహారాన్ని ఇవ్వాలి. నష్టపరిహారమిచ్చినా ముందు నోటిస్ ఇవ్వకుండా లైన్ వేయకూడదు.

**లైసెన్సీల సమాధానము :**

సమాధానము లేదు.

**కమీషన్ వైఖరీ :**

ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను లైసెన్సీ తప్పక పాటించాలి.

**2.90. వ్యవసాయ కనెక్షన్‌లకు న్యూట్రల్ వైర్ :**

అన్ని వ్యవసాయ కనెక్షన్‌లకు న్యూట్రల్ వైర్ సమకూర్చుబడును.

**లైసెన్సీల సమాధానము :**

అన్ని వ్యవసాయ కనెక్షన్‌లకు న్యూట్రల్ వైర్ సమకూర్చుట ఖర్చుతో కూడినది. ఐనా ఆర్థిక స్థితిని అనుసరించి ఏర్పాటు చేయబడును. క్రొత్త వ్యవసాయ కనెక్షన్‌లలో న్యూట్రల్ వైర్ సౌకర్యం ఏర్పాటు చేయబడినది.

ప్రభుత్వ నిర్ణయానుసారము 9 గంటల వ్యవసాయ విద్యుత్ సరఫరాకు లైసెన్సీ 3 ఫేస్ సరఫరా కల్పించవలెను. అప్పుడు న్యూట్రల్ వైర్ అవసరం ఉండదు.

**కమీషన్ వైఖరీ :**

గత ఎపిఇఆర్‌సి ప్రమాదాల నివారణకు మోటరు & సామాగ్రి కాలిపోకుండుటకు విద్యుత్ కనెక్షన్ (వ్యవసాయ)లకు న్యూట్రల్ వైర్ సదుపాయం సమకూర్చాలని ఆదేశించింది. గత ఎపిఇఆర్‌సి జారీచేసిన అన్ని నియమ నిబంధనలను తప్పక కట్టుబడి ఉండవలెను.

**2.91. ఇ-సేవా కు అదనపు ఛార్జీలు :**

ఇ-సేవా కేంద్రంలో బిల్లులు చెల్లిమచినపుడు అదనపు ఛార్జీలు వసూలు చేయరాదని లైసెన్సీలను అభ్యంతరదారు కోరినాడు.

**లైసెన్సీల సమాధానము :**

జి. ఒ. నెం. 31 ప్రకారము ఇ-సేవా కేంద్రాలు వినియోగదారు నుండి విద్యుత్ బిల్లులను స్వీకరించును.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీ సమాధానము ఉత్తర్వులో ఉన్నది ఏమైనా వినియోగదారులు అదనపు ఛార్జీలు లేకుండా విద్యుత్ బిల్లులు చెల్లించే మార్గాలను లైసెన్సీలు సమకూర్చినారు.

**2.92. బకాయిల రద్దు** :

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు 100 యూనిట్లు ఉపయోగించే వినియోగదారులకు (నెలకు) మరియు త్రాగునీటి వినియోగదారులకు బకాయిలను రద్దు చేయనున్నట్లు ప్రకటించినారు. అభ్యంతరదారుని అభిప్రాయము ప్రకారము ప్రభుత్వ నిర్ణయానుసారము శిక్షింపబడుటకు బదులుగా బకాయి దారులు లాభపడుచున్నారు.

**లైసెన్సీల సమాధానము :**

లైసెన్సీల పనిని అభివృద్ధి చేయుటకు తెలంగాణ ప్రభుత్వం జి.ఒ.యం.యస్ నెం.1, డేటేడ్ 3-1-2016 ను రూపొందించినది. దాని ప్రకారం సిసి ఛార్జీలు డిపియస్ తో సహా 100 యూనిట్ల వరకు వినియోగించే వారికి రద్దు చేయబడినవి.

**కమీషన్ వైఖరి :**

విద్యుత్ చట్టము, 2003 క్రింద పై సమస్యను కమీషన్ పరిశీలిస్తున్నది.

**2.93. వనరుల ప్రణాళిక :**

2016-17 ఎఆర్ఆర్ లో భాగంగా లైసెన్సీలు మూడో నియమత్రణ కాలానికి వనరుల ప్రణాళికను చేర్చినారు. కాని సమకూర్చిన సమాచారము అసంపూర్తిగాను, క్లిష్టంగాను ఉన్నది. లైసెన్సీల వనరుల ప్రణాళికను సమీక్షించవలెనని అభ్యంతరదారు కమీషన్‌ను కోరినాడు. ఇంకా కొన్ని విద్యుత్ సంస్థల జాబితా ఈ నియంత్రణ కాలంలోనే వస్తున్నది. లైసెన్సీ ఆసంస్థల యొక్క సరఫరా / సిఒడి ప్రారంభ తేదిని తెలుపలేదు. ఈ సమాచారం లేకుండా విద్యుత్ ఆవశ్యకతను, విద్యుత్ కెపాసిటి అదనపు ప్రణాళికతొ పోల్చుటకు సాధ్యపడదు

**లైసెన్సీల సమాధానము :**

క్రొత్త విద్యుత్ సంస్థల సరఫరా ప్రారంభము మరియు కెపాసిటి చేర్పుల గురించి సమాచారము ప్రభుత్వ ప్రకటన మీద ఆధారపడి ఉన్నది. వనరుల ప్రణాళిక సమీక్ష మీద నిర్ణయము కమీషన్ పరిధిలో కలదు.

**కమీషన్ వైఖరి :**

ఎ) 9 గం.లు వ్యవసాయదారులకు నిరంతర విద్యుత్ సరఫరా మరియు అన్ని తరగతుల వారికి 24×7 సరఫరాను దృష్టి యందుంచుకొని కమీషన్ లైసెన్సీలు సమర్పించి వనరుల ప్రణాళికను పరిశీలించినది. కమీషన్ అవసరమైన ధ్రువీకరణలను జారీ చేసింది.

బి) పై విధంగా విద్యుత్ సరఫరా చేయుటకు అదనంగా విద్యుత్ ఉత్పత్తి అవసరము క్రొత్త విద్యుత్ కేంద్రాలను అదనంగా ట్రాన్స్‌మిషన్ లైన్స్ మరియు ట్రాన్స్ ఫార్మర్స్ ఏర్పాటు చేయవలెను. దీని కొరకు అదనంగా పెట్టుబడి అవసరము. కమీషన్ ఆ ఆదనపు పెట్టుబడిని కూడ గుర్తించినది. ప్రస్తుత ఎఆర్ఆర్‌లో అదనపు పెట్టుబడి కారణంగా ఏర్పడే అదనపు వ్యయాన్ని పరిగణించలేదు.

**2.94. తెలంగాణ** ప్రభుత్వ గత ప్రకటనలను బట్టి 2018 లోగా 24,075 యండబ్ల్యూ క్రొత్త అదనపు కెపాసిటి సాధించబడును. కాని వనరుల ప్రణాళికను అనుసరించి క్రొత్త అదనపు కెపాసిటి 14,708 యండబ్ల్యూ మాత్రమే

| జెనరేషన్ యూనిట్ | కెపాసిటి |
|---|---|
| జెన్‌కో | 4,080 |
| సిజియస్ | 4.673 |
| దీర్ఘకాల కాంట్రాక్టులు | 3,039 |
| యన్‌సిఇ | 2,916 |
| **మొత్తము** | **14,708** |

రెండు ప్రణాళికల మధ్య తేడా 9,367 యండబ్ల్యూ

**లైసెన్సీల సమాధానము :**

పిఎఫ్ఎ ప్రకారం 22,408 యండబ్ల్యూ కెపాసిటీ అంచనా వేయబడినది. అందులో మూడో నియంత్రణ కాలానికి ముందు కెపాసిటీలు కూడా ఉన్నది. అందులో వనరుల ప్రణాళిక పరిగణించని కెపాసిటీలు కూడ ఉన్నవి అవి :-

| | |
|---|---|
| దామర్ చర్ల : | 2400యండబ్ల్యూ (2019-2020) |
| సింగరేణి స్టేజి 2 : | 600 యండబ్ల్యూ (2019-2020) |
| హిందుజా : | 560 యండబ్ల్యూ |
| యన్‌సిఇ : | 3,500 యండబ్ల్యూ (సోలార్ పార్క్స్) |
| డిబిఎఫ్ఒఒ : | 230జడ్ యండబ్ల్యూ (మార్పు) |

**కమీషన్ వైఖరీ :**

అభ్యంతరదారుని సమాధానంగా లైసెన్సీ ఆమోదం చేసినది 7,290యండబ్ల్యూ కెపాసిటి వనరుల ప్రణాళికలో పొందుపరచినది 14,708 యండబ్ల్యూ రెండింటి మొత్తం 21,998 యండబ్ల్యూహెచ్ దీనికి పిఎఫ్ఎ స్కీం క్రింద అంచనావేసిన మొత్తం కెపాసిటి (22,400 యండబ్ల్యూ) కి పొందిక లేదు. దీనిని పరిశీలించి ఒక నెలలోగా సరైన సమాధానము ఇవ్వాలని లైసెన్సీకి సలహా ఇవ్వడమైనది.

**2.95.** వనరుల ప్రణాళిక ప్రకారం జెన్‌కో సంస్థలు 2015-16లో 17,730 యంయు సమకూర్చినవి. కాని ఎఆర్ఆర్ (టియస్‌పిడిసిఎల్ పేజినెం.38) లో పేర్కొనినట్లు 2015-16లో 21,449.61యంయు నికర విద్యుత్ మాత్రమే లభ్యమగును. దీనిని బట్టి వనరుల ప్రణాళిక జెన్‌కో సంస్థల నుండి లభ్యమయ్యే విద్యుత్‌ను 3,715.61 యంయు తక్కువగా అంచనావేసింది.

**లైసెన్సీల సమాధానము :**

2015-16 సం॥రానికి జెన్ థెర్మల్ సంస్థల నుండి 17,730 యంయును లైసెన్సీ పరిగణించెను. 2016-17 ఆ.సం॥రానికి 21,449.61యంయు అంచనా వేసెను. ఇది వనరుల ప్రణాళికలో మరియు ఎఆర్ఆర్ ఒకేవిధంగా ఉన్నది.

**కమీషన్ వైఖరీ :**

అభ్యంతరానికి లైసెన్సీ ఇచ్చిన సమాధానము ఉత్తర్వులో ఉన్నది.

**2.96.** తెలంగాణా విద్యుత్ లభ్యత 2014-15లో 45,045 యంయు నుండి 2018-19లో 80,459 యంయు వరకు పెరిగింది ఇది విద్యుత్ లభ్యతలో78.62% పెరుగుదల అదే కాలంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యము కూడా 8,290 యండబ్ల్యూ నుండి 22,998 యండబ్ల్యూ వరకు పెరిగినది. ఇది 177.42% పెరుగ్లు దీనిని బట్టి తెలంగాణ రాష్ట్రాలనికి వాస్తవ విద్యుత్ లభ్యత కంటె విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యము ఎన్నో రెడ్లు పెరిగింది. వనరుల ప్రణాళికలో పేర్కొనిన విధంగా ఇది విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యము మీద ప్రశ్న వేస్తుంది.

**లైసెన్సీల సమాధానము :**

గుర్తించవలసినది ఏమనగా యండబ్ల్యూను విద్యుత్ లభ్యతకు జోడించకుడదు. ఇది పిఎల్ఎఫ్ మీద ఆధారపడి ఉన్నది. మొత్తం కెపాసిటిలలో 4000 యండబ్ల్యూ కంటే ఎక్కువ యన్సిఇ & జల విద్యుత్ నుండి లభించుచున్నది. సగటు పిఎల్ఎఫ్ థర్మల్ ఉత్పత్తి కంటె యన్సిఇ & జల విద్యుత్ సగటు తక్కువగా ఉన్నది.

| | |
|---|---|
| యన్సిఈ : | 3,789 యండబ్ల్యూ |
| హైడెల్ : | 360 యండబ్ల్యూ |

**కమీషన్ వైఖరీ :**

పిఎల్ఎఫ్ యొక్క యన్సిఇ వనరులు తక్కువగా ఉన్నాయన్న లైసెన్సీల అభిప్రాయంతో కమీషన్ ఏకీభవించినది. ఈ వనరుల నుండి విద్యుత్ లభ్యత ప్రకృతి మీద ఆధారపడినదీ. ఇంకా ఇంధన లభ్యత ప్రస్తుతము నమ్మదగినట్లు లేదు కావున లభ్యమయ్యే యండబ్ల్యూ కెపాసిటీ, యంయు ఉత్పత్తి గ్యారంటీ ఇవ్వలేము కావున లైసెన్సీ సమాధానము సరియైనది.

**2.97.** వనరుల ప్రణాళికలను అణుసరించి మూడో నియమత్రణ సమయము చివరి వరకు 11,792 యండబ్ల్యూ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యము జమకూడును. ఇది 2018-19లో 40,603 యంయు విద్యుత్పత్తికి సహాయపడును దీనిని బట్టి ఒక యండబ్ల్యూ సంస్థ 3.44 యంయు పవర్ను ఉత్పత్తి

చేయగలదు. 2015-16లో జెన్‌కో సంస్థలు 50% సామర్థ్య వినియోగాన్ని సాధించినవి. దీనివలన కావలసిన విద్యుత్తును ఉత్పత్తి చేయుటకు అంచనా వేసిన సామర్థ్యములోని సగము మాత్రమే చాలును.

ఇట్టి తక్కువ సామర్థ్యం వినియోగము వద్ద అదనపు విద్యుదుత్పత్తి సామర్థ్యము వినియోగదారులపై స్థిర ఖర్చుల భారాన్ని మోపుతుంది.

**లైసెన్సీల సమాధానము :**

2018-19కి విద్యుత్ లభ్యత అంచనా వేసిన సంస్థల సిఒడి మీద ఆధారపడి పరిగణించబడినది. 2018-19లో థర్మల్ ప్లాంటుల యొక్క ఊహించిన సిఒడి తేదీలను కింద ఇవ్వబడినది.

| | |
|---|---|
| దామర చర్ల : | 1600 యండబ్ల్యూ (మార్చి 2019) |
| కుడిగి : | 168 యండబ్ల్యూ (మార్చి 2019) |
| ఛత్తీస్ ఘడ్ : | 800 యండబ్ల్యూ (జూన్ 2018) |
| కెటిపియస్ స్టేజి 5 : | 800 యండబ్ల్యూ (జూన్ 2018) |
| యన్‌టిపిసి యుయమ్‌డిపి : | 4000 యండబ్ల్యూ (మార్చి 2019) |

**కమీషన్ వైఖరీ :**

కొన్ని థర్మల్ స్టేషన్‌లు 2018-19లో ఆరంభించిబడును ఎప్పటికి వాటి నుండి మొత్తం విద్యుదుత్పత్తి చేకూరదు. కావున అభ్యంతరానికి లైసెన్సీ ఇచ్చిన సమాధానము సరియైనది.

**2.98. విద్యుత్ ప్రమాదాలకు ఎక్స్‌గ్రేషియా :**

అభ్యంతరదారు అభిప్రాయమేమనగా విద్యుత్ ప్రమాద బాధితులకు తక్కువ డబ్బు ఇవ్వబడుచున్నది. ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని ఐయన్‌ఆర్ 5.00 లక్షలు వరకు పెంచాలని కోరినాడు.

**లైసెన్సీల సమాధానము :**

గౌరవ కమీషన్ జారీ చేసిన ఉత్తర్వు తేది 28-12-2015 ప్రకారము ఇచ్చిన ఎక్స్‌గ్రేషియా వివరాలు క్రింది పట్టికలో ఇవ్వనడినది.

| ప్రమాదరకము | గత ఎక్స్‌గ్రేషియా | పెంచిన ఎక్స్‌గ్రేషియా |
|---|---|---|
| మానవులకు | రూ॥ 2,00,000 | రూ॥ 4,00,000 |
| జంతువులు | | |
| గేదెలు | రూ॥ 20,000 | రూ॥ 40,000 |
| మేకలు గొర్రెలు | రూ॥ 4,000 | రూ॥ 7,000 |

**కమీషన్ వైఖరీ :**

తరచుగా విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నందున మనుషులు ఎక్స్‌గ్రేషియాను కమీషన్ 2,00,000 నుండి 4,00,000 వరకు పెంచినది ఇంకా పెంచుటకు వీలులేదు.

**2.99.** పాత పంపుసెట్ల స్థానంలో కొత్త ఐయస్ఐ పంపుసెట్లను పెట్టుకునే కొత్త పథకాన్ని ప్రారంభిచమని లైసెన్సీలను కోరడం జరిగింది.

**లైసెన్సీల సమాధానము :**

లైసెన్సీల అటువంటి కొత్త పథకమేదీ ప్రారంభించే ఆలోచన చేయలేదు.

**కమీషన్ వైఖరీ :**

ఎవరైనా ఈ విషయం గురించి కమిషన్‌ను సంప్రదిస్తే దానిని కమీషన్ పరిశీలించును

**2.100. సిజీఆర్ –2 ఏర్పాటు :**

ఇంతవరకు సిజిఆర్ఎఫ్ – 2 ఏర్పాటు చేయలేదని అభ్యంతరం

**లైసెన్సీల సమాధానము :**

సిజిఆర్ఎఫ్ –2 చైర్మన్ పదవి కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేయడం జరిగింది. సిజిఆర్ఎఫ్–2 స్థాపించే పద్దతి త్వరలో పూర్తి చేయబడుతుంది.

**కమీషన్ అభిప్రాయము :**

లైసెన్సీ సమాధానము సంతృప్తికరముగా ఉన్నది అభ్యంతరాలు / సూచనలు (ఉదయ్ స్కీమ్‌పైన)

**2.101. 2015–16 ట్రూ ఆప్ పైన ఉదయ్ ప్రభావము :**

లైసెన్సీలు ఎఆర్ఆర్ నమోదులో ఈ విధంగా తెలిపినారుఈ వారు 2015–16కు సంబంధించిన ట్రూ ఆప్‌ను యదార్థంగా ఆడిట్ చేయబడిన ఖాతాల మీద ఆధారపడి సమర్పించెదరు. ఇందులో 2017–18లో ఉదయ్ స్కీమ్ క్రింద తెలంగాణా ప్రభుత్వము తీసుకున్న అప్పును పరిగణించడం జరిగింది.

2015–16 చివరి ట్రూ అప్‌ను పరిగణించాలని కమీషన్‌ను కోరడం జరిగింది. వేరొక విధంగా చెప్పాలంటే 2015–16 ట్రూ అప్ భారము వినియోగదారులపైన విధించవలెనా లేదా అనునది ఇప్పటి వరకు అనిశ్చిత స్థితిలో ఉంది.

**లైసెన్సీల సమాధానము :**

తెలంగాణ ప్రభుత్వము ఉదయ్ స్కీమ్‌లో చేరడానికి సూత్ర ప్రాయంగా అంగీకరించినప్పటికి అప్పు తీసుకునే మార్గదర్శకాలను తయారు చేయలేదు ఇది 2015–16లో నష్టాల స్థాయిపై ప్రబావాన్ని చూపింది. లైసెన్సీలు ప్రస్తుత 2016–17 ఎఆర్ఆర్ నమోదులో ఎటువంటి ట్రూఅప్ క్లెయిమ్ చేయలేదు. 2017–18లో దీనిని పరిగణించవలసినదని కమీషన్‌ను కోరినారు

**కమీషన్ వైఖరీ :**

ఉదయ్ స్కీమ్ గురించి లైసెన్సీలు ఇచ్చిన సమాధానము సరిగానే ఉన్నది. లైసెన్సీలు ట్రూఅప్ నమోదు చేసినప్పుడే 2015-16 ట్రూఅప్‌కు మిగిలిన డబ్బును పరిగణించబడును. లైసెన్సీలు 2017-18 ఎఆర్ఆర్ ఫైలింగ్‌తో పాటు దీనిని సమర్పిస్తారు.

**2.102.** ఉదయ్ స్కీం నుండి గరిష్ట ప్రయోజనాలు, పునరుద్ధరిమచ తగిన విద్యుత్ కొనుగోలు, దిగుమతి చేసుకున్న బొగ్గు కోలు అంశాల పై సలహాలు : – తెలంగాణ ప్రభుత్వం ఉదయ్ స్కీంకు అంగీకారము తెలిపినందున ప్రభుత్వమ, మరియు లైసెన్సీ దాని నుండి గరిష్ట ప్రయోజనం పొందుటకు ప్రయత్నించాలి. కేంద్రప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి ఉదయ్ స్కీంపైన కార్యాలయ లేఖ (తేది 20-11-2015)లో కేంద్రము మరియు రాష్ట్రాలు కలిసి విద్యుత్ వ్యయాన్ని తగ్గించుకొనుటకు తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు. అభ్యంతరదారు దానిని ప్రస్తావించాడు.

ఉదయ్ స్కీం నుండి గరిష్ట లాభాలు పొందుట గురించి సూచనలు :

ఎ) కేంద్ర ప్రభుత్వం వైఫల్యం విద్యుత్ కొలుగోలు ధర పెరుగుదలకు కారణమని అభ్యంతర దారుని అభిప్రాయము ఇతర కారణాలు 1) స్వదేశీ ఇంధన ఆధార సంస్థల సరఫరా వైఫల్యము 2) లైసెన్సీలు దిగుమతి చేసుకున్న బొగ్గును కొనుగోలు చేయుట 3) అసంబద్ధమైన సహజవాయు ధర 4) సాంప్రదాయేతర విద్యుత్‌కు మార్పు పై కారణాలన్ని కొనుగోలు ధర పెరగడానికి దారి తీసాయని అభ్యంతరదారుని అభిప్రాయము కేంద్ర ప్రభుత్వం భాద్యత వహించి రాష్ట్రాల మీద మరియు విద్యుత్ వినియోగదారులపై భారం మోపరాదు. తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని రాష్ట్రాలకు ఐపిడిసయ్ & డిడియుజిజెవై పథకాల క్రింద ఇచ్చే గ్రాంట్లకు అదనంగా లైసెన్సీల అప్పులలో 50% కేంద్రం వహించాలి అని కోరాలి.

**బి)** స్వదేశీ బొగ్గు పెరుగుదల గురించి మాట్లాడుటకు ముందు కేంద్రప్రభ్వుం స్వదేశీ బొగ్గు & సహజ వాయువు వంటి ఇంధన సరఫరా (విద్యుత్ సంస్థలకు కేటాయించిన విధంగా) చేయాలి. సరైన సహజ వాయు ధర స్థిరవ్యయ, చరవ్యయ మరియు సరఫరా + లాభముపై ఆధారపడును.

**లైసెన్సీల సమాధానము :**

**ఎ)** కోల్ ఇండియా వారు బొగ్గుకేటాయింపులను అభివృద్ధి చేసి విద్యుత్ కొనుగోలు ఖర్చును తగ్గించుటకు ప్రయత్నం చేస్తున్నారు. బొగ్గు ధరను తగ్గించుట వలన వినియోగదారునికి లాభం చేకూరకలదని భావించినారు. ప్రకృతి వనరుల నుండి విద్యుత్‌ను ఉపయోగించుట అన్నది విశ్వవ్యాప్తంగా గుర్తించిన అంశము. పునరుద్దరించిన విద్యుత్‌ను ఉపయోగించుట ఇందులోని భాగమే విద్యుత్ వ్యయం ముఖ్యమైనప్పటికి పర్యావరణాన్ని మరువకూడదు. ప్రస్తుత ఉదయ్ స్కీం ప్రకటన ప్రకారం జార్కండ్ మరియు జమ్ము & కాశ్మీర్ రాష్ట్రాలకు మినహాయింపు ఇవ్వడం జరిగింది. ఆరాష్ట్రాలు సిపియస్‌యూ కు బాకీలు చెల్లించుటకు నిధులను పొందుటను భరించాల్సి ఉండును.

**బి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమ కోల్ లింకేజిలు తగ్గి పోవుటను గమనించినది

**కమీషన్ వైఖరీ :**

పై సమస్య కమీషన్ పరిధిలో లేదు ఏమైనా లైసెన్సీలు వినియోగదారులపై భారాన్ని తగ్గించుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించి తగిన ప్రయత్నాలు చేస్తారు.

లైసెన్సీలు పునరుద్ధరింపదగిన విద్యుత్ కొనుగోలు భాద్యత

**ఎ)** ఆర్‌పిఒతో పునరావృత ఆచరణ వలన విద్యుత్ కొనుగోలు ఖర్చు పెరుగును. కేంద్రం ఈ విషయాన్ని కమీషన్ నిర్ణయానికి వదలలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కేంద్రాన్ని సంప్రదించి ఈ సమస్యను పరిష్కరించాలి.

**బి)** ఉత్పత్తిని ప్రోత్సహించుట మరియు పునరుద్ధరించదగిన విద్యుత్ వినియోగము పేరు మీద లైసెన్సీల పై బలవంతమైన సంస్కరణలు చేయబడినవి. విద్యుత్ ఉమ్మడి జాబితాలో ఉన్నందున కేంద్ర ప్రభుత్వమ రాష్ట్రాల స్వాతంత్ర్యాన్ని హరిస్తున్నది. దీని ఫలితంగా లైసెన్సీలు & వినియోగదారులు ఎన్నో సమస్యలకు గురౌతునా&్నరు. పునరుద్ధరించగదిన విద్యుత్ ధ్రువపత్రము అనునది కూడ ఆ సమస్యలలో ఒక భాగమే.

**సి)** నిజాలను, సాధ్యాసాధ్యాలను, అవకాశాలను గమనించకుండా ఆర్‌పిపిఒ క్రింద లక్ష్యాన్ని నిర్ధారించడం అసంబద్ధమైనది. లైసెన్సీలు ఎన్నోసార్లు ఆ లక్ష్యాన్ని సాధించలేక పోయినా మళ్ళీ దానినే లక్ష్యంగా నిర్దేశించడం అర్థంకాదు లైసెన్సీలు ఆర్‌పిపిఒ క్రింద విద్యుత్ కొనుగోలు చేయవలసిన భాద్యత కలిగి ఉన్నారు. కాని కమీషన్ నిర్ణయించిన ధరలకు ఆర్‌ఇ యూనిట్స్ లైసెన్సీలకు అమ్మే భాద్యత లేదు. కావున కమీషన్ ఆర్‌పిపిఒ లక్ష్యాలను సాధించలేనందుకు లైసెన్సీలపై ఎటువంటి పెనాల్టీ విధించి ఉండకపోవచ్చును.

**డి)** గత ఎపిఇఆర్‌సి జారీ చేసిన నియమ నిబంధనలను స్వీకరించినందు వలన ఆర్‌ఇసి ను పూర్తగా అమలు చేయాలని అభ్యంతరదారుడు కమీషన్‌ను కోరినాడు.

**ఇ)** పునరుద్ధరించదగిన విద్యుత్ కొనుగోలుకు పోటి బిడ్డింగ్ లేదా వడ్డీని చెప్పే విధానాన్ని ఏర్పాటు చేయాలి. ప్రస్తుత ధోరణులను అనుసరించి పునరుద్దరించదగిన విద్యుత్ ఛార్జీల విషయంలో ఆర్‌పిపిఒ అవసరంలేదు.

**లైసెన్సీల సమాధానము :**

**ఎ)** తెలంగాణాలోని లైసెన్సీలు ఈ సం॥ జనవరిలో 2,000 యండబ్ల్యూ సౌర విద్యుత్‌ను సేకరించినారు. గత సం॥ 515 యండబ్ల్యూ సౌర విద్యుత్ సేకరించుట జరిగినది. పై సేకరణ పోటీ బిడ్డింగ్ ద్వారా చేయడం జరిగింది. ఇది వినియోగదారునిపై భారాన్ని తగ్గిస్తుందని భావించడమైనది.

**బి)** దేశంలోని అన్ని రాష్ట్రాలు ఇదే విధమైన పునరుద్ధరించదగిన విద్యుత్ సామర్థ్యము కలిగి లేవు. కొన్ని

రాష్ట్రాలలో ఎక్కువ గాను మరి కొన్నింటిలో తక్కువగా అనగా కనిష్ఠ స్థాయిలో ఉన్నది.

ఏ రాష్ట్రంలో ఐతే ఆర్ఇ (రెన్యూవబూల్ ఎనర్జీ) ఉత్పత్తి తక్కువగా ఉన్నదో అక్కడ ఆర్ఇ కొనుగోలు భాధ్యత ఉన్నది. దీనినే ఆర్పి.ఒ అందురు దీని కొరకే ఆర్ఈ.సర్టిఫికేట్ (రినవబుల్ ఎనర్జీ సర్టిఫికేట్) ఏర్పాటు చేయబడినది. ఆర్ఇ.సి దేశంలో  ఆర్ఇ సంస్థలకు స్థాపించుటకు ఉపయోగపడును.

**సి)** గౌరవ కమీషన్ నిర్ణయించి ఆర్పిఒ లక్ష్యాలు ఆర్ఇ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించును. ఆర్ఇసి వ్యవస్థ తక్కువ ఆర్ఇ ఉత్పత్తి కలిగిన రాష్ట్రాలకు ఆర్పిఒ లక్ష్యాలను సాధించుటకు సహాయపడును.

**డి)** ఆర్ఇసి పునరుద్ధరించదగిన విద్యుత్‌ను మరియు ఆర్ఇ కొనుగోలు భాధ్యతను సులభతరం చేయును ఆర్ఇసిలను పోటీ ధరలకు కొనుగోలు చేయవచ్చును.

**ఇ)** అభ్యంరతదారు గుర్తించినట్లు ఒక వేళ ఏ రాష్ట్రమైనా పోటీ ధరలకు పెద్దమొత్తంలో ఆర్ఇని సేకరించ కలిగితే ఆర్పిపిఒ కట్టుబాటు వర్తించదు.

పోటీ ధరకు 2,500 యండబ్ల్యూ కంటె సౌర విద్యుత్ సేకరిమచుట వలన లైసెన్సీ విద్యుత్ అవసరాన్ని తీర్చ కలిగిన స్థితిలో ఉన్నాడు.

**కమీషన్ వైఖరీ :**

**ఎ)** ఈ విషయం గురించి హరిత విద్యుత్ సంఘము (గ్రీన్ ఎనర్జీ ఆసోసియేషన్) వారి పిటీషన్‌పై 26-4-2016 నాడు కమీషన్ ఒక ఉత్తర్వును ఇచ్చింది.
దానిలో ఆర్ఇసి నిర్దేశించక పోవుటకు కారణాలను తెలియచేసినది.

**బి)** విద్యుత్ చట్టము 2003 ప్రకారము కమీషన్ పునరుద్దరించదగిన వనరుల నుండి విద్యుత్ కొనుగోలును ప్రోత్సహించవలసిన భాధ్యత కలిగి ఉన్నది. కమీషన్ ఎంత శాతం కొనుగోలు చేయాలి, ఏ ధరకు అనేది కూడ తెలియచేయాలి. కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యుత్ విధానము (యన్ఇపి) జాతీయ ఛార్జీల విధానము (యన్టిపి) ను తయారు చేయును యన్ఇపి & యన్టిపి పైన వ్యాఖ్యానించుట కమీషన్ పరిధిలో లేదు.

**సి)** యన్ఇపి & యన్టిపి అధికారాలు కేంద్రానికి సంబంధించినవి 2003 విద్యుత్ చట్టములో అదే విధంగా ఉన్నది. కమీషన్ దానినే ఒక నిబంధన ద్వారా తెలియచేసింది. దానిని బట్టి నిబంధన 1,2012 జారీ చేయబడినది.

**డి)** కమీషన్ తెలంగాణాలో లభించే ఆర్ఇ వనరులను పరిశీలించి 3000యండబ్ల్యూ సౌరవిద్యుత్ సేకరణకు అనుమతిని ఇచ్చినది. కమీషన్ గాలి వనరులను కూడ పరిశీలించింది. అనేక విషయాలు శిలాజ ఇంధనాలు, పెరుగుచున్న ఊష్ణోగ్రత, అడవులు మొ॥గు వాటిని దృష్టి యందుంచుకొని పై ఆర్ఇ వనరుల పరిశీలన జరిగింది.

**ఇ)** లైసెన్సీ ప్రస్తుతము ఆర్‌ఇ అనగా సౌర విద్యుత్ బిడ్డింగ్ (వేలంపాట) పద్ధతి మీద సేకరించుచున్నాడు. ఆవిధంగా లైసెన్సీ సమాధానము సంతృప్తికరముగా ఉన్నది.

**వేలంపాట ద్వారా దిగుమతి చేసుకున్న బొగ్గును సేకరించుట**

దిగువతి చేసుకొనే బొగ్గు విషయానికి సంబంధించిన అక్రమాల పట్ల ఉదయ్ స్కీం మౌనంగా ఉన్నది. బొగ్గు దిగుమతి విషయంలో అంతర్జాతీయ పోటీ బిడ్డింగ్ (వేలం) పద్ధతి అనుసరించాల్సిన అవసరం ఉన్నది. విదేశీ బొగ్గు ఉత్పత్తిదారులకు కూడ అవకాశం ఇవ్వాలి. వారితో పాటు భారతీయ సరఫరాదారులు కూడ పాల్గొనవలెను. ఇప్పటి వరకు కొన్ని కేంద్రప్రభుత్వరంగ సంస్థలు పాల్గొంటున్నవి. పిపిఎలో దీనిగురించి ఒక ప్రొవిజన్ ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది. దాని ప్రకారం లైసెన్సీలకు ఒక అవకాశం ఏర్పడును.

**లైసెన్సీల సమాధానము :**

దిగుమతి బొగ్గు సేకరణ పారదర్శకంగా జరుగును.

**కమీషన్ వైఖరీ :**

**ఎ)** ప్రస్తుతం టియస్ జెన్‌కో స్టేషన్లు దిగువతి చేసుకున్న బొగ్గును సేకరించవలసిన అవసరం లేదు. యన్‌టిపిసి మరియు ఎపిజన్‌కో దిగుమతి బొగ్గు సేకరణ కమీషన్ ఆలోచనలో లేదు. వాటి ధరలు తగిన కమీషన్ల చేత మరియు పిపిఎల చేత నిర్ణయించబడును.

**బి)** ఉదయ్ మెమోరాండం కూడ ఇలా తెలియచేస్తున్నది. పాల్గొనుచున్న రాష్ట్రాలు అదనపు నిధిని డిడియుజెవై, ఐపిడియస్, పియస్‌డిఎఫ్, యంయన్‌ఆర్‌ఇ, పథకాల ద్వారా పొందవచ్చును. యన్‌టిపిసి మరియు సిపియస్‌యు నుండి లభ్యమైతే ఆరాష్ట్రాలు అదనపు బొగ్గును ప్రకటించబడిన ధరలకు కొనే వీలు ఉన్నది.

వేరొక విధంగా చెప్పాలంటే ఒక వేళ ఉదయ్ స్కీం క్రింద నిర్దేశించిన లక్ష్యాలను సాధించినా ఆరాష్ట్రాల ప్రయోజనాలు కేంద్రప్రభుత్వ విచక్షణపై ఆధారపడినవి. దీని గురించి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి లక్ష్యాలు సాధించిన రాష్ట్రాలు ప్రయోజనాలు పొందేలా ప్రయత్నం చేయాలి.

**లైసెన్సీల సమాధానము :**

లక్ష్యం సాధించిన రాష్ట్రాలు పొందే ప్రయోజనాలు స్పష్టంగా పేర్కొనాలి. రాష్ట్ర ప్రభుత్వం దానికై ప్రయత్నస్తున్నది. లైసెన్సీకి ఇది ఎంతో ప్రయోజనకారి కాగలదు.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీల సమాధానము సంతృప్తికరము

**2.103. వృత్త స్థాయి వద్ద నష్టమార్గాన్ని అంచనా వేయుట**

ఉదయ్ స్కీం క్రింద నష్టాలను తగ్గించుకొనే వృత్త స్థాయి లక్ష్యాలు (యంఒయులో) కేంద్ర విద్యుత్ మంత్రిత్వం శాఖ, రాష్ట్ర ప్రభుత్వం మరియు లైసెన్సీల మధ్య సంతకం చేయబడాలి. వృత్త వారీ నష్టాల పంపిణీ మీద ఆధారపడి కమీషన్ వృత్త వారీ నష్టాల తగ్గింపు లక్ష్యాలను నిర్ణయించవలెను. లైసెన్సీల ప్రస్తుత నష్టాల స్థాయిలను వృత్తవారీగా వివరించాలని అభ్యంతరదారుకోరినాడు.

**లైసెన్సీల సమాధానము :**

లైసెన్సీలు వివిధ నష్ట తగ్గింపు పద్ధతులను ఆచరించుట ద్వారా నష్టాలను తగ్గించుకొనే ప్రయత్నం చేస్తున్నారు. నెట్‌వర్క్ మౌళిక సదుపాయాలను పెంచుకొనుట, నెట్‌వర్క్ అంశాలను చేర్చుకొనుట, ఫిడర్ వారీగా విద్యుత్ ఆడిట్ వంటి చర్యలను చేపట్టినారు. టియస్‌యస్‌పిడిసిఎల్ పంపిణీ నష్టాలు 14.63% 2013–14లో నుండి 14.19% వరకు 2014–15లో మరియు 11.14% 2015–16లో డిసెంబర్ 2015 వరకు 2015–16 టియస్‌యన్‌పిడిసిఎల్ పంపిణీ నష్టాలు డిసెంబర్ 2015 వరకు 13.75%

| క్రమసంఖ్య | సర్కిల్ | నష్టము (%) |
|---|---|---|
| 1. | హైదరాబాద్ (సెంట్రల్) | 11.20% |
| 2. | హైదరాబాద్ (ఉత్తరం) | 6.64% |
| 3. | హైదరాబాద్ (దషిణ) | 43.11% |
| 4. | మహబూబ్‌నగర్ | 10.62% |
| 5. | మెదక్ | 10.84% |
| 6. | నల్గొండ | 9.99% |
| 7. | రంగారెడ్డి (తూర్పు) | 7.36% |
| 8. | రంగారెడ్డి (ఉత్తర) | 4.26% |
| 9. | రంగారెడ్డి (దక్షిణ) | 10.50% |
| 10. | సిద్దిపేట | 10.58% |
| | **టియస్‌యస్‌పిడిసిఎల్:** | **11.14%** |

టియస్‌యన్‌పిడిసిఎల్ సర్కిల్ వారిగా పంపిణీ నష్టాలు క్రింది పట్టికలో చూపబడినవి.

| క్రమసంఖ్య | సర్కిల్ | నష్టము (%) |
|---|---|---|
| 1. | వరంగల్ | 14.33% |
| 2. | కరీంనగర్ | 13.03% |
| 3. | ఖమ్మం | 12.62% |
| 4. | నిజామాబాద్ | 14.65% |
| 5. | ఆదిలాబాద్ | 13.95% |
| | **టియస్‌యన్‌పిడిసిఎల్** | **13.75%** |

**కమీషన్ వైఖరీ :**

కమీషన్ నష్టపథాన్ని లైసెన్సీ స్థాయిలో మాత్రమే నిర్ణయించగలదు. మొత్తం మీద నష్టాలను తగ్గించే భాద్యత లైసెన్సీపై ఉన్నది. లైసెన్సీలు సాంకేతిక నష్టాలను తగ్గించి వాణిజ్యనష్టాల తగ్గింపుపై దృష్టి సారించాలి. ప్రతిపాదించిన దానికన్న నష్టాలు ఎక్కువైనపుడు యంవైటి ఆర్డర్‌లో ధ్రువీకరించిన విధంగా నష్టపథాన్ని ఆ సం॥రానికి కమీషన్ పరిమితం చేస్తుంది.

**2.104. ఉదయ్ స్కీమ్ వల్ల వచ్చిన లాభాన్ని వినియోగదారులకు వర్తింప చేయుట :**

పిటిషనర్ ఉదయ్ స్కీమ్ యొక్క ముందు మాటతో పేర్కొనిన దానికి విరుద్ధంగా ఇట్లు సమర్పించినాడు. ఉదయ్ స్కీమ్ యొక్క పొదుపు వినియోగదారులకు కాక తెలంగాణ ప్రభుత్వానికి సబ్సీడీ తగ్గింపు రూపంలో వర్తింపచేయాలి. ఇక్కడ అభ్యంతరదారు భారత ప్రభుత్వము ఉదయ్ స్కీమ్ ప్రారంభించినపుడు చేసిన పత్రికా ప్రకటనను చూపాలి కోరినాడు. " ఉదయ్ " స్కీమ్ ఈ రంగము యొక్క గతకాలపు మరియు భవిష్యత్తులో రాబోయే సమస్యలను శాశ్వత పరిష్కారము కనుగొనుట ద్వారా సమర్థవంతమైన డిస్కంలు రావడానికి హామీ ఇస్తున్నది. రాబోయే రెండు మూడు సంవత్సరాల వరకు డిస్కంలకు మంచి అవకాశాన్ని కలుగజేస్తున్నది. ఇది నాలుగు మార్గాల ద్వారా ఒక గూడును (1) డిస్కంల యొక్క నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుట (2) విద్యుత్ వ్యయాన్ని తగ్గించుట (3) డిస్కంల వడ్డీ వ్యయాన్ని తగ్గించుట (4) రాష్ట్ర ఆర్థిక సంస్థల ద్వారా డిస్కంల ఆర్థిక క్రమ శిక్షణను అభివృద్ధి చేయుట ఉదయ్ పథకాన్ని ఆచరించుట వలన వడ్డీ, తరుగ్గు మొదలగు వాటి వలన చేకూరిన పొదుపు మొత్తాలు అవి వినియోగదారులకు ఇవ్వాలని అభ్యంతరదారు తెలిపినాడు.

**లైసెన్సీల సమాధానము :**

ఇతర నిర్వహణ నష్టాలతోపాటు ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేయుట వలన లైసెన్సీకి నష్టాలు వస్తున్నాయి. ఈ నష్టాలను గౌరవ కమీషన్ పరిగణించలేదు. అవి లైసెన్సీల ఆస్తి అప్పుల పట్టికలో

చూపబడినవి. గుర్తుంచుకొనవలసిన ముఖ్య విషయమేమనగా ఉదయ్ స్కీమ్ భారత ప్రభుత్వము, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మరియు లైసెన్సీల మధ్య ఏర్పడిన త్రైపాక్షిక పథకము ఇందులో ఈమూడు పక్షాల సహకారము చాలా అవసరము రాష్ట్రప్రభుత్వము లైసెన్సీల ఆర్థిక పరిస్థితి దృష్టిలో ఉంచుకొని యదయ్ స్కీం ద్వారా వచ్చిన నష్టాలను భరించడానికి అంగీకరించినది. ఇది సున్నితమైన విషయము.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీల సమాధానాన్ని కమీషన్ అంగీకరించినది యదయ్ స్కీం లైసెన్సీలను అభివృద్ధి పరచుటకు నష్టాలను తొలగిస్తుంది. లేకపోతే ఆ నష్టాలను వినియోగదారులు పంచుకొనవలసి వస్తుంది.

**2.105 : నష్టపథము టి & డి నష్టాలు :**

టి & డి నష్టాలను తగ్గించుకొనుటకు ఎటువంటి ఏర్పాటు చేయలేదు. వీటిలో దొంగతనము, ట్రాన్స్‌మిషన్ మరియు పంపిణీ వ్యవస్థను నవీకరించుట మరియు విద్యుత్ లేని గ్రామాలను విద్యుదీకరణ చేయుట ఉన్నవి.

**లైసెన్సీల సమాధానము :**

పంపిణీ మరియు ట్రాన్స్‌మిషన్ ఛార్జీల ఉత్తర్వులతో లైసెన్సీలకు లక్ష్యంగా టి & డి నష్టాలను కమీషన్ నిర్ణయించినది. గ్రామ ప్రాంతాల విద్యుదీకరణ విషయంలో అందరికీ తెలియజేయునదేమనగా టియస్‌యస్‌పిడిసిఎల్ పరిధిలోని అన్ని గ్రామాలు విద్యదీకరణ చేయబడినది.

**కమీషన్ వైఖరీ :-**

ట్రాన్స్‌మిషన్ మరియు పంపిణీ వ్యాపార బహుళ వార్షిక చార్జీల ఉత్తర్వులో నష్టాల తగ్గింపు పథము కమీషన్ చేత చేయబడటం వలన అభ్యంతరదారుని అభిప్రాయము నిజము కాదు. కమీషన్ యం.వై.టి ని నర్ణయించునపుడే అదనపు పెట్టుబడిని నష్టాలను తగ్గించుకొనుటకై అనుమతించినది. విద్యుత్ లేని గ్రామాలను విద్యుదీకరణ చేయటంలో ఇచ్చిన సమాధానము కమీషన్ ముందు టియస్‌యస్‌పిడిసిఎల్, సియండి గారు చేసిన ప్రకటనకు విరుద్ధంగా ఉన్నది. సియండి గారు ఇప్పటి వరకు కొన్ని చెంచుజాతి నివాసాలు/కుగ్రామాలు/ తండాలు మహబూబ్‌నగర్ జిల్లాలో (చిరుతపులుల అడవులు) విద్యుద్దీకరణ చేయవలసి ఉన్నది. ఈ విషయము పరిశిలించి కమీషన్‌కు నివేదిక సమర్పించవలయును.

**నిర్వహణ సమస్యలపైన అభ్యంతరాలు / సూచనలు :**

**2.106 : వ్యవసాయ కనెక్షన్‌ల కొరకు అభ్యర్థనల పెండింగ్ :**

ఈనాడు దినపత్రిక (మహబూబ్‌నగర్ జిల్లా ఎడిషన్ పుట సంఖ్య 16) 9-7-2015 రోజు వార్త 25,433 ట్రాన్స్‌ఫార్మర్‌ల అప్లికేషన్‌లు పెండింగ్‌లో ఉన్నవి. అభ్యంతరదారుడు ట్రాన్స్‌ఫార్మర్‌ల అప్లికేషన్లు పెండింగ్‌లో ఉంచరాదని సూచన చేసినాడు.

**లైసెన్సీల సమాధానము :**

ప్రభుత్వ ఉత్తర్వుప్రకారము వ్యవసాయ సరఫరా కొరకు వార్షిక కోటా విడుదల చేయడమైనది. టియస్‌యస్‌పిడిసిఎల్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన కోటా ప్రకారము అన్ని వలయాలలో వ్యవసాయ సర్వీసులను విడుదల చేయుచున్నది.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీ సమాధానము ఉత్తర్వులో ఉన్నది.

**2.107 : మిశ్రమ ఫీడర్‌కు యన్‌ఒసి ఒపెన్ యాక్సిస్ జాతీరీ చేయుటకు ఆర్‌టిసి పరిస్థితి :**

టియస్‌యస్‌పిడిసిఎల్ మిశ్రమ ఫీడర్లకు మాత్రమే యన్‌ఒసి ఒపెన్ యాక్సిస్‌ను జారీ చేస్తున్నది. ఎవరైతే అంకితమైన ఫీడర్ల మీద ఉన్న వినియోగదారులకు ఒపెన్ యాక్సిస్ యన్‌ఒసి జారీ చేసినపుడు ఈ పరిస్థితి లేదు. ఈ విషయం గురించి కొందరు వినియోగదారులు హైకోర్టును ఆశ్రయించి లైసెన్సీ ఆర్‌టిసిని ఒపెన్ యాక్సిస్ యన్‌ఒసి ని జారీ చేయమని అడగరాదని ఉత్తర్వు తెచ్చారు. కాని లైసెన్సీ కోర్టుధిక్కారానికి పాల్పడుతూ ఆర్‌టిసిని ఒపెన్ యాక్సిస్ యన్‌ఒసి ని జారీ చేయమని అడుగుచున్నారు.

**లైసెన్సీల సమాధానము :**

టియస్‌ఇఆర్‌సి ఉత్తర్వులు తేది 18-8-2015 మరియు ప్రస్తుత క్రమబద్ధీకరణలు 2, 2005 మరియు 2,2006 సవరణలను అనుసరించిమిశ్రమ ఫీడర్ల మీద ఓపెన్ యాక్సిస్ అనుమతించబడినది. చాలా మంది వినియోగదారులు టియస్ ఇఆర్‌సి ఉత్తర్వు తేది 18-8-2015 మీద హైకోర్టులో పిటిషన్లు వేసినారు. కావున ఈ విషయము న్యాయస్థాన పరిధిలో ఉన్నది.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీ సమాధానము ఉత్తర్వులో ఉన్నది.

**2.108. ఓపెన్ ఆక్సెస్ వ్యవహారాలను ప్రతిబింబించాటకు బిల్స్‌ను పునఃపరిశిలించుట :**

ఓపెన్ ఆక్సెస్ ఎనర్జీని ప్రభావితం చేయకుండా లైసెన్సీ సరఫరా చేసినట్లు మొత్తం ఎనర్జీని వినియోగించినట్లు పరిగణించి లైసెన్సీ బిల్ జారీ చేయుచున్నారు. సర్వీసు కనెక్షన్ తొలగించవచ్చునే భయంతో వినియోగదారుడు మొత్తం నగదును చెల్లించాలి. తరువాత 3 నుండి 4 నెలల వరకు జారీచేసిన రివ స్ బిల్లుఓ మాత్రమే ఓపెన్ ఆక్సిస్ వ్యవహారాలు ప్రతిబింబించినాము. ఇది వినియోగదారునికి భారమౌతున్నది. ఓపెన్ ఆక్సిన్ వ్యవహారాలను మొదటనే తీసికొని ప్రస్తుత వినియోగ బిల్లును జారీచేయాలని లైసెన్సీలను ఆదేశించాలని కోరడం జరిగినది.

**లైసెన్సీల సమాధానము :**

మొత్తం ఓపెన్ ఆక్సిస్ అమ్మకాల షెడ్యూల్ నుండి తొలగిపోవడం మరియు అదే బిల్లు (15ని॥ల)

బ్లాక్‌షెడ్యూల్‌లో ఓపెన్ ఆక్సెస్ అమ్మకాలను పరిష్కరిమచుట జరుగును.

**కమీషన్ వైఖరీ :**

అటువంటి అభ్యంతరాలను వదలిపెట్టడానికి ఇచ్చిన సమాధానికి లైసెన్సీ కట్టుబడి ఉండాలి.

**2.109. పిజిసిఐఎల్ మరియు పంపిణీ నష్టాలు :**

ఛార్జీల ఉత్తర్వు తేది 27.03.2015 ప్రకారము లైసెన్సీలు పరిగణించిన పంపిణీ నష్టాలు ఎల్‌టి–6.50%, హెచ్‌టి–11 కెవి 5%, హెచ్‌టి – 33 కె.వి 3.99% మరియు పిజిసిఐఎల్ నష్టము. లైసెన్సీలు క్లెయించేసిన పిజిసిఐఎల్ నచ్టాలు లైసెన్సీల పరిధిలో లేదు అని అభ్యంతరదారుని అభిప్రాయము కావున లైసెన్సీలు ఆ నష్టాలను తమ ఖాతాలో వేసుకొని వినియోగదారులపై భారం మోపరాదు.

**లైసెన్సీల సమాధానము :**

పిజిసిఐఎల్ (బహిర్గత నష్టా) 3.44% తెలంగాణ నెట్‌వర్క్‌కు ప్రత్యక్షంగా అనుసంధానముగాని మధ్యకాల స్వల్పకాల కొనుగోళ్ళు మరియు కేంద్ర విద్యుత్ ఉత్పత్తి స్టేషన్ల నుండి విద్యుత్ సేకరణకు ఇది వర్తిస్తుంది. ఏమైనా ఈ నష్టాలు ద్వైపాక్షిక / తెలంగాణ ట్రాన్స్‌కో చివరన సగటు కొనుగోలు ఖర్చును గణించుట వలన అంతర్ రాష్ట్ర కొనుగోళ్ళు కొరకు పరిగణింపబడలేదు. ఎపి ట్రాన్స్‌కో నెట్‌వర్క్ కొరకు కూడ అదనపు నష్టాలను పరిగణించలేదు.

**కమీషన్ వైఖరీ :**

విద్యుత్ ఆవశ్యకతకు అనుసరించి విద్యుత్ పొందుట పిజిసిఐఎల్ ఛార్జీలను పరిగణించాలి

**2.110. డియస్‌యం అమలు చేయడంలో లైసెన్సీల నిర్లక్ష్యము :**

1) 10 సం॥ల డియస్‌యం పరిణామంలో దాని అమలుపట్ల లైసెన్సీలు పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. పంపుసెట్లకు కెపాసిటర్లను బిగించలేదు.

2) రైతులకు విద్యుత్ స్తంభాలు మరియు 2–3 స్తంభాల దూరంనుండి సర్వీసును నడిపే యూసర్ కోసం కండక్టర్‌ను ఇవ్వలేదు.

3) క్రొత్త కనెక్షన్‌లు ఇవ్వడంలో చాలా ఆలస్యము

4) గత రెండు సం॥రాలలో లక్షలాది పంపుసెట్లు కరువు వలన పనిచేయుటలేదు. కాని ఆ కనెక్షన్‌లు అన్ని వినియోగము క్రింద చూపినారు. నిజంగా ఉపయోగిస్తున్న పంపుసెట్లు రికార్డును లైసెన్సీలు తయారుచేయలేదు. లభ్యమైన సమాచారమంతా పాతది ప్రస్తుత వివరాలు లేదు. ఉపయోగంలో ఉన్న పంపుసెట్ల జాబితా మరియు వాటి గురించిన సర్వే అవసరం ఎంతైనా ఉన్నది. కానీ లైసెన్సీలు దీని గురించి ఎటువంటి ప్రయత్నము చేయుట లేదు.

**లైసెన్సీల సమాధానము :**

ప్రభుత్వ ఉచిత విద్యుత్ పథకం క్రింద పంపు సెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. డియస్‌యం ప్రామాణికతలను అనుసరించటం లేదు. వాటి చార్జీలు ఐయన్‌ఆర్ 1.00 యూనిట్‌కు ఎల్‌టి లైన్ ఏర్పాటు చేసిన తర్వాత మాత్రమే కొత్త కనక్షన్లు ఇవ్వబడును. వ్యవసాయ విద్యుత్ వినియోగము గౌరవ కమీషన్ ధృవీకరించిన ఐయస్‌ఐ సాంప్లింగ్ విధానము ద్వారా లెక్కించబడుచున్నది.

**కమీషన్ వైఖరీ :**

1)

2) లైసెన్సీలు ఇంతకు ముందు సంవత్సరాలలో అనధికార కనెక్షన్లను క్రమబద్దీకరిమచే పథకం కింద విడుదల చేసిన వ్యవసాయ సర్వీసులను తనిఖీ చేయాలని ఆదేశించడమైనది. ఇదంతా విద్యుత్ స్థంబాల తొలగింప లేకుండా లేకుమడా జరగాలి. ప్రమాదాలు జరగకుండా అవసరమైన మౌళిక సదుపాయాలను అటువంటి సర్వీసులన్నింటికీ ఏర్పాటు చేయాలి. ఆగస్టు 2016 చివరలోగా అటువంటి మౌలిక సదుపాయాల కల్పనపై కమీషన్‌కు ఒక నివేదిక సమర్పించాలి

3) ఇంతకు ముందు అభ్యర్థులకు ఆలస్యం లేకుండా సీనియారిటీ అమలు చేయుటకు ఎఫ్ఐఎఫ్ఒ ను అనుసరిస్తున్నామని లైసెన్సీలు తెలిపారు.

4) డిటిఆర్ మీటర్ రీడింగ్, విడుదల చేసిన పంపుసెట్లు వృద్ధిరేటు, లైసెన్సీప్రాంతంలో పంట పరిస్థితి ఆధారంగా ప్రతి సంవత్సరం విద్యుత్ వినియోగాన్ని కమీషన్ అంచనా వేస్తున్నది.

**2.111. జీవిత కాలం తీరిపోయినా కండక్టర్లను ఉపయోగించుటచే వచ్చిన నష్టాలు :**

మూడు దశాబ్దాల నుండి ఒకే కండక్టర్ ఉపయోగించుట వలన ట్రాన్స్‌మిషన్ నష్టాలు వస్తున్నది. సర్వీసు తీగలను ఎక్కువ దూరము వరకు ఉపయోగించుట కూడా ఒక సమస్య రెండు దశాబ్దాలకు పైగా ఉపయోగించిన కండక్టరును మార్చాలని శిథిలమైన స్థంబాలను మార్చాలని ఉత్తర్వు జారీ చేయాలని కమీషన్‌ను కోరినారు.

**లైసెన్సీల సమాధానము :**

క్రమంగా పాత కండక్టర్లను ట్రాన్స్‌ఫార్మర్లను మార్చే చర్యలు చేపడుతున్నారు.

**కమీషన్ వైఖరీ :**

కమీషన్ మూడో నియమత్రణా కాలానికి తయారు చేసిన పంపిణీ ఛార్జీల ఉత్తర్వులో పాత సామాగ్రిని మార్చడానికి మరియు పాడైపోయిన కండక్టర్లను మార్చడానికి కావలసిన పెట్టుబడికి అనుమతిని ఇచ్చింది.

**2.112. సబ్‌స్టేషన్లు మరియు ఎనర్జీనష్టాలు :**

అమలు ఎంపిక చేయబడిన కాంట్రాక్టర్ల చేత సబ్‌స్టేషన్ నిర్వహణ జరుగును. ఒక సబ్‌స్టేషన్‌కు వార్షిక నిర్వహణ ఖర్చు ఐయన్‌ఆర్–1–1.5 లక్షలు ఖర్చు చేయబడును. ఈకాంట్రాక్టర్లు నాణ్యమైన సర్వీసును చేయకపోవడం వలన నష్టాలు మరియు క్షేత్రస్థాయిలో ప్రమాదాలు జరుగుచున్నవి. ఈ నష్టాలు క్రమంగా పెరగటం వలన వినియోగదారులపైన అధిక ఛార్జీల భారం పడుతున్నది. ఈ సమస్యపైన లైసెన్సీలు వెంటనే స్పందించాలని అభ్యంతరదారు కోరినాడు.

**లైసెన్సీల సమాధానము :**

సబ్‌సేష్టన్ నిర్వహణ స్థానిక ఎఇ మరియు ఎడిఇ పరిధిలో ఉన్నది.ఒకవేళ సమస్య లైసెన్సీల పనిని మాత్రమే సమీక్షించును. మూడో నియంత్రణా కాలానికి కమీషన్ ఎ&జి మరియు ఆర్ & ఎమ్ పంపిణీ చార్జీల ఉత్తర్వులో పేర్కొన్న విధంగా ఖర్చును అనుమతించినది. టారిఫ్ ఆర్డర్‌లో పొందుపరచిన నిబంధనలకు లైసెన్సీలు కట్టుబడి ఉండవలెను.

**2.113 : బకాయిపడిన బిల్లులు :**

కొన్ని సంఘాలు లేదా యూనియన్‌లు ప్రఖ్యాత కార్యాలయాలు వారి విద్యుత్ బిల్లులను చెల్లించెం లేదు. సరైన చర్యలు తీసుకొని ఆ బిల్లును వసూలు చేయాలని లైసెన్సీలను కోరడమైనది. ఒకవేళ ఎవరైనా ఒక గృహ వినియోగదారుడు వాయిదా పడిన బకాయిలను చెల్లించితే తిరిగి కనెక్షన్ ఇవ్వడానికి అదనపు చార్జీలను డిడి ద్వారా చెల్లిమచాలను చెల్లించడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని కోరుచున్నాడు. లైసెన్సీలు ఒకాయిపడిన వినియోగదారుల కొరకు వారానికి ఒక సమావేశము ఏర్పాటు చేసి సమస్యను వారికి తెలియజేయాలని అభ్యంతరదారు కోరినాడు.

**లైసెన్సీల సమాధానము :**

ట్రేడ్ యూనియన్లు, సంఘాల వంటి అన్ని శాఖల నుండి వాయిదాపడిన బిల్లులను వసూలు చేయడానికి లైసెన్సీలు ప్రయత్నిస్తున్నారు. బిల్లులు చెల్లించని ఏ వినియోగదారునికైనా విద్యుత్ సరఫరా చేయబడదు. మొదటి ఒప్పందము తరువాత రెండు సంవత్సరాలు దానినా లేదా విద్యుత్ సరఫరా నిలుపివేసిన నాలుగు నెలల తరువాత ఏది తరువాత వస్తే ఆ సర్వీసు ఒయస్‌ఎల్ గా భావించబడి బిల్లు చేయడం ఆపబడుతుంది. గత కనెక్షన్‌ను పునరుద్ధరించాలని వినియోగదారుడు కోరుకుంటే ఒప్పంద సమయము ముగిసేలోగా బకాయిపడిన చార్జీలు మరియు కనీస విద్యుత్ ఛార్జీలను చెల్లిమచాలి సర్వీసు ఒయస్‌ఎల్/ ఆపబడిన బిల్లుగా పరిగణించినచో వినియోగదారుడు సంబందిత అధికారి నుండి వాయిదా చెల్లింపు ధృవపత్రాన్ని పొంది అది సమర్పించిన తరువాత కొత్త కనెక్షన్ పొందవచ్చును.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీ స్పందన సంతృప్తికరముగా ఉన్నది. విద్యుత్ కనెక్షన్ తొలగించే సందర్భంలో అందరు వినియోగదారులను సమానంగా చూడాలని అభ్యంతరం వచ్చింది. ఈ విషయంలో వినియోగదారులందరిని లైసెన్సీ సమానంగా భావిమచాలి.

**2.114 : వినియోగదారుల ఫిర్యాదులు మరియు ట్రాకింగ్ :**

లైసెన్సీలు తగిన సమయంలో వినియోగదారుల ఫిర్యాదులకు (ముఖ్యంగా బిల్లులకు సంబంధించి) సమాధానం ఇవ్వడానికి విఫలమౌతున్నారు. చాలా సార్లు వారు అనగా లైసెన్సీలు ఇఆర్ఒ/కన్స్యూమర్ సెల్ నుండి ఫిర్యాదు తీసుకొనడానికి కూడా సిద్ధంగా లేరు. లైసెన్సీ సిబ్బంది అసాధారణ బిల్లును చెల్లించమని డిమాండు చేస్తున్నారు. వారు డిమాండు చేసినట్లుగా బిల్లు చెల్లించకపోతే కనెక్షన్ తొలగించి ముందు సమాచారము ఇవ్వకుండానే సర్వీసు నిలిపివేస్తున్నారు. ఈవిషయం కమీషన్ దృష్టికి వచ్చింది. కావున లైసెన్సీలను 24×7 ఆన్‌లైన్ ఫిర్యాదుల కేంద్రమును ఏర్పాటు చేయమని కమీషన్ ఆదేశించాలని కోరినారు.

**లైసెన్సీల సమాధానము :**

బిల్లుల గురించిన ఫిర్యాదుల విషయంలో వినియోగదారుడు సంబంధిత అధికారిని సంప్రదించాలి. అటువంటి ఫిర్యాదులు 7 పని దినాలలోపు (ఒకవేళ ఏదైనా అదనపు సమాచారం అవసరమైనతే) లేదా 24 గంటలలో పరిష్కరించబడును. పైన చెప్పబడిన నిర్ధిష్ట సమయంలో ఫిర్యాదు పరిష్కారం కాకపోతే వినియోగదారుడు "సమగ్ర కాల్‌సెంటర్"ను టోల్‌ఫ్రీనంబర్ 18004250028 సంప్రదించి ఫిర్యాదు నమోదు చేసుకొనవచ్చును.

**కమీషన్ వైఖరీ :**

పైవిధంగా సమస్యలను చెప్పునప్పుడు, లైసెన్సీలు నమోదు చేసుకున్న వినియోగదారులకు సహాయం చేయడానికి ఐవిఆర్‌యస్ ను అభివృద్ధి చేయాలని ఆదేశించడమైనది. వినియోగదారునికి యస్‌యంయస్ ద్వారా మొబైల్ నంబరుకు ఫిర్యాదు నంబర్, రకము, తేది మరియు నమోదు చేసుకున్న సమయం వివరాలు తెలియజేయాలి. పిర్యాదు పరిష్కరించబడగానే ఆ విషయం కూడా సంబంధిత అధికారి యస్‌యంయస్ ద్వారా వినియోగదారునికి తెలియజేయాలి. పరిష్కారానికి తీసుకున్న సమయం వివరాలు యస్‌యంయస్ సమాచారంలో ఉండాలి. దాని వలన యస్‌డిపి నియమ నిబంధనలను అనుసరించి వినియోగదారుడు నష్టపరిహారం క్లెయిమ్ చేయడానికి వీలగును.

**2.115 లైసెన్సీల ఆర్థిక విధి :**

ప్రొవిజన్ (బి) సెక్షన్ 61, విద్యుత్ చట్టము 2003 ప్రకారము పంపిణీ సంస్థ యొక్క పని వాణిజ్య పరమైనది అభ్యంతరదారుడు దీనిని అధికారులచే నడపబడును సాంఘిక సంక్షేమ సంస్థగా అభిప్రాయపడెను. ఇది బియస్ఎన్ఎల్, ఎపియస్ఆర్‌టిసి వంటి వాటికి విరుద్ధంగా ఉన్నది. అభ్యంతరదారుడు చెప్పునది ఏమనగా అధిక చార్జీలు వినియోగదారునికి భారంగా మారుచున్నది.

**లైసెన్సీల సమాధానం :**

సెక్షన్ 61(బి) ఇ,ఎ 2003 ఛార్జీల నిర్ణయానికి అనుసరించవలసిన మార్గాలను, మార్గదర్శకాలను పేర్కొన్నది. గౌరవ కమీషన్ వాటిని అనుసరించే ఛార్జీల ఉత్తర్వును జారీ చేసినది. లైసెన్సీలను వాణిజ్య పరంగా గుర్తించినది.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీ సమాధానం ఉత్తర్వులో ఉన్నది.

**2.116 : వ్యవసాయ కనెక్షన్‌లకు చెల్లింపులు :**

ఒక వ్యవసాయ కనెక్షన్ తీసుకొనుటకు లైసెన్సీలు మూడు వ్యవసాయ కనెక్షన్‌లకు అవసరమయ్యే ఛార్జీలను వసూలు చేయుచున్నారు.

**లైసెన్సీల సమాధానము :**

ఒక వ్యవసా కనెక్షన్‌కు ఐనా అభివృద్ధి ఛార్జీలతో సహా ఒఆర్‌సి మొత్తం కూడ వినియోగదారుడు చెల్లించాలి.

**కమీషన్ వైఖరీ :**

పై సమస్యలు పరిష్కరించడానికి కమీషన్ సిజిఆర్ఎఫ్ ను మరియు విద్యుత్ అంబుడ్స్‌మన్ ను ఏర్పాటు చేసినది. లైసెన్సీల స్థాయిలో తమ సమస్యలు పరిష్కరించబడకపోతే వినియోగదారులు సిజిఆర్ఎఫ్ ను సంప్రదించాలి.

**2.117:** హెచ్‌టి సర్వీసును అనుసరించి బిల్ చేయబడినప్పటికి, కరీంనగర్‌లో కొన్ని సర్వీసులు ఇప్పటికి ఎల్‌టి డాటా మీద ఆధారపడి చేసినవై ఉన్నవి. దీనిని మార్చవలెనని కోరగా, లైసెన్సీ హెచ్‌టి క్రింద 2 సంవత్సరాల ఒప్పందంపై సంతకం చేయాలని అంటున్నాడు.

**లైసెన్సీ సమాధానము :**

అటువంటి కనీసం రెండు సంవత్సరాల ఒప్పందంపై సంతకం చేయవలసిన అవసరంలేదు.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీ సమాధానము ఉత్తర్వులో ఉన్నది

**2.118:** ఇంతకు ముందే అటువంటి ఛార్జీలు చెల్లించినప్పటికి గత గరిష్ఠ కాంట్రాక్టెడ్ డిమాండుకు లోడ్ పెంచుటకు అభివృద్ధి ఛార్జీల పేరిట మళ్ళీ వసూలు చేయుచున్నారు.

**లైసెన్సీల సమాధానము :**

గత గరిష్ట కాంట్రాక్టెడ్ డిమాండును పునరుద్దరించుటకు లైసెన్సీలు ఎటువంటి అభివృద్ధి ఛార్జీలు వసూలు చేయుటలేదు.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీ సమాధానము ఉత్తర్వులో ఉన్నది.

**2.119 : నష్టపరిహారము చెల్లించుట :**

భారతీయ టెలిగ్రాఫ్ చట్టం క్రింద నష్టపోయిన పంటకు నష్టపరిహారము ఇవ్వాలని అభ్యంతరదారు గౌరవ కమీషన్‌ను కోరినాడు.

**లైసెన్సీ సమాధానము :**

పై సమస్య లైసెన్సీ పరిధిలో లేదు

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీ సమాధానము సక్రమంగా లేదు లైసెన్సీ సమాధానము ఇచ్చేముందు విద్యుత్ చట్టము, 2003 క్రింద వినియోగదారు పిటీషన్ వేస్తాడు. పై చట్టములోని నిబంధనలను బట్టి మరియు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నిబంధనలను బట్టి వినియోగదారుని పిటీషన్‌ను పరీక్షించవలెను.

**2.120:** ప్రత్యేక వీధి దీపాల తీగలు ఉండాలని అభ్యంతరదారుని అభిప్రాయము ఎందుకనగా వీధిదీపాల ఉపయోగముపై నియంత్రణ లేదు.

**లైసెన్సీల సమాధానము :**

ఎక్కడ వీధి దీపాలు లేవో అక్కడ వీధి దీపాల ఏర్పాటు కొరకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. బడ్జెట్ కేటాయింపు కూడా జరిగినది. త్వరలో వీధి దీపాల ఏర్పాటు చర్య తీసుకోబడును.

**కమీషన్ వైఖరీ :**

వీధీ దీపాలసర్వీసులను అంచనా వేయునపుడు లైసెన్సీలు వీధి దీపాల కొరకు ప్రత్యేక వైరును ఏర్పాటు చేయవలెను దానిని అనుసరించి ఆ వ్యయాన్ని సంబంధిత అభ్యర్థి నుండి రికవరీ చేయవచ్చును.

**2.121. డిటిఆర్ లను మార్చుటకు నిర్ధిష్టమైన సమయము :**

డిటిఆర్‌లను మార్చుటకు నిర్ధిష్టమైన సమయాన్ని ఎఆర్ఆర్ లో పొందుపరచలేదని అభ్యంతరదారు అభిప్రాయపడినాడు.

**లైసెన్సీల సమాదానము :**

గౌరవ కమీషన్ ఎటువంటి నిర్ధిష్టమైన ప్రమాణాలను ఇవ్వలేదు లైసెన్సీలు పని చేయని డిటిఆర్ ల సంఖ్యను, ఆర్థిక సంవత్సరంలో మార్చినవి మరియు కొత్త డిటిఆర్ లను గురించిన సమాచారాన్ని పొందుపరచినారు.

**కమీషన్ వైఖరీ :**

అభ్యంతరదారు దీనికి సంబంధించి యస్ఒపి నిబంధనలను పరిశీలించవలెను.

**అభ్యంతరాలు / సూచనలు (అమ్మకాలు మరియు ఆదాయంపైన) :**

**2.122 : వ్యవసాయ అమ్మకాల అంచనా :**

**ఎ)** అభ్యంతరదారు 2015-16 యొక్క వ్యవసాయ రంగ అంచనా వేసిన అమ్మకాలను 20.31%గా ఉన్నట్లు తెలుసుకొనెను (టియస్‌యస్‌పిడిసిఎల్) అంచనావేసిన ఆదాయము కాని 0.26% మాత్రమే పై దానిపై ఆధారపడి అభ్యంతదారు అభిప్రాయపడినదేవమనా లైసెన్సీలు కొన్ని కనిపించని ఖర్చులను వినియోగదారులపై వేస్తున్నారు. ఈ విధంగా వినియోగదారులపై వేసినది 20% కంటే ఎక్కువగా ఉన్నది.

**బి)** అభ్యంతరదారు అభీప్రాయపడినది ఏమనగా వాస్తవంగా వ్యవసాయ డిమాండు పెరగలేదు కాని లైసెన్సీలు ఎక్కువ డిమాండును చూపినారు.

**లైసెన్సీల సమాధానము :**

**ఎ)** ఎఆర్ఆర్ పుట సంఖ్య నాలుగులోని పట్టిక ప్రకారము వ్యవసాయ వినియోగశాతము 20.31% లైసెన్సీ అన్ని వినియోగదారుల తరగతుల విద్యుత్ కొనుగోలు ఆవశ్యకతను 2016-17 సం॥రానికి పేజి నెం.31లో 39,292 యంయుగా మరియు పేజి నెం.63లో విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని రు॥ 16,906 కోట్లుగా చూపెను. ప్రస్తుతఛార్జీల ప్రకారము ఆదాయము 17,165 కోట్ల రూపాయలు మొత్తం అమ్మకాలలో వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా చేయడం కొరకై నిర్ణయించుట

**బి)** కొత్త కనెక్షన్‌లను ఇవ్వడం వలన వ్యవసాయ వినియోగము 3.66% మాత్రమే పెరుగునని అంచనా వేయబడినది ప్రస్తుత సంవత్సరంలో వర్షపాతం తగ్గడం వలన రాష్ట్రంలో తగ్గిన భూగర్భ జలాలు కారణంగా లైసెన్సీలు ఎటువంటి అదనపు అమ్మకాలను అంచనా వేయలేదు.

**కమీషన్ వైఖరీ :**

లైసెన్సీలు ఇచ్చిన సమాచారాన్ని కమీషన్ పరిశీలించినది. అది వాస్తవ నెల అమ్మకాల డేటా, ఐయస్ఐ ఆధారంగా తయారు చేయబడినది. ఈ డేటాలో కమీషన్ ఎన్నీ లోపాలను గుర్తించినది. ఒకే రకమైన మీటర్ రీడింగ్ లేదు ఆ ప్రాంతంలోని వ్యవసాయ వినియోగాన్ని తెలియచేయడం లేదు. ట్రాన్స్‌ఫార్మర్ల మీటర్ రీడింగును బట్టి వినియోగాన్ని పరిశీలించడం జరిగింది. పై కారణాల వలన కమీషన్ 2016-17 వ్యవసాయ వినియోగాన్ని లెక్కకట్టడానికి ఐయస్ఐ పద్ధతిని నమ్మలేదు. కింది అంశాలను పరిగణలోకి తీసుకొని కమీషన్ వ్యవసాయ వినియోగాన్ని అంచనా వేసింది.

సర్వీసు కనక్షన్ల సంఖ్య మరియు ప్రస్తుత సామర్థ్యము 31-3-2015 తేదీన లైసెన్సీల అమ్మకాల వివరాల నుండి తీసికొనబడినది.

2015-16లో జనవరి వరకు విడుదల చేసిన కనక్షన్ల సంఖ్య

లభ్యమయే లెక్క కట్టిన సామర్థ్యముతో మొత్తం కనక్షన్ల సంఖ్య

పై సమాచారం నుండి ఒక పంపు సెట్టుకు సగటు సామర్థ్యము గణించబడినది.

ఒక పంపు సెట్టుకు ఉపయోగిమచవలసిన సరఫరా గంటలు

2016–17కు అంచనా వేసిన వినియోగాన్ని పరిగణించుటకు 2015–16 సం॥రానికి ధృవీకరించిన సగటు వార్షిక వినియోగము 1 హెచ్‌పికి (కెడబ్ల్యూహెచ్) లో తీసికొనబడినది.

కమీషన్ ఐయస్‌ఐ పద్ధతి కింద వచ్చిన పరిమిత సమాచారాన్ని కూడా పరిశిలించినది. దీనిని బట్టి లైసెన్సీల అమ్మకాల ప్రతిపాదనలను కమీషన్ సులువుగా పరిగణించలేదు.

**2.123 అధిక అమ్మకాల అంచనా :**

తెలంగానలోని ఇద్దరు లైసెన్సీలు ఆ.సం. 2016–17లో విద్యుత్ వినియోగములో ఎక్కువ వృద్ధి రేటును అంచనా వేసిరి. టియస్‌పిడిసిఎల్ ఈ అభివృద్ధి రేటును వాటర్ గ్రిడ్‌కు అవసరమైన అదనపు విద్యుత్‌కు, హైదరాబాద్ మెట్రోరైలుకు, వ్యవసాయ పంపు సెట్లకు 9 గంటల విద్యుత్ సరఫరాకు మరియు క్రొత్త ఎత్తిపోతల పథకాలకు అపాదించిరి యస్‌పిడిసిఎల్ కూడ అదే విధంగా అభివృద్ధిని ఆపాదించినది. యస్‌పిడిసిఎల్ 10% కంటె ఎక్కువ వృద్ధిరేటును అంచనా వేయగా యన్‌పిడిసిఎల్ 13.5% వృద్ధిరేటును అంచనా వేసినది. ఇంకా యన్‌పిడిసిఎల్ విషయంలో ఇది 5–16% మాత్రమే లైసెన్సీలు అంచనా వేసిన వినియోగ వృద్ధిని చారిత్రక అనుభవాన్ని బట్టి పరిశీలించవలసిన అవసరం ఉన్నది.

**లైసెన్సీల సమాధానము :**

లైసెన్సీలు చారిత్రక వృద్ధిరేట్లను మరియు నీటిగ్రిడ్, దాని ప్రాంతంలో హెచ్‌యమార్ వంటి ఆదనపులోడును పరిగణనలోనికి తీసుకొన్నారు ప్రతి విభాగానికి వివరణాత్మక అంచనా చేయడమైనది. యస్‌పిడిసిఎల్ మరియ యన్‌పిడిసిఎల్ యొక్క అంచనా వేసిన వృద్ధిరేటును ఒకదానితో ఒకటి పోల్చకూడదు. ఆరెండింటి వినియోగదారుల మిక్స్ మరియు లోడ్స్‌లో తేడాలు వేర్వేరుగా ఉన్నవి. ఎత్తిపోతల పథకాలలో కెపాసిటి జత వలన హెచ్‌టి సర్వీసు నుండి 32.58% అభివృద్ధిరేటు మరియు యన్‌పిడిసిఎల్ లో మొత్తం మీద వృద్ధి రేటును సూచిస్తున్నది.

**కమీషన్ వైఖరీ :**

ప్రతి తరగతి యొక్క అమ్మకాలను నిర్ణయించే ముందు కమీషన్ ఈ క్రింది అంశాలను పరిశీలించినది.

1) లైసెన్సీలు చేసిన అమ్మకాల అంచనా

2) చారిత్రక వృద్ధిరేటు

3) అభివృద్ధి దశలోని ప్రాజెక్టుల ప్రస్తు స్థితి మరియు ఊహించిన పూర్తి అయ్యే తేది (ఎల్‌ఐ స్కీంలు, హెచ్‌యంఆర్, మిషన్ భగీరథ)

**2.124 క్రమంగా ముందుగానే చెల్లించిన వారికి ప్రోత్సాహకము :**

రైల్వేలు లైసెన్సీలకు క్రమంతప్పకుండా ముందుగానే విద్యుత్ బిల్లులను చెల్లించుచున్నారు. కనుక రైల్వేలు కొంత రిబేటు/ప్రోత్సాహకము పొందుటకు అర్హత కలిగి ఉన్నారు. యస్ఇఆర్సి, యంఇఆర్సి, ఒఇఆర్సి, యంపిఇఆర్సి వలె తగిన రిబేటు/ ప్రోత్సహకము విడుదల చేయవలెను.

**లైసెన్సీల సమాధానము :**

పై నిర్ణయము కమీషన్ పరిధిలో ఉన్నది

**కమీషన్ వైఖరి :**

వినియోగదారుడు తప్పక క్రమం తప్పకుండా సరియైన సమయంలో విద్యుత్ ఛార్జీలు చెల్లించవలెను లేదా కన్నెన్ తొలగించుట మరియు పెనాల్టీ విధించుట జరుగును. ప్రస్తుత సంవత్సరంలో ముందుగా విద్యుత్ బిల్లు చెల్లించినందులకు వినియోగదారునకు ఎటువంటి ప్రోత్సాహకము గౌరవ కమీషన్ నిర్ణయించలేదు.

**2.125. బహిరంగ ఆక్సిన్ డిమాండు నెట్ ఆఫ్ మరియు నెల విద్యుత్ ఛార్జీలు :**

బహిరంగ ఆక్సిన్ లభించునపుడు మరియు ట్రాన్స్మిషన్ / వీలింగ్ ఛార్జీలు చెల్లంచినపుడు కనీస బిల్లులు రెండింతల ఛార్జీలకు ఉంటాయన్నది బహిరంగ విషయం బహిరంగ ఆక్సిస్ పొందినపుడు డిమాండు ఛార్జీలలో సియండి యొక్క ట్రాన్స్మిషన్ మరియు వీలింగ్ ఛార్జీలు కలిసి ఉండును. ఇది రెండవసారి విధించిన ట్రాన్స్మిషన్ మరియు వీలింగ్ ఛార్జీలు కావున డిమాండు బిల్లులోని నిలువకు మాత్రమే డిమాండు ఛార్జీలను వర్తింపచేయాలి. గత ఛార్జీల ఉత్తర్వు ప్రకారము విద్యుత్ వినియోగించినా, వినియోగించకపోయినా, హెచ్‌టి-1(ఎ) వినియోగదారులు 50 యూనిట్స్ కెవిఎ కాంట్రాక్టెడ్ డిమాండుకు కనీస విద్యుత్ ఛార్జీని చెల్లించాలి.కనీస విద్యుత్ ఛార్జీ అవసరము కాని, దానికి సరైన కారణం కాని లేదు. కావున కనీస విద్యుత్ ఛార్జీని తీసివేయాలి.

**లైసెన్సీల సమాధానము :**

లైసెన్సీతో వినియోగదారుల కాంట్రాక్టెడ్ గరిష్ట డిమాండు మీద ఆధారపడి వినియోగదారుల మీద విద్యుత్ ఛార్జీ విధించబడుచున్నది. కనీస డిమాండు ఛార్జీలు స్థిర ఛార్జిల రికవరిలో భాగంగా విధించబడుచున్నది. స్వభావాన్ని బట్టి స్థిర ఛార్జీల రికవరి – పూర్తిగా స్థిర ఛార్జీల విధించుట లేదా పాక్షికంగా (స్థిర ఛార్జీల నుండి మరియు కనీస ఛార్జీల నుండి పాక్షికంగా కాని చేయబడును. ఎప్పుడైతే వినియోగదారుడు ఒక పద్దతికి అలవాటుపడితేఇ వారి డిమాండుకు అనుగుణంగా సరఫరా సంసిద్దత కలిగి ఉండాలి. స్థిర ఛార్జీలు, పంపిణి మరియు ట్రాన్స్మిషన్ వ్యవస్థ ప్రత్యక్షంగా విద్యుత్ వినియోగముతో సంబంధము కలిగిలేవుఈ స్థిర ఛార్జిలను కనీస నెల ఛార్జీల పద్ధతి ద్వారా రికవరి చేయుట న్యాయబద్ధమైనది.

**కమీషన్ వైఖరీ :**

అభ్యంతరానికి లైసెన్సీ ఇచ్చిన సమాధానము సరిగాలేదు. ఒకవేల ప్రస్తుత వినియోగదారుడు బహిరంగ ఆక్సిస్ పొందితే (లైసెన్సీ కాంట్రాక్టెడ్ డిమాండుకు లోబడి) లైసెన్సీ వీలింగ్ మరియు ట్రాన్స్‌మిషన్ ఛార్జీలను వసూలు చేయకూడదు. అప్పుడు డిమాండు ఛార్జీలను రెండు సార్లు విధించుట ఉండదు.

ఛార్జీల ఉత్తర్వులో పేర్కొనిన విధంగా కనీస విద్యుత్ ఛార్జీ విధించబడును.

**2.126. క్రాస్ సబ్సిడి సర్ ఛార్జి మరియు అదనపు సర్ ఛార్జీ ప్రతిపాదన**

ఇద్దరు లైసెన్సీలు తమ ఎఆర్ఆర్/ఎఫ్‌పిటి ప్రతిపాదనలు 2016-17లో యన్‌టిపి 2016 ఆధారంగా క్రాస్ సబ్సిడి సర్ ఛార్జీని ప్రతిపాదించినారు. ఇంకా సబ్సిడి సర్‌ఛార్జీని సమయాన్ని బట్టి తగ్గించాలి. లైసెన్సీలు ఏ రకమైన ప్రామణికత కలిగిన స్థిర వ్యయాన్ని నిర్ధుష్టంగా చూపలేదు.

ఒకవేళ లైసెన్సీలు స్పష్టంగా నిర్వి వాదంగా సరఫరా వ్యయాన్ని చూపినపుడు మాత్రమే అదనపు ఛార్జీని పరిగించడానికి వీలగును. అదనపు ఛార్జీ పరిమితకాలానికి సంబంధించినది మూడు నెలలు దాటితే అది నిలిపివేయబడుతుంది.

**లైసెన్సీల సమాధానము :**

క్రాస్ సబ్సిడి మరియు అదనపు ఛార్జీ సెక్షన్స్ 38,39,40 & 42 విద్యుత్ చట్టము, 2003ను అనుసరించి ప్రతిపాదించుట జరిగినది. లైసెన్సీ యన్‌టిపిలో పేర్కొనిన విధంగానే క్రాస్ సబ్సిడి సర్ ఛార్జీని ప్రతిపాదించినాడు.

**కమీషన్ వైఖరీ:-**

సెక్షన్ 42 (4) విద్యుత్ చట్టము ఈ విధంగా తెలియచేస్తున్నది.

"ఎక్కడైతే రాష్ట్ర కమీషన్ ఒక వినియోగదారునకు లేదా ఒక వినియోగదారుల తరగతికి ఆ ప్రాంతానికి సంబంధించిన లైసెన్సీ నుండి కాకుండా ఇతర వ్యక్తి నుండి విద్యుత్ సరఫరా పొందుటకు అనుమతిని ఇస్తే ఆ వినియోగదారుడు అదనపు సర్-చార్జీని చెల్లించవలసి ఉండును. కమీషన్ పేర్కొనినట్లు ఆ అదనపు సర్-చార్జి లైసెన్సీ యొక్క స్థిరఖర్చుకొరకు అవసరము".

పైన పేర్కొన్న సెక్షన్ ప్రకారము కమీషన్ అదనపు సర్-చార్జీని నిర్ణయించును. కాని లైసెన్సీలు కొంత మంది వినియోగదారులు బహిరంగ ఆక్సిస్ పొందిన కారణంగా ఆస్తుల ఖర్చును సూచించలేదు. కావున కమీషన్ ప్రస్తుతము ఎటువంటి అదనపు సర్-చార్జీ నిర్ణయించే ఆలోచనలో లేదు. ఏమైనా లైసెన్సీలు ఏ సమయంలోనైనా ఒక ప్రతిపాదనతో రావచ్చును. వినియోగదారులు పొందే బహిరంగ ఆక్సిస్ వివరాలుతో ఆస్తుల ఖర్చులను సూచించాలి.

**2.127: NTP విధానము:-**

ప్రత్యేక తరగతికి చెందిన వినియోగదారులచే చెల్లించబడు ఛార్జీ "T" NTP కి అవసరము. లైసెన్సీ పరిగణించిన సగటు పరిష్కారము తప్పుగాను టారిఫ్ విధానముతో సరిపోకుండా ఉన్నది.

**లైసెన్సీల సమాధానము:-**

టారిఫ్ అనగా వర్తించే డిమాండు & ఒక తరగతికి చెందిన విద్యుత్ ఛార్జీలు. కావున సగటు పరిష్కారము డిమాండు మరియు ఛార్జీలను రెండింటిని ప్రతిబింబించును.

**కమీషన్ వైఖరీ:-**

అభ్యంతరదారుడు చెప్పినది - క్రాస్ సబ్సిడి సర్ ఛార్జి వేరు వేరు లోడ్ ఫ్యాక్టర్‌ల వద్ద వేర్వేరు రకాలుగా ఉండును. వాస్తవ లోడ్ ఫ్యాక్టర్‌ను గుర్తించుట చాల కష్టము. ప్రతి వినియోగదారుని లోడ్ ఫ్యాక్టర్ వేరుగా ఉంటుంది. అది సమయము మరియు ఉపయోగించిన విద్యుత్ మొత్తంపైన ఆధారపడి ఉండును. ఒక సిస్టంలో చాలా మంది వినియోగదారులు ఉండుటచే ఊహించిన సాధారణ లోడ్ ఫ్యాక్టర్ నిజమైన విలువను చూపదు. కావున కమీషన్ వినియోగదారుని నుండి వచ్చే ఛార్జీల ఆదాయం కాకుండా అంచనా వేసిన మొత్తం ఆదాయం (ఒక విభాగం నుండి) మీద ఆధారపడి సగటు టారిఫ్ “T” ని నిర్ణయించే ఆలోచనలో ఉన్నది. వాస్తవమైన సగటు టారిఫ్ “T” నిర్ణయానికి ఇది దోహదమగును.

**2.128: ఓపెన్ ఆక్సిస్‌ను నిషేధించుట:-**

విద్యుత్ ప్రత్యామ్నాయ వనరుల ద్వారా సరియైన ధరలకు వినియోగదారునికి లభించును. అయితే ఇది ప్రతిపాదించిన ధరలకు క్రాస్ సబ్సిడిని విధించినపుడే సాధ్యమగును. వాస్తవముగా ఓపెన్ ఆక్సిస్ నిషేధము ఓపెన్ ఆక్సిస్‌ను మరియు పోటీని ఓడించుటకు ఏర్పాటు చేయబడినది. ఒకవేళ ప్రతిపాదింపబడిన క్రాస్ సబ్సిడీ సర్ చార్జ్ విధింపబడినచో ఓపెన్ ఆక్సిస్ అనునది లేకుండా పోవును. ఈ అంశాలనన్నింటినీ కమీషన్ విశ్లేషించవలసిన అవసరమున్నది.

**లైసెన్సీల సమాధానము:-**

సెక్షన్ 38, 39, 40 మరియు 42 విద్యుత్ చట్టము 2003ను అనుసరించి ఓపెన్ ఆక్సిస్ వినియోగదారులకు క్రాస్ సబ్సిడీ సర్‌చార్జ్ మరియు అదనపు చార్జీని ప్రతిపాదించనైనది. లైసెన్సీ క్రాస్ సబ్సిడీ సర్ చార్జిని NTP లో పొందుపరచిన విధముగా ప్రతిపాదించెను.

**కమీషన్ వైఖరీ:-**

లైసెన్సీలు ప్రతిపాదించిన చార్జీలను కమీషన్ యథాతథంగా అంగీకరించలేదు. కమీషన్ ప్రతిపాదించిన అమ్మకాలను, వివిధ వనరుల ద్వారా లభించే విద్యుత్ కొనుగోలు మొత్తం, విద్యుత్ కొనుగోలు వ్యయము వీటిని బాగుగా పరిశీలించినది. వివిధ అంశాలను పరిశీలించి కమీషన్ ARR & టారిఫ్ మరియు క్రాస్ సబ్సిడీ సర్ చార్జిని నిర్ణయించినది. NTP లో పేర్కొనిన పద్దతిని కమీషన్ క్రాస్ సబ్సిడీ సర్‌చార్జి నిర్ణయానికి అవలంబించెను.

**2.129: CMD దాటినపుడు పీనల్ విద్యుత్ చార్జీలను విధించుట:-**

ఎప్పుడైతే రికార్డు చేయబడిన డిమాండు CMD కంటె 20% దాటితే ప్రస్తుతము ఫీనల్ చార్జీలు

విధించబడును. డిమాండు ఎక్కువైనప్పుడు పీనల్ చార్జీలు విధించుట న్యాయమైనది కాదు. గౌరవ హైకోర్టు విష్ణు సిమెంట్స్ కేసులో, డిమాండు మరియు విద్యుత్తు రెండు వేరు వేరు మరియు సంబంధము లేనివి అన్నది. కావున CMD దాటినపుడు పీనల్ చార్జీ విధించుట అసంబద్ధమైనది అని తెలియజేసినది. 2009–10 పీనల్ విద్యుత్ చార్జీల గురించి కూడా హైకోర్టు దానినే అవలంబించినది. పీనల్ చార్జీలను ఆపివేయాలని కమీషన్‌కు నివేదించడం జరిగింది.

**లైసెన్సీల సమాధానము:–**

లైసెన్సీలు హైకోర్టు డివిజన్ బెంచికి అప్పీలు చేసుకున్నారు. డిమాండు మరియు విద్యుత్తు దేనికది స్వతంత్రం కాదు. అవి ఒకదానిపై ఒకటి ఆధారపడినవి. లోడ్ / డిమాండ్ పెరుగుదల లోడ్‌ను పెంచి రెండింతల నష్టానికి కారణమగును. నష్టాలు కరెంట్ లోడును బట్టి ఉంటాయి. కావున డిమాండు పెరుగుదల విద్యుత్ వినియోగం పెరుగుదలకు కారణమగును. కావున ప్రస్తుత పీనల్ చార్జీల విధింపు న్యాయ బద్ధమైనదే.

**కమీషన్ అభిప్రాయము:–**

ప్రస్తుత పరిస్థితిలో కమీషన్ గౌరవ హైకోర్టు WP 15–4–10 of 2009 లో ఇచ్చిన ఆదేశాలకు కట్టుబడి ఉన్నది. ఏమైనా కమీషన్ పీనల్ చార్జీలను విధించాలన్న లైసెన్సీల ప్రతిపాదనను అంగీకరిస్తున్నది. అట్టి అధికమైన డిమాండు నష్టాల పెరుగుదలకు, లైన్లు పాడైపోవడానికి కారణమౌతుంది. అట్టి ఓవర్ లోడ్‌ను వినియోగదారులకు అనుమతించినచో గ్రిడ్ యొక్క స్థిరత్వము దెబ్బతినును. కావున గ్రిడ్ స్థిరత్వానికి మరియు గ్రిడ్ క్రమశిక్షణకు పీనల్ చార్జీల విధింపు తప్పనిసరి.

**2.130: KVAh బిల్లింగ్:–**

లైసెన్సీలు అనుసరిస్తున్న బిల్లింగ్ విధానంలో KWh / KVAh స్థిరత్వం లేదు. మార్పులు కనపడుచున్నది. కొన్ని నెలల ఛార్జీలు KWh పై, కొన్ని నెలల KVAh పై ఒకే విధమైన సర్వీసులకు ఛార్జీలు నిర్ణయించబడుచున్నది. లైసెన్సీలు నాణ్యత గల విద్యుత్ సరఫరా చేయడం లేదు. వారు KVAh పై విద్యుత్ కొనుగోలు చేయడం లేదు. కావున ఈ క్లాజ్‌ను (KVAh బిల్లింగ్) పరిశీలించి వినియోగదారుడు మరియు లైసెన్సీల పరస్పర అంగీకారముతో సవరణ చేయాలని కమీషన్‌ను కోరినారు. విద్యుత్ కారక ప్రోత్సాహకాన్ని పరిగణించాలని కూడా కోరడమైనది.

**లైసెన్సీల సమాధానము:–**

రికార్డు చేయబడిన KWh లేదా KVAh మీద ఆధారపడి బిల్లింగ్ చేయబడును. 10KWh మరియు అంతకంటె ఎక్కువ లోడ్ కలిగిన LT వాణిజ్య సర్వీసులకు “బిల్లింగ్” రికార్డు చేయబడిన KVAhను అనుసరించి మాత్రమే “బిల్లింగ్” చేయబడును. KVAh బిల్లింగ్ విద్యుత్ కారక ప్రోత్సాహకాన్ని ఇస్తుంది. మంచి విద్యుత్ కారకాన్ని అమలు చేస్తే బిల్ తగ్గించబడును.

**కమీషన్ వైఖరీ:-**

ఒకవేళ సర్వీసు కనెక్షన్ యొక్క నిజమైన లోడ్ కాంట్రాక్ట్‌డ్‌లోడ్‌ను దాటనపుడు బిల్లింగ్ కొన్నవెలలకు (KVAh) మీద మిగిలిన నెలలకు KWh మీ చేసినచో ఆ సమస్యలను CGRF దృష్టికి తీసుకొనివెళ్ళాలి. అటువంటి పరిస్థితిలో అభ్యంతదారు వినియోగదారుని సంఖ్య మరియు కేటగిరితో ఒక ప్రత్యేక కేసును పేర్కొనినచో ఆ సమస్య పరిష్కరించబడును. ఒక వేళ ఛార్జీల ఉత్తర్వులో పేర్కొన్న కాంట్రాక్టెడ్ లోడ్ పరిమితులను దాటితే, బిల్లింగ్ KVAh ఆధారంగా చేయబడును.

**2.131:** కావలసిన విద్యుత్ మొత్తాన్ని అంచనావేయడానికి, KWh అమ్మకాలను మరియు KVAh అమ్మకాలను విద్యుత్ కారకముతో సహా పరిగణనలోనికి తీసికొనవలెను. HT పరిశ్రమలు పనిచేయనపుడు రూ॥10,000 కనీస బిల్ మొత్తాన్ని వసూలు చేయవలెనని అభ్యంతరదారు లైసెన్సీలను ప్రార్థించినాడు. మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం నుండి సబ్సిడి రూపంలో వసూలు చేయాలని కూడ కోరినారు.

**లైసెన్సీల సమాధానము:-**

ఇది లైసెన్సీల పరిధిలో లేదు.

**కమీషన్ వైఖరీ:-**

కమీషన్ విద్యుత్ చట్టము, 2003 ప్రకారం నడచుకొనును. పై చట్టమును అనుసరించి కమీషన్ ఏ ఛార్జీలనైనా నిర్ణయించును.

**2.132:** ST కమ్యూనిటికీ చెందిన గృహ వినియోగదారుల బిల్లులను ప్రభుత్వం భరించాలని అభ్యంతరదారుడు కోరినాడు.

**లైసెన్సీల సమాధానము:-**

ఈ విషయం గురించి ప్రభుత్వం ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేదు.

**కమీషన్ వైఖరీ:-**

ఇది కమీషన్ పరిధిలో లేదు.

**2.133: లాంకో నుండి రికవరి:-**

ఉత్పత్తి కంపనీకి అదనపు మొత్తాన్ని చెల్లించుటకు లాంకో నుండి వచ్చే పరిహారము గురించి వివరించాలని అభ్యంతరదారు లైసెన్సీని కోరినాడు.

**రిటైల్ సరఫరా ఛార్జీల నిర్ణయము 2010 - 11:**

**లైసెన్సీల సమాధానము:-**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు లైసెన్సీలు లాంకో నుండి LD మొత్తం రూ॥ 60 కోట్లను రికవరి చేయవలసి ఉండెను. లాంకో దీని గురించి సుప్రీంకోర్టుకు వెళ్ళినది. గౌరవ సుప్రీంకోర్టు లైసెన్సీలను రూ॥100 కోట్ల మొత్తాన్ని సుప్రీంకోర్టులో డిపాజిట్ చేయమని ఆదేశించింది. తుది తీర్పు రావలసి ఉన్నది.

లాంకో సుప్రీంకోర్టు నుండి ఒక MAT కేసులో తనకు అనుకూలంగా తీర్పును పొందెను. ఆ తీర్పు ప్రకారం లైసెన్సీలు లాంకోకు రూ॥ 100 కోట్లు చెల్లించాలి. లైసెన్సీ వడ్డీ చెల్లింపు విషయమై సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకొనెను.

**కమీషన్ వైఖరీ:-**

లైసెన్సీ సమాధానము సరిగా ఉన్నది.

**NCE మరియు RPO మీద అభ్యంతరాలు / సూచనలు:-**

**2.134: పై కప్పు సౌర విద్యుత్‌ను ప్రవేశపెట్టుట:-**

గృహ, వాణిజ్య, పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల మధ్య పై కప్పు సౌర విద్యుత్ సంస్థలను భారీ తరహాలో ప్రవేశపెట్టాలి. సౌరశక్తి వికేంద్రీకరణను ఇది కలుగచేయును. అభివృద్ధి చెందిన జర్మనీ వంటి దేశాలలో 80% కంటె ఎక్కువగా సౌర విద్యుత్ పై కప్పు సౌర విద్యుత్ సంస్థల నుండియే లభ్యమగుచున్నది. కాని మన భారతదేశంలో పై కప్పు సౌరవిద్యుత్ సంస్థలు పరిమిత సంఖ్యలో ఉన్నవి. SPDCL సమర్పణ ప్రకారము 117-38 MW పై కప్పు సౌర విద్యుత్ మీటరింగ్ దరఖాస్తులు వచ్చాయి. అందులో 7 MW గ్రిడ్‌కు అప్పుడే అనుసంధానం చేయబడినవి. ఈ కార్యక్రమము మూడు కంటె ఎక్కువ సంవత్సరాల నుండి అమలులో ఉన్నది. వచ్చిన దరఖాస్తుల సంఖ్య, మరియు కనెక్షన్‌లు ఇచ్చిన సంఖ్య మధ్య తేడా గమనించినచో సమస్యలను గురించి వివరించవలసిన అవసరము ఉన్నది.

**లైసెన్సీల సమాధానము:-**

పై కప్పు స్థలాన్ని సౌర విద్యుత్ ఉత్పత్తికి వాడినచో నిరుపయోగంగా ఉన్న స్థలము సౌరవిద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడును. ఇంకా పై కప్పు స్థల యజమానికి ఎన్నో ఆర్థిక లాభాలు చేకూరును. కావున లైసెన్సీ ఈ కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాడు.

TSSPDCL కి 20.45 MW సామర్థ్యానికి 1010 దరఖాస్తులు వచ్చినవి. సాంకేతిక కారణాల వలన 19.60 MW సామర్థ్యానికి 900 దరఖాస్తులు జారీ చేయబడినవి. నెట్ మీటరింగ్ స్కీం క్రింద 7.83 MW సామర్థ్యాన్ని ముందే ఏర్పాటు చేసినది. సౌర విద్యుత్ దరఖాస్తులను పరిశీలించుటకు TSSPDCL ఏక గవాక్ష పద్ధతిని ప్రవేశపెట్టినది.

**కమీషన్ అభిప్రాయము:-**

టైపు చేయడంలో జరిగిన తప్పు వలన లైసెన్సీ తన ప్రతిపాదన సమర్పణలో 117.38MW అని తప్పుగా తెలియచేసినాడు. వాస్తవంగా అది 17.38 MW మాత్రమే. మరికొన్ని దరఖాస్తులు కూడ వచ్చినవి. అవి 20.45 MW కొరకై వచ్చినటువంటివి. లైసెన్సీ మిగిలిన దరఖాస్తుల పరిశీలనకు తగిన చర్యలు తీసికొని సాంకేతికంగా సాధ్యమగునది కానిది తెలియచేయవలెను. ప్రభుత్వ భవనాలపై కప్పు స్థలాన్ని సౌర విద్యుత్ ఉపయోగానికి వాడే విషయంలో లైసెన్సీ తీసుకొన్న చర్యలు ప్రశంసించతగినవి.

**2.135: వ్యవసాయ రంగ డిమాండు కొరకు ఫీడర్ స్థాయి సౌర విద్యుత్ పరిశ్రమలు:-**

వార్తా పత్రికల సమాచారం ప్రకారం రాష్ట్ర సౌర విద్యుత్ ఏజన్సీ ఈ సంవత్సరములో 1,000 సౌర విద్యుత్ పంప్ సెట్స్ స్థాపించుటకు నిర్ణయించినట్లు తెలియుచున్నది. ఈ పథకం క్రింద వ్యవసాయదారులకు పంప్ సెట్ ఏర్పాటు చేయవచ్చును. సౌర విద్యుత్ పంపుసెట్ల అధిక ధర - రైతులు చెల్లించవలసిన 11% మొత్తం 50,000. చాలా మంది రైతులు ఇందులో పాల్గొనుట కష్టమని భావిస్తున్నారు.

ప్రత్యామ్నాయ ప్రతిపాదన ఏమనగా ఫీడర్ స్థాయి సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయుట. ఫీడర్ మీద లోడ్‌ను బట్టి 0.5 MW నుండి 2 MW వరకు సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయవచ్చును. వీటి నుండి వచ్చే విద్యుత్ వ్యవసాయదారుల అవసరాలకు పోగా మిగిలిన దానిని గ్రిడ్‌లోకి మార్చవచ్చును. దీని వలన వచ్చు అదనపు ఆదాయము ఈ కార్యక్రమ అమలు యొక్క ఆర్థిక భారాన్ని తగ్గించును. ప్రస్తుతం సబ్సిడి ప్రస్తుత వ్యయంలోని 80% భాగాన్ని కవర్ చేయును. దానినే ఫీడర్ స్థాయి సోలార్ ప్లాంట్లను స్థాపించుటకు ఉపయోగించవచ్చును. ఈ ప్లాంట్ దాని జీవితకాలం 25 సం॥రాలలో లైసెన్సీకి ఒక ఆస్తిగా మిగులును.

**లైసెన్సీల సమాధానము:-**

లైసెన్సీలు వివిధ రాష్ట్రాల సోలార్ పంపుసెట్ల ఏర్పాటును పరిశీలించి మన రాష్ట్రానికి తగినట్లుగా ఏర్పాటు చేయును.

**కమీషన్ వైఖరి:-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు MNRE / GOI తో సంప్రదించి లైసెన్సీ తగు చర్యతీసికొనును.

**2.136: పునరుత్పాదక వనరులను ప్రవేశపెట్టుటకు శాసనశాఖ ఆమోదము:-**

విద్యుత్ చట్టము సెక్షన్ 61 (h) & 86 (1) (e) లో బాగుగా పరిశీలించి పునరుత్పాదక వనరులను ప్రవేశపెట్టాలని ఉన్నది. క్రాస్ సబ్సిడి మరియు అదనపు ఛార్జీల నుండి మినహాయింపును పరిశీలించాలి. RPPO లైసెన్సీలను, వినియోగదారులను, ఓపెన్ ఆక్సెస్ వినియోగదారులను కలుపుకొని వివిధ తరగతుల వారిపైన భాద్యతను పెట్టింది. ఆ భాద్యతను అహేతుకంగా క్రాస్ సబ్సిడి సర్ ఛార్జీ భారముతో కలిపి చూడకూడదు. RPPO భాద్యతను విధించడంలో కాని సబ్సిడి సర్ ఛార్జీతో తొలగించడం కాని న్యాయం కాదు. అన్ని పునరుత్పాదక విద్యుత్ వనరుల నుండి వచ్చిన విద్యుత్‌ను క్రాస్ సబ్సిడి సర్ ఛార్జీ నుండి మినహా ఇంచవలెను.

**లైసెన్సీల సమాధానము:-**

విద్యుత్ పునరుత్పాదక వనరులను, ముఖ్యంగా సౌర జనరేటర్లను ప్రోత్సహించుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సౌర విద్యుత్ విధానము - 2015 ను ప్రకటించినది. అందులో కొన్ని ప్రోత్సాహకాలు ఇవ్వబడినవి. అందులో సోలార్ జనరేటర్లనుండి విద్యుత్ కొనిన ఓపెన్ యాక్సిస్

వినియోగదారులకు క్రాస్ సబ్సిడీ సర్ ఛార్జీ మినహాయింపు ఒకటి.

ఏమైనా NTP 2016 ప్రకారము పునరుత్పాదక వనరులనుండి విద్యుత్ సేకరణ వ్యయాన్ని సగటు PP ని లెక్కించునపుడు కలిపి క్రాస్ సబ్సిడి సర్–ఛార్జీని నిర్ణయించవలెను.

**కమీషన్ వైఖరి:–**

విద్యుత్ చట్టము 2003 ప్రకారము ఓపెన్ యాక్సిస్ వినియోగదారుడు RPO కి కట్టుబడి ఉండవలసిన భాద్యత కలిగి ఉన్నాడు. సెక్షన్ 42 (2) విద్యుత్ చట్టము 2003 క్రింద ఓపెన్ యాక్సిస్ వినియోగదారులపై విధించే క్రాస్ సబ్సిడి సర్ ఛార్జీని నిర్ణయించవలెను. చట్టంలో NCE వనరుల ద్వారా సరఫరా పొందే ఓపెన్ యాక్సిస్ వినియోగదారులకు CSS మినహాయింపు ఇవ్వలేదు.

**2.137: NCE – ఛార్జీల పెరుగుదల:–**

2016 – 17 సంవత్సరానికి అంచనావేసిన సాంప్రదాయేతర వనరుల నుండి లభ్యమయ్యి విద్యుత్తు 1,997.28 MU. సౌర విద్యుత్తు 1,327.71 MU మరియు పవన విద్యుత్ 175.2 MU. అంచనా వేసిన అమ్మకాలు 46,920.61 MU, NCE నుండి కొనుగోళ్ళు 4.26% సౌర విద్యుత్ 2.83%. గత APERC ప్రకారం లైసెన్సీ 5% NCE ని కొనుగోలు చేయాలి. (0.25% సౌర విద్యుత్‌ను కలుపుకొని) 1997.28 MU NCE కొనుగోళ్ళు (ఎక్కువ ధరకు) చేయుట అసమంజసము.

**లైసెన్సీల సమాధానము:–**

మొత్తం భారతదేశంలో పునరుత్పాదక వనరుల నుండి విద్యుత్ పెరుగుచున్నది. విద్యుత్ కొరత తీర్చుకొనుటకు ఇది అవసరము. రాష్ట్రాల RPO లక్ష్యాలు ఈ దిశగా కొనసాగుచున్నది. తెలంగాణ రాష్ట్రము సౌర విద్యుత్ కల్పించడం ద్వారా RPO అవసరాలను తీర్చకలిగే విధంగా ఉన్నది.

**కమీషన్ వైఖరి:–**

కమీషన్ సెక్షన్ 61(g) మరియు 86(1)(e) విద్యుత్ చట్టము 2003 ప్రకారము పునరుత్పాదక వనరుల నుండి విద్యుత్‌ను ప్రోత్సహించే భాద్యత కలిగి ఉన్నది. ఆ విద్యుత్ కొనుగోలు శాతాన్ని నిర్ణయించుట, ఛార్జీల పేర్కొనుట కూడ కమీషన్ భాద్యత. భారత ప్రభుత్వం NEP / NTP జారీ చేయు అధికారము కలిగి ఉన్నది. గత APERC జారీచేసిన క్రమబద్ధీకరణ 1, 2012 నే కమీషన్ అనుసరిస్తున్నది. కావున పునరుత్పాదక వనరులను ప్రోత్సహించుట వాని నుండి విద్యుత్ సేకరణ తప్పనిసరి. ప్రస్తుతము సౌర విద్యుత్ వ్యయము థర్మల్ స్టేషన్ల విద్యుత్ వ్యయము కన్న తక్కువగా ఉన్నది. ఇంకా పునరుత్పాదక వనరుల విద్యుత్ కాలుష్యాన్ని నివారిస్తుంది. అధిక వేడిని అరికడుతుంది.

**2.138: సౌర విద్యుత్ ఛార్జీల తగ్గుదల:–**

ప్రస్తుతం సౌర విద్యుత్ ఛార్జీలు తగ్గుముఖంగా ఉన్నవి. MNRE లేఖ సం. 32.02.2014 – 15 / GSP తేదీ. 28.12.2015 ద్వారా సౌర విద్యుత్ ఛార్జీని రూ॥ 4.50 యూనిట్‌కు తగ్గించినది. SECI VGF స్కీం క్రింద విద్యుత్ ప్రాజెక్టులకు రూ॥ 4.43 యూనిట్‌కు నిర్ణయించినది.

S - CI వివిధ రాష్ట్రాల డిమాండు మీద ఆధారపడి రాష్ట్ర నిర్దిష్ట టెండర్లను తేగలమని సమాచారము ఇచ్చినది. తెలంగాణ ప్రభుత్వం తొందర పెట్టుటవలన లైసెన్సీలు ఎక్కువ ధరకు సౌర విద్యుత్‌ను కొనవలసి వస్తున్నది. గౌరవ కమీషన్ ఇటువంటి అవాంఛనీయమైన కొనగోలు ప్రయత్నాన్ని ఆపి వినియోగదారులను రక్షించాలని కోరడమైనది.

**లైసెన్సీల సమాధానము:-**

ఆదర్శ సౌర విద్యుత్ పార్క్‌లోని ఛార్జీని, తెలంగాణ బిడ్‌లోని సౌర విద్యుత్ ధరలతో ప్రత్యక్షంగా పోల్చుటకు వీలులేదు. తెలంగాణలోని లైసెన్సీలు సౌర విద్యుత్ సేకరణకు పంపిణీ చేసిన ఉత్పత్తి మోడల్‌ను అనుసరించిరి. లైసెన్సీ పోటీ ధరలకు 2,000 MW టెండర్‌ను పూర్తి చేయుటలో విజయాన్ని సాధించెను. ఇది నష్టాల తగ్గుదలకు, నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి ఉపయోగపడినది. ఇంకా ఈ పంపిణీ చేయబడిన జనరేషన్ మోడల్ సాంఘిక - ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చునని భావించడమైనది.

**కమీషన్ వైఖరీ:-**

లైసెన్సీల సమాధానాన్ని కమీషన్ అంగీకరించినది.

**2.139: సౌర విద్యుత్ వృద్ధి చేయువారికి గడువు పెంచడానికి కారణం:-**

నిర్దేశించిన కాలపరిమితిలో చాలా మంది సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయలేదు. అటువంటి వారిపై ఏమైనా పెనాల్టీ విధించారా అని అభ్యంతరదారు తెలుసుకొన కోరుచున్నాడు. సౌర విద్యుత్ వృద్ధిపరులకు సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయుటకు 30.03.2016 వరకు గడువు ఇవ్వబడినది. పెంచిన గడువులోగా సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేయలేని వారి PPA లను రద్దు చేయమని లైసెన్సీలను ఆదేశించాలని అభ్యంతరదారు కమీషన్‌ను కోరినాడు. కమీషన్ అంగీకారముతోనే గడువు పెంచడమైందా తెలియచేయాలని కూడ కోరడమైనది.

**లైసెన్సీల సమాధానము:-**

ప్లాంట్ల ఏర్పాటు పూర్తి చేయడానికే గడువు పెంచడం జరిగింది. లైసెన్సీలు ఎప్పటికి అప్పుడు అభివృద్ధి పర్యవేక్షిస్తున్నారు.

**కమీషన్ వైఖరీ:-**

PPA ల ధృవీకరణను కమీషన్ పరిశీలించినది. వాటాదారుల వ్యాఖ్యల మీద TSSPDCL నుండి తీసుకున్న Enrich Energy Pvt. Ltd, & Rays Power Infra Pvt. Ltd యొక్క PPA లకు కమీషన్ వెబ్‌సైట్‌లో పెట్టడం జరిగినది. కమీషన్ ధృవీకరించిన PPA విషయంలో ఏ క్లాజ్ సవరణకైనా, గడువు పెంచడం కొరకైనా లైసెన్సీలు కమీషన్‌ను సంప్రదించాలని ఆదేశించడమైనది.

**2.140: సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకము:–**

సౌర విద్యుత్ PPA ముసాయిదా కమీషన్ వెబ్ సైట్‌లో ఉంచబడినది. క్లాజ్ 3.8.8 సోలార్ పవర్ డెవలపర్‌కు ఒకే పర్యాయం ప్రోత్సాహకాన్ని ప్రకటించినది. ఆ ప్రోత్సాహకము న్యాయమైనది కాదు. అటువంటి ప్రోత్సాహకము తక్కువ ధరకు విద్యుత్‌ను ఇచ్చే సాంప్రదాయ విద్యుత్ ప్లాంట్లకు ఇవ్వడం లేదు. ఒకవేళ ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులను ప్రోత్సహించ తలచినచో ప్రత్యక్షంగా ఆ పని చేయవచ్చును. ఇట్లు ప్రశ్నించడానికి కారణంగా PPA ముసాయిదాలో కమీషన్ ఏర్పాట్లు చేయడం వినియోగదారులపై భారం మోపడం అవుతుంది. ఇది కమీషన్ ఉద్దేశ్యమైన వినియోగదారుల రక్షణకు విరుద్ధమైనది.

**లైసెన్సీల సమాధానము:–**

పగలు విద్యుత్ డిమాండును తీర్చుటకొరకు సౌర విద్యుత్‌ను అంచనా వేయడమైనది. వ్యవసాయదారులకు విద్యుత్ సరఫరా సమయాన్ని 9 గంటలకు పెంచినందున సౌర విద్యుత్ అవసరం ఏర్పడినది. గ్రిడ్ నిర్వహణలో సౌర విద్యుత్ ప్రాముఖ్యత పెరిగినది. కావున లైసెన్సీలు సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రోత్సాకమును ప్రకటించినారు.

**కమీషనర్ వైఖరీ:–**

లైసెన్సీ ఇచ్చిన సమాధానము సంతృప్తికరముగా ఉన్నది. సౌర విద్యుత్ సేకరణ ముఖ్య ప్రయోజనం పర్యావరణ పరిరక్షణ. (Reducing Green house gasses) ఉష్ణోగ్రత పెరగడాన్ని (Global warming) తగ్గిస్తుంది. ప్రోత్సాహక వ్యయాన్ని పరిగణించునపుడు సమాజానికీ ఒనగూడే ఈ లాభాలను కూడా గుర్తుపెట్టుకొనవలెను.

**2.141: ఆరంభించిన 10 సం॥ తరువాత సౌర విద్యుత్ చార్జీ పున: సమీక్ష:–**

ఆరంభించిన 10 సం॥ తరువాత సౌర విద్యుత్ ఛార్జీ పున: సమీక్ష జరుగుతుందని గత సౌర విద్యుత్ ముసాయిదా PPA క్లాజ్ 2.2 లో పేర్కొనబడినది. కాని తరువాత ఆ క్లాజ్ తొలగించబడినది. ఆ క్లాజ్‌ను తిరిగి PPA లో నమోదు చేయాలని, ఆరంభించిన 10 సం॥ తరువాత ఛార్జీలను పున: సమీక్ష చేయాలని అభ్యంతదారు కమీషన్ కోరినాడు.

**లైసెన్సీల సమాధానము:–**

PPA మొత్తం కాలానికి సేకరించిన విద్యుత్‌పై ఛార్జీ విధిస్తే అది వృద్ధికారకులకు నిశ్చయంగా ఉంటుంది. ఇది లైసెన్సీలకు మరియు వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

**కమీషన్ వైఖరీ:–**

లైసెన్సీ సమాధానము సరిగా ఉన్నది. సౌర విద్యుత్ ప్లాంట్ల స్థాపకులకు ఖర్చుకు తగిన ఆదాయం నిశ్చితమైనందున వారికి ప్రోత్సాహకంగా ఉండును.

**2.142: సౌర విద్యుత్ కొరకు చొరవ:-**

సౌర విద్యుత్‌లో వారి యొక్క చొరవను, TSSPDCL సమీక్షించాలని అభ్యంతరదారు కోరినాడు.

**లైసెన్సీల సమాధానము:-**

TSSPDCL ఆ. సం. 2016 - 17 సం॥రానికి NCE సౌర విద్యుత్ నుండి విద్యుత్ లభ్యతను 1,244.34 MU గా పేర్కొనినది. GBI స్కీంలు అని పిలిచింది. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన ప్రాజెక్టులు - సౌరవిద్యుత్ బిడ్ 2013, REC to PPA, Bid 2014 & NTPC & NVVL. వీటి విద్యుత్ ARR సమర్పణ Page No. 42 లో ఉన్నది.

**కమీషన్ వైఖరీ:-**

లైసెన్సీ సమాధానము ఆర్డర్‌లో ఉన్నది.

**ప్రత్యామ్నాయ విద్యుత్ వనరు అవసరము:-**

తెలంగాణ రాష్ట్రము బొగ్గు గనుల మీద ఆధారపడిన థెర్మిల్ విద్యుత్ మీద ఎక్కువగా ఆధారపడి యున్నది. బొగ్గు గనుల విషయంలో ప్రకృతి సంబంధ మరియు న్యాయ సమస్యలు ఎన్నో ఉన్నవి. కావున ప్రత్యామ్నాయ విద్యుత్ వనరులు ముఖ్యంగా అణు విద్యుత్ గురించి ఆలోచించాలని అభ్యంతరదారుడు కమీషన్‌ను అభ్యర్థించినాడు. ప్రత్యామ్నాయ విద్యుత్ వనరుల అన్వేషణకై ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కూడ కోరినాడు.

**లైసెన్సీల సమాధానము:-**

పునరుత్పాదక విద్యుత్‌ను ప్రోత్సహించుటకు తెలంగాణ ప్రభుత్వం "తెలంగాణ సౌర విద్యుత్ విధానము"ను జారీ చేసినది. మరియు సౌర విద్యుత్ ప్లాంట్లకు చాలా ప్రోత్సాహకాలను ప్రకటించినది. పునరుత్పాదక విద్యుత్ ప్రోత్సహించుటలో భాగంగా TSSPDCL సౌర విద్యుత్ ఉత్పత్తి దారులతో PPA కుదుర్చుకున్నది. ఇప్పటి వరకు వీటి విద్యుత్ సామర్థ్యము 2,959.9 MW సుమారు 1-4-2016 తేదీన 300 MW విద్యుత్ ఏర్పాటైనది.

**నిర్వహణ సమస్యలు:-**

**2.145: కాలిపోయిన కేబుల్స్ మరియు ఫీడర్‌లను మార్చుట:-**

కాలిపోయిన LTAB కేబుల్స్‌ను మరియు వ్యవసాయ ఫీడర్‌లను మార్చాలని నిర్ణయించడమైనది.

**లైసెన్సీల సమాధానము:-**

కాలిపోయిన LTAB కేబుల్స్ మరియు LTAGL ఫీడర్లు వెంటనే మార్చబడును.

**2.146: క్షేత్రస్థాయి సిబ్బంది కొరత:-**

లైసెన్సీ కావలసినంత మంది లైన్ మెన్ ఉద్యోగులను గ్రామాలలో నియమించుటలేదు. దీని వలన మరమ్మతుల వంటి అనేక సమస్యలు వస్తున్నవి. ఇది ప్రమాదాలకు లేదా మరణాలకు కారణమౌతున్నది.

విద్యుత్ ఛార్జీలు కూడ సక్రమంగా వసూలు కావడం లేదు. ఒక గ్రామానికి ఒక లైన్ మెన్ లేదా ఒక సెక్షన్‌కు 20 లైన్ మెన్ సిబ్బందిని నియమించినచో అనేక సమస్యలు మరియు నష్టాలు తీరిపోవును.

**లైసెన్సీల సమాధానము:-**

TSSPDCL లో 1169 జూనియర్ లైన్ మెన్ పోస్టుల భర్తీకి 15.12.2011 తేదీన ప్రకటన చేయడం జరిగింది. గౌరవ హైకోర్టులో కేసులు వేసినందు వలన నియామకము ఆపివేయబడినది. హైకోర్టు తీర్పు వెలువడిన వెంటనే క్రొత్త ప్రకటన జారీ చేయబడును.

**2.147: ఫీడర్‌పై అధిక భారము:-**

TSNPDCL ప్రాంతంలోని రాపల్లి ఫీడర్‌పై అధిక భారము పడిందని అభ్యంతరదారుని అభిప్రాయము.

**లైసెన్సీల సమాధానము:-**

ప్రస్తుత రాపల్లి ఫీడర్ అధిక భారాన్ని తగ్గించుటకు దానిని విభజించి ఒక ఫీడర్ క్రొత్తగా నిర్మించిన శాకెల్లా సబ్-స్టేషన్‌కు అనుసంధానం చేయడం జరుగుచున్నది.

**2.148: లైసెన్సీ నిర్లక్ష్యం వలన ట్రాన్స్‌ఫార్మర్లు మరియు పంపుసెట్లు విచ్ఛిన్నమగుట:-**

సిబ్బంది కొరత మరియు ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణలో లోపాల వలన ట్రాన్స్‌ఫార్మర్లు మరియు పంపుసెట్లు విచ్ఛిన్నమై భారీ నష్టాలు వస్తున్నవి. లైసెన్సీలే ఆ నష్టాలకు భాద్యులు.

**లైసెన్సీ సమాధానము:-**

కేసులు న్యాయస్థానంలో ఉండుట వలన లైన్ మెన్ నియామకము జరుగలేదు. 33/11 KV సబ్‌స్టేషన్ వద్ద 4 ఆపరేటర్స్ పోస్ట్ చేయబడినవి. DTR ను శాశ్వత ప్రాతిపదికపైన నిర్వహించుటకు తగు చర్యలు తీసికొనబడును.

**2.149: ఏర్పాటు చేయని AB స్విచ్‌లు మరియు ఎర్తింగ్:-**

మహబూబ్‌నగర్ జిల్లాలో 6000 AB స్విచ్‌లు మరియు 3000 ఎర్తింగ్ ఏర్పాటు చేయబడలేదు. దీని వలన చాలా మంది రైతులు ప్రాణాలు కోల్పోవుచున్నారు. కావున విద్యుచ్ఛక్తి శాఖ వారు అన్ని ట్రాన్స్‌ఫార్మర్లకు ఎర్తింగ్, AB స్విచ్‌లను మరియు SG సెట్లను ఏర్పాటు చేయవలెను.

**లైసెన్సీల సమాధానము:-**

TSSPDCL అవసరమైన చోట AB స్విచ్‌లను సమకూర్చుచున్నది. ఎక్కడ అవసరమైనా DTRS కు ఎర్తింగ్ ఏర్పాటు చేస్తున్నది.

**2.150: విద్యుత్ లేని గ్రామాలు:-**

మహబూబ్‌నగర్ జిల్లాలో వటవార్లపల్లి చుట్టూ ఉన్న గ్రామాలకు విద్యుత్ సౌకర్యము లేదు. కావున ఆ గ్రామాల విద్యుదీకరణకు అభ్యర్థించడమైనది.

**లైసెన్సీల సమాధానము:-**

A.E ఆపరేషన్ ఆమ్రాబాద్ వారు వటవార్లపల్లిని పరిసర కుగ్రామాలను వ్యక్తిగతంగా సందర్శించి ఒక నివేదిక ఇచ్చినారు. దాని ప్రకారం రాయలేటి పెంట తండా ఒక కుగ్రామము. అది వలవార్ల పల్లె నుండి 5 K.M దూరంలో దట్టమైన ఆరణ్యంలో ఉన్నది. అక్కడ 9 శిథిలమైన ఇళ్ళు ఉన్నవి. గ్రామస్థులంతా వటవార్లపల్లెకు వలసపోయినారు.

**2.151: ఫిర్యాదుల పరిష్కారము:-**

లైసెన్సీ బిల్లుల తయారీ, మీటర్ల మార్పు (ఏ కారణం చేతనైనా అవసరమైతే) సక్రమంగా తగు సమయంలో జరుగుచున్నది పరిశీలించవలెను. అన్ని వివాదాలు వీలైనంత తొందరగా పరిష్కరించబడాలి. ఎవరైనా CGRF సంప్రదించితే తప్ప ఏ సమస్య పరిష్కరించబడకుండా ఉండరాదు.

**లైసెన్సీల సమాధానము:-**

లోపాలున్న మీటర్లను మార్చడం జరిగింది. వినియోగదారులకు బిల్లులను వారి నివాసం దగ్గరే ఇస్తున్నాము. చాలా చోట్ల మీటర్ రీడింగ్ మరియు బిల్లింగ్ IR Port ద్వారా చేయడం జరుగుచున్నది. వ్యక్తి జోక్యంలేదు. వినియోగదారుల ఫిర్యాదులన్నీ సెక్షన్, సబ్‌డివిజన్, డివిజన్ స్థాయిలలో, సాధారణంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ స్థాయిలోను పరిష్కరించడం జరుగుచున్నది.

**2.152: మేనేజ్ కమిటీల ఏర్పాటు:-**

సబ్ స్టేషన్, మండల, రాష్ట్ర స్థాయిలో మేనేజ్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేయాలి. కమిటి మెంబర్‌ని లైసెన్సీల సమీక్షా సమావేశాలకు ఆహ్వానించాలి.

**లైసెన్సీల సమాధానము:-**

శాశ్వత ప్రాతిపదికన సబ్ స్టేషన్ స్థాయి కమిటి సలహాలు తీసుకునుచున్నాము.

**2.153: అవసరం లేని క్రొత్త బ్రేకర్ల ఏర్పాటు:-**

అవాంతరాలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా కొరకు 33 KV మరియు 11 KV సబ్ స్టేషన్ల వద్ద క్రొత్త బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరిగింది. కాని పాత బ్రేకర్లను మరియు పనికిరాని సామగ్రిని స్టోర్‌కు చేర్చలేదు. కొన్ని చోట్ల అనవసరంగా బ్రేకర్లు కావాలని కోరుచున్నారు. బాగుగా పరిశీలించి లైసెన్సీకి అటువంటి అనవసర ఖర్చులను తగ్గించాలని కోరడమైనది.

**లైసెన్సీల సమాధానము:-**
పాడైపోయిన లేదా పాత బ్రేకర్లు మాత్రమే అవసరాన్ని బట్టి మార్చబడును.

**2.154: ఒప్పంద ఉద్యోగుల క్రమబద్దీకరణ:-**
వ్యవసాయ రంగానికి 9గంటల విద్యుత్ సరఫరా మరియు గృహ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరాకు గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశించినారు. అట్టి ఆదేశాలను పాటించుటకు లైసెన్సీలను సబ్‌స్టేషన్ స్థాయిలో సిబ్బందిని పెంచాలని, సిస్టంలను బలోపేతం చేయాలని కోరడమైనది. ఒకవేళ ఒప్పంద ఉద్యోగులను సింగిల్ కేడర్ సబ్ స్టేషన్ ఆపరేటర్లుగా (పదోన్నతి కాదు - పదవి తగ్గించుట కాదు) క్రమబద్దీకరణ చేసినచో ఉద్యోగులకు లాభము కలుగును.

**లైసెన్సీ సమాధానము:-**
గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలను పాటించుటకు క్రొత్త సబ్ స్టేషన్లు, లైన్స్, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయబడుచున్నది. సిస్టంలు బలోపేతం చేసే పనులు కూడ చేపట్టడం జరిగినది.

**2.155: స్టోర్స్‌లో ఉన్న సామాగ్రి:-**
స్టోర్స్‌లో సామగ్రి ఉన్నా దానిని ఉపయోగించకుండా లైసెన్సీలు క్రొత్త సామాగ్రిని కొనుగోలు చేయుచున్నారు. అదనంగా చేయుచున్న ఈ వ్యయాన్ని తనిఖీ చేయాలి.

**లైసెన్సీల సమాధానము:-**
స్టోర్స్‌లో ఉన్న రోలింగ్ స్టాక్ సామగ్రి కాక కావలసిన సామగ్రికి మాత్రమే టెండర్లు పిలువబడినవి.

**2.156: ట్రాన్స్‌ఫార్మర్లను మార్చుట:-**
TSSPDCL లో రంగారెడ్డి సర్కిల్ లోని సబ్ స్టేషన్లలో కాంట్రాక్టర్ల కొరకు బోర్స్ ఏర్పాటు చేయబడినవి. అవసరమైతే టెండర్ల ద్వారా ట్రాన్స్‌ఫార్మరు మార్చబడును.
**లైసెన్సీల సమాధానము:-**
ట్రాన్స్‌ఫార్మర్ల ఎర్తింగ్ కోసం, మరియు సిబ్బంది నిత్యావసరాలకు బోర్ బావులు ఏర్పాటు చేయబడినవి. అవసరమైన చోట్ల ట్రాన్స్‌ఫార్మర్ల పెంపు కూడ చేయబడుచున్నది.

**2.157: క్రొత్త సబ్ స్టేషన్లలో ఉద్యోగుల నియామకము:-**
ఈ విషయంలో లైసెన్సీలు తగు చర్య తీసుకొనాలని కోరడమైనది.

**2.158: ఆన్‌లైన్ బిల్ సౌకర్యము:-**
TSSPDCL వివరాలతో కూడిన ఆన్ లైన్ బిల్ సౌకర్యము కలిగించడంలో విఫలమగుచున్నది. (KWh, KVAh, ఎనర్జీ ఛార్జీలు, ఇతర ఛార్జీలు, రావలసినవి మొత్తం) అన్ని వివరాలతో కూడిన ఆన్‌లైన్ బిల్లు అందేలా లైసెన్సీ పనిచేయాలని కోరడమైనది.

**లైసెన్సీల సమాధానము:-**

TSSPDCL వెబ్‌సైట్ ద్వారా అన్నీ వివరాలను పొందవచ్చును. వినియోగదారుడు నమోదు చేసుకొని login కావాలి. (www.tssouthernpower.in).

**2.159: O & M సిబ్బంది:-**

TSNPDCL పంపిణి నెట్‌వర్క్ అమలు చేయుటకు మరియు ప్రమాదాల నివారణకు గ్రామీణ ప్రాంతాలలో తన O & M సిబ్బందిని బలోపేతం చేయాలని అభ్యంతరదారుడు కోరినాడు. సబ్ స్టేషన్ ఆపరేటర్ల కొరత కారణంగా క్రొత్త సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం లేదు.

**లైసెన్సీల సమాధానము:-**

ఏజన్సీ ద్వారా సర్వీసును పొందడానికి ధ్రువీకరణ పొందినాము. దీని వలన వినియోగదారులకు సేవలు పనుల అమలు పెంపొందును. ప్రస్తుతమున్న 558 JLM ఉద్యోగాలను భర్తీ చేయుటకు లైసెన్సీ రాష్ట్ర ప్రభుత్వ అనుమతిని కోరినాడు. ఈ రంగంలో క్రొత్త సర్వీసులను పెంచుటకు 2,220 అదనపు పోస్టులను మంజూరు చేయాలని లైసెన్సీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినాడు.

**2.160: పనిచేయని DTRS ను మార్చుట:-**

పెద్దతుండ్ల గ్రామంలోని ఒక కాలనీలో పనిచేయని DTRS ను మార్చలేదని అభ్యంతరదారుడు తెలియచేసినారు. ఆ గ్రామం TSNPDCL పరిధిలోనిది.

**లైసెన్సీ సమాధానము:-**

పనిచేయని DTRS నిర్ణయించిన సమయంలోగా మార్చబడును. పెదతుండ్ల గ్రామంలో DTR పనిచేయని తేదీన అధికార కనెక్షన్‌లు లేనందున, అనధికార కనెక్షన్‌లను క్రమబద్దీకరణ చేసిన తరువాత DTR మార్చినాము.

**2.161:** లైసెన్సీలు ఏర్పాటు చేసిన స్తంభాలు నాణ్యమైనవి కావని అభ్యంతరదారుని అభిప్రాయము.

**లైసెన్సీ సమాధానము:-**

లైసెన్సీలు సరఫరాదారుని నుండి నిర్ణయించిన నాణ్యత కలిగిన విద్యుత్ స్తంభాలను కొనుగోలు చేయుచున్నారు. మన సివిల్ ఇంజనీర్లు పరీక్షించిన తరువాతనే వినియోగదారునికి పంపబడుచున్నవి.

**2.162:** TSNPDCL సిబ్బంది విద్యుత్ తీగలను మార్చుటకూ INR. 100 మొత్తాన్ని వసూలు చేసారని అభ్యంతర దారుడు తెలియచేసినాడు.

**లైసెన్సీల సమాధానము:-**

మీటర్లను మార్చుటకై వినియోగదారులనుండి ఎటువంటి ఛార్జీలు వసూలు చేయలేదు. అలా వసూలు చేసినట్లు మాదృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకుంటాము.

**2.163:** ఒప్పంద ఉద్యోగులకు EPF వర్తింప చేయాలని అభ్యంతరదారు లైసెన్సీకి విజ్ఞప్తి చేసినాడు.

**లైసెన్సీ సమాధానము:-**

ప్రొవిజన్ ప్రకారము అది పరిగణించబడును.

**2.164:** అభ్యంతరదారుడు క్రింది అంశాలను ప్రతిపాదించెను.

1. విద్యుత్ కనెక్షన్ తొలగించకపోయినా, తిరిగి కనెక్షన్ ఇచ్చే ఛార్జీలను వసూలు చేయుట.
2. పెనాల్టీ ఛార్జీలను ఎక్కువగా విధించుట.
3. విద్యుత్ వినియోగదారుల పట్ల సిబ్బంది ప్రవర్తన ఉచితంగా లేదు.

**లైసెన్సీ సమాధానము:-**

TSERC జారీ చేసిన ఛార్జీల ఉత్తర్వులోని ప్రొవిజన్స్ ప్రకారమే రీకనెక్షన్ ఛార్జీలు మరియు పెనాల్టీలు వసూలు చేయుచున్నాము. సిబ్బంది అందరికి వినియోగదారులతో ప్రవర్తించవలసిన తీరుపై ఖచ్చితమైన సూచనలు చేయడం జరిగింది.

**2.165: బిల్ వసూలు:-**

గడువు తేదీకి ముందు కనీసం రెండు సార్లు ఐనా గ్రామాలలో బిల్ వసూలు చేయు ఏర్పాట్లు చేయాలని అభ్యంతరదారు కోరినాడు.

**లైసెన్సీ సమాధానము:-**

ఇది RESCo కు సంబంధించినది.

**2.166:** WALTA ACT ను దృష్టియందుంచుకొని క్రొత్త విద్యుత్ కనెక్షన్‌లు విడుదల చేయలేదని అభ్యంతరదారు తెలిపాడు.

**లైసెన్సీ సమాధానము:-**

WALTA తో సంబంధం లేకుండా సంబంధ V.R.O ధ్రువీకరణ మీద వ్యవసాయ కనెక్షన్ విడుదల చేయబడును.

**కమీషన్ వైఖరీ:-**

జూలై, 2016 చివరలోగా లైసెన్సీలు ప్రజాభిప్రాయ సమావేశాలలో సమాధానమిచ్చిన విధంగా వెంటనే తగు చర్య తీసికొని, అభ్యంతరదారు వారీగా కార్యాచరణ నివేదికను సమర్పించాలని ఆదేశించడమైనది.

**2.167: వ్యవసాయ కనెక్షన్ సమస్యలు:-**

సరైన వ్రాతపూర్వక సాక్ష్యము లేకుండా ఒక వ్యక్తి పేరు మీద ఆమోదు అయిన వ్యవసాయ కనెక్షన్‌ను మూడో వ్యక్తి పేరుకు మార్చబడినది.

**లైసెన్సీ సమాధానము:-**

RESCO కు సంబంధించినది.

**2.168: ట్రాన్స్‌ఫార్మర్ సంఘాలకు చెల్లింపు:-**

ఒక వ్యవసాయ కనెక్షన్ తీసుకొనడానికి INR. 45000 మొత్తాన్ని ట్రాన్స్‌ఫార్మర్ సొసైటీలకు చెల్లించాలని రైతులను డిమాండు చేస్తున్నారని అభ్యంతరదారు తెలిపినాడు.

**లైసెన్సీల సమాధానము:-**

క్రొత్త వ్యవసాయ కనెక్షన్ విడుదల చేయడానికి ట్రాన్స్‌ఫార్మర్ సొసైటీకి DTR మీద ఎటువంటి హక్కులేదు. ట్రాన్స్‌ఫార్మర్ సొసైటి జోక్యము లేకుండా విద్యుత్ శాఖ వీలునుబట్టి DTR మీద వ్యవసాయ కనెక్షన్ ఇవ్వడానికి తగిన ఏర్పాటు చేయగలదు.

**2.169: వ్యవసాయ DTR ల సమస్య:-**

నియంత్రణ నిబంధన 4, 2003 ప్రకారము లైసెన్సీ తన స్వంత ఖర్చు మీద DTR లను సమకూర్చవలెను. వినియోగదారుడు డెవలప్‌మెంట్ ఛార్జీని మాత్రమే చెల్లించాలి. కాని లైసెన్సీలు దీనిని పాటించుట లేదు. లైసెన్సీలు తప్పక దీనిని పాటించాలి. వినియోగదారులకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించాలి.

**లైసెన్సీల సమాధానము:-**

నియంత్రణ 4, 2003 ప్రకారమే వ్యవసాయ DTR లు వినియోగదారులకు ఇవ్వడం జరుగుచున్నది. HT వినియోగదారులనుండి డెవలప్‌మెంట్ ఛార్జీలు వసూలు చేయబడును. CGRF & TERC సమావేశాలలో వినియోగదారులతో ఈ సమాచారం పంచుకొనుట జరిగినది. దీని విషయంలో వినియోగదారుల అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాము.

**2.170: స్వయంచాలిత స్టార్టర్:-**

వ్యవసాయ పంపుసెట్లకు స్వయంచాలిత స్టార్టర్ సౌకర్యాన్ని కొనసాగించాలని లైసెన్సీని అభ్యంతరదారుడు అభ్యర్థించినాడు.

**లైసెన్సీ సమాధానము:–**

స్వయంచాలి స్టార్టర్ల వలన కొంత సమయానికి అకస్మాత్తుగా సిస్టంపై లోడ్ పెరుగుతుంది. దాని వలన DTR మరియు ఫీడర్ ట్రింప్పింగ్ చెడిపోవును.

**2.171: వ్యవసాయానికి సరఫరా:–** పగటిపూట రెండు విడతలలో 9 గంటలు వ్యవసాయరంగానికి విద్యుత్ సరఫరా చేయాలని అభ్యంతరదారు లైసెన్సీని కోరినాడు.

**లైసెన్సీ సమాధానము:–**

లైసెన్సీలు పగటిపూట 9గంటలు వ్యవసాయరంగానికి విద్యుత్ సరఫరా చేయుటకు సిద్ధమై ఉన్నారు.

**2.172: వ్యవసాయ వినియోగదారులకు అదనపు మౌళిక సదుపాయాలను కల్పించుట:–**

TSNPDCL వ్యవసాయదారులకు ఎటువంటి అదనపు మౌళిక సదుపాయాలను కల్పించలేదని అభ్యంతరదారుని అభిప్రాయము.

**లైసెన్సీ సమాధానము:–**

లైసెన్సీ ఆ.సం. 2015 – 16 లో 11 KV లైన్, LT లైన్, & DTRs వంటి మౌళిక సదుపాయాలతో 37, 273 క్రొత్త వ్యవసాయ కనెక్షన్‌లను ఇచ్చినారు.

**కమీషన్ వైఖరి:–**

లైసెన్సీ ప్రజాభిప్రాయ సమావేశాలలో సమాధానము ఇచ్చిన విధంగా అభ్యంతరదారుని ఫిర్యాదు గురించి తగిన కార్యాచరణ చేయాలని ఆదేశించినాము.

**లంచగొండి తనము మరియు తదితర సమస్యలు:–**

**2.173: వ్యవస్థలో దుష్ప్రవర్తన:–**

ట్రాన్స్‌ఫార్మర్ల కేటాయింపు తప్ప వ్యవసాయ కనెక్షన్‌కు సంభందించిన అన్ని ఇతర పనులు రైతులు తమకు తామే చేసుకొనుచున్నారు. రైతులకు ఆ ఖర్చులను తిరిగి ఇవ్వడం లేదు. రైతులు చేసిన అన్ని పనులకు అయిన వ్యయాన్ని కాంట్రాక్టర్ల్ మరియు అధికారులు క్లెయించేస్తున్నారు. ఇంకా అధికారులు ప్రతి పనికి వివిధ రేట్లలో డబ్బులు ఇవ్వాలని రైతులను డిమాండు చేయుచున్నారు. కనుక ట్రాన్స్‌ఫార్మర్లను మీరే స్వయంగా జారీ చేయవలెను. కావలసిన తదితర సామాగ్రిని రైతులు బయటి కంపెనీల నుండి కొనుగోలు చేయుటకు అనుమతించి ఆ ఖర్చును తరువాత తిరిగి రైతులకు చెల్లించాలి. రైతులు చేసిన అన్ని పనుల ఖర్చును లైసెన్సీ రీ–ఇంబర్స్ క్రింద పొందాలి. ఈ రీ–ఇంబర్స్‌మెంట్ ప్రత్యక్షంగా రైతుల ఖాతాలకు బదిలీ కావాలి.

**లైసెన్సీ సమాధానము:–**

DTR నిర్మాణానికి కావలసిన సామాగ్రి నాణ్యతకొరకై వ్యవసాయ సర్వీసుల విడుదల TSSPDCL చేత చేయబడుచున్నది. DTR నిర్మాణ పనులు కాంట్రాక్టర్లు చూస్తున్నారు. వినియోగదారు ఎటువంటి సామాగ్రి కొనవలసిన అవసరం కాని లేదా కాంట్రాక్టర్‌కు డబ్బు ఇచ్చుటకాని చేయవలసిన అవసరం లేదు.

**2.174: కాంట్రాక్టు మీద స్వంత కార్లను ఉపయోగించుట:-**

లైసెన్సీ సంస్థలోని అధికారులు డ్యూటీపై కారులో ప్రయాణించవచ్చును. పరిశీలనలో తేలినది ఏమనగా చాలా మంది ఉద్యోగులు తమ స్వంత కార్లనే ఏదో ఒక కాంట్రాక్టర్ నుండి అద్దెకు తీసుకున్నట్లు తీసికొని కార్యాలయ మరియు తమ స్వంత పనులకు ఉపయోగిస్తున్నారు. అధికారులు తగిన చర్యలు తీసికొనాలని దాని వలన లైసెన్సీలకు చాలా డబ్బు ఆదా అవుతుందని కోరినారు.

**లైసెన్సీ సమాధానము:-**

ఈ సమస్య లైసెన్సీ దృష్టికి తీసికొని రావలెను.

**2.175: అవినీతి - లంచగొండితనమును అరికట్టుట:-**

లైసెన్సీ వ్యవస్థను మెరుగుపరచుటకు అవినీతిని అరికట్టాలని కోరడమైనది. విజిలెన్స్‌ను బలోపేతం చేయుట, ప్రతి CSC సెంటర్ వద్ద CCTV కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టవలెను. ఎటువంటి కేడర్ ఉద్యోగిపైన ఐనా వెంటనే తగిన చర్య తీసుకొనవలెను.

**లైసెన్సీ సమాధానము:-**

కొన్ని ICSC & CSC కేంద్రాల వద్ద CCTV కెమెరాలు ఏర్పాటు చేయబడినవి.

**కమీషన్ వైఖరి:-**

ఇరువురు లైసెన్సీల ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో చాలా మంది అభ్యంతరదారులు లంచగొండితనము, అవినీతి పెరిగిపోయిందని, లంచం ఇవ్వనిదే ఏ పనీ జరుగుటలేదని తెలిపినారు. కమీషన్ ఈ సమస్యను ప్రధానంగా గుర్తించి పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నది.

ఉభయ లైసెన్సీల CMD లు అవినీతిని అరికట్టు తీరుతామని సమాధానమిచ్చినారు. ప్రస్తుతం ఉన్న విజిలెన్స్ సరిపోదని దాన్ని ఇంకా బలోపేతం చేయాలని, అవినీతికి పాల్పడిని ఉద్యోగులను కఠినంగా శిక్షించాలని కమీషన్ అభిప్రాయపడినది.

**ప్రమాదాలు మరియు ఎక్స్-గ్రేషియా:-**

**2.176: కండక్టర్ స్నాపింగ్ పరిశీలించకపోవడం వలన ప్రమాదాలు:-**

గ్రామాలలో వ్యవసాయరంగ DTR లకు ఫ్యూజ్ బాక్స్‌లు లేదా AB స్విచ్‌లు ఉండవు. అక్కడ ఉండే DTR అంటే ఒక పెట్టె మాత్రమే. కండక్టర్ స్నాపింగ్ విషయంలో లైసెన్సీ లైన్ క్లియరెన్స్ (LC) ఇవ్వవలసి ఉంటుంది. అప్పుడు మాత్రమే ఆ సమస్య పరిష్కారమగును. గ్రామాలలో ప్రతి చిన్న సమస్య పరిష్కారానికి LC అవసరమౌతుంది. LC పొందడం అంత సులభం కాదు. మళ్ళీ స్నాప్ కండక్టర్‌ను మరమ్మత్తు చేసుకునేది రైతు. లైసెన్సీ సిబ్బందిదారు మరమత్తుచేయరు. లైన్ క్లియరింగ్ పొందడం ఆలస్యమయ్యే సరికి రైతులు పడిపోయిన కండక్టర్ల మరమ్మత్తుకు ప్రయత్నం చేసి ప్రమాదాలకు

లోనవుతున్నారు. 90 % కంటె వ్యవసాయ రంగ DTR లు సాంకేతికంగా సరిగా లేవు అనడం అతిశయోక్తి కాదు.

**లైసెన్సీ సమాధానము:-**

గౌరవ కమీషన్ ఆదేశించిన ప్రకారం TSSPDCL ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసికొన్నది. అవి ఎ) HVDS అమలు. బి) పాడైపోయిన లైన్లను సరిచేయుట, సి) AB స్విచ్‌లను సరిచేయుట, డి) పగిలిన విద్యుత్ స్తంభాలను తొలగించుట, ఇ) DTR లకు ఫ్యూజ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేయుట, ఎఫ్) రీకండక్టరింగ్ పై చర్యలు చేపట్టడం వలన గత 2 సంవత్సరాలతో పోలిస్తే ప్రమాదాలు చాలా వరకు తగ్గిపోయినవి.

ఇంజనీర్ల పర్యవేక్షణలో O & M సిబ్బంది లైన్ క్లియరింగ్ చేయును. ఇది సంక్లిష్టమైన భద్రతా చర్యలతో కూడిన సమస్య. సంబంధిత లైన్ మెన్‌ల కార్యాలయాలలో లభించే ఏర్పాటు చేయాలి. AE మరియు ADE ల సెల్‌ఫోన్ నంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి. అత్యవసర పరిస్థితిలో వినియోగదారులు 1912/LM/AM/ సబ్‌స్టేషన్ ఆపరేటర్లను సంప్రదించవలెను.

100 KVA, 63 KVA ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో స్టార్ రేటు కలిగిన 25 KVA DTR లు ఏర్పాటు చేయబడినవి.

**2.177:** కాల్వ తిరుపతి అనే వ్యక్తి విద్యుత్ ప్రమాదానికి లోనై తీవ్ర గాయాలతో హాస్పిటల్‌లో చేరినాడు. అతనికి లైసెన్సీ ఆర్థిక సహాయాన్ని అందించాలని అభ్యంతరదారు కోరినాడు.

**లైసెన్సీ సమాధానము:-**

ఈ సమస్య లైసెన్సీ పరిధిలో లేదు.

**2.178: ప్రమాదాల గురించిన తీర్మానము:-**

ప్రమాదాలకు గురైన వారి కుటుంబాలకు ఎక్స్-గ్రేషియా విడుదల చేసే పద్ధతిని తెలియచేయాలని అభ్యంతరదారు కోరినాడు.

**లైసెన్సీ సమాధానము:-**

అన్ని ప్రమాదాల కేసులు మూడు నెలల లోపు పరిశీలించి పరిష్కారం చేయబడును.

**2.179: ప్రమాద భాదితులకు పెండింగ్ ఎక్స్-గ్రేషియా చెల్లింపు:-**

ప్రమాద బాదిత కుటుంబాలకు పూర్తిగా పెండింగ్ ఎక్స్-గ్రేషియా మొత్తాన్ని చెల్లించాలని లైసెన్సీకి విజ్ఞప్తి చేసినారు. TERC ఉత్తర్వు తేదీ. 01.01.2016 ప్రకారము చెల్లించవలసిన I.N.R. 4.0 లక్షలు వెంటనే విడుదల చేయాలి. ఇది లభించే పద్ధతిని గురించి రైతులందరికీ తెలియచేయాలి.

**లైసెన్సీ సమాధానము:-**

ప్రమాదాలు మరియు ఎక్స్-గ్రేషియా చెల్లించే వివరాలు తెలియచేయడానికి లైసెన్సీ తగు చర్యలు

చేపట్టడం జరిగినది. ప్రమాదాల దరఖాస్తుల నివేదికకు ఆన్ లైన్ సిస్టం ఏర్పాటు చేయడమైనది. లైసెన్సీ ఇంతవరకే ప్రమాదాల నివేదిక గురించిన ఒక సిస్టం కలిగి ఉన్నాడు.

**2.180: మరణాలు సంభవించినపుడు నష్ట పరిహారం చెల్లించడంలో ఆలస్యం:-**

విద్యుత్ ప్రమాదాల కారణంగా ప్రజలు లేదా పశువులు చనిపోతే ఇచ్చే నష్ట పరిహారం విషయంలో పెండింగ్‌లో పెట్టడం కాని లేదా లైసెన్సీ భాద్యతను విస్మరించడం కాని జరుగుచున్నది. వీటి గురించి అసలు విచారణ అనేదే లేదు. గౌరవ కమీషన్ ఒక కమీషన్ వేసి వీటి గురించి సర్వే నిర్వహించాలని కోరడమైనది.

**లైసెన్సీ సమాధానము:-**

విద్యుత్ ప్రమాదాల కారణంగా మరణించిన ప్రజల లేదా పశువుల కుటుంబాలకు శాఖాపరమైన విచారణ తరువాత వెంటనే ఎక్స్-గ్రేషియా చెల్లించబడును.

**2.181: వ్యవసాయరంగ వినియోగదారుల తీవ్ర ప్రమాదాలు:-**

ప్రతి సంవత్సరం విద్యుత్ ప్రమాదాల కారణంగా మరణాలు సంభవించడం గౌరవ కమీషన్ దృష్టికి వచ్చింది. మరణాలు సంభవించవలసినది కాదు. విషాదకరమైన ఇటువంటి సంఘటనలు జరుగడం లైసెన్సీల భాద్యతా రాహిత్యాన్ని సూచిస్తున్నది. వ్యక్తుల మరణాలు 2013-14లో 436 నుండి 2014-15లో 454వరకు పెరిగినవి. 2015-16 మొదటి ఆరు మాసాలకే ఈ సంఖ్య 246కు చేరినది.

ఇటువంటి విషాద కరసంఘటనలు జరుగకుండా చూడాలని లైసెన్సీలను ఆదేశించాలని గౌరవ కమీషన్‌ను కోరడం జరిగినది. SPDCL ప్రాంతంలో మహబూబ్‌నగర్, మెదక్ మరియు నల్లగొండ సర్కిల్‌లలో 85 % కంటె ఎక్కువ మృత్యుకారకమైన తీవ్రమైన మానవ ప్రమాదాలు సంభవించినవి. NPDCL ప్రాంతంలో 50 % కంటె ఎక్కువగా విద్యుత్ ప్రమాదకారణంగా వ్యక్తి మరన సంఘటనలు వరంగల్ మరియు ఖమ్మం సర్కిళ్ళలో సంభవించినవి. ఈ ప్రదేశాలలో ఎక్కువగా వ్యవసాయ సర్వీసులు ఉన్నవి.

**లైసెన్సీల సమాధానము:-**

లైసెన్సీ ఋతుపవనాల ముందు తనిఖీతోపాటు వరుసగా ఫీడర్ వారీ తనిఖీ కూడ చేయుచున్నారు. పంపిణీ వ్యవస్థను మెరుగుపరచుటకొరకు ఈ క్రింది O & M పనులను కూడ చేపట్టినారు.

- ◆ పాడైపోయిన / చిరిగిపోయిన కండక్టర్లను మార్చుట.
- ◆వంగిపోయిన / త్రుప్పుపట్టిన విద్యుత్ స్తంభాలను మార్చుట.
- ◆ పరిమాణంలో చిన్నదైన కండక్టర్ మార్చుట.
- ◆ఎక్కువ అతుకులు కలిగిన కండక్టర్ మార్చుట.
- ◆పాడైపోయిన జంపర్లను మార్చుట.
- ◆లోపాలున్న AB స్విచ్‌లను బాగుచేయుట.
- ◆ తగినన్ని HT/LT లను ఏర్పాటు చేయుట.
- ◆లోప భూయిష్టమైన ఇన్సులేటర్లను మార్చుట.

**2.182:**

ప్రజాభిప్రాయ సమావేశాలలో రైతు ప్రతినిధులు చెప్పిన హృదయ విదారకమైన సంఘటనలు వినినప్పటికి, గౌరవ కమీషన్ ఛార్జీల ఉత్తర్వులో నిధులను కేటాయించినప్పటికి లైసెన్సీలు చలించలేదని తెలియుచున్నది. కమీషన్ ప్రమాద నివారణ చర్యలు తీసికొవాలని లైసెన్సీలను ఎప్పటికప్పుడు ఆదేశిస్తున్నది. కమీషన్ అట్లు ఆదేశించినా విచారించవలసినది ఏమనగా ప్రమాదాల సంఖ్య పెరుగుచూనే ఉన్నది. మూడో నియంత్రణ కాలానికి ఛార్జీల ఉత్తర్వులో ప్రతి లైసెన్సీకి రూ. 200 కోట్లు భద్రతా చర్యలు తీసుకొనుటకు ప్రత్యేక ప్రొవిజన్ ఏర్పాటు చేయడం జరిగింది. (పేజీ. నెం. 125) లైసెన్సీ తగు చర్య తీసుకొనాలని విజ్ఞప్తి చేయడమైనది.

**లైసెన్సీ సమాధానము:-**

గౌరవ కమీషన్ ఆదేశాల ప్రకారం TSSPDCL ప్రమాదాల నివారనకు ఈ క్రింది చర్యలు చేపట్టినది.

ఎ) HVDS అమలు చేయుట.

బి) సరిగాలేని తీగలను సరిచేయుట.

సి) AB స్విచ్‌లను బాగుచేయుట.

డి) పగిలిన స్తంభాలను మార్చుట.

ఇ) DTRలకు ఫ్యూజ్ కంట్రోల్ ఏర్పాటు చేయుట.

ఎఫ్) పై విధంగా చర్యలతోపాటు రీ-కండర్టింగ్ చేయుట వలన గత 2 సంవత్సరాలతో పోలిస్తే ప్రమాదాలు చాలా వరకు తగ్గినవి.

HVDS స్కీం క్రింద 25 KVA DTRలు, 100 KVA, 63 KVA ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంతో ఏర్పాటు చేయబడినవి.

**2.183:**

మరణ కారకమైన ప్రమాదాలనివారణకు లైసెన్సీలు తప్పక చర్యలు తీసికొనవలెను. కాని లైసెన్సీలు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఉదా॥ SPDCL 7.11 & 7.12 ఆదేశాల ప్రకారం పాడైపోయిన కండక్టర్లను మారుస్తున్నామని సిబ్బంది వ్యవసాయరంగములోని DTR ల ఫ్యూజ్‌ను మారుస్తున్నారని తెలిపినారు. (పేజీ. నెం. 16) ఇది అవాస్తవము. సుమారుగా 40 % తీవ్రప్రమాదాలు పాడైన కండక్టర్ల వలననే జరిగినవి. గ్రామాలలో చూస్తే వ్యవసాయ ()లకు మరియు ఫ్యూజ్‌బాక్సులు లేదా ఎబి స్విచ్‌లు లేనేలేవు. అక్కడ డిటిఆర్ అంటె ఒక పెట్టె మాత్రమే. ప్రతి చిన్న సమస్యకు ఎల్.సి అవసరము. కాని గ్రామాలలో ఎల్.సి పొందడం అంత సులభం కాదు. ఇక గ్రామాలలో రైతు స్వయంగా కండక్టర్‌ను బాగు చేసుకుంటాడు. సిబ్బంది ఎవరు రారు. బాగు చేయరు. ఎల్.సి పొందడం ఆలస్యమగును. కండక్టర్ బాగు కోసం కొందరు రైతులు ప్రయత్నించినపుడు విద్యుత్ ప్రమాదాలు జరుగుచున్నవి. 90 % కంటె ఎక్కువ వ్యవసాయ డి.టి.ఆర్.లు సాంకేతికంగా సరిగాలేవు.

**లైసెన్సీ సమాధానము:-**

ఇంజనీర్ల పర్యవేక్షణలో సంబంధిత O & M సిబ్బంది Line Clear చేసెదరు. ఇది భద్రతా చర్యలతో

కూడినది. సంబంధిత లైన్ మెన్ గ్రామపంచాయితీ కార్యాలయంలో ఫోన్లు, సెల్ ఫోన్ నంబర్లు పొందే సౌకర్యం ఉండాలి. AE & ADE ల సెల్ నెం. ప్రజలకు తెలియాలి. అత్యవసర పరిస్థితిలో రైతులు 1912/LM/AE సబ్–స్టేషన్ ఆపరేటర్లను సంప్రదించెదరు.

**2.184:–**

ఇంతకు క్రితం జరిగిన ప్రజావాణి సమావేశాలలో వాగ్దానం చేసిన ప్రమాదాల నివేదిక కొరకు విజ్ఞప్తి: 2015 – 16 సంవత్సరంలో జరిగిన ప్రజావాణి సమావేశాలలో SPDCL CMD ప్రమాదాలపై అధ్యయనం చేసి ఒక నివేదిక ఇస్తామని హామీ ఇచ్చారు. అభ్యంతరదారు ఆ రిపోర్టు సమర్పించుమని SPDCL ని కమీషన్ ఆదేశించాలని విజ్ఞప్తిచేసినాడు.

**లైసెన్సీ సమాధానము:–**

క్రమం తప్పకుండా ప్రమాదాల సమస్యపై సమీక్ష జరుపుచున్నాము. ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టుటకు INR 232.10 కోట్లు విడుదల చేసినది. దానితో ఈ పనులు చేయడం జరుగుచున్నది.

1) సరిగాలేని లైన్లు సరిచేయుట.
2) మధ్యంతర స్తంభాలను ఏర్పాటు చేయుట.
3) DTR ఉన్నచోట ఎర్తింగ్‌ను మెరుగుపరచుట.
4) AB స్విచ్‌ల ఏర్పాటు / రిపేర్.
5) లైన్ల రీకండక్టింగ్. కమీషన్ ఆదేశాల ప్రకారం వ్యక్తులు మృతి చెందిన సమయంలో ఎక్స్–గ్రేసియాను I.N.R. 4.0 లక్షలకు పెంచడం జరిగింది. TSSPDCL వెబ్‌సైట్‌నుండి మృతుడి వారసులు కావలసిన డాక్యుమెంట్లను పొందవచ్చును.

**కమీషన్ వైఖరి:–**

ఎ) లైసెన్సీ నిర్ణీత సమయంలో పెంచిన ఎక్స్–గ్రేసియా ఇవ్వాలని కమీషన్ ఆదేశించినది. ప్రజా సమావేశాలలో లైసెన్సీ వాగ్దానం చేసినాడు. అభ్యంతరదారు వారీగా అభ్యంతరాలపై లైసెన్సీ రిపోర్టు జులై, 2016 చివరలోగా కమీషన్‌కు సమర్పించాలి.

బి) లైసెన్సీ సిబ్బంది సరియైన విధంగా స్పందించినచో కొన్ని ప్రమాదాలను నివారించవచ్చును.

సి) ఋతు పవనాలకు ముందు మరియు క్రమం తప్పకుండా లైన్లను, మరియు సామాగ్రిని తనిఖీ చేసి ప్రమాదాలు నివారించాలని కమీషన్ ఆదేశించినది. దీనిపై కార్యాచరణ నివేదికను తయారు చేసి ఆగష్టు, 2016లోగా సమర్పించాలి.

డి) లైసెన్సీలు ప్రమాణాలతో కూడిన నాణ్యమైన పనులు చేసి ప్రమాదాలను అరికట్టవచ్చును.

**2.185: విద్యుత్ పొదుపు మరియు విజయాలు:–**

లైసెన్సీలు వారు చేస్తున్న విద్యుత్ పొదుపు చర్యలను తెలియచేసినారు. కాని ఇంత వరకు వారు చేసిన పొదుపు వివరాలు 2016 – 17లో వారు చేసే పొదుపు వివరాలు వాటి ప్రయోజనాలు తెలియచేయలేదు. ఆ వివరాలు తెలుపాలని అభ్యంతరదారు కోరినాడు.

**లైసెన్సీల సమాధానము:-**

లైసెన్సీ గృహ వినియోగదారుల డిమాండును తగ్గించుటకు DELP ను అమలు చేయనున్నది. LED బల్బులు ఏర్పాటు చేయుటవలన విద్యుత్‌ను ఆదాచేయవచ్చును.

+ 01-04-2016 (1st April 2016) వరకు LED బల్బులను పంపిణీ చేయలేదు. ఏప్రిల్ మరియు మే 2016 నెలల మధ& () బల్బులను పంపిణి చేయబడును.

+ మొత్తం సేకరించిన LED బల్బులు 4,66,426. ఇందులో TSSPDCL 2,07,39,247.60 ఖర్చు చేసి 2,78,006 బల్బులను సేకరించినది. ఇక TSNPDCL INR 1,40,56,132 ఖర్చుచేసి 1,88,420 బల్బులను సేకరించినది.

+ లైసెన్సీలు మాత్రమే ఆ ఖర్చును భరించారు.

+ క్రింద వివరించిన విధంగా LED బల్బుల నగర పంచాయతి వారీ పంపినీ జరిగింది.

**TSSPDCL పంపిణి వివరాలు:**

| **సర్కిల్** | | **నగర పంచాయతీ పేరు** | **పరిమాణము (సంఖ్య)** | **అధికారి** |
|---|---|---|---|---|
| మహబూబ్ నగర్ | | కల్వకుర్తి | 16,644 | AE/opn / కల్వకుర్తి |
| | | అచ్చంపేట | 12,528 | AE/opn / అచ్చంపేట |
| | | కొల్లాపూర్ | 11,500 | AE/opn / కొల్లాపూర్ |
| | | Ieeza | 12,510 | AE/opn/ Ieeza |
| | | బడేపల్లి | 16,306 | AE/opn / జడ్చర్ల |
| | | నాగర్ కర్నూల్ | 12,290 | AE/opn / నాగర్‌కర్నూల్ |
| | **మొత్తం** | | **81,778** | |
| నల్లగొండ | | దేవరకొండ | 16,018 | AE/opn / దేవరకొండ |
| | | హుజూరునగర్ | 19,448 | AE/opn / హుజూర్‌నగర్ |
| | **మొత్తం** | | **35,466** | |
| మెదక్ | | గజ్వేల్ | 20,400 | AE/opn / గజ్వేల్ |
| | | అంథోల్-జోగిపేట్ | 16,276 | AE/opn / అంథోల్-జోగిపేట్ |
| | | దుబ్బాక | 12,800 | AE/opn / దుబ్బాక |
| | **మొత్తం** | | **49,476** | |
| రంగారెడ్డి తూర్పు | | ఇబ్రహీంపట్నం | 10,720 | AE/opn / ఇబ్రహీంపట్నం |
| | | పెద్ద అంబర్‌పేట్ | 24,966 | AE/opn /పెద్దఅంబర్‌పేట్ |
| | **మొత్తం** | | **35,686** | |
| రంగారెడ్డి దక్షిణ | | బడంగ్‌పేట్ | 53,000 | AE/opn / లెనిన్ నగర్ |
| | | మేడ్చల్ | 22,600 | AE/opn / మేడ్చల్ |
| | **మొత్తం** | | **1,11,286** | |
| | | **పెద్ద మొత్తం** | **2,78,006** | |

**TSNPDCL వివరాలు:**

| పంచాయత్ | LED బల్బుల సంఖ్య | నగర పంచాయితీ | LED బల్బుల సంఖ్య |
|---|---|---|---|
| నర్సంపేట్ | 26,230 | హస్నాబాద్ | 11,588 |
| భూపాలపల్లి | 29,380 | వేములవాడ | 18,650 |
| పరకాల | 14,882 | పెద్దపల్లి | 23,626 |
| జమ్మికుంట | 16,928 | మధిర | 16,900 |
| హుజూరాబాద్ | 13,566 | సత్తుపల్లి | 16,700 |
| | **మొత్తం** | **1,88,420** | |

ప్రతి గృహమునకు 2 LED బల్బులు మాత్రమే ఇవ్వబడును. బల్బుకు రూ॥ 10 చొప్పున పంపిణీ ఛార్జీల క్రింద వసూలు చేయబడును.

**కమీషన్ వైఖరీ:–** అభ్యంతరానికి లైసెన్సీ ఇచ్చిన వివరాలు తగిన విధంగా ఉన్నవి.

**2.186: DTR కొనుగోలులో భద్రతా ప్రమాణాలు:–**

BIS-ISI సాంకేతిక ప్రమాణాలు పాటించకుండా హైద్రాబాద్ నగరంలో ఎవరు () నిర్మాణాలను మరియు ఫ్యూజ్ బాక్సులను ఉపయోగిస్తున్నారో TSSPDCL గుర్తించాలని అభ్యంతరదారు కోరినాడు.

**లైసెన్సీ సమాధానము:–**

ISI ప్రమాణాలు కలిగిన సామాగ్రిని CEA మార్గదర్శకాలను అనుసరించి సేకరించే ()సేకరణ పద్ధతిని TSSPDCL అనుసరిస్తున్నది. ఆ ప్రమాణాలను టెండర్లలో పేర్కొన్నాము. REC, CEA మరియు EA 2003 భద్రతా ప్రమాణాలను అనుసరించి సామాగ్రిని సేకరించి స్థాపించినాము. ప్రస్తుతము TSSPDCL 3 స్టార్ DTL లను సేకరిస్తున్నది.

**కమీషన్ వైఖరీ:–**

అభ్యంతరానికి లైసెన్సీ ఇచ్చిన సమాధానము సంతృప్తికరముగా ఉన్నది.

**2.187: ఒప్పంద ఉద్యోగులకు వేతనాలు:–**

గత మూడు మాసాల నుండి TSNPDCL కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలు రావడం లేదు.

**లైసెన్సీ సమాధానము:–**

సమస్య పరిష్కారమైనది. వారికి వేతనాలు ఇస్తున్నాము.

**కమీషన్ అభిప్రాయము:-**

ఇది కమీషన్ పరిధిలో లేదు.

**2.188: ఇంజనీర్ల పాత్ర:-**

ఆదాయం వసూలు చేయుటకు ప్రస్తుతము ఇంజనీర్లు నియమించబడినారు. ఇది AE లేదా ADE గౌరవాన్ని తగ్గించినట్లు అగును. వ్యవస్థలో ఒక వ్యక్తి యొక్క పాత్రను బట్టి పనిని కేటాయించవలెను. విద్యుత్ నష్టాలను తగ్గించే విధంగా ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వాలని కోరడమైనది.

**లైసెన్సీల సమాధానము:-**

AE & ADE లు సాంకేతికంగాను, ఆదాయ వసూలులోను ఉపయోగపడుచున్నారు. విద్యుత్‌శాఖ అభివృద్ధికి ఆదాయ వసూలు కూడ చాల ముఖ్యమైనది.

**కమీషన్ వైఖరి:-**

ఇంజనీర్లను ఉపయోగించుట అను అంశము కమీషన్ పరిధిలో లేదు. కమీషన్ లైసెన్సీల పనిని మాత్రమే సమీక్షించును.

**2.189: ఫిర్యాదుల పరిష్కారానికి అద్దెకు ఆటోలను వాడుట:-**

FOC క్రింద సమస్యలను వెంటనే పరిష్కరించడానికి అద్దెకు ఆటోలను తీసికొనడం జరిగింది. కాని వాటిని ఇప్పుడు ఉపయోగించుటలేదు. డ్రైవర్ లేకపోవడం, ఆటోలు పాడైపోవడం వలన అవి ఉపయోగ రహితంగా పడి ఉన్నవి. కార్మికులు తమ స్వంత మోటార్ సైకిలుపై ఫిర్యాదు వచ్చిన స్థలానికి వెళ్ళుచున్నారు. ఒక నెలకు రూ॥ 25,000 ఛార్జీతో ఆటోను తీసికొనుటకు బదులు నెలకు రూ॥10,000 ఛార్జీతో అద్దె మోటారు సైకిలును తీసికొనాలని కోరడం జరిగింది.

**లైసెన్సీల సమాధానము:-**

TSSPDCL విద్యుత్ సరఫరా ఆగిపోయిన సమయంలో ఫ్యూజ్‌ల బదిలీకి మరియు ట్రాన్‌ఫార్మర్ల మరమ్మత్తుకు ఈ ఆటోలను ఉపయోగించుచున్నారు. FOC కి ఇవి 24 గంటలు అందుబాటులో ఉండును. తీవ్రమైన వ్యతిరేక వాతావరణ పరిస్థితిలో ఈ ఆటో సామాగ్రిని తీసికొని వెళ్ళడానికి, ముగ్గురు వ్యక్తులు ప్రయాణించడానికి ఉపయోగపడుచున్నవి.

**2.190:**

ప్రజావాణి సమావేశాలలో తమకు వ్యతిరేకంగా మాట్లాడినారని చిట్యాల మండల గ్రామ ప్రజలపై TSNPDCL సిబ్బంది కక్ష సాధింపు చర్యలు అవలంభిస్తున్నారని అభ్యంతరదారుడు అభిప్రాయపడినాడు.

**లైసెన్సీల సమాధానము:-**

ఆ గ్రామం మామూలుగానే తనిఖీ చేయబడుచున్నది. లైసెన్సీ అధికారులు విద్యుత్ చౌర్యాన్ని అరికట్టుటకు తనిఖీలు చేయడం సహజము.

# అధ్యాయము - 3
# అమ్మకాల అంచనాలు

**విద్యుత్ అమ్మకాలు:-**

**3.1:** ఆ. సం. 2016-17లో లైసెన్సీ తన ప్రాంతంలో వివిధ వినియోగదారుల తరగతులకు సరఫరా చేయు విద్యుత్ అమ్మకాల అంచనాకు వాడిన పద్ధతి ఈ అధ్యాయంలో వివరించబడినది. 2016-17 అమ్మకాల అంచనా నిర్ణయానికి కమీషన్ ఉపయోగించిన పద్ధతిని కూడ ఈ అధ్యాయం వివరించును. దీని కోసం లైసెన్సీలు ఇచ్చిన డాటాను పరిశీలించడం జరుగును. ప్రజాసమావేశాలలో వివిధ వాటాదారులు ఇచ్చిన వ్రాతపూర్వక అభ్యంతరాలను / సూచనలను పరిగణనలోనికి తీసికొనడం జరుగును.

**అమ్మకాల అంచనాలు:-**

**3.2:** లైసెన్సీలు తమ ప్రాంతాలలో వివిధ వినియోగదారుల తరగతులకు ఆ. సం. 2016 - 17 సం॥రానికి 46,921 MU విద్యుత్ అమ్మకాలను అంచనా వేసిరి. లైసెన్సీలు ధోరణి మరియు తుది వినియోగము అను రెండు పద్ధతులను 2016-17 అమ్మకాలను అంచనా వేయుటకు వాడినారు.

**3.3:** ధోరణి పద్ధతిలో లైసెన్సీలు ప్రతి కేటగిరీ యొక్క చారిత్రక అమ్మకాల వృద్ధిరేటును పరిగణించినారు. CSRSను 5సంవత్సరాలకు 4 సంవత్సరాలకు మరియు 3 సంవత్సరాలకు ఆ.సం. 2010 - 11 నుండి H 1 ఆ.సం 2015-16 వరకు లెక్క కట్టినారు.

**3.4:** చారిత్రక వృద్ధిరేటు ఖచ్చితమైన అమ్మకాలను ఇవ్వలేకపోవుట వలన లైసెన్సీలు HT-I (పారిశ్రామిక), HT-IV (నీటిపారుదల వ్యవసాయం మరియు CPWS) మరియు HTV (రైల్వే ట్రాక్షన్) తరగతులకు అమ్మకాల అంచనాను తుది వినియోగపద్ధతిని అనుసరించి లైసెన్సీలు తయారు చేసినారు. దానికి కారణాలు:

◆ నీటి పారుదల సౌకర్యాలను అభివృద్ధి చేయుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం LT స్కీం ఆ.సం. 2015-16 నుండి చేపట్టినది.

◆ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ఇండ్లకు త్రాగునీటిని అందించుటకు తెలంగాణ త్రాగునీటి పథకము "భగీరథ మిషన్" ప్రవేశపెట్టినది.

◆ క్రొత్త పరిశ్రమలను ఆకర్షించుటకు రాష్ట్ర ప్రభుత్వం TS-iPass పద్ధతిని ప్రవేశపెట్టినది.

◆ హైద్రాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టును వేగవంతం చేయుట. ప్రస్తుత సంవత్సరములో రెండు కారిడార్లను ఏర్పాటు చేసినారు.

◆ అదనపు అమ్మకాలు లేకుండా వ్యవసాయానికి 9 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని లైసెన్సీలు తెలిపినారు.

**ఆ.సం. 2016-17కు లైసెన్సీ చేసిన తరగతుల వారీ అమ్మకాల అంచనా క్రింది పట్టికలో ఇవ్వబడినది.**

**పట్టిక - 1: లైసెన్సీ 2016-17కు చేసిన తరగతి వారీ అమ్మకాల అంచనా (MU)లో**

| వినియోగదారుని క్యాటగిరి | SPDCL | NPDCL | మొత్తం |
|---|---|---|---|
| LT క్యాటగిరి | 18,966 | 9,287 | 28,253 |
| క్యాటగిరి I (A & B) - గృహ | 7,676 | 3,147 | 10,823 |
| క్యాటగిరి II (A,B,C&D) - గృహేతర / వాణిజ్య | 2,315 | 628 | 2,943 |
| క్యాటగిరి III - పారిశ్రామిక | 859 | 266 | 1,125 |
| క్యాటగిరి IV(A&B) - కుటీర పరిశ్రమలు - దోభీ గాట్స్ | 10 | 7 | 16 |
| క్యాటగిరి V(A&B) - నీటి పారుదల మరియు వ్యవసాయం | 7,185 | 4,905 | 12,090 |
| క్యాటగిరి VI(A&B) - స్థానిక సంస్థలు, వీధి దీపాలు మరియు &PWS | 855 | 293 | 1,148 |
| క్యాటగిరి VII (A&B) - సాధారణ ఉద్దేశ్యము | 66 | 41 | 107 |
| క్యాటగిరి VIII - తాత్కాలిక సరఫరా | 1 | - | 1 |
| | | | |
| HT - కేటగిరి 33KV | 5,181 | 1,392 | 6,573 |
| HT-I - ఇండస్ట్రీ సెగ్రేటడ్ | 3,449 | 563 | 4,012 |
| HT-I(B) - ఫెర్రో - అల్లాయస్ | - | - | - |
| HT-II - ఇతరులు | 1,501 | 102 | 1,603 |
| HT-III - విమానాశ్రయాలు, రైల్వేలు మరియు బస్‌స్టేషన్లు | 7 | 8 | 15 |
| HT-IV(A) - ఎత్తిపోతల పథకం - వ్యవసాయం | 34 | 23 | 57 |
| HT-IV(B) CP - నీటి సరఫరా పథకాలు | 58 | 51 | 110 |
| HT-VI - టౌన్‌షిప్స్ - రెసిడెన్సియల్ కాలనీలు | 94 | 16 | 109 |
| HT - తాత్కాలిక సరఫరా | 39 | - | 39 |
| HT - RESCOS | - | 628 | 628 |
| | | | |
| HT - కేటగిరి 33KV | 5,586 | 488 | 6,074 |
| HT-I - ఇండస్ట్రీ సెగ్రేటడ్ | 4,847 | 204 | 5,051 |
| HT-I(B) - ఫెర్రో - అల్లాయస్ | 58 | 44 | 103 |
| HT-II - ఇతరులు | 597 | 20 | 617 |
| HT-III - విమానాశ్రయాలు, రైల్వేలు మరియు బస్‌స్టేషన్లు | - | - | - |
| HT-IV(A) - ఎత్తిపోతల పథకము మరియు వ్యవసాయం | 25 | 23 | 48 |
| HT-IV(B) CP - నీటి సరఫరా పథకాలు | 4 | 95 | 99 |

| | | | |
|---|---|---|---|
| HT-VI – పట్టణ ప్రాంతాలు మరియు రెసిడెన్సియల్ కాలనీలు | 44 | 44 | 88 |
| HT – తాత్కాలిక సరఫరా | 11 | – | 11 |
| HT - RESCOS | – | 58 | 58 |
| | | | |
| HT – క్యాటగిరి 132KV | 3,931 | 2,089 | 6,020 |
| HT-I – ఇండస్ట్రీ సెగ్రేటడ్ | 2,471 | 658 | 3,129 |
| HT-I(B) – ఫెర్రో అల్లాయస్ | 180 | – | 180 |
| HT-II – ఇతరులు | 61 | 2 | 63 |
| HT-III – విమానాశ్రయాలు, రైల్వేలు మరియు బస్‌స్టేషన్లు | 78 | – | 78 |
| HT-IV(A) – ఎత్తిపోతల పథకము మరియు వ్యవసాయం | 792 | 888 | 1,680 |
| | | | |
| **వినియోగదారుని క్యాటగిరి** | SPDCL | NPDCL | **మొత్తం** |
| HT-IV(B) CP – నీటి సరఫరా పథకాలు | 104 | – | 104 |
| HT-V – రైల్వే ట్రాక్షన్ | 246 | 451 | 697 |
| HT-VI – టౌన్ షిప్స్ మరియు రెసిడెన్సియల్ కాలనీలు | – | 90 | 90 |
| HT – తాత్కాలిక సరఫరా | – | – | – |
| **మొత్తం అమ్మకాలు** | **33,665** | **13,255** | **46,921** |

ఆ. సం. 2016–17 సంవత్సరానికి తరగతి వారీ అమ్మకాలను కమీషన్ ధ్రువీకరించుటకు ఆధారము.

**3.6:** లైసెన్సీలు సమర్పించిన అమ్మకాల అంచనాలను చారిత్రక వృద్ధిరేట్లను మరియు అదనపు సమాచారంపై ఆధారపడి కమీషన్ క్షుణ్ణంగా పరిశీలించినది. కమీషన్ లైసెన్సీల ప్రతిపాదనలను పరిణలించి డిస్కంల అన్ని క్యాటగెరీల అమ్మకాల అంచనాలను, (క్రింద పేర్కొనిన క్యాటగెరీలు తప్ప) ఆమోదించినది.

- LT-I గృహ
- LT-II గృహేతర
- LT-V వ్యవసాయం
- HT-I(A) పారిశ్రామిక
- HT-III విమానాశ్రయాలు, బస్‌స్టేషన్లు, రైల్వేలు
- HT-IV ప్రభుత్వ ఎత్తిపోతల పథకము మరియు వ్యవసాయము
- HT-V రైల్వే ట్రాక్షన్ మరియు హైద్రాబాద్ మెట్రో రైలు
- HT RESCOS

**3.7:** పైన పేర్కొన్న క్యాటగెరీల అమ్మకాల అంచనాల నిర్ణయానికి సంబంధించిన ముఖ్యాంశాల వివరాలు క్రింది పేరాలలో వివరించబడినవి – మీటర్ ఉన్న అమ్మకాలు.

**3.8: LT-I గృహ:-**

ఆ. సం. 2016 – 17కు కమీషన్ జనవరి 2016 వరకు జరిగిన వాస్తవ అమ్మకాలను పరిగణనలోనికి తీసికొని గత వృద్ధి ధోరణులను ఉపయోగించి ఈ క్యాటగెరీ క్రింద ఉన్న అమ్మకాల అంచనాను సంస్కరించినది. కమీషన్ లైసెన్సీలు ప్రతిపాదించిన గృహ క్యాటగెరీ అమ్మకాల అంచనా 10,823 MU ను 10,864 MU గా సవరించింది. ధ్రువీకరించిన డిస్కం వారీగా అమ్మకాలు క్రింది విధంగా ఉ న్నవి.

**పట్టిక – 2: LT-I కమీషన్ ధ్రువీకరించిన గృహ అమ్మకాలు 2016 – 17**

| **క్యాటగెరీ** | **కమీషన్ ధ్రువీకరించినది** | | |
|---|---|---|---|
| | TSSPDCL | TSNPDCL | **మొత్తం** |
| **గృహ అమ్మకాలు మొత్తం** | **7,749** | **3,115** | **10,864** |

**3.9: LT-II గృహేతర / వాణిజ్య:-**

2016–17 సంవత్సరానికి లైసెన్సీ 10 % కన్న ఎక్కువ వృద్ధిరేటును నిశ్చయించినాడు. గత నాలుగు సంవత్సరాలనుండి లైసెన్సీ సాధించిన వృద్ధిరేటు 6 % కంటె తక్కువే అని కమీషన్ పరిశీలనతో తేలింది. లైసెన్సీ ఏరియాలో వాణిజ్య చర్యలను పరగణించి కమీషన్ అన్ని క్యాటగెరీలకు 7 % వృద్ధిరేటును అనుమతించినది. దీనిని అనుసరించి కమీషన్ లైసెన్సీలు ప్రతిపాదించిన 2,943 MU అమ్మకాల అంచనాకు బదులుగా ఈ క్యాటగెరీల అమ్మకాలను 2,912 MU గా సవరించినది. డిస్కం వారీగా అమ్మకాలను క్రింది విధంగా ధ్రువీకరించనైనది.

**పట్టిక – 3: LT-II గృహేతర అమ్మకాలు 2016 – 17 కమీషన్ ధ్రువీకరించినవి.**

| **కేటగిరి** | **కమీషన్ ధ్రువీకరించినది** | | |
|---|---|---|---|
| | **TSSPDCL** | **TSNPDCL** | **మొత్తం** |
| **గృహేతర / వాణిజ్య అమ్మకాల మొత్తం** | **2,300** | **612** | **2,912** |

**3.10: HT-I(A) పారిశ్రామిక:-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క క్రొత్త పారిశ్రామిక విధానము అనుసరించి గత అమ్మకాల ధోరణి ఆధారంగా చేసుకొని కమీషన్ రెండు సంవత్సరాలలో లైసెన్సీ ఎటువంటి R&C ప్రామాణికతలను విధించకపోవడం వలన 11KV మరియు 33 KV వోల్టేజికి రెండు సంవత్సరాల లైసెన్సీల CAGR ను పరిగణించినది. 132 KV అమ్మకాల ధ్రువీకరణ విషయంలో కమీషన్ డిస్కంల అమ్మకాల అంచనాను అంగీకరించినది. ప్రతిపాదించిన 12,192 MU కాకుండా 2016 – 17కు సవరించిన అమ్మకాలు 11,557 MU గా ఉన్నది. డిస్కం వారీ ధ్రువీకరించిన అమ్మకాలు క్రింది విధంగా ఉన్నవి.

**పట్టిక – 4: HT-I కమీషన్ ధ్రువీకరించిన అమ్మకాలు 2016 – 17** (MU)**లో**

| HT-I – పారిశ్రామిక | కమీషన్ ధ్రువీకరించినవి | | |
|---|---|---|---|
| | TSSPDCL | TSNPDCL | **మొత్తం** |
| 11 KV | 3,129 | 558 | 3,686 |
| 33 KV | 4,505 | 203 | 4,708 |
| 132 KV | 2,498 | 665 | 3,163 |
| **మొత్తం** | **10,132** | **1,426** | **11,557** |

**3.11:** HT-III **విమానాశ్రయాలు, బస్‌స్టేషన్లు మరియు రైల్వేలు:–**

చారిత్రక వృద్ధిరేటుతో పోలిస్తే కమీషన్ 2016 – 17 అమ్మకాల అంచనాలో పరిశీలించినది ఎక్కువ వృద్ధిరేటును పరిగణించుట. కమీషన్ క్షుణ్ణంగా పరిశీలించి అమ్మకాల అంచనాను తక్కువగా ఉండునట్లు సవరించినారు. డిస్కం వారీ ధ్రువీకరించిన అమ్మకాలు క్రింది విధంగా ఉన్నవి.

**పట్టిక – 5:** HT-III **విమానాశ్రయాలు, బస్‌స్టేషన్లు మరియు రైల్వేస్టేషన్లు కమీషన్ ధ్రువీకరించిన అమ్మకాలు 2016–17** (MU)**లో**

| HT-III **విమానాశ్రయాలు, బస్‌స్టేషన్లు మరియు రైల్వేలు** | | **కమీషన్ ధ్రువీకరించినవి** | |
|---|---|---|---|
| | TSSPDCL | TSNPDCL | **మొత్తం** |
| 11 KV | 6 | 8 | 14 |
| 33 KV | – | – | – |
| 132 KV | 67 | – | 67 |

**3.12: HT IV ప్రభుత్వ ఎత్తిపోతల పథకాలు మరియు వ్యవసాయం:–**

గత సంవత్సరాల కంటె డిస్కంల అమ్మకాల అంచనాలు ఎక్కువగా ఉన్నవని కమీషనర్ పరిశీలనలో తేలినది. రాష్ట్రంలో ఎత్తిపోతల పథకాలు పూర్తికావడంపైన ఈ క్యాటగెరీ అమ్మకాలు ఆధారపడి ఉన్నవి. ప్రతి L 1 పథకము అభివృద్ధిని మరియు గత రెండు సంవత్సరాల వాస్తవ అమ్మకాలను పరిశీలించి కమీషన్ 2016 – 17 సంవత్సరానికి అన్ని వోల్టేజిలకు కలిపి లైసెన్సీలు ప్రతిపాదించిన 1785 MU కు బదులుగా అమ్మకాల అంచనాను 1164 MU కు సవరించినది. డిస్కం వారీగా ధ్రువీకరించిన అమ్మకాలు క్రింద ఇవ్వబడినవి.

**పట్టిక – 6:** HTIV **ప్రభుత్వ ఎత్తిపోతల పథకాలు మరియు వ్యవసాయ అమ్మకాలు కమీషన్ ధ్రువీకరించినవి ఆ.సం.2016-17** (MU)**లో**

| **క్యాటగెరి** | **కమీషన్ ధ్రువీకరించినది** | | |
|---|---|---|---|
| | TSSPDCL | TSNPDCL | **మొత్తం** |
| **ప్రభుత్వ ఎత్తిపోతల పథకాలు మరియు వ్యవసాయ అమ్మకాలు మొత్తం** | **764** | **400** | **1164** |

**3.13: HTV – రైల్వే ట్రాక్షన్:-**

ఈ క్యాటగెరీ క్రింద లైసెన్సీ ప్రతిపాదించిన "రైల్వేల కొరకు అంచనా అమ్మకాలు" ఉత్తర్వులో ఉన్నవి. వాటినే కమీషన్ ధ్రువీకరించినది.

క్రింది అంశాల ఆధారంగా హైద్రాబాద్ మెట్రోరైల్ గురించి TSSPDCL ప్రతిపాదించిన అమ్మకాలను కమీషన్ పరిశీలించినది.

+ ఈ కేటగిరి క్రింద అవసరమైన అమ్మకాలను నిర్ణయించుటకు మూడు కారిడార్ల నూతన అభివృద్ధిని పరిగణనలోనికి తీసికొనడం జరిగింది.

◆ 2015-16లో జనవరి వరకు సాధించిన అమ్మకాలను ప్రస్తుత లోడ్ నైష్పత్తికంగా పరిగణించడం జరిగింది.

**3.14:** లైసెన్సీ ప్రతిపాదించిన 79 MU కు భిన్నంగా కమీషన్ HMR వినియోగాన్ని 37KV గా నిర్ణయించినది. రైల్వే ట్రాక్షన్ మరియు మెట్రోరైల్‌కు మొత్తం అమ్మకాలను కమీషన్ 696 MU గా ధ్రువీకరించినది. డిస్కం వారీ ధ్రువీకరించిన అమ్మకాలు క్రింద ఇవ్వబడినవి.

**పట్టిక – 7: HTV రైల్వేట్రాక్షన్ అమ్మకాలు 2016-17 కమీషన్ ధ్రువీకరించినవి.**

| **క్యాటగెరీ** | **కమీషన్ ధ్రువీకరించినవి** | | |
|---|---|---|---|
| | TSSPDCL | TSNPDCL | **మొత్తం** |
| **రైల్వేట్రాక్షన్ అమ్మకాలు** | **246** | **451** | **696** |

**3.15: HT RESCOS:** RESCO ప్రస్తుతం TSNPDCL ప్రాంతంలో ఉన్నది. అది 11KV మాత్రమే సరఫరా పొందుచున్నది. కావున RESCO యొక్క 33KV వద్ద వినియోగాన్ని 11KV వద్ద RESCO వినియోగముగా పరిగణించడం జరిగింది. ఐనా RESCO కు మొత్తం అమ్మకాలు లైసెన్సీలు ప్రతిపాదించినట్లుగానే ఉన్నవి. 685 MU అమ్మకమును కమీషన్ ధ్రువీకరించినది.

**3.16: మీటర్ లేని అమ్మకాలు:**

**LT-V వ్యవసాయం:**

ఇద్దరు లైసెన్సీలు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అనుసరించి వ్యవసాయ రంగానికి సరఫరా సమయాన్ని ప్రస్తుత 7 గంటల నుండి 9 గంటలకు పెంచినారు. కాని ఎటువంటి అదనపు అమ్మకాలను ప్రతిపాదించలేదు. 2016 – 17 సంవత్సరానికి లైసెన్సీలు అమ్మకాలు అంచనాకు 2015 – 16 సంవత్సరం కన్న 3.6 % నామమాత్రపు అభివృద్ధిని ఉపయోగించినారు.

**3.17:**

కమీషన్ లైసెన్సీలు సమర్పించిన డాటా అనగా ISI విధానాన్ని బట్టి ప్రతినెల తయారు చేసిన వాస్తవ అమ్మకాల డాటాను పరిశీలించినది సమర్పించిన ఆ డాటాలో ఎన్నో లోపాలను కమీషన్ గుర్తించినది. ఒకే మీటర్ లేదా ఒకే ట్రాన్‌ఫార్మర్ యొక్క క్రమంగా 12 నెలల మీటర్ రీడింగ్ లేదు. కావున సంవత్సరములో మొత్తం వినియోగం తెలియుట లేదు.

**3.18:**

ట్రాన్స్‌ఫార్మర్ మీటర్ రీడింగ్‌ను బట్టి వినియోగము ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటి కంటె ఎక్కువ ఉన్నట్లు పరిశీలనలో తేలింది.

**3.19:**

పై కారణాల వలన లైసెన్సీలు అవలంభించిన ISI విధానముపై కమీషన్ ఎటువంటి సమాధానము ఇవ్వలేదు. దానికి బదులుగా కమీషన్ క్రింది అంశాలను పరిగణనలోనికి తీసికొని వ్యవసాయ వినియోగాన్ని అంచనా వేసినది.

◆ 31-03-2015 తేదీన గల సర్వీసు కనెక్షన్స్ మరియు కెపాసిటిని లైసెన్సీల అమ్మకాల డాటా నుండి పరిగణించడం జరిగింది.

◆ 2015 - 16లో జనవరి వరకు విడుదల చేసిన కనెక్షన్‌ల సంఖ్య.

◆ మొత్తం కనెక్షన్‌ల సంఖ్య కెపాసిటితో సహ లెక్క కట్టడమైనది.

◆ పై డాటా నుండి ఒక పంపుసెట్ యొక్క సగటు కెపాసిటి లెక్క కట్టడం జరిగింది.

◆ ఆ ప్రాంతంలోని పంటల మీద ఆధారపడి ఒక పంపుసెట్టుకు ఉపయోగించిన సరఫరా గంటలు లైసెన్సీవారీగా పరిగణనలోనికి తీసికొనుట జరిగినది.

◆ 2016 - 17 సంవత్సరానికి వినియోగాన్ని అంచనా వేయుటకు 2015-16 సంవత్సరపు ధ్రువీకరించిన వార్షిక వినియోగాన్ని HP ఒక్కటికి KWh లో పరిగణనలోనికి తీసికొనుట జరిగినది.

**3.20:**

కమీషన్ గత సంవత్సరం ధ్రువీకరించిన వినియోగాన్ని మరియు ఆ. సం॥ అదనపు వృద్ధిరేటును పరిగణనలోనికి తీసికొని వ్యవసాయ వినియోగాన్ని లెక్కించినది.

కమీషన్ ISI విధానం క్రింద లభ్యమైన పరిమిత డాటాను పరిశీలించి అంచనాలను సరిచేసింది.

**పట్టిక - 8: LTV వ్యవసాయ అమ్మకాలు 2016 - 17 కమీషన్ ధ్రువీకరించినవి (MU)లో.**

| క్యాటగెరి | కమీషన్ ధ్రువీకరించినవి | | |
|---|---|---|---|
| | TSSPDCL | TSNPDCL | **మొత్తం** |
| **వ్యవసాయ అమ్మకాలు మొత్తం** | **6,946** | **4,589** | **11,535** |

**3.21:**

పై పట్టిక ఆధారంగా 2016 – 17 సంవత్సరానికి కమీషన్ ధ్రువీకరించిన మొత్తం అమ్మకాలు 45,118MU. క్రింది పట్టిక దాని సారాంశమే.

**పట్టిక – 9: 2016–17 అమ్మకాల అంచనా కమీషన్ ధ్రువీకరించినది (MU)లో**

| **వినియోగదారుని క్యాటగెరి** | SPDCL | NPDCL | **మొత్తం** |
|---|---|---|---|
| LT క్యాటగెరి | 18,785 | 8,923 | 27,709 |
| క్యాటగెరి I (A & B) – గృహ | 7,749 | 3,115 | 10,864 |
| క్యాటగెరి II (A & B) – గృహేతర / వాణిజ్య | 2,300 | 612 | 2,912 |
| క్యాటగెరి III (A & B) – పారిశ్రామిక | 859 | 266 | 1,125 |
| క్యాటగెరి IV (A & B) – కుటీర పరిశ్రమ – దోభీగాట్స్ | 10 | 7 | 16 |
| క్యాటిగెరి V (A&B&C) – నీటిపారుదల మరియు వ్యవసాయం | 6,946 | 4,589 | 11,535 |
| క్యాటగెరి VI (A & B) – స్థానిక సంస్థలు, వీధి దీపాలు &PWS | 855 | 293 | 1,148 |
| క్యాటగెరి VII (A & B) – సాధారణ ఉద్దేశ్యము | 66 | 41 | 107 |
| క్యాటగెరి VIII (A & B) – తాత్కాలిక సరఫరా | 1 | – | 1 |
| | | | |
| HT క్యాటగెరి 11 KV | 4,854 | 1,435 | 6,289 |
| HT-I – ఇండస్ట్రీ సెగ్రేటెడ్ | 3,129 | 558 | 3,686 |
| HT-I(B) – ఫెర్రో అల్లాయస్ | – | – | – |
| HT-II – ఇతరులు | 1,501 | 102 | 1,603 |
| HT-III – విమానాశ్రయాలు, రైల్వేలు మరియు బస్‌స్టేషన్లు | 6 | 8 | 15 |
| HT-IV(A) – ఎత్తిపోతల స్కీం మరియు వ్యవసాయం | 28 | 14 | 42 |
| HT-IV(B)CP – నీటి సరఫరా పథకాలు | 58 | 51 | 110 |
| HT-VI – పట్టణాలు మరియు రెసిడెన్సియల్ కాలనీలు | 94 | 16 | 109 |
| HT – తాత్కాలిక సరఫరా | 39 | – | 39 |
| HT-RESCOS | – | 685 | 685 |
| | | | |
| HT – క్యాటగెరి 33 KV | 5,294 | 428 | 5,722 |
| HT-I – ఇండస్ట్రీ సెగ్రేటెడ్ | 4,505 | 203 | 4,708 |
| HT-I(B) – ఫెర్రో అల్లాయస్ | 58 | 44 | 103 |
| HT-II – ఇతరులు | 606 | 20 | 626 |
| HT-III – విమానాశ్రయాలు, రైల్వేలు మరియు బస్‌స్టేషన్లు | – | – | – |

| | | | |
|---|---|---|---|
| HT-IV(A) – ఎత్తిపోతల స్కీం మరియు వ్యవసాయం | 65 | 22 | 87 |
| HT-IV(B) CP – నీటి సరఫరా పథకాలు 4 | 95 | 99 | |
| HT-VI – టౌన్‌షిప్స్ మరియు రెసిడెన్సియల్ కాలనీలు | 44 | 44 | 88 |
| HT – తాత్కాలిక సరఫరా | 11 | - | 11 |
| | | | |
| HT – క్యాటగెరి 132 KV | 3,826 | 1,572 | 5,398 |
| HT-I – ఇండస్ట్రీ సెగ్రేటెడ్ | 2,498 | 665 | 3,163 |
| HT-I(B) – ఫెర్రో అల్లాయస్ | 180 | - | 180 |
| HT-II – ఇతరులు | 61 | 2 | 63 |
| HT-III – విమానాశ్రయాలు, రైల్వేలు మరియు బస్‌స్టేషన్లు | 67 | - | 67 |
| HT-IV(A) – ఎత్తిపోతల స్కీం మరియు వ్యవసాయం | 670 | 364 | 1,035 |
| HT-IV(B) CP – నీటి సరఫరా పథకాలు | 104 | - | 104 |
| HT-V(A) – రైల్వే ట్రాక్షన్ | 209 | 451 | 660 |
| HT-V(B) HMR ట్రాక్షన్ | 37 | - | 37 |
| HT-VI – టౌన్‌షిప్స్ మరియు రెసిడెన్సియల్ కాలనీలు | - | 90 | 90 |
| HT – తాత్కాలిక సరఫరా | - | - | - |
| **మొత్తం అమ్మకాలు** | **32,759** | **12,358** | **45,118** |

TSSPDCL, TSNPDCL ధ్రువీకరించిన అమ్మకాలు రాష్ట్రం మొత్తానికి అనుబంధం I, J & K లో ఉన్నవి.

# అధ్యాయము - 4

# విద్యుత్ కొనుగోలు ఆవశ్యకత మరియు లభ్యత

**పరిచయము**

**4.1:**

ఈ అధ్యాయంలో కమీషన్ లైసెన్సీలు సమర్పించిన విద్యుత్ కొనుగోలు ఆవశ్యకతను పరిశీలించినది. ప్రజాభిప్రాయ సమావేశాలలో వివిధ వాటాదారులు వ్రాతపూర్వకంగా ఇచ్చిన అభ్యంతరాలను / సూచనలను పరిగణనలోనికి తీసికొని 2016 - 17 సంవత్సరానికీ లైసెన్సీల విద్యుత్ కొనుగోలు ఆవశ్యకతను నిర్ణయించడం జరిగినది.

**విద్యుత్ ఆవశ్యకత:**

**4.2:**

లైసెన్సీలు ధ్రువీకరించిన ట్రాన్స్‌మిషన్ మరియు వోల్టేజి వారీ నష్టాలను (ఆ. సం॥ మూడోనియంత్రణ కాలానికి ట్రాన్స్‌మిషన్ మరియు పంపిణి ఛార్జీల ఉత్తర్వులలోని) స్థూల అమ్మకాలతో అనుసంధానం చేసి విద్యుత్ కొనుగోలు ఆవశ్యకతను నిర్ణయించినారు. కావలసిన విద్యుత్ అంచనాలో CGS నుండి కొనిన విద్యుత్ వలన బహిర్గత నష్టాన్ని కూడ లెక్కలోనికి తీసికొన్నాము. లైసెన్సీలు సమర్పించిన ప్రతిపాదనను బట్టి నష్టాల మొత్తాన్ని క్రింది పట్టికలో చూపబడినది.

**పట్టిక -10: లైసెన్సీ ప్రతిపాదనను బట్టి 2016 - 17 వోల్టేజి (Voltage) వారీ నష్టాలు:**

| **నికర పని** | **TSSPDCL** | **TSNPDCL** |
|---|---|---|
| పంపిణి - 33 KV | 3.99 % | 4.00 % |
| పంపిణి - 11 KV | 4.50 % | 4.23 % |
| పంపిణి - LT | 5.50 % | 5.50 % |
| TS TRANSCO | 4.01 % | 4.01 % |
| PGCIL | 3.44 % | 3.44 % |

**4.3:**

ఆ. సం. 2016 - 17 రిటైల్ సరఫరా ఛార్జీల ఉత్తర్వులో పొందుపరచు ట్రాన్స్‌మిషన్ మరియు పంపిణి నష్టాలను కమీషన్ ధ్రువీకరించినది. విద్యుత్ సేకరణ కొరకు అమ్మకాలను ధ్రువీకరించుటకు క్రింది పద్ధతిని పాటించినది.

**ఎ) పంపిణి నష్టము:-** 2016 - 17 సంవత్సరానికి కమీషన్ ధ్రువీకరించిన పంపిణి నష్ట లక్ష్యాన్ని లైసెన్సీలు పరిగణించినారు. అది ఛార్జీల ఉత్తర్వు తేది 27-03-2015 (మూడో నియంత్రణ కాలానికి పంపిణి వ్యాపార వీలింగ్ ఛార్జీలపైన) లో ఉన్నది. కమీషన్ దానినే అంగీకరించినది.

**బి) ట్రాన్స్‌మిషన్ నష్టము:–** 2016 – 17 సంవత్సరానికి కమీషన్ ధ్రువీకరించిన ట్రాన్స్‌మిషన్ నష్టమును లైసెన్సీలు పరిగణించినారు. అది ఛార్జీల ఉత్తర్వుతేది 9–5–2014 (మూడో నియంత్రణ కాలానికి ట్రాన్స్‌మిషన్ ఛార్జీలపైన)లో ఉన్నది. కమీషన్ 2015 – 16 "వాస్తవ నష్టాలను" ఆ. సం॥ మూడో నియంత్రణా కాలానికి ధృవీకరించిన నష్టాలకు విరుద్ధంగా పరిశీలించినది. కాని 2015 – 16 వాస్తవ ట్రాన్స్‌మిషన్ నష్టాలు MYT ఛార్జీల ఉత్తర్వులో ధృవీకరించిన నష్టాల కంటె తక్కువగా ఉన్నాయి. 2015 – 16 వాస్తవ నష్టము 3.12 % కాని ధ్రువీకరించిన నష్టము 4.02 %. కమీషన్ కావలసిన విద్యుత్ అంచనాకు తక్కువ వాస్తవ నష్టశాతమును పరిగణించినారు.

**సి) PGCIL నష్టము:–** CGS స్టేషన్ల నుండి ప్రతిపాదించిన విద్యుత్ కొనుగోలు మొత్తానికి PGCIL నష్టమును 3.44% గా కమీషన్ పరిగణించినది. కమీషన్ POC నష్టము కొరకు 6నెలల సగటు స్లాబ్‌రేటును పరిగణించినది. ప్రతి ప్రాంతపు సగటు నష్టాలను SEM నుండి లెక్కించడమైనది. PSOC Ltd, NLD సెంటర్ దీనిని ప్రచురించినది.

6నెలల సగటు (తెలంగాణా రాష్ట్రం) 2.49 % గా ఉన్నది. దానినే కమీషన్ ధ్రువీకరించినది. CGS నుండి విద్యుత్ కొనుగోలు మీద అదనపు నష్టం 2.49 %గా పరిగణించినారు. ఇది PGCIL నష్టం.

**4.4:**

కమీషన్ అధ్యాయము – 3 లో అమ్మకాలను ధ్రువీకరించినది. ధ్రువీకరించిన అమ్మకాలను పైన నిర్ణయించిన నష్టాలతో కలిపి విద్యుత్ కొనుగోలును గుర్తించడం జరిగింది. (అనుబంధం G). ప్రతి లైసెన్సీకి ధ్రువీకరించిన విద్యుత్ ఆవశ్యకతను క్రింది పట్టికలో పొందుపరచబడినది.

**పట్టిక – 11: TSSPDCL – కమీషన్ ధ్రువీకరించిన 2016 – 17 విద్యుత్ ఆవశ్యకత.**

| **వోల్టేజి** | **నష్టము** | **అమ్మకాలు** | LT | 11KV | 33KV | 132KV |
|---|---|---|---|---|---|---|
| LT | 5.50% | 18,785 | 19,878 | 20,815 | 21,680 | 22,371 |
| 11 KV | 4.50% | 4,854 | | 5,083 | 5,294 | 5,465 |
| 33 KV | 3.99% | 5,294 | | | 5,514 | 5,692 |
| 132 KV | 3.12% | 3,826 | | | | 3,949 |
| **మొత్తం** | | **32,639** | **19,878** | **25,898** | **32,489** | **37,484** |
| **0 % పై వోల్టేజికి నష్టశాతము** | | | **5.50%** | **8.72%** | **10.94%** | **12.60%** |

| | |
|---|---|
| CGS (MU) | 8,054 |
| PGCIL నష్టము (%) | 2.49 % |
| పంపిణి నష్టము | 3,555 |
| ట్రాన్స్‌మిషన్ నష్టము | 11,69 |
| PGCIL నష్టము | 201 |
| మొత్తం విద్యుత్ కొనుగోలు | |
| **ఆవశ్యకత** (PGCIL **నష్టం కలుపుకొని)** | **37,685** |

**పట్టిక – 12: TSNPDCL – కమీషన్ ధ్రువీకరించిన 2016 – 17 విద్యుత్ ఆవశ్యకత:**

| **వోల్టేజి** | **నష్టము%** | **అమ్మకాలు** | LT | 11KV | 33KV | 132KV |
|---|---|---|---|---|---|---|
| LT | 5.50% | 8,923 | 9,443 | 9,860 | 10,271 | 10,602 |
| 11 KV | 4.23% | 1,435 | | 1,498 | 1,561 | 1,611 |
| 33 KV | 4.00% | 428 | | | 446 | 460 |
| 132 KV | 3.12% | 1,572 | | | | 1,622 |
| **మొత్తం** | | **12,358** | **9,443** | **11,358** | **12,278** | **14,295** |
| **% నష్టముపై వోల్టేజి వరకు** | | | **5.50%** | **8.80%** | **12.14%** | **13.55%** |

| | |
|---|---|
| CGS (MU) | 3,362 |
| PGCIL నష్టం (%) | 2.49 () |
| పంపిణి నష్టం | 1,491 |
| ట్రాన్స్ మిషన్ నష్టము | 446 |
| PGCIL నష్టము | 84 |
| **మొత్తం విద్యుత్ కొనుగోలు ఆవశ్యకత** (PGCIL **నష్టం కలుపుకొని**) | **14,379** |

**4.5:** అమ్మకాలు మరియు విద్యుత్ ఆవశ్యకత 2016-17 కమీషన్ ధ్రువీకరించినవి క్రింది పట్టికలో ఇవ్వబడినవి.

**పట్టిక – 13: అమ్మకాలు మరియు విద్యుత్ ఆవశ్యకత 2016 – 17** (MUs)

| **లైసెన్సీ** | **లైసెన్సీ సమర్పించినవి** | | **కమీషన్ ధ్రువీకరించినవి** | |
|---|---|---|---|---|
| | **అమ్మకాలు** | **కొనుగోలు** | **అమ్మకాలు** | **కొనుగోలు** |
| TSSPDCL | 33,665 | 39,292 | 32,759 | 37,685 |
| TSNPDCL | 13,255 | 15,492 | 12,358 | 14,379 |
| **మొత్తం** | **46,920** | **54,884** | **45,118** | **52,063** |

**విద్యుత్ లభ్యత**

**4.6:** లైసెన్సీ తమకు కావలసిన విద్యుత్‌ను TS GENCO, AP GENCO, CGS, గ్యాస్ ఆధారిత IPPS, NCE వనరులు, ఇతర దీర్ఘకాల, మధ్యకాల, స్వల్పకాల వనరుల నుండి పొందుచున్నారు.

**4.7:** లైసెన్సీలు 64,669 MU (అనుబంధం D) విద్యుత్ లభ్యతను (మార్కెటు కొనుగోళ్ళతో సహా అన్ని వనరుల నుండి) అంచనా వేసినారు. వారు అంచనా వేసిన వివిధ వనరుల ద్వారా విద్యుత్ లభ్యత ఇలా ఉంది.

TS GENCO & AP GENCO థెర్మల్ స్టేషన్ల నుండి 21,450 MU

TS GENCO & AP GENCO జల విద్యుత్ స్టేషన్ల నుండి 3,421 MU

CGS స్టేషన్ల నుండి 15,163 MU, IPPS గ్యాస్ మరియు RLNG ఆధారిత వనరుల నుండి 2075.15 MU. సింగరేణి థెర్మల్ పవర్ ప్రాజెక్టునుండి 6159.17 MU. TPCIL నుండి 6500 MU.

**4.8:** కమీషన్ ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టము 2014లో పేర్కొన్న ప్రకారముగా విద్యుత్‌ను పంచుకొనుటకు PLF ను, వార్షిక అమలు షెడ్యూల్‌ను విశ్లేషించినది. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు, KTPP స్టేజి II, దిగువజూరాల HEP, పులిచింతల HP ని ఈ విశ్లేషణ నుండి మినహా ఇంచడం జరిగింది. విద్యుత్ లభ్యత అంచనా కొరకు క్రొత్త ప్లాంట్ల తేదీలను (సుమారుగా) పరీక్షించినారు. క్రింది వివరించిన క్రమంలో వనరుల వారీ విద్యుత్ లభ్యత గురించి చర్చించడమైనది.

1. TS GENCO & AP GENCO స్టేషన్లు (థెర్మల్ మరియు జల విద్యుత్)
2. C.G.S
3. స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులు
4. APGPCL
5. NCE వనరులు
6. ఇతర దీర్ఘకాలిక, మధ్యకాల వనరులు

TS GENCO & APGENCO (థెర్మల్ మరియు జల విద్యుత్)

**4.9:** ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టము 2014 ఆధారంగా రాష్ట్ర విభజన అనంతరం G.O.M.S. No.20, తేదీ. 08-05-2014 ప్రకారం తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుండి TS డిస్కంలకు జనరేటింగ్ స్టేషన్ల కేటాయింపు జరిగినది. తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన శాతము 53.89 %. కేటాయించిన విద్యుత్‌లో TSSPDCL వాటా 70.55%, మరియు TSNPDCL వాటా 29.45%.

**4.10:** రాబోతున్న KTPP Stage - II, దిగువ జూరాల & పులిచింతలకు 100% వాటా పరిగణించబడినది. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు విషయంలో గత ఆంధ్రప్రదేశ్ & కర్ణాటక రాష్ట్రాల మధ్య విద్యుత్ వాటా 50:50గా ఉండెను. మొత్తం ప్రాజెక్టు కెపాసిటిలో తెలంగాణా రాష్ట్ర వాటా 26.95%. క్రింది పట్టికలో మొత్తం ప్రాజెక్టు కెపాసిటిలో తెలంగాణ రాష్ట్ర వాటాను తెలియచేయును.
( TS & AP GENCO స్టేషన్లకు సంబంధించినది)

**పట్టిక -14: తెలంగాణ & APGENCO స్టేషన్లలో తెలంగాణా రాష్ట్ర వాటా 2016-2017.**

| **వనరులు (థర్మల్)** | **ప్రాజెక్టు కెపాసిటి (MW)** | **తెలంగాణ వాటా(MU)** |
|---|---|---|
| KTPS (A, B, C) | 720 | 388.01 |
| KTPS - V | 500 | 269.45 |
| KTPS - VI | 500 | 269.45 |
| RTS - B | 62.5 | 33.68 |

| | | |
|---|---|---|
| KTPP - I | 500 | 269.45 |
| KTPP - II | 600 | 600 |
| VTPS (I, II, III) | 1260 | 679.02 |
| VTPS - IV | 500 | 269.45 |
| RTPP - I | 420 | 226.34 |
| RTPP - II | 420 | 226.34 |
| RTPP - III | 210 | 113.17 |
| **మొత్తం థర్మల్** | **5692.50** | **3344.35** |
| **జల విద్యుత్** | | |
| మాచ్ కుండ్ PH | 84 | 45.27 |
| తుంగభద్ర PH | 57.60 | 31.04 |
| USL | 240 | 129.34 |
| LSR | 460 | 247.89 |
| DONKARAI | 25 | 13.47 |
| SSLM RSPH | 770 | 414.95 |
| NSPH (Main) | 815.6 | 439.53 |
| NSRCPH | 90 | 48.50 |
| NSLCPH | 60 | 32.33 |
| పోచంపాడు PH | 27 | 14.55 |
| పోచంపాడు -Stage - II | 9 | 4.85 |
| నిజాంసాగర్ PH | 10 | 5.39 |
| PABM | 20 | 10.78 |
| MINI HYDRO & OTHERS | 12.16 | 6.55 |
| సింగూరు | 15 | 8.08 |
| నిజాంసాగర్ టెయిల్ డామ్ పవర్ హౌజ్ | 900 | 485.01 |
| ప్రియదర్శిని జూరాల హైడ్రోవిద్యుత్ ప్రాజెక్టు | 50 | 27 |
| దిగువ జూరాల హైడ్రోవిద్యుత్ ప్రాజెక్టు | 234 | 63.05 |
| పులి చింతల | 240 | 240 |
| **మొత్తం జల విద్యుత్** | **120** | **120** |
| **మొత్తం TS & AP GENCO** | **4239.36** | **2387.53** |
| | **9931.86** | **5731.88** |

**థర్మల్ విద్యుత్ లభ్యత:-**

**4.11:** గత APERC జారీచేసిన క్రమబద్ధీకరణ 1, 2008 లోని ధ్రువీకరించిన PLF మీద ఆధారపడి థర్మల్ విద్యుత్ అంచనా వేయబడినది. పరిగణించబడిన PLF లక్ష్యము 80%. అనుబంధ వినియోగము 2015-16లో వాస్తవ వినియోగము కంటె తక్కువగా ఉన్నది.

**4.12:** నెలవారీ లభ్యతను అంచనా వేయునపుడు 2016-17 యొక్క ప్రతిపాదించబడిన వార్షిక అమలు షెడ్యూలును కూడ పరిగణించడం జరిగినది. లైసెన్సీ TS GENCO & AP GENCO నుండి 21,449.61 MU విద్యుత్ లభ్యతను ప్రతిపాదించినాడు. కమీషన్ 20,452.74 MU విద్యుత్ లభ్యతను ధ్రువీకరించినది. లైసెన్సీ ప్రతిపాదించిన దానికన్నా కమీషన్ ధ్రువీకరించినది తక్కువ. క్రింది పట్టిక లైసెన్సీలు సమర్పించి కమీషన్ ధ్రువీకరించిన స్టేషన్ వారీగా విద్యుత్ లభ్యతను తెలియచేయును.

**పట్టిక - 15: ఆ.సం. 2016-17 TS & AP GENCO స్టేషన్ల నుండి విద్యుత్ లభ్యత** (MU)

| **థర్మల్ విద్యుత్కేంద్రాలు** | **లైసెన్సీ సమర్పణ**(MU) | **కమీషన్ ధ్రువీకరించినది**(MU) |
|---|---|---|
| KTPS (A, B, C) | 2436.27 | 2343.18 |
| KTPS - V | 1718.36 | 1585.79 |
| KTPS - VI | 1746.68 | 1674.82 |
| RTS - B | 214.79 | 207.10 |
| KT PP - I | 1746.68 | 1674.82 |
| KT PP - II | 3889.44 | 3729.49 |
| VTPS - (I, II, III) | 4342.16 | 4083.67 |
| VTPS - IV | 1746.68 | 1674.82 |
| RTPP - I | 1443.42 | 1391.71 |
| RTPP - II | 1443.42 | 1391.71 |
| RTPP - III | 721.71 | 691.85 |
| **మొత్తం థర్మల్ విద్యుత్** | **21,449.61** | **20,452.94** |

**జల విద్యుత్ లభ్యత:-**

**4.13:** గత 5 సంవత్సరాలనుండి AP GENCO & TS GENCO జలవిద్యుత్ స్టేషన్ల నుండి లభించే వాస్తవ జలవిద్యుత్ లభ్యతపై ఆధారపడి లైసెన్సీలు 3420.59 MU జలవిద్యుత్ లభ్యతను అంచనావేసిరి. AP పునర్వ్యవస్థీకరణ చట్టము 2014. AP GENCO జలవిద్యుత్ స్టేషన్ల నుండి TS డిస్కంలకు విద్యుత్ కేటాయింపు చేసినది. కాని కమీషన్ పరిశీలనలో TS డిస్కంలకు ఎటువంటి విద్యుత్ 2015-16లో ఇవ్వలేదని తేలింది. కావున TS GENCO జలవిద్యుత్ కేంద్రాలనుండి TS డిస్కంలకు మాత్రమే విద్యుత్ అందాలని కమీషన్ నిర్ణయించినది. లైసెన్సీ TS GENCO స్టేషన్ల నుండి మాత్రమే 3283 MU సవరించిన ప్రతిపాదనను సమర్పించెను.

**4.14:** విద్యుత్ రూపకల్పన ఆధారంగా కమీషన్ స్టేషన్ వారీ విద్యుత్ రూపకల్పనను పరిశీలించెను. అన్ని TS GENCO స్టేషన్లనుండి జలవిద్యుత్ లభ్యత 3841 MU. దీనిని ఆధారం చేసుకుని కమీషన్ 2016–17 జలవిద్యుత్‌ను 3841MU గా నిర్ణయించెను. క్రింది పట్టికలో లైసెన్సీల చేత సమర్పించబడి కమీషన్ ధ్రువీకరించిన స్టేషన్ వారీ లభ్యతను తెలియచేయును.

**పట్టిక – 16: 2016–17 TS GENCO జల విద్యుత్ స్టేషన్ల నుండి జల విద్యుత్ లభ్యత:**

| జలవిద్యుత్ స్టేషన్లు | లైసెన్సీ సమర్పణ(MU) | | కమీషన్ ధ్రువీకరించినది(MU) |
|---|---|---|---|
| | **53.89%** వాటా ఆధారం | **భౌతిక ఉనికి** ఆధారం | |
| మాచ్‌కుండ్ PH | 170.16 | 170.16 | 170.16 |
| తుంగభద్ర PH | 73.41 | 73.41 | 73.41 |
| USL-APGENCO | 227.10 | 0.00 | 0.00 |
| LSR-APGENCO | 562.70 | 0.00 | 0.00 |
| డొంకరాయి – APGENCO | 50.10 | 0.00 | 0.00 |
| SSLMRSPH-APGENCO | 532.90 | 0.00 | 0.00 |
| NSPH (Main) | 550.20 | 1020.90 | 19.00 |
| NSR CPH - APGENCO | 74.80 | 0.00 | 0.00 |
| NSL CHH | 35.30 | 65.56 | 65.56 |
| పోచంపాడు PH | 34.80 | 64.60 | 91.00 |
| పోచంపాడు PH - స్టేజి - II | 10.30 | 19.20 | 12.54 |
| నిజాంసాగర్ PH | 10.30 | 19.10 | 30.00 |
| PABM - APGENCO | 3.10 | 0.00 | 0.00 |
| MiNi HYDRO & ఇతరులు | 10.90 | 20.30 | 16.47 |

| **జలవిద్యుత్ స్టేషన్లు** | లైసెన్సీ సమర్పణ(MU) | | కమీషన్ ధ్రువీకరించినది(MU) |
|---|---|---|---|
| | **53.89%** **వాటా ఆధారం** | **భౌతిక ఉనికి** **ఆధారం** | |
| సింగూరు | 12.60 | 23.40 | 49.00 |
| SSLM LSPH | 534.80 | 992.40 | 1350.00 |
| నాగార్జున సాగర్ టెయిల్ పాండ్ డ్యామ్ పవర్ హౌస్ - APGENCO | 88.30 | 0.00 | 0.00 |
| ప్రియదర్శిని జూరాల జల విద్యుత్ ప్రాజెక్టు | 50.70 | 94.10 | 109.94 |
| దిగువ జూరాల జలవిద్యుత్ ప్రాజెక్టు | 237.90 | 441.50 | 534.43 |
| పులిచింతల | 150.20 | 278.60 | 219.49 |
| **మొత్తం జలవిద్యుత్** | **3420.59** | **3283** | **3840.56** |

+ ఇవి అంతరాష్ట్ర జలవిద్యుత్ స్టేషన్లు. తెలంగాణా రాష్ట్రానికి కేటాయించిన దానిని బట్టి ప్రతి స్టేషన్ యొక్క విద్యుత్ వాటా నిర్ణయించబడును. కేంద్ర ఉత్పాదక స్టేషన్లు (CGS)

**4.15:** గత సంవత్సరం ప్రతి నెల SRPC ధృవీకరించిన సగటు వాస్తవ కేటాయింపు శాతము ఆధారంగా CGS నుండి కేటాయింపు చేయడం జరిగింది.

**4.16:** కుడి థర్మల్ పవర్ ప్రాజెక్టు అభివృద్ధి కొరకు TS డిస్కంలు NTPC తో తేదీ 23.09.2010న ఒక PPA కుదుర్చుకున్నారు. గాడ్గిల్ ఫార్ములా ప్రకారం విద్యుత్ కేటాయింపు జరుగును. ఏమైనా అది MOP, భారత ప్రభుత్వం కేటాయించవలసి ఉంది.

గాడ్గిల్ ఫార్ములా ప్రకారం తెలంగాణ రాష్ట్రం 9.43% అనగా 226MW విద్యుత్‌ను ఆ ప్రాజెక్టునుండి పొందవచ్చును. NTPC ఇచ్చిన సమాచారం ప్రకారం COD షెడ్యూల్ (యూనిట్ 1) సెప్టెంబర్ 2016లో ఉన్నది.

**4.17: క్రింది పట్టికలో CGS యూనిట్స్‌నుండి తెలంగాణ వాటా ఇవ్వబడినది.**

**పట్టిక – 17: కేంద్ర ఉత్పాదక స్టేషన్లలో (CGS) తెలంగాణా వాటా 2016–17** (MW)

| **పవర్ ప్లాంట్ పేరు** | **ప్రాజెక్టు కెపాసిటి** (MW) | TS **వాటా కెపాసిటి** (MW) |
|---|---|---|
| NTPC-(SR) రామగుండం - I & II | 2100 | 372.34 |
| NTPC-(SR) రామగుండం - III | 500 | 93.25 |
| NTPC తాల్ చేర్ Stage - II | 2000 | 228.80 |
| NLCTS Stage - I | 630 | 62.35 |
| NLCTS Stage - II | 840 | 110.32 |
| NPC MAPS | 440 | 23.50 |
| NPC కైగా 1 & 2 | 440 | 73.11 |
| NPC కైగా 3 & 4 | 440 | 77.43 |
| NTPC సింహాద్రి స్టేజి – II | 1000 | 247.50 |
| వల్లూరు థర్మల్ పవర్ ప్లాంట్ | 1500 | 115.45 |
| టుటీ కారిన్ | 1000 | 155.63 |
| కుడిగి థర్మల్ పవర్ ప్లాంట్ | 2400 | 226.32 |
| **మొత్తం** | **13290** | **1786.01** |
| సింహాద్రి స్టేజి – () | 1000 | 538.90 |
| Grand Total | **14290** | **2324.90** |

**4.18:** క్రింది అంశాలపై ఆధారపడి CGS యూనిట్స్ నుండి విద్యుత్ లభ్యత నిర్ణయించబడినది.

(ఎ) CERC 2014 ధృవీకరించి లోడ్ ఫ్యాక్టర్

(బి) 2015-15లో సాధించిన వాస్తవలోడ్ ఫ్యాక్టర్. వాస్తవ లేదా సాధారణ స్టేషన్ PLF ఏది ఎక్కువ అయితే అది దానిని కమీషన్ పరిగణించినది. సాధారణ అనుబంధ వినియోగానికి విరుద్ధంగా అనుబంధ వినియోగాన్ని వాస్తవవినియోగం కంటె తక్కువ గ్రహించడమైనది. క్రింది పట్టికలో కమీషన్ పరిగణించిన PLF సమర్పణ పొందుపరచడమైనది.

**పట్టిక - 18: 2016-17 కమీషన్ ధ్రువీకరించిన PLF**

| పవర్ ప్లాంట్ పేరు | ఫైలింగ్ ప్రకారం | సాధారణ PLFS | కమీషన్ స్వీకరించిన ప్రకారం |
|---|---|---|---|
| NTPC-(SR) రామగుండం I & II | 91% | 85% | 91% |
| NTPC-(SR) రామగుండం III | 86% | 85% | 86% |
| NTPC- తాల్ చేర్ - II | 91% | 85% | 91% |
| NLCTS II State - I | 68% | 80% | 80% |
| NLCTS II State - II | 70% | 80% | 80% |
| NPC MAPS | 91% | 85% | 91% |
| NPC కైగా 1 & 2 | 82% | 85% | 85% |
| NPC కైగా 3 & 4 | 75% | 85% | 85% |
| NTPC సింహాద్రి Stage-I | 82% | 85% | 85% |
| NTPC సింహాద్రి Stage-II | 83% | 85% | 85% |
| వల్లూరు థర్మల్ పవర్ ప్లాంట్ | 83% | 85% | 85% |
| టుటి కారిన్ | 87% | 85% | 87% |
| కుడిగి థర్మల్ పవర్ ప్లాంట్ | 85% | 85% | 85% |

**4.19:** కమీషన్ స్వీకరించిన PLF మరియు అనుబంధ వినియోగముపై ఆధారపడి 2016-17 సంవత్సరానికి విద్యుత్ లభ్యత అంచనా వేయడం జరిగింది. క్రింది పట్టికలో లైసెన్సీ ప్రతిపాదించిన మరియు కమీషన్ ధ్రువీకరించిన స్టేషన్ల వారీ విద్యుత్ లభ్యత ఇవ్వడం జరిగింది.

**పట్టిక - 19: 2016-17 CGS నుండి విద్యుత్ లభ్యత** (MU)

| **CGS** | **లైసెన్సీ ఫైలింగ్** (MU) | **కమీషన్ ధ్రువీకరించినది** (MU) |
|---|---|---|
| NTPC-(SR రామగుండం I & II | 2769.96 | 2769.96 |
| NTPC-(SR) రామగుండం -III | 660.58 | 660.58 |
| NTPC - తాల్ చేర్ - II | 1712.11 | 1712.11 |
| NLCTS II Stage - I | 333.93 | 393.26 |
| NLCTS II Stage - II | 605.29 | 695.82 |
| NPC MAPS | 168.34 | 172.20 |

| | | |
|---|---|---|
| NPC కైగా 1 & 2 | 469.85 | 498.11 |
| NPC కైగా 3 & 4 | 457.00 | 527.55 |
| NTPC సింహాద్రి Stage-II | 1705.52 | 1746.08 |
| వల్లూరు థర్మల్ పవర్ ప్లాంట్ | 790.31 | 809.45 |
| టుటి కారిన్ | 1128.57 | 1128.57 |
| కుడిగి థర్మల్ ప్లాంట్ | 301.79 | 302.27 |
| **మొత్తం** | **11103.25** | **11415.97** |

| **CGS** | లైసెన్సీ సమర్పణ (MU) | కమీషన్ ధ్రువీకరించినది (MU) |
|---|---|---|
| NTPC సింహాద్రి Stage-I | 3656.98 | 3801.93 |
| గ్రాండ్ థర్మల్ | 14760.23 | 15217.90 |

**స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులు:**

**4.20:** G.O.M.S. No. 20 ప్రకారం గ్యాస్ ఆధారిత IPPS నుండి తెలంగాణ రాష్ట్రానికి మొత్తం కెపాసిటిలో 53.89% కేటాయించడం జరిగింది.

**పట్టిక – 20: 2016 – 17 గ్యాస్ ఆధారిత IPPs లో తెలంగాణ వాటా** (MW)

| **గ్యాస్ ఆధారిత ()** | **ప్రాజెక్టు కెపాసిటి** (MW) | **తెలంగాణ వాటా** (MW) |
|---|---|---|
| **పాత IPPS** | | |
| GVK | 216 | 116 |
| స్పెక్ట్రమ్ | 208 | 205 |
| లాంకో కొండపల్లి (గ్యాస్) | 362 | 195 |
| రిలయన్స్ (BSES) | 220 | 119 |
| **క్రొత్త IPPS** | | |
| GVK Extension Project | 220 | 118.56 |
| వేమగరి పవర్ జనరేషన్ Ltd | 370 | 199.39 |
| కోనసీమ | 444.08 | 239.31 |
| లాంకో కొండపల్లి పవర్ Ltd | 1108 | 554 |
| **మొత్తం** | **3148.08** | **1746.26** |

**4.21:** మార్చి 2013 నుండి RIG KGD - 6 బేసిన్ నుండి క్రొత్త IPPS కు సహజ వాయు సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీర్ఘకాల PPA క్రింద ఈ ప్రాజెక్టుల నుండి విద్యుత్ ఉత్పత్తి లేనేలేదు. కావున లైసెన్సీలు ఈ ప్లాంట్ల నుండి స్వల్పకాల PPA కుదుర్చుకున్నారు. కెపాసిటి 50% PLF తెలంగాణ రాష్ట్రానికి కేటాయించడం జరిగింది. క్రింది పట్టికలో స్వల్పకాల PPAs క్రింద తెలంగాణ రాష్ట్ర వాటా ఇవ్వడం జరిగింది.

**పట్టిక – 21: 2016 – 17 e-bid RLNG స్కీం క్రింద తెలంగాణ వాటా:**

| **గ్యాస్ ఆధారిత** IPPS | **ప్రాజెక్టు కెపాసిటి** (MW) | **కెపాసిటి** 50% PLF (MW) | e-bid RLNG **స్కీం క్రింద** TS **వాటా** |
|---|---|---|---|
| **క్రొత్త IPPS** | | | |
| GVK Extension Project | 220 | 110 | 59.28 |
| వేమగిరి పవర్ జనరేషన్ Ltd | 370 | 185 | 99.69 |
| కోనసీమ | 444.08 | 222 | 119.63 |

| **గ్యాస్ ఆధారిత** IPPS | **ప్రాజెక్టు కెపాసిటి** | **కెపాసిటి** 50% PLF (MW) | e-bid RLNG **స్కీం క్రింద** TS **వాటా** |
|---|---|---|---|
| లాంకో కొండపల్లి పవర్ Ltd | 1108 | 554 | 277 |

**4.22:** PPA అమలు మీద ఆధారపడి గ్యాస్ ఆధారిత IPPS నుండి విద్యుత్ లభ్యతను నిర్ణయించడం జరిగింది. ప్రతి ప్లాంట్ యొక్క PPA స్థాయి క్రింద ఇవ్వబడినది.

- **M/s GVK ఇండస్ట్రీస్ Ltd:** PPA కాలపరమితి 19.06.2015న ముగిసింది. కావున 2016–17కి విద్యుత్ లభించదు.
- **M/s SPG Ltd:** PPA కాలపరిమితి 18.4.2016న ముగిసింది. 2016–17లో 18 రోజుల విద్యుత్ లభ్యత మాత్రమే పరిగణించడమైనది.
- **M/s లాంకో కొండపల్లి పవర్ Ltd:** PPA కాలపరిమితి 1.1.2016న ముగిసింది. 2016–17లో విద్యుత్ లభ్యత లేదు.
- **M/s R I Ltd (BSES):** PPA 23.12.2017న ముగిసిపోవును. డిసెంబర్ 2017వరకు మాత్రమే విద్యుత్ లభ్యత పరిగణించడం జరిగింది.

**4.23:** MOP, భారత ప్రభుత్వం జారీ చేసిన LOA ప్రకారం లైసెన్సీలు క్రొత్త IPPS నుండి e-bid RLNG మీద 1 అక్టోబర్ నుండి 31-03-2016 వరకు విద్యుత్ సేకరణ చేసినారు. భారత ప్రభుత్వం స్కీం క్రింద ఈ ప్లాంట్లకు గ్యాస్ సరఫరా జరుగుచున్నది. లైసెన్సీలు 2016–17 వరకు LOA ని పొడిగించాలని కోరినారు. కమీషన్ దానిని అంగీకరించినది. క్రింది పట్టికలో లైసెన్సీలు సమర్పించిన స్టేషన్ వారీ విద్యుత్ లభ్యతను కమీషన్ ధృవీకరించిన దానిని పొందుపరచడం జరిగింది.

**పట్టిక – 22: 2016–17 గ్యాస్ ఆధారిత IPPS నుండి విద్యుత్ లభ్యత** (MU)

| **గ్యాస్ ఆధారిత IPPS** | **లైసెన్సీ ఫైలింగ్** (MU) | **కమీషన్ ధ్రువీకరించినది** (MU) |
|---|---|---|
| **పాత IPPS** | | |
| GVK | 0 | 0 |
| స్పెక్ట్రం | 30.68 | 30.68 |

| | | |
|---|---|---|
| లాంకో కొండపల్లి (గ్యాస్) | 0 | 0 |
| రిలయన్స్ (BSES) | 97.60 | 97.60 |
| **క్రొత్త IPPS** | | |
| GVK Extention Project | 207.71 | 207.71 |
| వేమగిరి పవర్ జనరేషన్ Ltd | 349.34 | 349.34 |
| కోనసీమ | 419.20 | 419.20 |
| లాంకో కొండపల్లి పవర్ Ltd | 970.61 | 970.61 |
| **మొత్తం** | **2075.15** | **2075.15** |

**AP గ్యాస్ పవర్ కార్పోరేషన్ Ltd (APGPCL)**

**4.24:** APGPCL ఒక సంయుక్త గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు నుండి విద్యుత్ కేటాయింపు భాగస్వామ్య పరిశ్రమల ఈక్విటీ షేర్ క్యాపిటల్‌కు నైష్పత్తికంగా ఉంటుంది. G.O.M.S. No. 26 ప్రకారం తెలంగాణా వాటా మొత్తం కెపాసిటిలో 41.68% గా నిర్ణయించబడినది. ప్రాజెక్టు మొత్తం కెపాసిటి లైసెన్సీ వాటాతో సహా క్రింది పట్టికలో చూపబడినది.

**పట్టిక – 23: 2016 – 17 APGPCL ప్రాజెక్టులో తెలంగాణ రాష్ట్ర వాటా** (MW)

| **పవర్ ప్లాంట్ పేరు** | **ప్రాజెక్టు కెపాసిటి** (MW) | **తెలంగాణా వాటా కెపాసిటి** (MW) |
|---|---|---|
| APGPCL - I – కేటాయించిన కెపాసిటి | 100 | 6.67 |
| APGPCL - II – కేటాయించిన కెపాసిటి | 172 | 17.83 |
| **మొత్తం** | **272** | **24.50** |

**4.25:** 2016–17 అంచనా వేయునపుడు లైసెన్సీలు పై ప్లాంట్లనుండి విద్యుత్ లభ్యతను సెప్టెంబర్ 2015 వరకు పొందే వీలున్నది.

లైసెన్సీలు సమర్పించిన దానిని కమీషన్ అంగీకరించినది. లైసెన్సీలు సమర్పించిన కమీషన్ ధ్రువీకరించిన స్టేషన్ వారీ లభ్యత క్రింది పట్టిక తెలియచేయును.

**పట్టిక – 24: 2016–17 () ప్రాజెక్టు నుండి విద్యుత్ లభ్యత** (MU):

| **APGPCL ప్రాజెక్టులు** | **లైసెన్సీ సమర్పణ** (MU) | **కమీషన్ ధ్రువీకరించినది** (MU) |
|---|---|---|
| APGPCL - I – కేటాయించిన కెపాసిటి | 18.48 | 18.48 |
| APGPCL - II – కేటాయించిన కెపాసిటి | 62.27 | 62.27 |
| **మొత్తము** | **80.75** | **80.75** |

**సాంప్రదాయేతర విద్యుత్ (NCE) వనరులు:**

**4.26:** అవి ఉన్నస్థానాన్ని బట్టి NCE వనరులు లైసెన్సీలకు కేటాయించబడినవి. 2016–17లో ప్లాంట్

వారీగా కెపాసిటీల విద్యుత్ సరఫరా చేయగల వాటి సమాచారాన్ని లైసెన్సీలు సమర్పించినారు. ఈ విద్యుత్ బయోమాస్ బాగాస్, మరియు MSW లు వంటి వివిధ వనరుల నుండి పొందినది. ఈ వనరులలో పారిశ్రామిక వ్యర్థాలు, గాలి, మినీ జల & సౌర విద్యుత్ వనరులు ఉన్నవి. వివిధ వనరులనుండి విద్యుత్ లభ్యతలను నిర్ణయించుటకు లైసెన్సీ క్రింది పద్ధతిని అవలంభించి ఉన్నారు.

◆ **బయోమాస్, పారిశ్రామిక వ్యర్థాలు, మున్సిపల్ వ్యర్థాలు (MSW) :-** 2015-16 H 1 లో వాస్తవ విద్యుత్ ఉత్పత్తి మీద ఆధారపడి 2016-17 విద్యుత్ లభ్యత అంచనా వేయబడినది. దీనికి అదనంగా SLT ప్రాజెక్టు నుండి లభ్యతను కూడ పరిగణించడం జరిగింది.

◆ **Bagasse :-** H1- 2015-16లో ఈ వనరుల నుండి విద్యుత్ ఉత్పత్తి లేదు. కావున 2016-17 విద్యుత్ అంచనా వేయుటకు 2014-15 వాస్తవ విద్యుత్ ఉత్పత్తినే ఉపయోగించడమైనది. గాయత్రి షుగర్స్ నుండి ఉత్పత్తిని కూడా లైసెన్సీ పరిగణించినాడు.

◆ **గాలి:-** 2016-17లో దశల వారీగా 300 MW ను పరిగణించినారు లభ్యత అంచనాకు 15% PLF లెక్కించినారు.

◆ **సౌరవిద్యుత్:-** 2015-16లో ఏర్పాటు చేసిన Group - 1, 2000 MW బిడ్ క్రింద 500 MW కలిపి ఇద్దరు లైసెన్సీలకు 1889MW సౌర విద్యుత్ కెపాసిటిని పరిగణించినారు. కెపాసిటి దశల వారీగా లభించనున్నందున లభ్యత అంచనాకు సగటు PLF 14% గా పరిగణించడమైనది.

**4.27:** లైసెన్సీ సమర్పణ మీద ఆధారపడి కమీషన్ NCE లభ్యతను పరిశీలించింది. లైసెన్సీ సమర్పణ కమీషన్ ధ్రువీకరించిన వనరుల వారీ లభ్యతను క్రింది పట్టిక తెలియచేయును.

**పట్టిక-25: 2016-17 NCE వనరుల నుండి విద్యుత్ లభ్యత MU**

| **NCE Sources** | **లైసెన్సీ సమర్పణ** (MU) | **కమీషన్ ధ్రువీకరించినది** (MU) |
|---|---|---|
| Biomass | 156.62 | 156.62 |
| Bagasse | 128.48 | 128.48 |
| మున్సిపల్ వ్యర్థపదార్థాల విద్యుత్ | 154.33 | 154.33 |
| పారిశ్రామిక వ్యర్థాల ఆధారిత పవర్ ప్రాజెక్టు | 54.61 | 54.61 |
| పవన విద్యుత్ | 175.02 | 175.02 |
| లఘు జల విద్యుత్ | 0.34 | 0.34 |
| NCL విద్యుత్ Ltd | 0.00 | 0.00 |
| సౌర విద్యుత్ | 1327.71 | 1327.71 |
| NTPC విద్యుత్ | 402.73 | 402.73 |
| **మొత్తం** | **2399.84** | **2399.84** |

**ఇతర దీర్ఘకాల మరియు మధ్యకాల వనరులు:**

**4.28: TPCIL :-** 25 సం॥రాల Case-I బిడ్డింగ్ రూట్ ద్వారా దీర్ఘకాల ప్రాతిపదిక క్రింద 500 MW కెపాసిటి కొరకు లైసెన్సీలు TPCIL తో ఒక విద్యుత్ కొనుగోలు ఒప్పందమును కుదుర్చుకున్నారు. విద్యుత్

సరఫరా 20-4-2015 నుండి మొదలైనది. TS డిస్కంలు 53.89 % వాటా అనగా 269.49 MW కలిగి ఉన్నారు. TPCIL 570 MW (నికర) విద్యుత్ సరఫరా చేసే విజయవంతమైన బిడ్డర్ గామారింది. LOA 01-02-2016న జారీ చేయబడినది. సరఫరా 1-4-2016 నుండి ఆరంభమగును.

**4.29: సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు:-** లైసెన్సీలు ఈ ప్రాజెక్టు యూనిట్ - 1 జూన్ 2016లో యూనిట్ -2 జులై 2016లోను ఆరంభమగునని మొత్తం విద్యుత్ లభ్యత TS డిస్కంలకు ఉంటుందని భావించినారు. వాస్తవంగా పూర్తిపని కావడాన్ని బట్టి యూనిట్-1 జులై 2016లో & యూనిట్-2 సెప్టెంబర్ 2016లో ఏర్పాటు అవుతాయని కమీషన్ నిర్ణయించినది.

**4.30: KSK మహానది పవర్ Ltd:-** లైసెన్సీ KSK మహానది సంస్థతో ఒక PPA మధ్యకాల ప్రాతి పదికమీద విద్యుత్ సరఫరాకు ఒప్పందం కుదుర్చుకున్నారు.

ఇది మూడు సంవత్సరాలకు జూన్ 2013 నుండి మొదలైన ఒప్పందము.

**4.31:** పై సరఫరా ప్రారంభతేదీల ఆధారంగా కమీషన్ దీర్ఘకాల & మధ్యకాల వనరుల నుండి లభ్యమయ్యే విద్యుత్తును నిర్ణయించినది. క్రింది పట్టిక లైసెన్సీ సమర్పించిన కమీషన్ ధ్రువీకరించిన విద్యుత్ లభ్యతను తెలియచేయును.

**పట్టిక - 26:** 2016-17 దీర్ఘకాల మరియు మధ్యకాల ప్రాజెక్టుల నుండి విద్యుత్ లభ్యత (MU)

| దీర్ఘకాల మరియు మధ్యకాల ప్రాజెక్టులు | లైసెన్సీల సమర్పణ(MU) | కమీషన్ ధ్రువీకరించినది (MU) |
|---|---|---|
| KSK మహానది | 376.15 | 376.84 |
| TPCIL యూనిట్ - 1 | 2006.32 | 2006.30 |
| TPCIL యూనిట్ - 2 | 4493.88 | 4493.83 |
| సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు | 6159.00 | 5164.82 |
| **మొత్తం** | **13035.35** | **12041.79** |

అన్ని వనరుల నుండి మొత్తం విద్యుత్ లభ్యత (మార్కెటు కొనుగోళ్ళు కాకుండ)

**4.32:** పై చర్చను అనుసరించి లైసెన్సీలు సమర్పించిన కమీషన్ ధ్రువీకరించిన అన్ని వనరుల నుండి లభ్యమయ్యే మొత్తం విద్యుత్తు క్రింది పట్టికలో తెలియచేయడమైనది.

**పట్టిక - 27:** 2016-17 అన్ని వనరుల ను నుండి మొత్తం విద్యుత్ లభ్యత (మార్కెటు కొనుగోళ్ళు కాకుండా)MU

| వనరులు | లైసెన్సీ సమర్పణ MU | కమీషన్ ధ్రువీకరిరణ MU |
|---|---|---|
| TS & AP GENCO - థర్మల్ | 21449.62 | 20452.94 |
| TS & AP GENCO - జల విద్యుత్ | 3420.59 | 3840.56 |
| CGS | 14760.23 | 15217.90 |
| IPPS | 2075.15 | 2075.15 |
| APGPCL | 80.75 | 80.75 |

| | | |
|---|---|---|
| NCE | 2400.00 | 2400.00 |
| ఇతర దీర్ఘకాల & మధ్యకాల వనరులు | 13035.35 | 12041.79 |
| **మొత్తం** | **57221.69** | **56109.09** |

2016–17 ఆ. సం ॥ రానికి కమీషన్ నిర్ణయించిన మొత్తం విద్యుత్ కొనుగోలు ఆవశ్యకత 52,063MU కు వ్యతిరేకంగా ఆ.సం. 2016–17లో అన్ని వనరుల నుండి (మార్కెటు కొనుగోళ్ళు కాక) మొత్తం విద్యుత్ లభ్యత 56,109.09 MU (అనుబంధం ఇ) గా ఉన్నది.

# అధ్యాయము - 5:
# సమగ్ర ఆదాయ ఆవశ్యకత మరియు సేవావ్యయము

**పరిచయము:-**

**5.1:** సమగ్ర ఆదాయ ఆవశ్యకతకు సంబంధించిన అన్ని అంశాలను ఈ అధ్యాయం వివరించును. లైసెన్సీల ప్రతిపాదనల సమర్పణను, ప్రజావాణి సమావేశాలలో వివిధ వాటాదారుల అభ్యంతరాలను / సూచనలను (వ్రాత పూర్వకంగా ఇచ్చినవి) పరిశీలించి, కమీషన్ 2016 - 17 ఆ సం॥రానికి సమగ్ర ఆదాయ ఆవశ్యకతను నిర్ణయించినది.
విద్యుత్ కొనుగోలు వ్యయము TS GENCO మరియు AP GENCO థర్మల్ & జల విద్యుత్ స్టేషన్లు స్థిరవ్యయము.

**5.2:** 2016-17 సం॥కి TS GENCO మరియు AP GENCO అంచనాల ప్రకారము లైసెన్సీలు TSGENCO & APGENCO స్థిరవ్యయాన్ని నిర్ణయించినారు. లైసెన్సీల అంచనా ప్రకారం 2016 - 17 సం॥కి క్రొత్త, ఇప్పుడు ఉన్న స్టేషన్లు కలుపుకొని TS GENCO మరియు AP GENCO థర్మల్ & జల విద్యుత్ స్టేషన్ల మొత్తం స్థిరవ్యయము రూ. 4294.56 కోట్లు.

**5.3:** క్రింద పొందుపరచిన పద్ధతిని అనుసరించి ప్రస్తుతం నడుస్తున్న థర్మల్ మరియు జలవిద్యుత్ స్టేషన్ల స్థిరవ్యయాన్ని కమీషన్ పరిశీలించినది.

1. కమీషన్ O.P. No.3లోని ఉత్తర్వు తేదీ: 26-03-2016 ప్రకారము AP GENCO స్టేషన్ల ప్రతిపాదనలను పరిశీలించి మూడో వ్యయాన్ని AP ERC నిర్ణయించినదని ప్రకటించింది. AP ERC నిర్ణయించిన ఆ స్థిరవ్యయము సరిగా ఉన్నదని కమీషన్ 2016-17 సం॥కి అదే స్థిరవ్యయాన్ని నిర్ణయించినది.
2. ఇంతవరకు TSGENCO స్టేషన్లకు మూడో నియంత్రణా కాలానికి సంబంధించిన ఛార్జీల నిర్ణయము జరుగలేదు. కావున కమీషన్ క్రింది సూత్రాల మీద ఆధారపడి 2016-17 సం॥నికి మూడో నియంత్రణాకాలానికి తాత్కాలిక ఛార్జీలను నిర్ణయించినది.
3. కమీషన్ స్థిర వ్యయాన్ని నిర్ణయించుటకు 2013-14 ఛార్జీల ఉత్తర్వు తేదీ: 31-05-2014న ధ్రువీకరించిన స్టేషన్ వారీ స్థిర ఛార్జీలను పరిగణించడం జరిగింది. ROCE & O & M ఖర్చులను నిర్ణయించవలసి ఉన్నది. ROCE నికర స్థిరాస్తులు మరియు రోజు వారీ నిర్వహణ మూల ధనము మీద ఆధారపడుని నికరస్థిరాస్తులు మరియు నిర్వహణ మూలధన మొత్తం మీద సగటు మూలధన వ్యయము లెక్కపెట్టి ROCE ని నిర్ణయించవలెను. నికరస్థిరాస్తులు క్రింది విధంగా గణించడమైనది.

- స్థూల స్థిరాస్తుల నుండి తరుగుదల మొత్తాన్ని తీసివేసి నికర స్థిరాస్తి లెక్కించడమైనది. 2014-15 నుండి 2016-17 వరకు ప్రతి సం॥ తరుగుదల మొత్తాన్ని కనుగొనడం జరిగింది.

**నిర్వహణ మూల ధన గణన:-** ఇందులో లెక్కించదగినవి. (1) ఒక నెల ఇంధనవ్యయము, (2) ఒక నెల O & M ఖర్చులు, (3) విడి పనిముట్ల నిర్వహణ @1% గత వ్యయము.

- సంవత్సరానికి 4% వృద్ధిరేటు చొ॥న 2016-17 వరకు విడి భాగాల వ్యయము నిర్ణయించబడును.
- 2015-16 వాస్తవిక సమాచారాన్ని బట్టి ఇంధన వ్యయము నిర్ణయించబడును.

**O & M ఖర్చుల గణన:-** O & M ఖర్చులలో ఉద్యోగి వ్యయము, A & G ఖర్చులు మరియు R&M ఖర్చులు కలిసి ఉండును. కమీషన్ క్రింది పద్ధతిని అవలంభించినది.

- **ఉద్యోగ వ్యయము:-** గత 5 సం॥రాల వాస్తవాల (2009-10 నుండి 2013-14 వరకు) సగటును గుర్తించి 2014-15లో పెంచడం జరిగింది. ఎందుకనగా 2014-15లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం TS GENCO ఉద్యోగులకు ఫిట్‌మెంట్ ప్రయోజనము సర్వీసు వార్షిక హెచ్చింపు ఇచ్చినది. 2016-17 వరకు 4% వృద్ధిరేటు కూడ ఉన్నది.
- క్రమబద్ధీకరణ 1, 2008తో A & G మరియు R & M వ్యయము 4% కు పెంచినారు.

ROCE, O & M ఖర్చులు మరియు తరుగుదల కలిపితే స్థిరఛార్జీ అగును. పై సూత్రములపై ఆధారపడి కమీషన్ నిర్ణయించిన స్థిరఛార్జీలు తాత్కాలికమైనవి మాత్రమే. మూడో నియంత్రణా కాలానికి ఉత్పత్తి ఛార్జీలు నిర్ణయించవలసి ఉన్నది. స్టేషన్ వారీ ఉత్పత్తి ఛార్జీలు నిర్ణయించిన తరువాత ఏవైనా వ్యయంలో మార్పులుంటే, తరువాత సం॥పు ఛార్జీల ఉత్తర్వులో సర్దుబాటు చేయబడును.

**5.4:** క్రొత్త స్టేషన్ల కొరకు లైసెన్సీలు క్రింది విధంగా స్థిర ఛార్జీలను సమర్పించినారు. (1) కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ స్టేజి - II - రూ॥ 980.02 కోట్లు, (2) దిగువ జూరాల H.E.P - రూ॥ 335.55 కోట్లు, (3) పులిచింతల H.E.P - రూ॥ 62.07 కోట్లు. ఆ సం॥ములోనే ఏర్పాటు చేయబడిన స్టేషన్ల పెట్టుబడి వ్యయాన్ని కమీషన్ పరిశీలించినది. ఈ విధంగా తాత్కాలికంగా పెట్టుబడి వ్యయాన్ని ఊహించి లెక్కకట్టి రెగ్యులేషన్ 1, 2008 ప్రకారం మూలధన వ్యయాన్ని కమీషన్ లెక్క కట్టినది. తాత్కాలికంగా లెక్క కట్టిన స్టేషన్ల స్థిరవ్యయము. (1) రూ॥ 980.02 కోట్లు - కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ స్టేజి-II (2) రూ॥ 269 కోట్లు - దిగువ జూరాల H.E.P (3) రూ॥ 62.07 కోట్లు పులిచింతల H.E.P.

**5.5:** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు సంబంధించి గతకాలంలో AP మరియు కర్ణాటక రాష్ట్రాల మధ్య విద్యుత్ వాటా 50:50 నిష్పత్తిలో ఉండెను. తాత్కాలికంగా లెక్క కట్టిన మొత్తం స్థిరవ్యయము రూ. 117.91 కోట్లలో, కర్ణాటక 50% స్థిర ఖర్చును అనగా రూ॥ 58.96 కోట్లు చెల్లించవలెను. మిగిలిన 50% తెలంగాణ & AP డిస్కంలు, AP పునర్వ్యవస్థీకరణ చట్టము 2014లో పేర్కొన్న ప్రకారం చెల్లించాలి. కాని ప్రస్తుతము ఈ ప్రాజెక్టు నుండి AP డిస్కంలకు విద్యుత్ సరఫరా జరగడం లేదు. కనుక TS డిస్కంల నుండి రికవరి చేయవలెను.

**5.6:** ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్ని ఉన్న జల విద్యుత్ మరియు థర్మల్ స్టేషన్ల స్థిర, చర వ్యయాలు AP GENCOకు చెందినవి. ఆ స్టేషన్ల నుండి TS డిస్కంలకు విద్యుత్ సరఫరా చేయబడలేదు. కావున TS డిస్కంలు AP GENCOకు ఏ వ్యయాన్ని చెల్లించవలసిన అవసరం లేదు. లైసెన్సీల చేత ప్రతిపాదించబడిన కమీషన్ ధ్రువీకరించిన స్టేషన్ వారీ స్థిర ఛార్జీలను క్రింది పట్టికలో పొందుపరచబడినది (అనుబంధం-హెచ్)

**5.7: పట్టిక - 28:** ఆ. సం. 2016-17 తెలంగాణ రాష్ట్ర మరియు APGENCO స్టేషన్ల స్థిర వ్యయము.

| వనరులు | లైసెన్సీ సమర్పణ | కమీషన్ ధ్రువీకరించినది |
|---|---|---|
| **థర్మల్:–** | | |
| KTPS (A,B,C) | 272.11 | 249.39 |
| KTPS - V | 143.81 | 122.42 |
| KTPS - VI | 299.92 | 294.52 |
| RTS - B | 34.05 | 27.38 |
| KTPP - I | 309.04 | 294.33 |
| KTPP - II | 980.02 | 980.02 |
| VTPS (I, II, III) | 321.54 | 353.54 |
| VTPS - IV | 345.50 | 253.78 |
| RTPP - I | 162.29 | 144.26 |
| RTPP - II | 326.68 | 229.03 |
| RTPP - III | 21.60 | 153.51 |
| **థర్మల్ మొత్తం** | **3409.55** | **3102.18** |
| | | |
| **జల విద్యుత్:–** | | |
| మాచ్‌కుండ్ PH | 10.87 | 10.87 |
| తుంగభద్ర PH | 7.45 | 7.45 |
| USL | 30.93 | 0.00 |
| LSR | 59.29 | 0.00 |
| డొంకరాయి | 3.22 | 0.00 |
| SSLM RSPH | 112.93 | 0.00 |
| NSPH (Main) | 132.10 | 132.14 |
| NSR CPH | 10.64 | 0.00 |
| NSR CPH | 0.00 | 9.72 |
| Pochampad - PH | 7.57 | 16.44 |
| Pochampad - PH Stage - II | 29.42 | 5.30 |
| నిజాంసాగర్ PH | 2.80 | 6.09 |
| PABM | 6.25 | 0.00 |
| మిని హైడ్రో & ఇతరులు | 2.60 | 2.21 |
| సింగూరు | 4.21 | 9.13 |
| SSLM PH | 256.73 | 461.16 |
| నాగార్జున సాగర్ టెయిల్ పాండ్ డ్యాం పవర్‌హౌస్ | 27.29 | 0.00 |

| వనరులు | లైసెన్సీ సమర్పణ | కమీషన్ ధ్రువీకరించినది |
|---|---|---|
| ప్రియదర్శిని జూరాల జల విద్యుత్ ప్రాజెక్టు | 34.04 | 58.96 |
| దిగువ జూరాల జలవిద్యుత్ ప్రాజెక్టు | 335.55 | 269.00 |
| పులిచింతల | 2.80 | 6.09 |
| జలవిద్యుత్ మొత్తం | 1135.97 | 1050.53 |
| **TS & AP GENCO మొత్తం** | **4545.51** | **4152.71** |

**చర వ్యయము:-**

**5.8:** లైసెన్సీ 2016 – 17 చర వ్యయ అంచనాకు Q2. 2015-16 యొక్క వాస్తవ సగటు చరవ్యయాన్ని లెక్కలోనికి తీసికొనెను.

కాని కమీషన్ క్రింది అంశాలను పరిగణనలోనికి తీసికొని చరవ్యయాన్ని నిర్ణయించినది.

1. ప్రతిస్టేషన్ యొక్క చరవ్యయము నిర్ణయించుటకు మూడో త్రైమాసిక ఇంధన వ్యయ సర్దుబాటు (FCA) ఛార్జీలతో సహా 2015-16. మూడో త్రైమాసిక స్టేషన్ వారీ సగటు చరవ్యయాన్ని పరిగణనలోనికి తీసికొనడం జరిగింది.

2. బొగ్గు సంబంధ పర్యావరణ సెస్సు 200 INR / ఒక టన్నుకు నుండి 400 INR / టన్నుకు వరకు పరిగణించినారు. బొగ్గు సంబంధ పర్యావరణ సెస్సు ప్రభావాన్ని గమనించేముందు కమీషన్ వాస్తవ నిర్దుష్ట బొగ్గు వినియోగము (Kg/ Kwh) ను పరిగణించినది. ప్రతి థర్మల్ స్టేషన్ యొక్క డిసెంబర్ 2015 యొక్క వాస్తవ నిర్దుష్ట బొగ్గు వినియోగము బొగ్గు మొత్తాన్ని అంచనావేయుటకు అవసరము. దానివలనే అదనపు సెస్సు విధించబడును.

**5.9:** కమీషన్ KTPP Stage - II చరవ్యయాన్ని తీసికొని KTPP Stage - I చరవ్యయం నిర్ణయించవలసిన అవసరమున్నది.

**5.10:** పై విధానంపై ఆధారపడి కమీషన్ ప్రతి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి స్టేషన్ యొక్క చరవ్యయాన్ని ధ్రువీకరించినది. లైసెన్సీల చేత సమర్పించబడి కమీషన్ ధ్రువీకరించిన స్టేషన్ వారీ చర ఛార్జీని క్రింది పట్టిక తెలియచేయును.

**పట్టిక – 29:** 2016–17 TS మరియు AP GENCO స్టేషన్ల చర ఛార్జీ (**INR / Kwh**)

| **థర్మల్ విద్యుత్ ఉత్పత్తి స్టేషన్లు** | **లైసెన్సీ సమర్పణలు** | **కమీషన్ ధ్రువీకరణ** | | |
|---|---|---|---|---|
| | | **Base VC** | **బొగ్గుసెస్సు పెరుగుదల** | **మొత్తం VC** |
| KTPS (A,B,C) | 2.48 | 2.53 | 0.20 | 2.73 |
| KTPS - V | 2.15 | 1.86 | 0.16 | 2.02 |
| KTPS - VI | 3.16 | 2.57 | 0.13 | 2.69 |
| RTS - B | 3.05 | 2.94 | 0.16 | 3.10 |
| KTPP - I | 2.70 | 2.49 | 0.13 | 2.61 |
| KTPP - II | 2.65 | 2.49 | 0.13 | 2.61 |
| VTPS - (I, II, III) | 3.32 | 3.11 | 0.17 | 3.27 |
| VTPS - IV | 3.17 | 2.93 | 0.13 | 3.06 |
| RTPP - I | 3.88 | 3.69 | 0.15 | 3.84 |
| RTPP - II | 3.88 | 3.69 | 0.15 | 3.84 |
| RTPP - III | 3.88 | 3.69 | 0.15 | 3.84 |

**ప్రోత్సాహకాలు మరియు ఆదాయ పన్ను:–**

**5.11:** APERC రెగ్యులేషన్ నెం. 1, 2008 ప్రకారం ప్రొత్సాహకము 25.0 పైసలు / Kwh గా లెక్కించడమైనది.

**5.12:** రెగ్యులేషన్ నెం. 1, 2008 ప్రకారం యథార్థ సమాచారాన్ని బట్టి ఆదాయ పన్ను ఉండును. వాస్తవ సమాచారం లేనందున కమీషన్ ఆదాయపు పన్ను నిమిత్తం ఎటువంటి మొత్తాన్ని కేటాయించలేదు.

**5.13:** ఎప్పుడైతే కమీషన్ మూడో నియంత్రణాకాలానికి (2014–15 నుండి 2018–19వరకు) క్రొత్త స్టేషన్లు కలుపుకొని పై అన్ని స్టేషన్లకు ఛార్జీలు నిర్ణయించునో అప్పుడు TS డిస్కంలు ఈ ఉత్తర్వులోని తాత్కాలిక ఛార్జీల మీద ఆధారపడి GENCO స్టేషన్లకు చెల్లించిన మొత్తాన్ని సర్దుబాటు చేసి వాస్తవ ప్రతిపాదనలను సమర్పించును.

**కేంద్ర ఉత్పత్తి స్టేషన్లు (CGS)**

**స్థిర వ్యయము:**

**5.14:** కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి (CERC) 2014–2019 సం॥రానికి ఛార్జీల నియంత్రణను జారీ చేసినది. కాని 2014–2019 సంవత్సరానికి CGS స్టేషన్ల స్టేషన్ వారీ ఉత్తర్వులను ఖరారు చేయలేదు. 2009–2014 ఛార్జీల ఆర్డరుపై ఆధారపడి స్థిర వ్యయాన్ని నిర్ణయించుటకు కమీషన్ వ్యక్తిగత స్టేషన్ వారీ ఉత్తర్వులను జారీ చేసినది. 2009–2014 కాలానికి NTPC CERC ధ్రువీకరించిన స్థిరవ్యయము కన్న తక్కువ వ్యయాన్ని సవరించిన బిల్ సమర్పణలో చూపిన విషయాన్ని కమీషన్ గుర్తించినది. కావున కమీషన్ ఎక్కడ అవసరమైతే అక్కడ సవరించిన స్థిరవ్యయాన్ని పరిగణించినది.

**5.15:** CERC ఛార్జీల ఉత్తర్వు 2009 – 2014 మరియు CGS (NTPC) సవరించిన బిల్‌ను అనుసరించి 2014 సంవత్సరానికి ధ్రువీకరించిన స్థిరవ్యయసారాంశాన్ని క్రింది పట్టిక తెలియచేయును.

**పట్టిక – 30:** CGS యొక్క తులనాత్మక స్థిరవ్యయ సారాంశము (రూ. కోట్లు)

| Central generating Stations | CERC T.O.2009–2014 ఆధారంగా | NTPC సవరించిన సమర్పణ ఆధారంగా |
|---|---|---|
| NTPC - (SR) రామగుండం I & II | 881.92 | 850.63 |
| NTPC - (SR) రామగుండం III | 334.02 | 321.26 |
| NTPC- తాల్ చేర్ -II | 1121.44 | 1075.16 |
| NLC TS II Stage - I | 231.25 | --- |
| NLC TS II Stage - II | 314.82 | --- |
| NTPC సింహాద్రి Stage - I | 730.63 | 683.47 |
| NTPC సింహాద్రి Stage - II | 1174.46 | 1157.62 |

**5.16:** క్రొత్త స్టేషన్లు అయిన వల్లూరు థర్మల్ పవర్ ప్లాంటు, టుటి కారిన్ థర్మల్ పవర్ స్టేషన్ మరియు కుడిగి థర్మల్ పవర్ ప్లాంటుకు సంబంధించి లైసెన్సీ ప్రతిపాదించిన స్థిరవ్యయాన్ని కమీషన్ పరిశీలించినది. 2012–2013 సంవత్సరానికి వల్లూరు థర్మల్ పవర్ ప్లాంటు యొక్క తాత్కాలిక ఆర్డర్ తప్ప 2014–2019 సంవత్సరానికి పై స్టేషన్లకు CERC ప్రత్యేక ఉత్తర్వులను జారీ చేయలేదని కమీషన్ గుర్తించినది. కావున లైసెన్సీ సమర్పించిన స్థిరవ్యయాన్ని కమీషన్ ఆమోదించినది.

**5.17:** లైసెన్సీలు సమర్పించిన కమీషన్ ధ్రువీకరించిన స్టేషన్ వారీ స్థిర ఛార్జీలను క్రింది పట్టిక తెలియచేయును.

**పట్టిక – 31:** ఆ. సం. 2016–17 CGS యొక్క స్థిరవ్యయము (రూ. కోట్లు)

| **Central generating Stations** | **లైసెన్సీ సమర్పణ** | **కమీషన్ ధ్రువీకరించినది** |
|---|---|---|
| NTPC-(SR) రామగుండం I & II | 148.10 | 133.63 |
| NTPC-(SR) రామగుండం III | 53.77 | 48.27 |
| NTPC – తాల్‌చేర్ II | 120.65 | 113.23 |
| NLC TS II Stage - I | 27.50 | 22.89 |
| NLC TS II Stage - II | 47.02 | 41.35 |
| NTPC సింహాద్రి Stage - II | 271.41 | 226.03 |
| వల్లూర్ థర్మల్ పవర్ ప్లాంట్ | 135.57 | 135.57 |
| టుటికారిన్ | 163.43 | 163.43 |
| కుడిగి థర్మల్ పవర్ ప్లాంట్ | 69.71 | 69.71 |
| **మొత్తం** | **1037.16** | **954.11** |

| | | |
|---|---|---|
| NTPC సింహాద్రి Stage - I | 351.84 | 368.32 |
| **గ్రాండ్ థర్మల్** | **1389** | **1322.43** |

**చరవ్యయము**

**5.18:** లైసెన్సీ ఆగష్టు 2015 నెల బిల్లు మీద ఆధారపడి 2016-17 ప్రస్తుత CGS స్టేషన్ల చర ఛార్జీని అంచనా వేసినారు. కాని క్రొత్త స్టేషన్ కుడిగి థర్మల్ పవర్ ప్లాంట్‌కు మాత్రము CERC ఖరారు చేసిన NTPC అంచనా వేసిన తాత్కాలిక టారిఫ్ అనుసరించడం జరుగును.

**5.19:** కుడిగి ప్లాంట్ కొరకు NTPC ప్రతిపాదించిన ఛార్జీని కమీషన్ పరిశీలించి అంగీకరించినది. స్టేషన్ COD ని ప్రకటించవలసి ఉన్నది. కమీషన్ క్రింది అంశాలను పరిగణనలోనికి తీసికొని ప్రస్తుత స్టేషన్ల చరవ్యయాన్ని నిర్ణయించినది.

1. Q3 (అక్టోబర్ – డిసెంబర్) 2015-16 సగటు చర వ్యయము.
2. బొగ్గు పర్యావరణ సెస్సు రూ. 200 / టన్ను నుండి రూ. 400/ టన్ను వరకు పెరుగుదల ప్రభావాన్ని పరిగణించడమైనది. బొగ్గు పర్యావరణ సెస్సు నిర్ణయానికి వాస్తవ నిర్దుష్ట బొగ్గు వినియోగాన్ని పరిగణనలోనికి తీసికొన్నారు.

**5.20:** పై విధానాన్ని అనుసరించి ప్రతి CGS స్టేషన్ యొక్క చరవ్యయాన్ని కమీషన్ ధ్రువీకరించినది. లైసెన్సీలు సమర్పించిన కమీషన్ ధ్రువీకరించిన స్టేషన్ వారీ చర ఛార్జీలను క్రింది పట్టిక తెలియచేయును.

**పట్టిక-32:** ఆ.సం:2016-17 CGS స్టేషన్ల చరవ్యయము (రూ॥ / Kwh)

| **థర్మల్ జనరేటింగ్ స్టేషన్లు** | **లైసెన్సీ సమర్పణ** | **కమీషన్ ధ్రువీకరణ Base VC** | **కోల్‌సెస్సు వలన పెరుగుదల** | **మొత్తం** |
|---|---|---|---|---|
| NTPC-(SR) రామగుండం I & II | 2.49 | 2.18 | 0.13 | 2.32 |
| NTPC-(SR) రామగుండం III | 2.53 | 2.16 | 0.13 | 2.29 |
| NTPC – తాల్‌చేర్ -II | 1.41 | 1.15 | 0.16 | 1.31 |
| NLC TS II Stage - I | 2.38 | 2.40 | 0.00 | 2.40 |
| NLC TS II Stage - II | 2.38 | 2.39 | 0.00 | 2.39 |
| NPC - MAPS | 2.10 | 2.05 | 0.00 | 2.05 |
| NTC – కెయిగా యూనిట్ - I | 3.09 | 3.03 | 0.00 | 3.03 |
| NPC – కెయిగా యూనిట్ II | 3.08 | 3.03 | 0.00 | 3.03 |
| NTPC సింహాద్రి -II | 2.51 | 2.35 | 0.14 | 2.48 |
| వల్లూరు థర్మల్ పవర్‌ప్లాంట్ | 1.88 | 1.78 | 0.14 | 1.92 |
| టుటి కారిన్ | 2.37 | 2.27 | 0.14 | 2.41 |
| కుడిగి థర్మల్ పవర్ ప్లాంటు | 1.90 | 1.80 | 0.14 | 1.93 |
| NTPC సింహాద్రి -I | 2.41 | 2.36 | 0.14 | 2.50 |

**ప్రోత్సాహకాలు మరియు ఆదాయం పన్ను**

**5.21:** రెగ్యులేషన్ 36(బి) CERC టారిఫ్ రెగ్యులేషన్ 2014–19లో నిర్దేశించిన ప్రకారము ఒక యూనిట్‌కుగాని స్టేషన్‌కుగాని ప్రొత్సాహక రేటు 50 పైసలు / Kwh చెల్లించవలెను.

**5.22:** ఆదాయం పన్ను రెగ్యులేషన్ / PPA ల ప్రొవిజన్లకు వాస్తవ సంఖ్యను బట్టి, యూనిట్స్ చెల్లించే వాస్తవ మొత్తాన్ని బట్టి ఉంటుంది.

**5.23:** క్రొత్త స్టేషన్లు కలుపుకొని మూడో నియంత్రణాకాలానికి (2014–2015 నుండి 2018–2019) వ్యక్తిగత CGS స్టేషన్ల టారిఫ్ ఎప్పుడైతే CERC నిర్ణయించునో అప్పుడు TS డిస్కంలు CGS స్టేషన్లకు చెల్లించిన మొత్తాన్ని సర్దుబాటు చేసి వాస్తవ సమాచారాన్ని సమర్పించును.

**స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులు:**

**5.24:** M/s స్పెక్ట్రమ్ పవర్ జనరేషన్ లిమిటెడ్ రికవరి చేయతగిన మొత్తం స్థిర వ్యయం 68.50% PLF. ONGC, RSF మరియు రిలయన్స్ గ్యాస్ నుండి GAIL గ్యాస్ సరఫరాల మీద ఆధారపడి 2016–17 చర ఛార్జీ రూ. 4.07/Kwh ని లైసెన్సీ సమర్పించెను. PPA కాలపరిమితి 18–4–2016తో పూర్తి కావడం వలన 2016–17 సం॥రానికి రూ. 5.6 కోట్ల స్థిరవ్యయాన్ని తీసికొనడం జరిగింది. TS & AP విద్యుత్ కొనుగోలు ఒప్పందం ప్రకారం జనరేటర్‌కు చెల్లించవలసిన విదేశీ ద్రవ్య మార్పులను కలుపుకొని స్థిరవ్యయము ఏర్పాటైనది. లైసెన్సీ సమర్పించిన దానిని కమీషన్ పరిశీలించి ఆమోదించినది.

**5.25: RIL (BSES) :** రికవరి చేయతగిన మొత్తం స్థిర ఛార్జీ 85% గ్యాస్ సరఫరాల మీద ఆధారపడి 2016–17 స్థిర ఛార్జీ రూ. 2.33/ Kwh లైసెన్సీ ప్రతిపాదించినాడు. ఈ జనరేటర్‌కు 2016–17 సంవత్సరానికి రూ. 6.82 కోట్లు స్థిర వ్యయం చెల్లించవలసి ఉన్నది. కమీషన్ దీనిని పరిశీలించి ఆమోదించినది.

**5.26 కొత్త IPPS:** PPAS ప్రకారం క్రొత్త IPPs ల విద్యుత్ కొనుగోలు వ్యయ నిర్ణయానికి యూనిట్ రేటు రూ. 4.70గా తీసికొనడం జరిగింది. దీర్ఘకాల PPAలో టారిఫ్ రెండు భాగాలు కలిగి ఉన్నది. (1) స్థిర వ్యయము మరియు (2)చరవ్యయము. e-bid RLNG స్కీంలో TS డిస్కంల టారిఫ్ లక్ష్యంలో రూ. 4.70 / Kwh ఒకే టారిఫ్ బాగం ఉన్నది. 2016–17 సం॥రానికి అదే టారిఫ్‌ను ఖర్చుల అంచనాకు కూడ ఉపయోగించినారు.

**AP గ్యాస్ పవర్ కార్పోరేషన్ లిమిటెడ్ (APGPCL)**

**5.27:** APGPCL ఇచ్చిన అంచనాలను అనుసరించి 2016–17 విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని పరిగణించినారు. 0.65 MSC MD సహజ వాయు లభ్యత మీద ఆధారపడి వ్యయ అంచనా జరిగింది. కమీషన్ దానిని క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదం తెలిపినది. నిర్ణయించిన స్థిరవ్యయము స్టేజి -I కు రూ. 0.95 కోట్లు స్టేజి -II కు రూ. 2.17 కోట్లు. ఇక నిర్ణయించిన చర చార్జీ స్టేజి -I కు రూ. 2.83/Kwh మరియు స్టేజి -II కు రూ. 2.68/Kwh.

**సాంప్రదాయేతర విద్యుత్ (NCE) వనరులు:**

**5.28:** బయోమాస్, చెరకు పిప్పి, మరియు పారిశ్రామిక వ్యర్థాల ఆధారిత ప్లాంట్, ఉత్తర్వు తేదీ:4-4-2016 ప్రకారం 2016-17 చరవ్యయాన్ని పరిగణనలోనికి తీసికొనడం జరిగింది. అప్పుడు NCE వనరుల మీద ఆధారపడిన ప్లాంట్ల వాస్తవ ఇంధన పెరుగుదల రేటును కూడ లెక్కలోనికి తీసికొన్నారు. 25-05-2013న జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం స్థిర వ్యయాన్ని తీసికొని, స్థిరవ్యయ నిర్ణయానికి కమీషన్ ప్లాంట్ల COD ని పరిగణించినది.

**5.29: MSW ప్లాంట్స్:-** నిర్ణయించిన టారిఫ్‌ను బట్టి కమీషన్ 2016-17 సంవత్సరానికి ఈ ప్లాంట్ల నుండి లభించే విద్యుత్ ఛార్జీ పరిగణించబడినది.

**5.30: పవన విద్యుత్:-** ప్రస్తుత లైసెన్సీ సమర్పణ ఆధారంగా పవన విద్యుత్ ప్లాంట్ల ఛార్జీని రూ. 4.70/Kwh గా నిర్ణయించినారు.

**5.31: సౌర విద్యుత్:-** మొత్తం సౌర విద్యుత్ TSSPDCL కు 1296 MW మరియు TSNPDCL కు 124 MWగా నిర్ణయించినారు. TSSPDCL యొక్క 796 MW కు ఛార్జీ రూ. 6.49 / Kwh. 500 MW కు ఛార్జీ రూ. 5.49 / Kwh. TSNPDCL లో సౌర విద్యుత్ యొక్క సగటు ఛార్జీ రూ. 6.10/Kwh. NVVNL విద్యుత్ ప్రతిపాదించబడినందున TSNPDCL లో సౌర విద్యుత్ ఛార్జీని రూ. 4.11/Kwh గా పరిగణించినారు. లైసెన్సీ సమర్పించిన మరియు కమీషన్ ధ్రువీకరించిన వనరుల వారీ యూనిట్ వ్యయాన్ని క్రింది పట్టిక తెలియచేయును.

**పట్టిక-33:** 2016 - 17 NCE వనరుల మొత్తం యూనిట్ వ్యయము (INR / Kwh)

| **NCE వనరులు** | **లైసెన్సీ సమర్పణ** | **కమీషన్ ధ్రువీకరణ** |
|---|---|---|
| బయోమాస్ | 6.18 | 5.89 |
| చెరకు పిప్పి | 4.18 | 3.94 |
| MWE | 7.90 | 7.11 |
| పారిశ్రామిక వ్యర్థాల ఆధారిత పవర్ ప్రాజెక్టులు | 6.18 | 6.01 |
| పవన విద్యుత్ | 4.70 | 4.70 |
| లఘు జల విద్యుత్ | 2.30 | 2.30 |
| NCL విద్యుత్ లిమిటెడ్ | 0.00 | 0.00 |
| సౌర విద్యుత్ | 6.62 (TSSPDCL) | 6.10 (TSSPDCL) |
| | 4.11 (TSNPDCL) | 4.11 (TSNPDCL) |

**పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు భాధ్యత (RPPO)**

**5.32:** కమీషన్ జారీ చేసిన రెగ్యులేషన్ నెం. 1, 2012 ప్రకారం ప్రతి పంపిణీ లైసెన్సీ పునరుత్పాదక విద్యుత్ వనరుల నుండి 5% విద్యుత్ కొనుగోలు చేయవలెను. దానిలో 0.25% సౌర విద్యుత్ వనరుల నుండి కొనుగోలు చేయాలి.

**ఇతర దీర్ఘకాలిక మధ్యకాలిక వనరులు:**

**5.33: TPCIL :-** TPCIL మరియు TS డిస్కంల మధ్య PPA ను అనుసరించి TPCIL యూనిట్ 1 & యూనిట్ 2 యొక్క ధ్రువీకరించిన స్థిర మరియు చర ఛార్జీ ఉండును.

**5.34: సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు:-** జూన్ 2016 మరియు జులై 2016 వలెనే TS డిస్కంలు యూనిట్1 & యూనిట్ 2 ల COD ని అంచనా వేసినవి. లైసెన్సీ రూ. 1.76 /Kwh స్థిరవ్యయాన్ని మరియు రూ. 2.12 /Kwh చరవ్యయాన్ని ప్రతిపాదించినాడు. కమీషన్ ఈ ప్రాజెక్టు అభివృద్ధిని పరిశీలించి COD జులై 2016 మరియు సెప్టెంబర్ 2016 వరకు (యూనిట్ 1 & యూనిట్ 2 కు) ఆలస్యం కావచ్చునని భావించినది. కమీషన్ SCCL సమర్పించిన మూలధన వ్యయాన్ని పరిశీలించినది. దానిని అదేరకమైన స్టేషన్ల వ్యయంతో పోల్చి రూ. 1.4 /Kwh స్థిరవ్యయాన్ని తాత్కాలికంగా కమీషన్ నిర్ణయించినది. విద్యుత్ 5165 MU లభ్యతను అంచనా వేసినారు. మొత్తం స్థిరవ్యయం రూ. 722.68 కోట్లుగా లెక్కించినారు. చరవ్యయానికి సంబంధించి లైసెన్సీ సమర్పించిన చరవ్యయం రూ. 2.12 /Kwh ని కమీషన్ ఆమోదించినది (తాత్కాలికంగా).

**5.35: KSK మహానది పవర్ లిమిటెడ్:-** KSK మహానది PPA కాలపరిమితి జూన్ 2016తో ముగియనున్నందున కమీషన్ మూడు (3) నెలల వరకు మాత్రమే స్థిరవ్యయాన్ని పొడిగించుటకు అనుమతిని ఇచ్చింది. PPA ప్రకారం రూ.2.215 /Kwh చరవ్యయాన్ని కమీషన్ ధ్రువీకరించినది.

**5.36:** పై థర్మల్ ప్రాజెక్టుల వ్యయాన్ని అనుమతించినపుడు బొగ్గుసెస్సు పెరుగుదల ప్రభావాన్ని కూడ గుర్తించడం జరిగింది.

**ఉద్యోగుల పెన్షన్ భాధ్యత:**

**5.37:** గత కాలపు APGENCO రూ. 4,386.90 పెన్షన్ భాధ్యత కల్గి ఉన్నది. AP విద్యుత్ సంస్కరణల చట్టము, 1998 ప్రొవిజన్ క్రింద పెన్షన్ భాధ్యత కొరకు ఒక మాస్టర్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది.

1. 31-10-1999న గతకాలపు APSEB పెన్షన్ భాధ్యత మరియు
2. మునుపటి APSEB ఉద్యోగులు 31-01-1999న ఆ తరువాత AP GENCO , AP TRANCO మరియు డిస్కంల పదవీ విరమణ వరకు పనిచయుచున్న ఉద్యోగులు.

**5.38:** పెన్షన్ భాధ్యతలకు కావలసిన అదనపు మొత్తానికి మరియు పెన్షన్ బాండ్ల వడ్డీకి గత కాలపు APERC టారిఫ్‌లో ఒక సంవత్సరం నుండి సంవత్సరానికి పాస్ చేసింది.

**5.39:** AP పునర్వ్యవస్థీకరణ చట్టము 2014 క్రింద TS GENCO పెన్షన్ భాధ్యతను గుర్తించడం జరిగింది. TSGENCO పెన్షన్ బాండ్లపై వడ్డీ రూ. 593 కోట్లు చెల్లించవలసి ఉన్నది. దీనిలో రూ. 593 కోట్లు, రూ. 270.52 కోట్లు కేటాయించబడిన TS GENCO స్టేషను నుండి కవర్ చేయబడును. ఇక మిగిలిన రూ. 322.48 కోట్లు TS GENCO పెన్షన్ భాద్యత పేరున ఈ ఛార్జీల ఉత్తర్వులో వినియోగదారుల నుండి పొందేలా ఏర్పాటు చేయబడినది. కావున కమీషన్ ఈ మొత్తాన్ని ARR లో అనుమతించినది.

**మెరిట్ ఆర్డర్ డిస్పాచ్**

**5.40:** 2016-17 మొత్తం తెలంగాణ రాష్ట్రానికి నెలవారీ మెరిట్ ఆర్డర్ డిస్పాచ్ కొరకు చరవ్యయాలతో సహా వివిధ థర్మల్ పవర్ స్టేషన్ల నుండి నెల విద్యుత్ లభ్యతను ఉపయోగించినారు.

మెరిట్ ఆర్డర్ డిస్పాచ్‌లో ప్రతిస్టేషన్ నుండి నెలవారీ విద్యుత్ లభ్యతను చరవ్యయ ఆరోహణ క్రమంలో ఏర్పాటు చేయడం జరిగింది. అట్లు పంపిన తరువాత పునరుత్పాదక విద్యుత్ వనరులు, జల విద్యుత్ స్టేషన్లు, NPC లు తప్పక నడువవలెను. గ్యాస్ ఆధారిత IPPS లు కూడ తప్పక నడువవలసిన స్టేషన్లుగా పరిగణించినారు. ఇద్దరు లైసెన్సీలకు ఇది ఎంతో అవసరము. దీనిని అనుసరించి MOD రూపొందించడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో విద్యుత్ సేకరణ వ్యయాన్ని కనీస స్థాయికి తగ్గించే విధంగా MOD ఉన్నది. దీని వివరాలు అనుబంధం-ఇ లో ఉన్నది.

**5.41: డిస్కం నుండి డిస్కంకు విద్యుత్ బదిలీ:-**

మొత్తం రాష్ట్రానికి సెంట్రల్ డిస్పాచ్ ఆధారంగా ఉత్పాదక స్టేషన్ల నుండి విద్యుత్ పంపబడును. ఒక్కొక్కసారి ఒక లైసెన్సీ విద్యుత్ వాటా వేరే లైసెన్సీ ఉపయోగించును. (డిస్కం నుండి మరొక డిస్కంకు విద్యుత్ బదిలీ అగును). మెరిట్ ఆర్డర్ పద్దతిలో విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని అంచనా వేయడం జరుగును. అట్టి విద్యుత్ బదిలీ ధర యూనిట్ స్థిర, చర వ్యయాల మొత్తంగా ఉంటుంది. TS GENCO మరియు AP GENCO థర్మల్ స్టేషన్ల సగటు స్థిరవ్యయము రూ. 1.71/Kwh మరియు చరవ్యయము రూ. 3.25/Kwh.

2016-17లో నెలవారీ లభ్యత మరియు ఆవశ్యకత మీద ఇరువురు లైసెన్సీలు D to D బదిలీ 943MUను TSNPDCL నుండి TSSPDCL కు అంచనా వేసిరి.

**పట్టిక-34:-** D to D ఎనర్జీ మరియు వ్యయబదిలీ:

| **లైసెన్సీ** | **వాటా ఆధారంగా విద్యుత్ లభ్యత** | **2016-17 విద్యుత్ ఆవశ్యకత** | **మిగులు/ (తరుగుదల లోటు)**(MU) | **D to D బదిలీ** (MU) | **బదిలీ చేయవలసిన మొత్తం** (MU) |
|---|---|---|---|---|---|
| TSSPDCL | 36451 | 37685 | (1234) | 943 | 468 |
| TSNPDCL | 15321 | 14379 | 943 | (943) | (468) |
| TOTAL | 51772 | 52063 | 291 | (Nil) | (Nil) |

**5.42: స్వల్పకాల కొనుగోళ్ళు:-**

విద్యుత్ లభ్యత, ఆవశ్యకత మీద ఆధారపడి కమీషన్ నెలవారీ తగ్గుదలను అంచనా వేసినది. తగ్గుదల లోని కొంత భాగము డిస్కం నుండి డిస్కంకు బదిలీ ద్వారా మిగిలిన భాగాన్ని మార్కెటు వనరుల నుండి కొనుగోలు చేయబడును. ఇద్దరు లైసెన్సీలకు కలుపుకొని 2016-17 సంవత్సరానికి అంచనా వేసిన తగ్గుదల 291 MU లు. డిస్కం నుండి డిస్కంకు బదిలీ ద్వారా సర్దుబాటు చేసిన తదుపరి అల్పకాల వనరుల ద్వారా కొనుగోలు చేయవచ్చును. కమీషన్ నిర్ణయించిన స్వల్పకాల ధర రూ. 4.29 /Kwh. ఈ ధరను APERC 2016-17 రిటైల్ సరఫరా ఛార్జీల ఉత్తర్వులో ధ్రువీకరించినది. AP డిస్కంలు ఆధరకే మిగులు విద్యుత్‌ను సరఫరా చేయవలెను. AP పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 క్రింద APGENCO స్టేషన్ల మిగులు సరఫరా మొదటి తిరస్కరణ TS డిస్కంలతో జరిగింది.

**5.43: మిగులు విద్యుత్ అమ్మకము:-**

కమీషన్ దక్షిణ గ్రిడ్ కొరకు గత సంవత్సరం IEX / PXIL డాటాను విశ్లేషించిన తరువాత మిగులు విద్యుత్ అమ్మకానికి సగటు రేటు రూ. 4.09/Kwh ను పరిగణించినది.

2016-17 సంవత్సరానికి విద్యుత్ డిస్పాచ్ 52,063 MU విద్యుత్ లభ్యత 56,400 MU. ఇది 4337MU అధిక విద్యుత్ మొత్తానికి దారితీయును. ఆ స్టేషన్ల నుండి ఎక్కువ లభించినా విద్యుత్ అమ్మకము రేటు రూ.4.09 /Kwh గా నిర్ణయించినారు. ఏ స్టేషన్లు రూ. 4.09 /Kwh చరరేటు కంటె ఎక్కువ కలిగి ఉన్నవో వాటిని వెనకకు తీసికొనబడును. ఏ స్టేషన్ల చరరేటు రూ. 4.09 /Kwh కన్న తక్కువ ఉన్నవో వాటిని అమ్మవలసి ఉండును. ధరవ్యత్యాసము (స్టేషన్ చర వ్యయము మరియు అమ్మకం ధర రూ. 4.09 /Kwh మధ్యతేడా) అధిక విద్యుత్ అమ్మకం వలన కొనుగోలు వ్యయంలో చేకూరిన ఆదా. 2016 - 17 సంవత్సరానికి కమీషన్ రూ. 220 కోట్లు పొదుపును అంచనా వేసినది. నికర కొనుగోలు వ్యయము తెలుసుకొనుటకు అంచనా వేసిన పై పొదుపు ఆ మొత్తాన్ని మొత్తం కొనుగోలు వ్యయం నుండి తగ్గించవలెను.

**5.44:** లైసెన్సీ సమర్పించిన కమీషన్ ధ్రువీకరించిన మార్కెటు కొనుగోళ్ళు కలుపుకొని విద్యుత్ లభ్యత క్రింది పట్టికలో పొందుపరిచబడినది.

**పట్టిక-35:** 2016-17 అన్ని వనరుల నుండి మొత్తం విద్యుత్ లభ్యత (MU):

| **వనరులు** | **లైసెన్సీ సమర్పణ** (MU) | **కమీషణన్ ధ్రువీకరణ** (MU) |
|---|---|---|
| TS & APGENCO - థర్మల్ | 21,449.62 | 20,452.94 |
| TS & APGENCO - జలవిద్యుత్ | 3,420.59 | 3,840.56 |
| CGS | 14,760.23 | 15,217.90 |
| IPPs | 2,07515 | 2,075.15 |
| APGPCL | 80.75 | 80.75 |
| NCE | 2,399.84 | 2,399.84 |
| ఇతర దీర్ఘకాల & మధ్యకాల వనరులు | 13,035.35 | 12,041.79 |
| మార్కెటు | 7,447.55 | 291.33 |
| **మొత్తం** | **64,669.08** | **56400.26** |

**5.45: ఉత్పాదక స్టేషన్లను వెనకకు మరలించుటకు ఖర్చు:-** లైసెన్సీ డిమాండ్ లేని కాలంలో ఉపాంత చర వ్యయం ఉన్న స్టేషన్లను వెనుకకు మరలించాలని తెలియచేసినాడు. స్టేషన్లను మూసివయడం వలన లైసెన్సీ ప్రతిపాదించిన విద్యుత్ మొత్తం 6,926 MU స్టేషన్ల మూసివేయడానికి ఖర్చు రూ. 692.61 కోట్లు.

క్రింది అంశాల మీద ఆధారపడి ఉత్పాదక స్టేషన్లకు వెనుకకు మరలించడం కాని, మూసి వేయడం కాని చేయవలెనని కమీషన్ అభిప్రాయము.

వ్యవసాయ రంగానికి 9గంటల విద్యుత్ సరఫరా వలన విద్యుత్ డిమాండు బాగా పెరిగింది. HMRకు సరఫరా, ఎత్తిపోతల పథకాలు, నికర వినియోగదారులకు 24*7 విద్యుత్ సరఫరా ఇంతకు ముందులేవు. వీటి వలన కూడ విద్యుత్ డిమాండు పెరిగింది. విద్యుత్ వ్యవస్థలో సమాంతర డిమాండ్ రేఖను అమలు చేయుట సాధ్యం కాదు. ఎందుకనగా సరఫరాకు అవసరమైన డిమాండ్ కాలానికి మరియు లోడ్‌కు సంబంధించిన మార్పులపై ఆధారపడి ఉండును. ఎంత విద్యుత్‌ను వెనుక మరలించవలసి ఉన్నదో కమీషన్ నిర్ణయించలేకపోయినది. సమయాన్ని బట్టి అది మారిపోవడం ఇందుకు కారణం కావున కమీషన్ వెనుకకు మరలించిన విద్యుత్ స్టేషన్లకు ఎటువంటి వ్యయాన్ని అనుమతించలేదు.

**5.46:** డిస్కం వారీగా విద్యుత్ కొనుగోలు వ్యయ సారాంశము.

ఆ. సం. 2016-17 విద్యుత్ కొనుగోలు వ్యయము క్రింది పట్టికలో చూపబడినది.

**పట్టిక-36 :** ఆ.సం 2016-17 రెండు డిస్కంలకు కమీషన్ ధ్రువీకరించిన మొత్తం విద్యుత్ కొనుగోలు వ్యయము.

| **వనరులు** | **విద్యుత్ కొనుగోలు** | **స్థిర వ్యయము** | **చర వ్యయము** | **ప్రోత్సాహకము** | **మొత్తం వ్యయము** | **సగటు వ్యయం** |
|---|---|---|---|---|---|---|
| TS & APGENCO | 19958 | 4153 | 4518 | 0 | 8671 | 4.34 |
| థర్మల్ | 16117 | 3102 | 4518 | 0 | 7620 | 4.73 |
| జల విద్యుత్ | 3841 | 1051 | 0 | 0 | 1051 | 2.74 |
| CGS | 15218 | 1322 | 3493 | 17 | 4833 | 3.18 |
| NTPC (SR) | 5177 | 408 | 1227 | 9 | 1644 | 3.18 |
| NTPC (ER) | 1712 | 113 | 224 | 5 | 343 | 2.00 |
| NTPC Simhadri | 3802 | 368 | 949 | 0 | 1318 | 3.47 |
| NLC | 1089 | 64 | 261 | 0 | 325 | 2.99 |
| NPC | 1198 | 0 | 346 | 1 | 347 | 2.90 |
| New-CGS | 2240 | 369 | 486 | 2 | 856 | 3.82 |
| AP GPCL | 79 | 3 | 21 | 0 | 25 | 3.10 |
| IPPS | 2075 | 12 | 950 | 0 | 963 | 4.64 |
| NCE | 2400 | 1089 | 238 | 0 | 1327 | 5.53 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Others LTPP&MTPP | 12042 | 2296 | 2253 | 0 | 4549 | 3.78 |
| మార్కెట్ కొనుగోళ్ళు | 291 | 0 | 125 | 0 | 125 | 4.29 |
| D to D కొనుగోళ్ళు | 943 | | 468 | | 468 | 4.96 |
| D to D అమ్మకాలు | (943) | | (468) | | (468) | 4.96 |
| **మొత్తం** | **52063** | **8875** | **11599** | **17** | **20492** | **3.94** |
| TS GENCO యొక్క పెన్షన్ | | | | | 322 | |
| అదనపు విద్యుత్ | | | | | | |
| అమ్మకం ద్వారా ఆదా | | | | | (220) | |
| **పెద్ద మొత్తం** | **52063** | **8875** | **11599** | **17** | **20594** | **3.96** |

**పట్టిక-37:** 2016-17 TSSPDCL కొరకు ధ్రువీకరించిన మొత్తం విద్యుత్ కొనుగోలు

| **వనరులు** | **విద్యుత్ కొనుగోలు** (MU) | **స్థిర వ్యయం** (Inr/Cr) | **చర వ్యయం** (Inr/Cr) | **ప్రోత్సాహకము** (Inr/Cr) | **మొత్తం వ్యయం** (Inr/Cr) | **సగటు వ్యయం** (Inr/Cr)/ **యూనిట్** |
|---|---|---|---|---|---|---|
| TS & AP GENCO | 14080 | 2930 | 3188 | 0 | 6118 | 4.35 |
| థర్మల్ | 11371 | 2189 | 3188 | 0 | 5376 | 4.73 |
| జలవిద్యుత్ | 2710 | 742 | 0 | 0 | 742 | 2.74 |
| CGS | 10736 | 933 | 2465 | 12 | 3410 | 3.18 |
| NTPC (SR) | 3652 | 288 | 865 | 7 | 1160 | 3.18 |
| **వనరులు** | **విద్యుత్ కొనుగోలు** (MU) | **స్థిర వ్యయం** (Inr/Cr) | **చర వ్యయం** (Inr/Cr) | **ప్రోత్సాహకము** (Inr/Cr) | **మొత్తం వ్యయం** (Inr/Cr) | **సగటు వ్యయం** (Inr/Cr)/ **యూనిట్** |
| NTPC (ER) | 1208 | 80 | 158 | 4 | 242 | 2.00 |
| NTPC - Simhadri | 2682 | 260 | 670 | 0 | 930 | 3.47 |
| NLC | 768 | 45 | 184 | 0 | 229 | 2.99 |
| NPC | 845 | 0 | 244 | 0 | 245 | 2.90 |
| New - CGS | 1581 | 260 | 343 | 1 | 604 | 3.82 |
| APGPCL | 56 | 2 | 15 | 0 | 17 | 3.04 |
| IPPS | 1464 | 9 | 670 | 0 | 679 | 4.64 |
| NCE | 1619 | 860 | 99 | 0 | 960 | 5.93 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Others | 8495 | 1620 | 1590 | 0 | 3209 | 3.77 |
| మార్కెట్ కొనుగోళ్ళు | 291 | 0 | 125 | 0 | 125 | 4.30 |
| D to D కొనుగోళ్ళు | 943 | | 468 | | 468 | 4.96 |
| D to D అమ్మకాలు | | | | | | |
| **మొత్తం** | **37685** | **6354** | **8620** | **12** | **14986** | **3.98** |
| TS GENCO పెన్షన్ బాధ్యత | | | | | 228 | |
| అదనపు విద్యుత్ అమ్మకం ద్వారా ఆదా | | | | | (155) | |
| **పెద్ద మొత్తం** | **37685** | **6354** | **8620** | **12** | **15058** | **4.00** |

**పట్టిక-38:** 2016-17 TSNPDCL కొరకు ధ్రువీకరించిన మొత్తం విద్యుత్ కొనుగోలు వ్యయం

| **వనరులు** | **విద్యుత్ కొనుగోలు** (MU) | **స్థిర వ్యయం** (Inr/Cr) | **చర వ్యయం** (Inr/Cr) | **ప్రోత్సాహకము** (Inr/Cr) | **మొత్తం వ్యయం** (Inr/Cr) | **సగటు వ్యయం** (Inr/Cr)/**యూనిట్** |
|---|---|---|---|---|---|---|
| TS & APGENCO | 7146 | 5878 | 1223 | 1331 | 2553 | 3.57 |
| థర్మల్ | 6023 | 4747 | 914 | 1331 | 2244 | 3.73 |
| జలవిద్యుత్ | 1123 | 1131 | 309 | 0 | 309 | 2.75 |
| CGS | 4482 | 389 | 1029 | 5 | 1423 | 3.17 |
| NTPC (SR) | 1524 | 120 | 361 | 3 | 484 | 3.18 |
| NTPC (ER) | 504 | 33 | 66 | 2 | 101 | 2.00 |
| NTPC- సింహాద్రి | 1120 | 108 | 280 | 0 | 388 | 3.46 |
| NLC | 321 | 19 | 77 | 0 | 96 | 2.99 |
| NPC | 353 | 0 | 102 | 0 | 102 | 2.89 |
| New - CGS | 660 | 109 | 143 | 0 | 252 | 3.82 |
| APGPCL | 23 | 1 | 6 | 0 | 7 | 3.04 |
| IPPS | 611 | 4 | 280 | 0 | 284 | 4.65 |
| NCE | 781 | 229 | 138 | 0 | 367 | 4.70 |
| Others | 3546 | 676 | 664 | 0 | 1340 | 3.78 |

| వనరులు | విద్యుత్ కొనుగోలు (MU) | స్థిర వ్యయం (Inr/Cr) | చర వ్యయం (Inr/Cr) | ప్రోత్సాహకము (Inr/Cr) | మొత్తం వ్యయం (Inr/Cr) | సగటు వ్యయం (Inr/Cr)/ యూనిట్ |
|---|---|---|---|---|---|---|
| మార్కెట్ కొనుగోళ్ళు | 0 | 0 | 0 | 0 | 0 | |
| D to D కొనుగోళ్ళు | | | | | | |
| D to D అమ్మకాలు | (943) | | (468) | | (468) | 4.96 |
| **మొత్తం** | **14379** | **2521** | **2980** | **5** | **5601** | **3.90** |
| TS GENCO పెన్షన్ బాధ్యత | | | | | 95 | |
| అదనపు విద్యుత్ అమ్మకం ద్వారా ఆదా | | | | | (65) | |
| **పెద్ద మొత్తం** | **14379** | **2521** | **2980** | **5** | **5536** | **3.85** |

**ట్రాన్స్‌మిషన్ వ్యయము:-**

**5.47:** మూడో నియంత్రణాకాలానికి గత APERC జారీ చేసిన ఛార్జీల ఉత్తర్వు మీద ఆధారపడి ఆ.సం. 2016-17 సం॥రానికి లైసెన్సీలు ట్రాన్స్ మిషన్ ఛార్జీలను అంచనా వేసినారు. వారు తమ పిటీషన్‌లో ప్రతి పంపిణీ ప్రయోజనము సవరించి కెపాసిటి వాటాను G.O.M.S. No. 20 తేదీ 8 మే, 2014 మీద ఆధారపడి పరిగణనలోనికి తీసికొన్నారు.

**5.48:** సవరించిన వాటా క్రింది విధంగా ఏర్పాటైనది. విభజించిన రెండు జిల్లాలు (అనంతపురం & కర్నూలు) గత APCPDCL (PSPDCL లో కలుపబడినవి) మరియు గత APNPDCL నుండి (APEPDC లో కలుపబడినవి). ఇది AP పునర్వ్యవస్థీకరణ చట్టము 2014 ప్రకారం జరిగింది. దీని తరువాత తెలంగాణ రాష్ట్రంలోని డిస్కంలు TSSPDCL మరియు TSNPDCL అనే పేర్లతో పిలువబడినవి.

**5.49:** పై అంశాలను పరిగణనలోనికి తీసుకొని లైసెన్సీలు (TSSPDCL మరియు TSNPDCL) ఆ.సం. 2016-17కు ట్రాన్స్‌మిషన్ వ్యయాన్ని రూ॥1,469.99 కోట్లుగా నిర్ణయించినారు.

**ధ్రువీకరణకు ఆధారము:**

**5.50:** ఆ.సం. 2016-17 సం॥రానికి లైసెన్సీలు అంచనా వేసిన ట్రాన్స్ మిషన్ వ్యయాన్ని కమీషన్ క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత ధ్రువీకరించినది.

**5.51:** లైసెన్సీలు అంచనా వేసిన కమీషన్ ధ్రువీకరించిన ట్రాన్స్‌మిషన్ వ్యయాన్ని క్రింది పట్టిక తెలియచేయును.

**పట్టిక-39:** ఆ.సం. 2016-17 ట్రాన్స్‌మిషన్ వ్యయం అంచనాలు (రూ॥/ CROREs)

| | లైసెన్సీలు సమర్పించినది | | | కమీషన్ ధ్రువీకరించినది | | |
|---|---|---|---|---|---|---|
| | **TSSPDCL** | **TSNPDCL** | **మొత్తం** | **TSSPDCL** | **TSNPDCL** | **మొత్తం** |
| ట్రాన్స్‌మిషన్ కెపాసిటి (MW) | 9,459.76 | 3,948.61 | 13.408.37 | 9,459.76 | 3 , 9 4 8 . 6 1 | 13,408.37 |
| ఛార్జీ (రూ॥)/ (KW) / నెల | 91.36 | 91.36 | 91.36 | 91.36 | 91.36 | 91.36 |
| వ్యయం (రూ॥Crore) | 1,037.09 | 432.89 | 1,469.99 | 1,037.09 | 432.89 | 1,469.99 |

**SLDC వ్యయము**

**5.52:** లైసెన్సీలు మూడో నియంత్రణా కాలానికి గత APERC జారీ చేసిన MYT ఆర్డర్‌లోని ఛార్జీల మీద ఆధారపడి SLDC ఛార్జీలను లెక్కించినారు. వ్యయాన్ని నిర్ణయించుటకు ట్రాన్స్‌మిషన్ ఛార్జీల ఆర్డర్ నుండి కెపాసిటీని మరియు SLDC ఆర్డర్ నుండి SLDC ఛార్జీలను లైసెన్సీలు పరిగణనలోనికి తీసికొన్నారు. లైసెన్సీలు ఆ.సం. 2016-17కు రూ॥. 40.90 కోట్లు అంచనా వేసినారు.

**ధ్రువీకరణకు ఆధారం:**

**5.53:** 2016-17 సం॥రానికి లైసెన్సీలు అంచనా వేసిన SLDC ఛార్జీలను కమీషన్ వ్యయము & కెపాసిటీతో SLDC ఆర్డర్ & మూడో నియంత్రణా కాలానికి ట్రాన్స్‌మిన్ ఆర్డర్‌ను అనుసంధానము చేసి పరీక్షించిన తరువాత ధ్రువీకరించినది.

**5.54:** SLDC వ్యయం కొరకు లైసెన్సీలు సమర్పించిన కమీషన్ ధ్రువీకరించిన మొత్తం వివరాలు క్రింది పట్టికలో చూపబడినవి.

**పట్టిక-40:** ఆ.సం. 2016-17 SLDC ఛార్జీలు (In Crore)

| | లైసెన్సీలు సమర్పించినది | | | కమీషన్ ధ్రువీకరించినది | | |
|---|---|---|---|---|---|---|
| | TSSPDCL | TSNPDCL | TOTAL | TSSPDCL | TSNPDCL | TOTAL |
| ట్రాన్స్‌మిషన్ కెపాసిటి (MW) | 9,459.76 | 3,948.61 | 13,408.37 | 9,459.76 | 3,948.61 | 13,408.37 |
| వార్షిక SLDC fees (రూ॥/MW/వార్షిక) | 3,533.18 | 3,533.18 | | 3,533.18 | 3,533.18 | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| వార్షిక SLDC వ్యయము (రూ॥కోట్లలో) | 3.34 | 1.40 | 4.74 | 3.34 | 1.40 | 4.74 |
| ఆపరేటింగ్ ఛార్జీలు (రూ॥/MW/Month) | 2,247.62 | 2,247.62 | | 2,247.62 | 2,247.62 | |
| ఆపరేటింగ్ వ్యయము (రూ॥/Crore) | 25.51 | 10.65 | 36.16 | 25.51 | 10.65 | 36.16 |
| SLDC ఛార్జీలు (రూ॥/ Crore) | 28.86 | 12.05 | 40.90 | 28.86 | 12.05 | 40.90 |

**పంపిణీ వ్యయము:-**

**5.55:** మూడో నియంత్రణా కాలానికి TSERC వీలింగ్ టారిఫ్ ఆర్డర్‌లో ధ్రువీకరించిన దానిని లైసెన్సీలు 2016-17 సం॥రానికి పంపిణి వ్యయాన్ని పరిగణించినారు. పై పద్ధతిని బట్టి లైసెన్సీలు నిర్ణయించిన పంపిణీ వ్యయము రూ॥ 3,658.15 కోట్లు.

**ధ్రువీకరణకు ఆధారము:**

**5.56:** కమీషన్ మూడో నియంత్రణాకాలానికి వీలింగ్ ఛార్జీల ఆర్డర్‌లో (2016-17 సం॥రానికి) ధ్రువీకరించిన వ్యయాన్ని పరిశీలించిన తరువాత లైసెన్సీలు అంచనా వేసిన పంపిణీ వ్యయాన్ని ధ్రువీకరించినది.

**5.57:** లైసెన్సీలు అంచనా వేసిన, కమీషన్ ధ్రువీకరించిన పంపిణీ వ్యయ వివరాలు క్రింది పట్టికలో చూపబడినవి.

**పట్టిక-41:** 2016-17 సం॥రానికి పంపిణీ వ్యయ అంచనాలు ( కోట్లలో)

| రూ॥. Crore | లైసెన్సీలు సమర్పించినది | | | కమీషన్ ధ్రువీకరించినది | | |
|---|---|---|---|---|---|---|
| | TSSPDCL | TSNPDCL | TOTAL | TSSPDCL | TSNPDCL | TOTAL |
| O&M ఛార్జీలు | 1,505.78 | 955.05 | 2,460.83 | 1,505.78 | 955.05 | 2,460.83 |
| ROCE | 490.17 | 267.65 | 757.82 | 490.17 | 267.65 | 757.82 |
| తరుగుదల | 634.64 | 311.59 | 946.23 | 634.64 | 311.59 | 946.23 |
| ఆదాయం O& Special Appropriations & ఇతర ఖర్చుల మీద పన్నులు | 65.92 | 75.86 | 141.78 | 65.92 | 75.86 | 141.78 |
| Less: IDC/ Expenses Capatalized | 107.98 | 72.41 | 180.39 | 107.98 | 72.41 | 180.39 |
| పంపిణీ వ్యయము | 2,588.53 | 1,537.74 | 4,126.27 | 2,588.53 | 1,537.74 | 4,126.27 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Less: Wheeling revenue | | | | | | |
| Less: NTI | 320.55 | 147.57 | 468.12 | 320.55 | 147.57 | 468.12 |
| నికర పంపిణీ వ్యయమ (రూ॥ Crore) | 2,267.98 | 1,390.17 | 3,658.15 | 2,267.98 | 1,390.17 | 3,658.15 |

**PDCIL మరియు ULDC ఛార్జీలు:**

**5.58:** CERC ధ్రువీకరించిన విధంగా లైసెన్సీలపై PGCIL ఛార్జీలు విధించబడును.

**5.59:** ఈ ఛార్జీల నిర్ణయంలో లైసెన్సీలు ఈ క్రింది వాటి నుండి కెపాసిటీలను పరిగణించినారు.
1. కేంద్ర ఉత్పాదక స్టేషన్లు (CGS – రాష్ట్ర వాటా వరకు)
2. స్వల్ప కాల కొనుగోళ్ళు
3. KSK మహానది మరియు TPCIL రెండు యూనిట్స్ – ప్రస్తుత PPA ల కెపాసిటీలకు

**5.60:** PGCIL జారీచేసిన విధంగా అక్టోబర్ 2015, బిల్స్ మీద ఆధారపడి TPCIL యూనిట్ – II తప్ప పై అన్నీ స్టేషన్ల PGCIL ఛార్జీలు అంచనా వేయబడినవి. TPCIL యూనిట్ –II ఛార్జీలు (1) PGCIL 2015–16 సం॥రానికి జారీ చేసిన మొదటి త్రైమాసిక బిల్లు, (2) యూనిట్ నుండి కుదుర్చుకున్న కెపాసిటీ ఒప్పందం మీద ఆధారపడి సమకూర్చబడినది.

**5.61:** పై లెక్కల ఆధారంగా లైసెన్సీలు ఆ.సం.2016–17 సం॥రానికి రూ॥ 1,257.11 కోట్లు PGCIL ఛార్జీల కొరకు సమర్పించినారు.

**5.62:** ఇంకా లైసెన్సీలకు జారీచేసిన సెప్టెంబర్ 2015 నెల బిల్లు మీద ఆధారపడి SRLDC కి చెల్లించవలసిన ULDC ఛార్జీలు అంచనా వేయబడినవి. లైసెన్సీలు రూ॥. 8.70 కోట్లు ఆ.సం.2016–17నకు ULDC ఛార్జీల ప్రతిపాదనను సమర్పించినారు.

**ధ్రువీకరణకు ఆధారం:–**

**A. PGCIL ఛార్జీలు:**

**5.63:** CERC రెగ్యులేషన్ (17) CERC రెగ్యులేషన్స్, 2010ని అనుసరించి ప్రతిమూడు నెలలకు PGCIL ఛార్జీలను నిర్ణయించాను.

**5.64:** లైసెన్సీల కొరకు PGCIL, ఛార్జీలను కమీషన్ నిర్ణయించుటకు తెలంగాణ రాష్ట్ర సగటు త్రైమాసిక PGCIL ఛార్జీలను పరిగణనలోనికి తీసికొన్నది.

**5.65:** CGS మరియు ఇతర ప్లాంట్ల (KSK మహానది, TPCIL Unit I, II & స్వల్పకాల కొనుగోళ్ళు) లభ్యత కమీషన్ నిర్ణయించిన దానిని పరిగణించడమైనది. ఈ ప్లాంట్ల లభ్యత పద్ధతి ఇదే ఛార్జీల ఆర్డర్‌లోని ముందరి అధ్యాయాలలో తెలియచేయబడినది.

**5.66:** స్వల్పకాల కొనుగోలు చేయవలసిన నెలలకు లైసెన్సీలు STOA క్రింది కొంత మొత్తాన్ని కేటాయించినారు. ఆ మొత్తం లైసెన్సీలు స్వల్పకాల కొనుగోళ్ళు కొరకు చెల్లించిన PGCIL ఛార్జీల మొత్తానికి సమానంగా ఉన్నది.

**5.67:** PGCIL ఛార్జీల పై అంశాలు మరియు STOA క్రెడిట్స్ మీద ఆధారపడి కమీషన్ ఆ.సం. 2016-17 సం॥రానికి PGCIL ఛార్జీలకు రూ॥ 739.76 కోట్ల మొత్తాన్ని ధ్రువీకరించినది.

**5.68:** లైసెన్సీలు తమ పిటీషన్‌లో సమర్పించిన, కమీషన్ ధ్రువీకరించిన PGCIL ఛార్జీలు ఆ.సం. 2016-17 క్రింది పట్టికలో చూపబడినవి.

**పట్టిక-42:** ఆ.సం. 2016-17 PGCIL ఛార్జీలు (In రూ॥. Crore)

| రూ॥. Crore | **లైసెన్సీలు సమర్పించినది** | | | **కమీషన్ ధ్రువీకరించినది** | | |
|---|---|---|---|---|---|---|
| | TSSPDCL | TSNPDCL | TOTAL | TSSPDCL | TSNPDCL | TOTAL |
| CGS ప్లాంట్లకు PGCIL POC ఛార్జీలు | 433.00 | 370.11 | 1,257.11 | 327.87 | 136.87 | 464.74 |
| ఇతర ప్లాంట్లకు PGCIL POC ఛార్జీలు | 454.00 | | | 194.03 | 80.99 | 275.02 |
| PGCIL ఛార్జీలు **మొత్తం** | **887.00** | **370.11** | **1,257.11** | **521.90** | **217.86** | **739.76** |

**B. ULDC ఛార్జీలు:**

**5.69:** 5 సంవత్సరాలకు CERC నిర్ణయించిన స్థిర ఛార్జీల మీద ఆధారపడి ULDC ఛార్జీలను అంచనా వేయవలసి ఉంటుంది. కమీషన్ లైసెన్సీలు సమర్పించిన ULDC ఛార్జీలను CERC ఆర్డర్‌లోని ఆ నియంత్రణాకాలానికి చెందిన అటువంటి ఛార్జీలతో పోల్చి పరిశీలించి ధ్రువీకరించెను.

**పట్టిక-43:** ఆ.సం. 2016-17 ULDC ఛార్జీలు (In రూ॥. Crore)

| రూ॥ Crore | లైసెన్సీల సమర్పణ | | | కమీషన్ ధ్రువీకరణ | | |
|---|---|---|---|---|---|---|
| | TSSPDCL | TSNPDCL | TOTAL | TSSPDCL | TSNPDCL | TOTAL |
| ULDC ఛార్జీలు | 6.14 | 2.56 | 8.70 | 6.14 | 2.56 | 8.70 |

**వినియోగదారుల సెక్యూరిటి టిపాజిట్‌పై వడ్డీ:**

**5.70:** రెగ్యులేషన్ నెం. 6/2014 ప్రకారము లైసెన్సీ భారతీయ రిజర్వు బ్యాంక్ ప్రకటించిన బ్యాంక్ రేటు ప్రకారము వినియోగదారుని సెక్యూరిటి డిపాజిట్‌పై వడ్డీని చెల్లించవలసి ఉండును. RBI ప్రస్తుత ప్రకటన ప్రకారము TSSPDCL 7.75% సంవత్సరానికి వడ్డీ రేటును పరిగణించినది. TSNPDCL 9% సం॥రానికి వడ్డీ రేటును పరిగణించినది.

**ధ్రువీకరణకు ఆధారం:**

**5.71:** TSERC గత APERC ప్రకటించిన రెగ్యులేషన్‌ను స్వీకరించినది రిజర్వు బ్యాంకు ప్రకటన ప్రకారం కమీషన్ సం॥రానికి 7.75% వడ్డీరేటును (వినియోగదారుల సెక్యూరిటీ మీద) ధ్రువీకరించినది. సెక్యూరిటీ డిపాజిట్‌పై వడ్డీని ప్రారంభ నిల్వపై & అమ్మకాల వలన వచ్చిన అదనపు డిపాజిట్ల మీద లెక్క కట్టబడును. లైసెన్సీల ఆడిట్ చేసిన ఖాతాలను ఆధారం చేసుకొని సెక్యూరిటీ డిపాజిట్ ప్రారంభ నిల్వను పరిగణించినది.

**5.72:** క్రింది పట్టికలో లైసెన్సీలు సమర్పించిన & కమీషన్ ధ్రువీకరించిన వినియోగదారుల సెక్యూరిటీ డిపాజిట్ మీద వడ్డీ వివరాలు ఇవ్వబడినవి.

**పట్టిక-44:** ఆ.సం.2016-17 వినియోగదారు సెక్యూరిటి డిపాజిట్ మీద వడ్డీ (In INR. Crore)

| రూ॥ Crore | లైసెన్సీల సమర్పణ | | | కమీషన్ ధ్రువీకరణ | | |
|---|---|---|---|---|---|---|
| | TSSPDCL | TSNPDCL | TOTAL | TSSPDCL | TSNPDCL | TOTAL |
| ప్రారంభ నిల్వ | 2,590.22 | 588.57 | 3,178.79 | 2,440.21 | 588.57 | 3,028.78 |
| సంవత్సర మధ్య చేర్పు | 610.49 | 62.87 | 673.36 | 398.22 | 78.96 | 477.18 |
| సంవత్సర మధ్య తీసివేసినవి | - | - | - | - | - | - |
| ముగింపునిల్వ | 3,200.71 | 651.44 | 3,852.15 | 2,838.43 | 667.53 | 3,505.96 |
| సగటు నిల్వ | 2,895.47 | 620.01 | 3,515.47 | 2,639.32 | 628.05 | 3,267.37 |
| వడ్డీ రేటు (% P.a.) | 7.75% | 9.00% | | 7.75% | 7.75% | |
| వడ్డీ వ్యయం | 224.40 | 55.80 | 280.20 | 204.55 | 48.67 | 253.22 |

**సరఫరా పరిమితి (Supply Margin):**

**5.73:** రిటైల్ సరఫరా వ్యాపారము కొరకు లైసెన్సీలు 2% సరఫరా పరిమితిని ఏర్పరచుకున్నారు.

**ధ్రువీకరణ ఆధారము:**

**5.74:** కమీషన్ లైసెన్సీల పద్ధతిని వీలింగ్ టారిఫ్ ఆర్డర్‌తో పోల్చివిశ్లేషించి చూచిన తరువాత లైసెన్సీల ప్రతిపాదనను ధ్రువీకరించినది. కమీషన్ ధ్రువీకరించిన సరఫరా పరిమితి (రిటైల్ సరఫరా వ్యాపార నిమిత్తము) మొత్తం ఆ.సం. 2016-17నకు రూ|| 30.31 కోట్లు.

**5.75:** లైసెన్సీలు సమర్పించిన & కమీషన్ ధ్రువీకరించిన సరఫరా మార్జిన్ వివరాలు క్రింది పట్టికలో తెలియచేయబడినవి.

**పట్టిక-45:** 2016-17 సరఫరా మార్జిన్ అంచనాలు (In. రూ|| Crore)

| INR. Crore | | లైసెన్సీల సమర్పణ | | | కమీషన్ ధ్రువీకరణ | |
|---|---|---|---|---|---|---|
| | TSSPDCL | TSNPDCL | TOTAL | TSSPDCL | TSNPDCL | TOTAL |
| R.R.B | 3,921.33 | 2,141.24 | 6,062.57 | 3,921.33 | 2,141.24 | 6,062.57 |
| Equity portion (25%) of RRB | 980.33 | 535.31 | 1,515.64 | 980.33 | 535.31 | 1,515.64 |
| సరఫరా మార్జిన్ | 2.00% | 2.00% | 2.00% | 2.00% | 2.00% | 2.00% |
| సరఫరా మార్జిన్‌వ్యయం | 19.61 | 10.71 | 30.31 | 19.61 | 10.71 | 30.31 |

**ఇతర వ్యయాలు:**

**5.76:** TSNPDCL రూ||3.26 కోట్లు పునర్నిర్మాణ ఛార్జీలు మరియు వీలింగ్ ఛార్జీలు రూ|| 1.10 కోట్లు 2016-17 సం||రానికి క్లెయించేసినారు. TSSPDCL అటువంటి వ్యయాలను తన పిటీషన్‌లో క్లెయించేయలేదు.

**ధ్రువీకరణకు ఆధారం:-**

TSNPDCL వీలింగ్ మరియు పునర్నిర్మాణ ఛార్జీలు ప్రస్తుత సం||రానికి చెల్లించినది. వాటిని పరిశీలించిన తరువాత కమీషన్ 2016-17 సం||రానికి లైసెన్సీ ప్రతిపాదించిన ఈ వ్యయాలను ధ్రువీకరించినది సమగ్ర ఆదాయ ఆవశ్యకత (ARR).

**5.78:** పై విధంగా విశ్లేషించి కమీషన్ ఆ.సం. 2016-17 సం||రానికి సమగ్ర ఆదాయ ఆవశ్యకత (ARR) మొత్తాన్ని రూ|| 26,798.94 కోట్లుగా నిర్ణయించినది. లైసెన్సీలు రూ|| 30,207.55 కోట్ల మొత్తాన్ని ప్రతిపాదించినారు.

**5.79 :** కమీషన్ ధ్రువీకరించిన ARR వివరాలు క్రింది పట్టికలో చూపబడినవి.

**పట్టిక-46:** 2016-17 సం॥రానికి సమగ్ర ఆదాయ ఆవశ్యకత (In. INR. Crore)

| INR. Crore | **లైసెన్సీల సమర్పణ** | | | **కమీషన్ ధ్రువీకరణ** | | |
|---|---|---|---|---|---|---|
| | TSSPDCL | TSNPDCL | TOTAL | TSSPDCL | TSNPDCL | TOTAL |
| ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు | 1,037.09 | 432.89 | 1,469.99 | 1,037.09 | 432.89 | 1,469.99 |
| SLDC ఛార్జీలు | 28.86 | 12.08 | 40.90 | 28.86 | 12.05 | 40.90 |
| పంపిణీ వ్యయము | 2,267.98 | 1,390.17 | 3,658.15 | 2,267.98 | 1,390.17 | 3,658.15 |
| PGCIL&ULDC ఛార్జీలు | 893.14 | 372.67 | 1,265.81 | 528.04 | 220.42 | 748.46 |
| నికర పని & SLDC ఛార్జీలు | 4,227.07 | 2,207.78 | 6,434.85 | 3,861.97 | 2,055.53 | 5,917.50 |
